

జ్ఞాన యోగం
విచారణ
బ్రహ్మానంద వైభవము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలుపైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలుపైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2040100047086


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014


శుక బ్రహ్మాశ్రమము,

బ్రహ్మానంద వైభవము

శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు

శ్రీ శుకబ్రహ్మాశ్రమము,
శ్రీ కాళహస్తి
1983



మొదటి కూర్పు 2000 ప్రతులు
1983
కాపీరైటు రిజిస్టర్డు

ప్రతులకు
మేనేజరు,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు
శ్రీకాళహస్తి (చిత్తూరుజిల్లా)

ముద్రణ
శ్రీ లక్ష్మీ ఆర్టు ప్రింటర్స్
మార్వాడిగుడి వీధి తెనాలి

ఓం

ప్రస్తావన

ప్రతిజీవియు ఆనందము కొరకు పాటుపడుచున్నది పుట్టుట మొదలు శక్తికొలది విషయానందమునే పొంది తృప్తిపడుచున్నది కర్మబంధము తొలగుటలేదు కాని బ్రహ్మానందము కొరకే యత్నించినచో రారాజు అనుభవించు సుఖముల కంటె గొప్పసుఖము లభించుటయే కాక బంధములన్నియు తొలగిపోగలవు అట్టి అపూర్వ బ్రహ్మానందమే ప్రతిజీవియొక్కయు లక్ష్యము అద్దానినెట్లు సాధించుటకో ఆ వివిధ పద్ధతులు ఈ గ్రంథమున చక్కగ తెలుపబడినవి ముముక్షువులు వానిని గూర్చి తెలిసికొని సాధించి మహత్తరమైన బ్రహ్మానందము యొక్క అనుభూతిని ఈ జీవితమునందే పొంది ధన్యులగుదురు గాక!

ఇట్లు
ప్రకాశకులు

తిరుమల తిరుపతి దేవస్థానమువారు ఈ గ్రంథముద్రణకు రు 5000 00 లు (అయిదు వేలరూపాయలు) సహాయము చేసిరి వారికి మా కృతజ్ఞతలు

ఇట్లు
ప్రకాశకులు

ఓమ్

బ్రహ్మానంద వైభవము

1 బ్రహ్మానందమే జీవితలక్ష్యము

బ్రహ్మానందముయొక్క మహిమాతిశయము

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి

బ్రహ్మానంద స్వరూపుడును పరమ సుఖము నొసంగువాడును కేవలుడు జ్ఞానమూర్తియు ద్వంద్వములకు అతీతుడును ఆకాశమువలె సర్వవ్యాపకుడును సూక్ష్మరూపుడును తత్త్వమసి మున్నగు మహావాక్యములకు లక్ష్యమున్న అద్వితీయుడును, నిత్యుడును, నిర్మలుడును నిశ్చలుడును సమస్త ప్రాణికోట్లయొక్క బుద్ధులకు సాక్షియై యుండువాడును భావాతీతుడును, త్రిగుణరహితుడును అగు సద్గురుమూర్తి యను సద్గురువునకు నమస్కరించుచున్నను

జీవుడా! ఏల దుఃఖించెదవు? ఈ సంసార కూపమున పడి పెక్కుదుఃఖముల నొందుచున్న నీకు విముక్తిమార్గము లేదా? దుఃఖము తొలగుటకు ఉపాయము గోచరించుట లేదా? ఆనందమున కేల నీకు కొఱత కలిగినదో విచారింపకుంటివేల? విచారణ చేయకుండుటయే ఈ దుఃఖమున కంతటికిని కారణము. ఆనందమున కే మాత్రము నీకు లోటు కలుగ నేరదు. ఆనందమే నీ స్వరూపము. నీపైన క్రింద ప్రక్కల బయట లోపల ఆనందమే పొంగి పొరలుచున్నది. ఆనంద సాగరములో నీవు మునకలిడుచున్నావు. వెయ్యేల? ఆనందమే నీవు. ఆ పరమరహస్యమును తెలిసికొనకపోవుటయే నీ దుఃఖములన్నిటికిని మూలకారణము. రాత్రి గాఢనిద్రపోవుచున్నపుడు నీకు కలిగిన ఆనందము ఎచటినుండి వచ్చినది? ఒక వస్తువును నీ వపుడు తినలేదే, త్రాగలేదే, చూడలేదే అనుభవించలేదే. అయినను అంత సుఖ మెట్లు కలిగినది? అది బయటనుండి వచ్చిన సుఖముకాదు. లోపల ఊరిన సుఖము. మేలుకొని మనస్సును లయముచేసి అట్టి అవిచ్ఛిన్నసుఖమును అనుభవించుటను అభ్యసించవలెను. అదియే సమాధిస్థితి తురీయము (Super conscious state). అట్టి స్థితిని బాగుగ అభ్యసించి నీ జన్మహక్కైన బ్రహ్మానందముయొక్క అనుభూతిని బడయుటచే సర్వదుఃఖవిచ్ఛేదము సంభవించును.

కావున జీవుడా! దీనిని తెలిసికొని ఇక నీ వెన్నటికిని దుఃఖపడవలదు

1) శక్తియంతయు నీలో ఉ
లోని శక్తి తెలి ధైర్య కాగి యుండన్నా
నేను అల్పుడ నేను దుఃఖిని
అనుచు ఏల పరితపింతువు
సర్వశక్తుల నిలయమైన
ఆత్మ నేనని ధైర్యమొందుము
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని జేరి నిజము కనుగొని లాభమొందన్నా

నీలో అఖండమైన శక్తి పర్యాయములుగా నీవు ఐశ్వర్యము
ఆనందమయుడవు

2) పరమ సౌఖ్యమె నీవు రోరన్నా
దుఃఖమెన్నడు లేశమయినను నీకు లేదన్నా
మనను చేతనె దుఃఖమేర్పడు
మనసుదాటిన దుఃఖమెచట
మనసులేని ఆత్మయందున
ఎల్లవేళల స్థితిని బడయుము ॥శ॥

Stand up O lions! Shake of the delusion that you are sheep You are souls immortal blest

* తత్త్వసారమను చిన్నపుస్తకములో ఇటువంటి ఆధ్యాత్మిక తత్త్వములు 108 కలవు — త్ర

and free అని వివేకానందస్వామి ఉద్ఘోషించినట్లు నీవు దుఃఖములనుపొందువాడవు దుఃఖితుడవు కాదు పరమానందరూపుడవు

ఇక జీవుని నిజస్వరూపమగు బ్రహ్మానంద మెట్టిదో విచారించెదము—బ్రహ్మానందము వర్ణించుటకు అలవికానిది అది అనుభవైకవేద్యము అయియున్నది. అది యెట్టిదో ఎవరైనను వర్ణించగలరా? అట్టి బ్రహ్మానందమునుగూర్చి

> సమాధి నిర్ధూతమలస్య చేతసో
> నివేశిత స్యాత్మని యత్సుఖం భవేత్
>
> న శక్యతే వర్ణయితుం గిరా తదా
> స్వయం తదన్తఃకరణేన గృహ్యతే

ధ్యానముయొక్క అభ్యాసముచే మన మాలిన్యము రహితము కాగా ఆత్మయందు స్థితిని బడసిన మహనీయులు ఎట్టి నిర్వికల్పసుఖమును అనుభవించెదరో అద్దానిని వాక్కుతో ఎవరును వర్ణించజాలరు అది వారివారిచేత స్వయముగ అనుభవింపవలసినదియే అయియున్నది ఎంతయో ఆసక్తితో తల్లిపాలు త్రాగుచున్న దూడను మెడత్రాడు పట్టుకొని లాగినను అది కదలివచ్చునా ? అట్లే ఆ ధ్యానమునందు నిశ్చలులై బ్రహ్మానందమును అనుభవించు మహాత్ములు అట్టి ఆనందమైక స్థితిని విడనాడ ఇచ్ఛగింపరు. ఏలయనిన ఆయానందము త్రెంపులేనిది దుఃఖము లవలేశమైనను లేనిది దేవేంద్రసుఖముకూడ ఆ బ్రహ్మానందముయొద్ద తీసికట్టే యగును

న ఖలు సురేంద్రస్య న సుఖం చక్రవర్తినాం
యత్సుఖం వీతరాగస్య మునేరేకాన్తవాసినః

రాగద్వేషరహితుఁడై ఏకాంతమున ధ్యాననిష్ఠయందు బ్రహ్మానంద మనుభవించుచుండువానికి కలుగు సుఖము దేవేంద్రునకుగాని చక్రవర్తులకుగాని కలుగనేరదు

యస్యాంశలేశలవ విస్ఫురణేన విశ్వ
మానందతి ప్రచురసౌఖ్య వదావించిం

తద్బ్రహ్మ పూర్ణసుఖమాత్మతయోపలభ్య
కస్తత్త్వవిద్భ్రమితు మిచ్ఛతి శూన్యకల్పే

ఏ బ్రహ్మానందముయొక్క లవలేశపు స్ఫూర్తిచేత ఈ ప్రపంచమందలి సమస్త ప్రాణులు ఆనందము ననుభవించుచున్నవో, అట్టి ఆనందమే తన ఆత్మయని గ్రహించిన ఏ తత్త్వవేత్త ఇతర మిథ్యాభూతమగు దృశ్యసౌఖ్యము ననుభవించుటకు ఇచ్ఛగించును ?

శ్రీ శంకరాచార్యులవారు తమ మనీషా పంచకమున బ్రహ్మానందముయొక్క చక్కటి వివరణమును ఈ ప్రకారముగ గావించినారు —

యత్సౌఖ్యాంబుధి లేశలేశత ఇమే శక్రాదయో నిర్వృతాః
యచ్చిత్తే నితరాం ప్రశాన్తకలనే లబ్ధ్వా మునిర్నిర్వృతః

యస్మిన్నిత్యసుఖాంబుధౌ గళితధీర్బ్రహ్మైవ హి బ్రహ్మవిత్
యః కశ్చిత్సురేంద్రవందితపదం నూనం మతీషా మమ

ఏ బ్రహ్మానంద సముద్రము యొక్క లవలేశమును గ్రహించి ఇంద్రుడు మొదలైనవారు పరమానంద పడుచున్నారో దేనిని తమ హృదయమందనుభవించుచు మునీశ్వరులు పరమశాంతిని బొందుచున్నారో నిత్యమైన ఏ సుఖసాగరమున తమ బుద్ధిని లయింపజేసి బ్రహ్మవేత్త సాక్షాత్ పరబ్రహ్మమే యగుచున్నాడో దేవేంద్రునిచే కూడ వందనీయమైన అట్టి నిరతిశయ బ్రహ్మానందము నిక్కముగ నీవుని ఆత్మస్వరూపము.

బ్రహ్మానందమనునది ఒక నిధిగా నిక్షేపముగా శాస్త్రముల యందు వర్ణింపబడియున్నది. లోకములో ధననిక్షేపమును జనులు బహు జాగరూకతగ రాత్రింబగళ్ళు కాపాడుచుందురు. అట్లే బ్రహ్మానందమను నిధి అహంకారమను సర్పముచే సంరక్షింపబడుచున్నదనియు ఆ యహంకారమును తొలగించినచో మాత్రమే దివ్యానందానుభూతిని జనులు బొందగలరనియు ఏ జ్ఞానశీల ధీరుడో ఆ కార్యమును సాధించి పరమానంద మనుభవించుచున్నాడనియు ఈ క్రింది శ్లోకముద్వారా స్పష్టముగ బోధపడుచున్నది

బ్రహ్మానంద నిధిర్మహా బలవతాఽహంకార ఘోరాహినా
సంవేష్ట్యాత్మని రక్ష్యతే గుణమయైశ్చండైస్త్రిభిర్మస్తకైః

జ్ఞానాత్మమహాసినా ద్యుతిమతా విచ్ఛిద్య శీర్షత్రయం
ర్మూల్యాహిమిమం సుఖకరం ధీరోను భోక్తుం క్షమః

(వివేక చూడామణి)

బ్రహ్మానంద రసానుభూతిని బడసిన మహనీయుల యొక్క అనుభవ వాక్యము లెన్నియో ఉపనిషత్తులందును ...గవానమమునందును తదితర శాస్త్ర గ్రంథములందును కొనగ పేర్కొనబడినవి వానిని పఠించినచో ఆత్మ సాక్షాత్కారముచే జీవు డెట్టి మహదానందమును పొందుచు డునో స్పష్టముగ తెలియగలదు పత్రియు జీవుని అంతరంగమున ంతటి మహోన్నత ఆనందమునొక్క ఆ స్థితిని కలదో నులు గుర్తెఱిగి పరమాశ్చర్యము నొందుచుందురు అహా! ానవజన్మ మెట్టిది సమస్త ఆవ దశలయొక్క పరాకాష్ఠ యగు బ్రహ్మానందమును అనుభవించుటకు చక్కటి అవకాశ ము ప్రదీనది కదాయని మహనీయులు లోలోన సంతోషించు దురు

అట్టి అపారమైన ఆనందమే మానవుని స్వరూపము యుగను అజ్ఞానముచే అతడు తాను జడమగు దేహమని ంచభూతాత్మకమైన ఒకానొక భిన్నవస్తువని (దేహమని) ావించి దానిపై మమత్వము కలిగి ఇంద్రియసుఖములే రమసుఖములనియు ప్రాపంచిక వైభవములే జీవిత లక్ష్య మనియు తలంచి అమూల్యమైన మానవజీవితమును దురుప యోగము చేయుచున్నాడు దృశ్య వ్యామోహములోపడి

బ్రహ్మానందముయొక్క వైభవమును ఎంతగ జాలకున్నాడు కాని మహనీయులు శాశ్వతమగు సచ్చిదానందముయొక్క విలువను వైభవమును గుర్తెరిగి దానిని అనుభవించు నిమిత్తము రాజ్యములనుకూడ వదలివైచిరి. బుద్ధుడు సర్వసంపత్పరిపూర్ణమగు రాజ్యవిభవమును తనకు తృటిలో త్యజించివైచి నిర్వాణసుఖము కొఱకై యత్నించి సఫలుడయ్యెను. అట్లే భగీరథుడు అరిష్టనేమి మొదలగు రాజులున్ను విషయానందములగు రాజ్యాదులను విడనాడి బ్రహ్మానందము కొఱకై తీవ్రతర సాధనలను చేసి లక్ష్యమును పొంది కృతార్థులైరి. ప్రాపంచిక వైభవము ఎచట? బ్రహ్మానందవైభవ మెచట?

తస్యాం పరానంద రసానుభూతి
ముత్సృజ్య శూన్యేషు రమేత విద్వాన్
చన్ద్రే మహాహ్లాదిని దీప్యమానే
చిత్రేన్దు మాలోకయితుం క ఇచ్ఛేత్

మహత్తరమైన బ్రహ్మానందవైభవమును విడిచి శూన్యములైన (మిథ్యాగోచరములైన) ప్రాపంచిక విషయములందు ఏ వివేకవంతుడు ప్రీతి గొనును? మహదానంద మొసంగు చంద్రుడు వెలుగుచుండగా చిత్రమందలి చంద్రుని ఎవడు చూడగోరును?

శ్రీ వాల్మీకిమహర్షి తమ యోగవాసిష్ఠ మహాగ్రంథమును ప్రారంభించుచు బ్రహ్మరూపుడగు పరమాత్మకు నమస్కారము చేసెను—

స్ఫురన్తి శీకరా యస్మాదానన్దస్యాంబరేఽవనౌ
సర్వేషాం జీవనం తస్మై బ్రహ్మానన్దాత్మనే నమః

ఏ ఆనందసాగరమునుండి వెలువడిన చిన్నతుంపరలే సమస్త ప్రాణికోట్లయొక్క జీవనమై యలరుచున్నవో అట్టి బ్రహ్మానంద రూపుడగు పరమాత్మకు నమస్కారము

బ్రహ్మానందముయొక్క నిర్వచనమును గావించుచు బృహదారణ్యకోపనిషత్తు ఈ క్రింది విధముగ పేర్కొనినది

స యో మనుష్యాణాం రాద్ధః సమృద్ధో భవత్యన్యేషామధిపతి స్సర్వైర్మానుష్యై ర్భోగై స్సంపన్నతమస్స మనుష్యాణాం పరమ ఆనందోఽథయే శతం మనుష్యాణా మానదాస్స ఏకం పిత్రూణాం జితలోకానామానందోఽథయే శతం పిత్రూణా జితలోకానామానందాస్స ఏకో గంధర్వలోక ఆనందోఽథయే శత గంధర్వలోక ఆనందాః స ఏకః కర్మదేవానామానందో యే కర్మణా దేవత్వ మభిసంపద్యన్తే అథయే శతం కర్మదేవా నామానందాస్స ఏక ఆజానదేవానామానందో యశ్చశ్రోత్రియోఽవృజినోఽకామహతోఽథయే శతం ప్రజాపతిలోక ఆనందా స్స ఏకో బ్రహ్మలోక ఆనంద యశ్చ శ్రోత్రియోఽవృజినోఽకామహతోఽథైష ఏవ పరమ ఆనంద ఏష బ్రహ్మలోక స్సమ్రాడితి హోవాచ యాజ్ఞవల్క్యః

ధనధాన్య సంపన్నుడును సర్వులకు అధిపతియు సమస్తమానవభోగములతో కూడియున్నవాడును అగు

చక్రవర్తియొక్క ఆనందము ఒక మనుష్యానందము దానికి నూఱురెట్లు ఒక పితరుల ఆనందము దానికి నూఱురెట్లు ఒక గంధర్వానందము దానికి నూఱురెట్లు ఒక కర్మదేవతల ఆనందము దానికి నూఱురెట్లు ఒక ఆజానదేవతానందము దానికి నూఱురెట్లు ఒక ప్రజాపతిలోక ఆనందము దానికి నూఱురెట్లు ఒక బ్రహ్మలోక ఆనందము దానికి అనేకరెట్లు పరమానందము బ్రహ్మానందము

లోకములలోగల సమస్త ఆనందములును బ్రహ్మానందమునం దిమిడి యున్నవి. కావున అద్దానిని మహనీయులు సౌఖ్యాంబుధి అనగా ఆనందసముద్రము అని వర్ణించిరి అట్టి మహోన్నతసుఖము అట్టి అనంతబ్రహ్మానందము జీవుల స్వరూపమే అయియుండ ఇక ఏల అద్దానికొఱకై ప్రయత్నించరాదు? క్షణికమై దుఃఖమిశ్రితమై మిథ్యాభూతమై కల్పితమైనట్టి విషయసుఖసంపాదనమందే ఏల జీవితమును ధారపోయవలెను విజ్ఞులగువారట్లెన్నటికిని చేయరు ప్రతిబింబమునకై వారు ప్రాకులాడరు బింబస్వరూపమైన సద్వస్తువుకొఱకే బ్రహ్మానందరూపస్వస్వరూపాత్మ సాక్షాత్కారముకొఱకే వారు ప్రయత్నించెదరు అట్లు ప్రయత్నించి బ్రహ్మానందానుభూతిని బడయుటయే సమస్తజీవులయొక్క కర్తవ్యమై యున్నది

యాజ్ఞవల్క్యుడు అష్టావక్రుడు సిద్ధులు మొదలైన వారివలన ఆత్మజ్ఞానమును బడసి జనకమహారాజు మహోన్నతసుఖము అన దానుభూతిని బడయుచు ఈ విధముగ పలికెను.

ఆత్మయను మణిని బొంది అద్దాని సవలోకించుచు (ధ్యానించుచు) ఇతర చేష్ట లెవ్వియు లేని వాడవై ఏకాంతమున బ్రహ్మానంద మనుభవించుచు సుఖపూర్వకముగ నుండువదు ఓ చిత్తమా ! ఈ చంచల సంసారము ఆత్మకు సుఖదాయకము కాదు కావున నీవు శమించుము నీవు శమించినచో నిత్యేపరవాత్మమై సారభూతమైనట్టి ఆత్మసుఖము బ్రహ్మానందము లభించును ఇక ప్రహ్లాదుడున్ను జ్ఞానోదయము నొందినమీదట ఈ ప్రకారముగ ఉద్ఘోషించెను— అనంతానంద దాయకమై పరమశాంతి ప్రదమైనట్టి ఈ శుద్ధచిన్మయ ఆత్మ) దృష్టి దృష్టులన్నిటి యందును మేటియై యున్నది అట్టి ఆత్మానందము ననుభవించక వందలకొలది జగద్రవ్యముల తొంక... సుఖముల ననుభవించి నను ఒకింతైన సుఖమనుభవించలేనివా డగును. ఎవడు సర్వోత్తమమగు ఈ బ్రహ్మానందామృతమును అంతఃకరణమున బడయునో అట్టి పరిపూర్ణుడు విషయసుఖము నొకింతైనను పొందక యున్నప్పటికిని సమస్తసుఖములను పూర్ణముగ బొందినవాడే యగును.

ఈ ముల్లోకములందును వాస్తవసుఖ మొకింతైనను లేదు ఏలయనగా రాజ్యమును పొందియు మనుజుడు కనుగొనుచునే యున్నాడు సమస్త సుఖమున్ను చిదాత్మయందే లదు జనులు దానిని ఏల అనుభవించుటలేదు ! మహాదాశ్చర్యమగు ఈ ఆత్మయను సుబంధువు దర్శింపబడ రాగద్వేషాదిపాశములన్నియు విచ్ఛిన్నములై పోవును. కామక్రోధాది శత్రువు లందరును తొలంగి పోవుదురు ఆశ

తెల్పియు మన్నను చేదింపబడుచు. అహా! తెలిసి కొనదగిన దాని నేనిపుడు తెలిసికొంటిని చూడదగిన దంతయును గాంచితిని. దేనిని పొందినచో ఇక పొందదగిన దెద్దియు శేషింపకుండునో అట్టి ఉత్తమ పదార్థమగు ఆత్మను, బ్రహ్మానందమును నేనిపుడు పొందితిని ఓ ఆత్మదేవా! నీకు నమస్కారము సర్వోత్తమునవును నిర్మలుడవును అగు నీవు స్మరింపబడిన పిదప ఈ దేహ భోగసమూహములు మనోహరములైయున్నను నాకిపుడు రుచించుటలేదు

సత్ చిత్ ఆనందములే పరమాత్మయొక్క స్వరూపములౌవున ఆత్మ సాక్షాత్కారము చే రతికయు ఆనందానుభూతి జీవులకు తప్పక కలుగ గలదు ఆనందమే సర్వుల జీవిత లక్ష్యమని తెలుపుటకు కాబోలు సన్న్యాసుల నామధేయముల చివర ఆనంద అను పదము విధిగ చేర్చబడుచున్నది (యోగానంద తురీయానంద ఈ విధముగ) అట్టి సుఖం ఆత్మానుభూతిని బ్రహ్మానందమును జీవు లెట్లు పడయగలరో ఆ పద్ధతులు, సాధనోపాయములు ముందు ఈ గ్రంథమున తెలుపబడగలవు

ఏ ఆనందము కొఱకై విశ్వమందలి సమస్త ప్రాణులను తహతహలాడుచున్నవో ఏది సర్వులయొక్క జీవనమై వెలయుచున్నదో ఎవ్వానియొక్క ఆన రీతి బ్రహ్మాది స్థావరాంతముగాగల ప్రాణికోట్లన్నిటికిని మనస తృప్తిని తుష్టిని పుష్టిని ఉత్సాహమును ఉల్లాసమును కలుగజేయుచున్నదో

ఏది నిర్గుణ పరబ్రహ్మముయొక్క మూడు లక్షణములగు సత్
చిత్ ఆనందములలో స్థానమును బడయుగల్గినదో అట్టి
బ్రహ్మానందము ఎంతటి మహోన్నతమైన పదార్థము! దానిని
వాంఛింపని వ్యక్తి లోకములో ఎవడైన నుండగలడా! ఉద
యము నిద్రలేచినది మొదలు మరల పండుకొనువఱకును జన్మిం
చినది మొదలుకొని దేహాంతమగు వఱకును ప్రతిజీవియు ప్రతి
క్షణమును అట్టి ఆనందము కొఱకే అఱ్ఱులు చాచుచున్నాడు.
అట్టి ఆనందమునకేదైన అవరోధము కలిగినచో దానిని శాయ
శక్తులా తొలగించివేయుటకు ప్రయత్నించుచున్నాడు

అయితే ప్రతిబింబానందమే వాస్తవమగు ఆనందమని
భ్రమించి దానివెంట పరుగిడుచున్నాడు అదియే అతని పొర
పాటు ఇంద్రియములద్వారా లభించు విషయానందము
శాశ్వతమైనదికాదు అవిచ్ఛిన్నమైనదికాదు అది కొద్దిసేపు మి
రల మాసిపోవును అగాధమైన దుఃఖములోనికి దింపును

సుఖమల్పం బహుక్లేశో విషయగ్రాహిణాం నృణాం
అనన్తం బ్రహ్మనిష్ఠానా మితి వేదాన్తడిండిమః

అని శ్రీ శంకరభగవత్పాదులు ఆత్మబోధ యందు
లిఖిన చందమునను,

యే హి సంస్పర్శజాభోగా దుఃఖయోనయ ఏవతే
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః

అని శ్రీకృష్ణపరమాత్మ గీతయందు వ్యక్తపఱచిన విధముగను దృశ్యవిషయముల వలన లభించు ఆనందము పరిపూర్ణమైనదికాదు పైగా దుఃఖమిశ్రితమైనది దుఃఖము లోన గలిగి పైపైన ఆనందముగా తోచునది కావున అట్టి అల్పానందమునకై జీవితములో అమూల్యమైన ఘడియలను ధారపోయక బింబసుఖమగు ఆత్మానందమునకే బ్రహ్మానందమునకే విజ్ఞుడు ప్రయత్నించవలెను

ఆనందమే పరబ్రహ్మము ఆనందమే జీవుని నిజస్వరూపము ఆనందపరిపూర్ణుడగు జీవుడు తన స్వరూపమగు నిత్యానందమును మఱచి దుఃఖించుట హాస్యాస్పదమే యగును. భ్రాంతివలననే అట్టి వైపరీత్యము సంభవించినది కావున సద్గురూపదేశముచే తిరిగి తన యథార్థస్వరూపమును గుర్తెఱిగి అట్టి అవిచ్ఛిన్న బ్రహ్మానందమునందే స్థితిగలిగి 'చిదానందరూపః శివోఽహం శివోఽహమ్' అని ఎలుగెత్తి చాటుచు పవిత్రమగు మానవ జీవితమును సార్థకము చేసికొనవలెను అట్టి మహోన్నత ఆనందానుభూతియే జీవిత లక్ష్యము

ప్రతివారును తమధ్యేయము అట్టి అవిచ్ఛిన్న అక్షయ బ్రహ్మానందమేయని బాగుగ తెలిసికొని అద్దాని ప్రాప్తికొఱకై అనవరత కృషి సలుపవలయును ఆ యానందము నశించునదికాదు. తొలగిపోవునదికాదు తొలగింపబడుటకు వీలు లేనిది అది సర్వులయొక్క నిజస్వరూపము అందఱి

యొక్క ఆత్మయే ఆ ఆనందము ఆది అవిచ్ఛిన్నమైనది
క్షీణింపులేనిది అవ్యయమైనది

వినాశ మవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి

అని గీతాచార్యుడు పేర్కొనిన చందమున ఆ ఆనందమునకు నాశము లేదు అద్దాని వినాశమును ఎవరును చేయలేరు. తెలిసియో తెలియకనో సర్వజీవులును ఆ ఆనందమునే అపేక్షించుచున్నవి అట్టి ఆనందోన్ముఖముగనే ప్రయాణము సల్పుచున్నవి కాని తమ తమ హృదయాంతరాళమున వెలుగుచున్న ఆత్మ ఘనీభూతమైన ఆనందస్వరూపమని తెలియక, ఆనంద మహాసాగరమును మరచి చిన్న చిన్న అల్పసుఖములకొఱకై విషయానందములకొఱకై బయట అఱ్ఱులు చాచుచున్నారు

యస్త్వాత్మసుఖ ముత్సృజ్య సుఖం బాహ్య మపేక్షతే
కరస్థం పాయసం త్యక్త్వా స మూఢో లేఢి కూర్పరం

ఎవడు ఆత్మసుఖమును వదలి బాహ్యము నందలి విషయ సుఖమును అపేక్షించుచున్నాడో అట్టివాడు అరచేతియందున్న పాయసమును వదలిపైచి మోచేతిమీదుగా కారిన కొంత పాయసలేశమును నాకువాడే యగును — అని శ్రీ శంకర భగవత్పాదులు మహావాక్యదర్పణమునందు సెలవిచ్చి యున్నారు.

ఆనందమును అపేక్షింపనివాడెవడును ఈ ప్రపంచమున లేడు. పిపీలికాది బ్రహ్మపర్యంతము ప్రతి ప్రాణియు

ఆనందమునే వాంఛించుచున్నది తన స్వరూపము ఆనందము కాబట్టియే అట్టి వాంఛ సర్వజీవులకును కలుగుచున్నది పోగొట్టుకొనిన తన ఆనందమును తిరిగి సంపాదింపవలెనని ప్రతి ప్రాణియు ఉబలాటపడుచున్నది మరచిన తన స్వరూపమును ఏనాటికైనను తిరిగి పొందవలెనని అభిలాష గలిగి యుండుచున్నది ప్రాణికోట్లయొక్క ఆనందాన్వేషణము కు కారణ మిదియే అయియున్నది

పరిపూర్ణ సుఖము బయట వస్తువులందు లేదు ఆత్మయందే కలదు కనుకనే సమాధి స్థితి యందు జీవుడు బాహ్య పదార్థము లన్నిటిని వదలివైచి తనలో అవిచ్ఛిన్న సుఖానుభూతిని బడయుచున్నాడు ధ్యాననిష్ఠయందు నిలుకడ కలిగిన వాడు తన ఆత్మయందు పొందు సుఖము చెప్పనలవికాదు అట్టిదానిని మహాత్ములు వర్ణింపజాలకైరి అది అనుభవైక వేద్యమగు సుఖము

వాచా వక్తుమశక్యమేవ మనసా మన్తుం న వా శక్యతే
స్వానన్దామృతపూరపూరిత పరబ్రహ్మాంబుధేర్వైభవమ్
అంభోరాశి విశీర్ణవార్షికశిలాభావం భజన్మే మనో
యస్యాంశాంశలవే విలీనమధునాఽఽనన్దాత్మనా నిర్వృతమ్

వాక్కుచేత చెప్పుటకుగాని మనస్సుచేత తలంచుటకుగాని వీలుపడనిది ఆ ఆత్మానందానుభూతి ఆ ఆనందము అవధులు లేని సముద్రము వంటిది మనస్సును వడగండ్ల వంటిది. అట్టి

ఆత్మ యను సముద్రములో పడి విలీనమై ఆత్మారామై పరి
గుచు బ్రహ్మానంద మనుభవించుచున్నది అని శ్రీ శంకర
భగవత్పాదులు వివేకచూడామణియందు ఆత్మసుఖమును
వర్ణించిరి [illegible] గాఢమైన నిద్రలోనే మన
ము గొప్ప సుఖమును బడయుచున్నపుడు ఇక సమాధి స్థితి
యందు వేరుగ చెప్పవలయునా ? నిద్రయందు మనస్సు
లయించినను అది జడస్థితి తమోగుణస్థితి కాబట్టి అది అంత
గొప్పస్థితి కాదు పశువులుకూడ నిద్రపోవుచున్నవి కదా
మేలుకొని మనస్సును లయింపజేయవలెను అదియే మహో
న్నత సమాధిస్థితి అదియే ఆత్మస్థితి బహుకాల ప్రయత్నము
చేతను సాధనాభ్యాసముచేతను వైరాగ్యభావనచేతను అట్టి
తురీయస్థితి తప్పక చేకూరగలదు

అది గొప్ప మహోన్నతస్థితి కాబట్టియే శ్రీకృష్ణ
పరమాత్మ అద్దానిని పరమ లాభమని గీతలో వర్ణించెను.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే

దేనిని పొందినచో ఇంతకంటె గొప్ప లాభ
మును పొందినట్లగునో దేనియందు నిలుకడ కలిగియున్నచో
ఎట్టి భయంకర దుఃఖము చలింపజేయ జాలదో అదియే
ఆత్మస్థితి కావున విజ్ఞుడు అట్టి ఆత్మస్థితి కొఱకై ఇతో
ధికముగ ప్రయత్నమును సలుపవలయును

ఒకింత విషయసుఖముకొఱకై దూరదూరము పోయి అవస్థలు పడుటకంటె నశ్వరములగు దృశ్యవిషయము లెప్పుడు లభింగునాయని చేబరించుటకంటె తన అతిసమీపమున నున్నదై తన స్వరూపమే అయి వెలయుచున్నట్టి పరిపూర్ణ ఆత్మసుఖము కొఱకై ఏల అన్వేషింపరాదు! చేతిలోనున్న పండు వదలి నీటిలో ప్రతిబింబించిన పండుకై ఆశించుట విజ్ఞత యగునా!

బాహ్యవస్తువులు ఒకింత సుఖమును కలుగజేసినను మరల కొంతకాలమునకు దుఃఖదాయకములై పరిణమించును. విషయ సుఖము దుఃఖమునుకూడ తనవెంట గొనిపోవుచుండును. అది దుఃఖమిశ్రితమైన సుఖమనియే చెప్పవలయుండును పైగా అది పరిచ్ఛిన్నమైనది మొదలు, తుది కలిగి యున్నది తెలివి కలవారు అద్దానిని ఆశింపరని భగవానులు నుడివి యున్నారు

విజ్ఞుడగువాడు త్రెంపులేని ఆనందమునే అపేక్షింపవలెను. అవిచ్ఛిన్నమగు ఆనందమునే కాంక్షించవలెను అట్టి అంతులేని ఆనందము ఆత్మయందే కలదు దృశ్యవిషయములందు లేదు అందువలన ముముక్షువగువాడు ఇంద్రియార్థముల యెడల విరాగము గలిగి అంతర్ముఖుడై ఆనందసాగరమగు ఆత్మయొక్క దరికిజేరి అందు నిమగ్నుడై పరమానందమనుభవించుచు జీవితమును చరితార్థము జేసికొనవలెను

ప్రపంచములోని ఏ పదార్థమైనను జీవునకు తృప్తి లేని ఆనందమును ఒసగూర్చుచున్నదా? ఒక గంట రెండుగంటలసేపైనను అవిచ్ఛిన్నమైన సంతృప్తిని సంతోషమును గలుగజేయుచున్నదా? లేదు రాజాధిరాజులు అనుభవించు సుఖములైనను తాత్కాలికములే వెంటనే ఏదియోయొక దుఃఖమువచ్చి ఆ సుఖములను ఆవరించి వేయుచున్నవి అట్టి చంచల సుఖములకు ఏమైన విలువ యుండునా? అది అంతములతో గూడిన ఐంద్రియ సుఖములకు శాస్త్రకారులు ఏమాత్రము విలువ ఇవ్వలేదు అవి సుఖమును కలిగించినట్లు తోచినను లోన అపారమగు దుఃఖమును కలిగియుండును కనుకనే గీతాచార్యుడు న తేషు రమతే బుధః — వానియందు తెలివిగలవాడు ఆసక్తి యుంచడు అని సెలవిచ్చెను

యయాతి రెండు యౌవనముల కాలము అన్ని భోగములను పరిపూర్ణముగ అనుభవించి తుదకు వానిచే వాస్తవమైన శాంతిగాని పూర్ణసంతృప్తిగాని కలుగనే కలుగదని భేరిమ్రోగించి లోకమునకు చాటెను. ఏమియులేని దరిద్రుడు విషయభోగముల ద సారము లేదని చెప్పినచో ఆమాటకు లోకము విలువ నొసంగకపోవచ్చును అది అభావ వైరాగ్యమని త్రోసివేయవచ్చును కాని ఒక మహా రాజు సమస్త భోగభాగ్యములు సకల సంపదలు తన అధీనమందు గలిగియుండి ఒక యౌవనకాలముగాక వరుసగ

రెండు యామముల కాలము ఆ రీతి యాగకుండ సమస్త ఇంద్రియ సుఖములు అనుభవించి తెలిపిన అభిప్రాయమునకు తప్పక విలువనొసంగవలయును. అతడు లోకమునకు చాటిన అంశమేమనగా— ఓ జనులారా! అనుభవించినకొలది కోరికలు పెరుగుచుండునే గాని తరగవు. నిప్పులో నెయ్యి వేసినచో అగ్ని ఇంకను విజృంభించునే కాని తరగిపోదుగదా! అట్లే కోరికలున్నూ ఎంత అనుభవించినను చాలు అని అనవే ఆశవు. ఎన్ని నదులు వచ్చి సముద్రములో పడినను సముద్రము తృప్తినొందనట్లు మనస్సున్ను ఎన్ని ప్రాపంచిక సుఖముల ననుభవించినను, తృప్తిని శాంతిని పొందలేదే యుండును."

కపిలగీతయందు నిర్వాణప్రకరణములో ఒక విద్యాధరునియొక్క ఉపాఖ్యానము చెప్పబడియుండెను. ఒకానొక విద్యాధరుడు వేలకొలది సంవత్సరములు రాజ్యమేలి శత్రువులను జయించి బ్రహ్మాది స్తంభపర్యంతముగల సమస్త సుఖములను కడుసార అనుభవించి తుదకు అసంతృప్తినే వెల్లడించెను. పరిపూర్ణశాంతి, పరిపూర్ణ సుఖము వానివలన తనకు కలుగనేలేదని అతడు బాహాటముగ వెల్లడించి శాశ్వతమగు ఆత్మసుఖమునకై తీవ్రముగ పరితపించెను.

ప్రాప్తేన యేన నో భూయః ప్రాప్తవ్య మవశిష్యతే
తత్ప్రాప్తౌ యత్నమాతిష్ఠేత్కష్టయాపి హి చేష్టయా

దేనిని పొందినచో తిరిగి మరి దేనిని పొందవలసినది లేదో,

అట్టి శాశ్వత ఆత్మప్రాప్తికొఱకే గొప్ప ప్రయత్నమును చేయవలెను అని ఆ విద్యాధరుడు తన అభిప్రాయమును లోకమునకు వెల్లడించెను

అట్లే భోగవిలాసములందు మునిగితేలిన భర్తృహరి ఎప్పుడెప్పుడు నేను గంగాతీరమందలి యిసుకతిన్నెలపై కూర్చుండి బద్ధపద్మాసనస్థుడనై దృష్టిని అంతర్ముఖమొనర్చి ఓ గౌరీనాథా! ఓ త్రిపురాంతకా! ఓ శంభూ! ఓ త్రినేత్రా!' అని ఆ పరమ శివుని ఆ ఆత్మారాముని ఏకాగ్రచిత్తముతో ధ్యానింతునో! అని తల్లడిల్లెను. ఈ ప్రకారముగ ఎందరో రాజాధిరాజులు మహాసంపన్నులు అగర్భ శ్రీమంతులు ఈ ప్రాపంచిక సుఖములను ఈ ఇంద్రియార్థములను ఈ విషయ భోగములను తనివితీర అనుభవించి అనుభవించి తుదకు విసుగునొంది వానిచే పూర్ణతృప్తినిగాని పూర్ణసుఖమును గాని పొందజాలక వానియన్నింటికి ఒక నమస్కారము పెట్టి వైరాగ్యము నవలంబించి ఆత్మోన్ముఖులైరి ప్రాపంచిక సుఖములు సుఖాభాసములేకాని సుఖములుకావు ప్రతిబింబ సుఖములే కాని బింబసుఖములుకావు రాజసిక సుఖములే కాని సాత్త్విక సుఖములుకావు పయోముఖ విషకుంభము వలె అవి పైకి సుఖముగ కన్పించినను లోన దుఃఖమునే కలిగి యుండును

ఇక్కారణమున శ్రీ బ్రహ్మానందస్వాములవారు అందరున్ను ఎట్టకేలకు బాహ్యదృష్టిని ప్రపంచమునుండి మరల్చి తమ తమ

ఇంద్రియములను అంతర్ముఖ మొనర్చి ఆత్మాన్వేషణకై తీవ్రతరకృషి సలిపిరి నిద్రయందు మనస్సు లయించినపుడు దృశ్యమును మఱచినపుడు జీవుడు త్రెంపులేని ఆనందమును అనుభవించుచున్నాడు అట్లే ధ్యానాభ్యాసముచే మనుజుడు అవిచ్ఛిన్నమైన ఆత్మసుఖమును అనుభవించగలడు అయితే నిద్రయందలిది జడస్థితి కాబట్టి బంధరాహిత్యమును గలుగ జేయజాలదు ధ్యానమందలిది చైతన్యస్థితి సమాధిస్థితి కావున బంధమును తొలగించివేయగలదు కావున మహనీయులు వైరాగ్య విచారణాదులచేతను భక్తిజ్ఞానములచేతను తమ మనస్సును పవిత్రతమ మొనర్చి అతిసూక్ష్మముగజేసి అధిష్ఠానమగు ఆత్మయందు లయింపజేసి అట్టి సమాధిస్థితి యందు పరమానంద మనుభవించుచుందురు అదియే ఆత్మ సుఖము బ్రహ్మానందము అది త్రెంపులేనిది అంతులేనిది అదియే జీవుని స్వస్వరూపము అదియే జీవుని జన్మహక్కు. అద్దాని ననుభవించుటకై సర్వులును శీఘ్రముగ యత్నశీలురు కావలయును

చరిత్ర (History) లో అశోక చక్రవర్తిని గూర్చి జనులు వినుచుందురు ప్రతి జీవియు ఒక అశోకచక్రవర్తి యను పరమ సత్యమును ఉపనిషత్తులు ఉద్ఘోషించుచున్నవి దానిని అనుభవమునకు తెచ్చుకొనినచో ఇక శోకము, దుఃఖము క్లేశము ఆపదలు లవలేశమైనను జీవుని బాధించనేరవు మానవుడు శోకించవలదు అని గీతాచార్యుడు అర్జునునకు

వలె గీతాబోధ గాక చి శోకసంవిగ్న మానసుడగు అత పరమశాంతిని ప్రసాదించెను. గీతాబోధ అర్జునుని శోక తుడుగా చేసినప్పుడు ఇక తక్కిన వారిని ఏల శోకరహి ంగా చేయకుండును! తిప్పక చేయును. ఆ బోధను ించిన చాలును. గీతాచార్యుల అమృతోపమ లగు ుధలను కార్యాన్వితి మొనర్చిన చాలును.

జీవులు శోకరహితమైన సచ్చిదానందాత్మను తమ వయముగ ఉంచుకొని యున్నప్పటికి పరితపించుచున్నారు. కారణము అజ్ఞానమేయగును. బ్రహ్మానందమే తమ నిజ రూపమను జ్ఞానము లేకపోవుటయే యగును. భగవద్గీతలో సందర్భమున జీవులు ఎందులకు శోకించుచున్నారు? ప్రశ్నకు శ్రీ కృష్ణ పరమాత్మ యిట్లు సమాధాన ంగెను.

అజ్ఞానేనావృతం జ్ఞానం
తేన ముహ్యన్తి జన్తవః

మేఘముచే సూర్యుడు కప్పబడినట్లు అజ్ఞానముచే స్వరూపమగు ఆత్మ కప్పబడుట వలన జీవులు దుఃఖము దుచున్నారు. కావున ఇపుడు మీ భ్రమనుండి తప్పించు టకు ఉపాయము విచారణచే వివేకముచే ఆ అజ్ఞాన ు తొలగించుకొనుటయే యగును —

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః
తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్

కావున శోకః ఉపద్రవము నాటుటకు సోపాయము శోకవర్జితముగు ఆత్మ తానగాని టచే సం కన శ్రీ శంకరాచార్యులు అశోచ్యాన్ అను చక్కని పదమును ప్రయోగించి ఓ జనులారా! మీరు వాస్తవముగ శోకి రగని వారు మీరెప్పుడైన [illegible] మీరు చావు పుట్టుకలు లేవు సంసార చక్రమునకు సాక్షియై గలవారు నిత్య శుద్ధ బుద్ధ ముక్త ఆత్మయే మీరు మీరు దేహము కాదు మనస్సుకాదు దృశ్యవస్తువుకాదు క్షరము కాదు క్షేత్రజ్ఞుడగు ఆత్మయే మీరు అని ఘంటాపథముగ ఉద్బోధించెను ఈ బోధ సంసారదుఃఖపరిమగ్నులగు జనులందరికిని కను విప్పును కలిగించునదై యున్నది

తన శిష్యుని [illegible] తనవుడు దుఃఖించుచుండగా వివేకానంద స్వామి పలికిన ఈ క్రింది వాక్యములు జనులకు పరమ ధైర్యమును చేకూర్చుచున్నవి

కిం నామ రోదిషి సఖే త్వయి సర్వశక్తిః
ఆమంత్రయస్వ భగవన్ భగదం స్వరూపమ్
త్రైలోక్యమేతదఖిలం తవ పాదమూలే
ఆత్మైవహి ప్రభవతి న జడః కదాచిత్

నాయనా ! ఎందుకు ఏడ్చుచున్నావు ? నీవు దుఃఖించు వాడవుకాదు నీయందు అఖండమైన శక్తి ఇమిడియున్నది నీ నిజస్వరూపమగు ఆత్మను తెలిసికొని అద్దానిని ప్రకటిం

చుచు మీ శ్లోకములున్ను నీ పాదములచెంతనే యున్నది. చైతన్యమగు ఆత్మయే నీవు కాని జడమగు దేహము నీవు కాదు

కాబట్టి జీవుడు దుఃఖరూపుడు కాద అశోక చక్రవర్తి ఆనంద సామ్రాజ్యమునకు అధిపతి ఆన దను వ శ్శివోఽ హమ్, శివోఽహమ్ అని ఎలుగెత్తి పాడెద నవాడు తన స్వరూపమును మైమఱచి సంసార వ్యామోహములో వడి అనాదికాలము ను డి ద ఖంచుటచే "ని గా పెట్టకొని జీవ యాత్రను గడుపుచున్నాడు జీవుడు దుఃఖము జీవునకు సహజముకాదు అది ఆగంతుకన మధ్యలో వచ్చినది మఱి మధ్యలోనే (వివేకముచే) తొలవపోవును దు ఖము మనస్సువలన కలుగుచున్నది జీవుని స్వరూపము మనస్సు కాదు మనస్సునకు సాక్షియైన ఆత్మ కనుక ద ఖము శోకము నీనికి అవలనున్నవాడే జీవుడు సుషుప్తిలో మనస్సు లయించుటచే అవిచ్ఛిన్నమైన సుఖమును జీవు డనుభవించు చున్నాడు కదా అట్టి జడస్థితిలోనే అంత ఆనందమును అనుభ వించుచుండ ఇక చైతన్యరూపమగు సహజస్థితియు దొఱ ఆనందమును జీవు డనుభవించును !

కాబట్టి ప్రతి జీవియు తాను మనస్సునకు అవలనున్న ఆత్మయే యని నిరంతరము భావి చ యథోధ్యమగు శోక మును పారద్రోలి అశోక చక్రవర్తియై విలసిల్లుచు జీవితమున వన తమువలె ఆహ్లాదయుతముగ నొనర్చుకొనవలెను

సామాన్యముగ జనులు విషయభోగము లనుభవించి అంతకు మించిన సుఖము ఆనందము లేదని పరమానందపడు చున్నారు ఇంద్రియార్థములగు శబ్ద స్పర్శ రూప రసగంధముల ననుభవించి అవియే జీవితపరమావధిగ తలంచి తృప్తి నొందు చున్నారు కాని వాస్తవముగ వ్యక్తికి కావలసినది బింబ సుఖముగాని ప్రతిబింబ సుఖము కాద బ్రహ్మానందముకాని విషయానందము కాదు ప్రతిబింబసుఖము ఎంత గొప్పగా కనుపించినను దానికి విలువలేదు స్వప్నమందలి రాజ్య సుఖము మేలుకొనిన పిదప ఎందుకును పనికిరాకయుండును గదా!

వాస్తవముగ జీవు డనుభవించు భోగములు భోగము లేనా అను విషయము విచారించవలసియున్నది ఏ ప్రాపంచిక విషయసుఖములకై పగలనక రాత్రనక అదేపనిగ జీవుడు పరుగిడుచున్నాడో వాటి వాస్తవ తత్త్వమును ఒకింత పరి శోధించవలసియున్నది దృష్టాంతమునకు ఒకనికి ఆకలి వేసినదనుకొనుడు ఆ ఆకలికి తట్టుకొనలేక అతడు అన్నమును భుజించి పరమానందపడుచున్నాడు ఆ అన్నమును ఆ పిండి వంటలను ఆ ఫలహారములను ఎంతగనో స్తుతించుచున్నాడు గొప్ప భోగము ననుభవించితినని సంతృప్తి పడుచున్నాడు ఇది వాస్తవముగ భోగమేనా విచారించిచూతము ఆకలి అనునది ఒక వ్యాధి ఏ వ్యాధి అయినను కొంతకాలము వచ్చి మరల పోవుచుండును, కాని ఆకలి అను వ్యాధి జీవితపర్యంతము

ప్రాణిని విడిచిపెట్టదు. తక్కిన వ్యాధులు ఎప్పుడో ఒక పర్యాయము వచ్చును. కాని ఆకలివ్యాధి రోజుకు మూడు సార్లు వచ్చుచు నుండును. ఆ వ్యాధి వచ్చినపుడు దానికి అన్నము అను ఔషధము నొసంగి వ్యాధిని తొలగించుకొనుచుందుము. శ్రీశంకరాచార్యులవారుకూడ ఆకలిని ఒకానొక రోగముగను, భోజనమును తన్నివారణౌషధముగను సాధన పంచకమునందు వర్ణించి యున్నారు—

క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం
ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతామ్

కాబట్టి భోజన సుఖము వాస్తవముగ క్షుత్ (ఆకలి) రోగ నివారణ సుఖమే కాగలదు. అట్లే దాహము కలిగినవాడు నీటినో సోడానో ఇతర పానీయములనో సేవించి పరమానంద పడుచున్నాడు. ఇచట జరిగినదికూడ రోగనివారణమే. దాహమను రోగమును పోగొట్టుకొనుటకు పానీయమను ఔషధమును సేవించెను. అట్లే కామ మనునది ఒక రోగము. అది జీవుని ఆక్రమించినపుడు శృంగార చేష్టలను ఔషధమును సేవించి రోగమును చల్లార్చుకొనుచుండును. ఈ ప్రకారముగ ఆ యా రోగనివారణ కృత్యములు భోగములుగ చలామణి యగుచున్నవి. వాస్తవముగ అవి భోగములుకావు. రోగ నివృత్తి కార్యములే యగును. జనులు తాము భోగముల ననుభవించుచున్నామని సంతృప్తి నొందుచున్నారేకాని వారు వాస్తవముగ గావించునది రోగనివారణ కార్యములే

ఈ రహస్యమును భర్తృహరి గమనించినవాడై —
రోగ శాంతికర కృత్యాలు భోగమనంగ జెల్లునే!

అని తన వైరాగ్య శతకమున లోకమును నిలదీసి ప్రశ్నించెను వారి గంభీర భావములు ఈ క్రింది శ్లోకమున చక్కగ ప్రస్ఫురించుచున్నవి

తృష్ణా శుష్యత్యాస్యే పిబతి సలిలం శీతమధురం
క్షుధార్తశ్శాల్యన్నం కబళయతి మాంసాది కలితమ్
ప్రదీప్తే కామాగ్నౌ సుదృఢతర మాలింగతి వధూం
ప్రకారం వ్యాధేస్సుఖమితి విపర్యస్యతి జనః

దప్పికచే బాధపడినపుడు మనుజుడు చల్లని మంచి నీరు త్రాగును ఆకలి కలిగినపుడు మంచి భోజన మారగించును కామాగ్ని ప్రజ్వలించినపుడు శృంగార చేష్టలను గావించును. ఈ ప్రకారముగ భోగమును నివారించుకొనుచు దానిని భోగముగ తలంచి పొరబడుచున్నారే జనులు!

కాబట్టి చంచల సుఖములను గొప్పగా తలంచరాదు రోగనివారణ కృత్యములను భోగములుగ భావించరాదు విషయ సుఖములను జీవిత పరమావధిగ నెంచరాదు అమృతమైన సుఖము ఆత్మయందే కలదు బ్రహ్మమందే కలదు బాహ్య పదార్థములందు లేద ఉన్నదని తలంచి మోసపోరాదు మహామహారాజులు ప్రాపంచిక సుఖములు అనుభవించి అనుభ

బించి చివరికి పశ్చాత్తాపపడి పరిపూర్ణ సుఖము బయటలేదని గ్రహించుకొని అంతర్ముఖత్వమును చేబట్టిరి

యో ఽ న్త స్సుఖో ఽ న్తరా రామ
స్తథా న్త ర్జ్యోతిరేవయః

అని గీతాచార్యులు సెలవిచ్చినట్లు పరిపూర్ణ అక్షయ సుఖము లోపల ఆత్మయందే కలదు కావున విజ్ఞులగువారు విషయ భోగములకై అఱ్ఱులు చాచక బాహ్య విషయానుభవము నందే కాలము గడుపక శాశ్వత సుఖము ఆత్మయందే బ్రహ్మమునందే కలదని గ్రహించి ఆత్మధ్యానపరులై బ్రహ్మానంద మనుభవించవలయును ఏలయనిన అదియే అన్నిటి కంటెను గొప్పలాభము.

2 గొప్ప లాభము

ప్రతి జీవియు లాభమునే కోరుచుండును నష్టమును కాదు సుఖమునే కోరుచుండును. దుఃఖమునుకాదు వర్తకుడు పరులతోగాని కూలీలతోగాని ధాన్యమును కొలుచునపుడు లాభం అని మొదలు పెట్టునేకాని ఒకటి అని అనడు అట్లే ఆరువరకు కొలిచి తరువాత ఆరున్నొకటి అని అనునేకాని ఏడు అని అనడు (ఏడవవలసి వచ్చునేమో యని) దీనినిబట్టి ప్రవాడును తనకు లాభమే కలుగవలెననియు ఏడువు నష్టము కలుగకూడదనియు వాంఛించునట్లు స్పష్టమగుచున్నది కా

అన్ని లాభములకంటె గొప్పలాభ మేదియో అతనికి తెలియకున్నది అల్ప లాభముతోనే అతడు సంతుష్టిపడుచున్నాడు

ప్రపంచవస్తువులు ఎన్ని యైనను అది గొప్ప లాభము కానేరదు ఏలయనగా అవియన్నియు కాల గర్భమున నశించిపోవును. ఇంద్రపదవి చంద్రపదవి బ్రహ్మాండ పదవికూడ పరమార్థ దృష్టితో చూచినచో అల్పమైనవే ఏలయనిన అవియన్నియు కాలక్రమమున క్షయించిపోవునవే కాలముచే గ్రసింపబడని పదార్థము ప్రపంచమున లేనేలేదు

ఒకానొక వ్యక్తి ఒక మహానగరమున ప్రవేశించి దాని సౌందర్యముచే రమణీయత్వముచే ముగ్ధుడై అహా! ఈ పట్టణ మెంత శోభాయమానముగ నున్నది! రాజు ఎంత గొప్పవాడై యున్నాడు! రాజసభ ఎంత మనోహర ముగ నున్నది! —అని ఈ ప్రకారముగ స్తోత్రము చేయు చుండగా ఆ వాక్యములను విని ఒక సాధువుగారు ఈ మహానగరమంతయు కాలక్రమమున ఏ కాలముయొక్క కరాళవదనముచే గ్రసించివేయబడనున్నదో అట్టి కాలము నకు నమస్కారము! అని పలికెనట—

సా రమ్యా నగరీ మహాన్ స నృపతిః సామంతచక్రం
చ తత్
పార్శ్వే తస్య చ సా విదగ్ధ పరిషత్తాశ్చంద్రబింబాననాః

ఉద్వృత్తస్య చ రాజపుత్ర విపహస్తే వర్తినస్తాః కథాః
సర్వం యస్య వశాదగాత్ స్మృతిపథం కాలాయ తస్మై
నమః

కాబట్టి అశాశ్వతములైనవి ఎంత గొప్పగా కనిపించినను అవి అల్పమైనవే యగును. ప్రపంచమున శాశ్వతమైనది ఒక్క పరమాత్మయే. కావున అదియే అన్నిటికంటెను గొప్ప వస్తువు. అద్దాని ప్రాప్తియే అన్నిటికి పెరు గొప్ప లాభము. అదియే గొప్ప ఐశ్వర్యము.

గీతాచార్యుడు అర్జునకు బోధసల్పుచు ఓ ధనంజయా! సర్వజీవులయొక్క బాహ్యాభ్యంతరములందు వెలుగు సచ్చిదానంద పరమాత్మయే అన్ని లాభములకంటెను గొప్ప లాభము. దానిని పొందినచో ఇక మనుజుడు ఏ యితర లాభమును వాంఛింపడు. అట్టి ఆత్మస్థితియందున్నవాడు ఎంతటి ఘోరవిపత్తు సంభవించినను లేశమైనను చలింపనేరడు.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే

అని సెలవిచ్చెను. కాబట్టి దైవదృష్టియందు ఆత్మ యొకటియే సర్వోత్తమలాభమని స్పష్టపడుచున్నది. అట్టిచో అద్దానికొఱకై ఏల యత్నము సలుపరాదు? సామాన్యలాభముల కొఱకై జీవితమంతయు ధారవోసి కర్మరాశిని పెంచుకొనుచు జనన

ము స్వర్గమునందలి భోగములకంటె నానావిధములగు అను భవించుచున్న ఒక ఉత్కృష్ట లాభమైన పరమాత్మను బడయ బంధవాణిజ్యమును పొందుట శ్రేయస్కరము కదా!

ప్రపంచ వస్తువుల విలువకు పరమాత్మయొక్క విలువకు పోలికలేదు. స్వప్నపదార్థములు ఎంత విలువైనవి అయి యున్నప్పటికిని మేలుకొనిన వ్యక్తికి సౌఖ్యమును బడయ లేవు. శ్రీకృష్ణతులాభారమందు ఒక్క తులసీదళము సువర్ణ రత్న వైడూర్యాదులన్నిటికంటెను బరువైనదిగ తేలలేదా? కాబట్టి ప్రపంచ వస్తువేదియు ఆత్మతో సమానము కాజాలదు అవి యన్నియు ఎంత గొప్పవైనను నశ్వరములగుటచేత క్షుద్ర ములే యగును. అవివేకియే వానివెంట పరుగిడును గాని జ్ఞాని కాడు

పరాచః కామాననుయన్తి బాలా
స్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్
అథ ధీరా అమృతత్వం విదిత్వా
ధ్రువమధ్రువేష్విహ న ప్రార్థయన్తే

అని కఠోపనిషత్తునందు యమధర్మరాజు నచికేతునకు బోధించిన చందమున బాలురే (అజ్ఞానులే) క్షణికములగు విషయ భోగములవెంట పరుగెత్తి పెద్దదగు మృత్యుదేవతయొక్క ప్రచండపాశమునకు వశులగుచున్నారు. ధీరులగు జ్ఞానులు శాశ్వతమగు పరమాత్మనుగూర్చి తెలిసికొని దానినే అన్వే

పించుదురు కాని అశాశ్వతములగు ప్రాపంచిక దృశ్య పదార్థములను గాదు.

కావున లాభముకోరు ప్రతివారును అన్నిటికంటె గొప్ప లాభమేదియో శాస్త్ర సద్గురూపదేశమువలన చక్కగా తెలిసికొని పరమలాభమగు ఆత్మనుగూర్చియే అన్వేషించి ఆత్మప్రాప్తిచే జీవితమును ధన్యమొనర్చుకొన వలెను.

ప్రపంచములో ఎన్నియో సుఖములు లాభములు కలవు కాని అవి యన్నియు శరీరముండునంతవరకే. అవి దేహముతో సంబంధము కలిగియున్నవి కావున దేహవియోగముచే వాని వియోగమున్ను సంభవించుచున్నది. విజ్ఞుడగువాడు క్షణికసుఖములను తాత్కాలిక లాభములను ఆశింపడు శాశ్వత సౌఖ్యమునే అతడు కోరును అనంత పరమార్థ లాభమునే అతడు కాంక్షించును.

యోగవాసిష్ఠమందు నిర్వాణప్రకరణమున ఒకానొక విద్యాధరుని గూర్చిన గాథ కలదు. ఒక విద్యాధరుడు వేల కొలది సంవత్సరములు రాజ్యమును పరిపాలించి తుట్టతుదకు ఈ ప్రకారముగ తన అనుభవమును వెల్లడించెను.

ఈ ప్రాపంచిక విషయభోగములన్నిటిని ఇంద్రియ సుఖములన్నిటిని, ఒక సంవత్సరముకాదు రెండు సంవత్సరములుకాదు వేలకొలది సంవత్సరములు అనుభవించితిని.

పిపీలికాది బ్రహ్మపర్యంతముగల ఆ గణాలమునంతను లనివితీర ననుభోగించితిని కాని తృప్తి కలుగలేదు. ఇంకను అనుభవించవలెనను తృష్ణ పెరిగిపోవుచున్నది. బహుకాలము సామ్రాజ్యమునంతను పరిపాలించినను శత్రుసేనలన్నిటిని పరిమార్చినను అపూర్వమైన వస్తువును దేనిని నేను బడయలేదు. తమకు చావులేకుండ వరములను బొందినవారు ముల్లోకములను ఏకఛత్రాధిగ పరిపాలించినవారునుకూడ చివరకు బూడిదలో కలిసిపోయిరి. కాబట్టి ఏది శాశ్వతమో అట్టి పదార్థమునే నేను పొందవలయును. దేనిని పొందినచో ఇక పొందదగిన వస్తువేదియు మిగిలియుండదో దేనిని తెలిసికొనినచో ఇక తెలిసికొను వస్తువేదియు శేషించియుండదో అట్టి ఆత్మను గూర్చియే ప్రయత్నపూర్వకముగ నేను అన్వేషించవలెను.

ఎన్ని కష్టములకోర్చియైనను, ఎన్ని ప్రయాసల నెదుర్కొనియైనను ఆత్మనే జీవుడు పొందవలెను. అట్టి ఆత్మనే జీవితాంతములోగా అతడు సాక్షాత్కరించుకొనవలెను.

విద్యాధరుని ఈ వాక్యములు ముముక్షువులకు శిరోధార్యములు అవశ్యమాచరణీయములు. ఎన్నివేల సవత్సరములో రాజ్యమును పరిపాలించి ఎన్ని సుఖములో అనుభవించి అనుభవించి తుదకు వానిలో సారము లేదనియు సారభూతమైనది శాశ్వత సచ్చిదానంద పరమాత్మయేయనియు అతడు చెప్పిన వాక్యములు ఎంతయో విలువగలిగినవై

స్నది కాబట్టి అన్ని లాభములకు కెల్ల గొప్పలాభము పర
ర్థ లాభమేయని స్పష్టపడుచున్నది

పూజ చేయునప్పుడు ఈ క్రింది శ్లోకమును జనులు
చదువుచుందురు—

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషా మిన్దీవరశ్యామో హృదయస్థో జనార్దనః

ఎవరు తమ హృదయములందు జనార్దనుడగు పరమా
ప్రతిమించుకొందురో అట్టివారికి లాభము జయము
త్రి లభించును భగవంతునియందు మనస్సు న లగ్న
టయే జీవునకు మహాలాభము దైవలాభమునకు మించిన
ము ఈ ప్రపంచమున మరేది కలదు ! సంజయులవారు
గోధిను సమాప్తముచేయుచు ఒక్క శ్లోకములో గీతా
మునంతను ఇవ్విధముగ తెలియజేసిరి—

త్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
త శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ

యోగీశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మయొక్క ఉనికి
దున్నో ఎచట ధనుర్ధరుడగు అర్జునునియొక్క ఉనికి సంభ
నో అచట ఐశ్వర్యము విజయము సంపదలు నీతి
లగు నియున్నియు వచ్చిచేరును కాబట్టి భగవత్సాన్ని
ము అన్ని సంపదలకు అన్ని ఐశ్వర్యములకు మూలమై
న్నది

ఒక భక్తుడు తన మనస్సును ఈ ప్రకారముగ సంబోధించుచున్నాడు—

చేతశ్చంచలతాం విహాయ పురతః సంధాయ కోటిద్వయమ్
తత్రైకత్ర నిధేహి సర్వవిషయానన్యత్ర చ శ్రీపతిమ్
విశ్రాన్తిర్హితమప్యహో క్వనుతయో ర్మధ్యే తదాలోచ్య
తామ్
యుక్త్యా స్వానుభవేన యత్రపరమానందశ్చ తత్సేవ్య
తామ్

ఓ మనస్సా! నీవు నీచపలత్వమును విడనాడి ఒక త్రాసును తెచ్చి అందలి ఒక పళ్ళెమునందు ప్రపంచములోగల సమస్త విషయములను పెట్టుము మఱియొక పళ్ళెమందు పరమాత్మను పెట్టి చూడుము ఏది బరువుగానుండునో ఏది హాయిగలిగి యుండునో ఏది అతులిత ఆనందము నొసంగునో దేనియందు పరిపూర్ణ విశ్రాంతి నీకు లభించునో దానిని నీవు యుక్తి చేతను స్వానుభవము చేతను బాగుగ తెలిసికొని అట్టి ఆనంద ప్రదమగు పరమాత్మనే ఆశ్రయించి జన్మను కడతేర్చుకొనుము

కాబట్టి జనులు ఒకింతవివేకము నాశ్రయించి ప్రపంచములో సారభూతమైన వస్తువెయ్యదియో చక్కగ గ్రహించి అన్నిలాభముల కంటె గొప్పలాభమేదియో మహాత్ముల ముఖతః తెలిసికొని, శాస్త్రవాక్యములచే అద్దానిని పరిపోషించుకొని స్వానుభవముచే అద్దానిని రూఢిపరచుకొని అట్టి ఆత్మరూప పరమార్థ లాభమునే పడసి బ్రహ్మానందమున

పై లాగుననే అట్టి బ్రహ్మానందమనే ప్రపంచములో అన్నిటి కంటెను చాల విలువైన వస్తువు

ఇండ్లలో విలువైన వస్తువులను ఎవరును బయట ఉంచరు డబ్బు ఆభరణములు మొదలైన విలువగల వస్తువులను లోన ఇనుపపెట్టెయందు భద్రపరచుదురు కుండలు చట్లు మొదలైన విలువలేని వాటిని బయట ఉంచుదురు సముద్రములోన విలువైన రత్నములు ఉండును సముద్రము బయట నత్తగుల్లలు మొదలైనవి ఉండును అట్లే దేహము లోపల పంచకోశాంతర్గతమున మహా విలువగల ఆత్మ వెలయుచున్నది దేహము బయట నశ్వరములగు నామరూపములు నివాసమేర్పరచుకొనినవి కనుకనే మహాత్ములు బాహ్యదృశ్య వస్తువులయెడల విరాగముగలిగి అంతర్ముఖులై లోనగల పరమాత్మయందు మనస్సును కేంద్రీకరించి అర్థానిని బడసి ధన్యులగుచున్నారు

ఆత్మ విలువైన వస్తువగుటవలననే అద్దాని ప్రాప్తికొఱకై కొందరు రాజ్యములనుగూడ తృటిలో త్యజించి వేయున్నారు అలనాటి సిద్ధార్థుడు భగీరథుడు అరిష్టనేమి మొదలైన మహనీయులు తామేలుచున్న గొప్ప సామ్రాజ్యమును గూడ క్షణములో వదలివైచి ఏకాంతమునజేరి మనస్సును అంతర్ముఖమొనర్చి ధ్యానవిమగ్నులైరి రాజ్యసుఖమే అన్నిసుఖములకంటె గొప్పదైనచో, అదియే అన్ని లాభముల కంటె గొప్పలాభమైనచో వారు దానినే అంటిపెట్టుకొని

యుండెడివారు వారు దానిని త్యజించివేయుటలోని ఉద్దేశ్యము దానికంటె గొప్పవస్తువును అన్వేషింపదలంచుటయే యగును తెలివిగలవారు వృథాగా ఒక వస్తువును పోగొట్టుకొనరు దానికంటె విలువైన వస్తువు మఱియొకటి ఉన్నదను హామీ లభించినపుడే వారు దానిని త్యాగమొనర్చివేయుదురు గీతలో శ్రీకృష్ణపరమాత్మ ఓ అర్జునా! అన్ని లాభములకంటె గొప్పలాభము ఆత్మలాభమే యని చెప్పినియుండెను కనుకనే విజ్ఞులగువారు ప్రపంచములోని సారాసారములను చక్కగ వివేచించి సారమైన ఆత్మనే గ్రహించి అనాత్మ వస్తువులగు నామరూపములందు వ్యామోహమును తొలగించివేయుదురు

పూర్వము పాండవులకు కౌరవులకు యుద్ధము ప్రారంభము కానున్న సందర్భమున ఒకరోజున అర్జునుడు, దుర్యోధనుడు సహాయ మర్థించుటకై ఒకే సమయమున శ్రీకృష్ణుని యింటికి వెళ్లిరి అపుడు శౌరి పరుండియుండుటచే నిద్రాభంగము కలుగజేయకూడదని తలంచి దుర్యోధనుడు శ్రీకృష్ణుని శిరస్సువద్ద అర్జునుడు పాదముల చెంత ఆసీనులై యుండిరి శ్రీకృష్ణుడు లేచి కూర్చొని మొదట పాదముల యొద్దయున్న అర్జునునిచూచి అర్జునా! ఏల వచ్చితివని ప్రశ్నించెను. యుద్ధమున దు సహాయమును అర్థించుటకై వచ్చితినని అర్జునుడు పలికెను. అంతట శ్రీకృష్ణుడు నేను కావలెనా నా సైన్యము కావలెనా ఏదియోయొకటి కోరు

కోనుమని చెప్పగా పాండవమధ్యముడు కృష్ణునే కోరుకొనెను వెనుకకు తిరిగిచూచి దుర్యోధనుడు కానుకింప దుర్యోధనా! ఏల వచ్చితివని ప్రశ్నింప మీ సహాయము కోటకై బదులు చెప్పగా శ్రీకృష్ణుడు నా సైన్యమును తీసుకొందువా అని యడుగ మహదానందముగ నతడు సమ్మతించెను. చైతన్యమూర్తిని అర్జునుడు కోరుకొనెను. జడస్వరూపులను దుర్యోధనుడు గైకొనెను దుర్యోధనుడు శైలుపట్టిలను తీసుకొని వెళ్లెను అర్జునుడు ఇంజనును స్వీకరించి వెళ్లెను తుదకు విజయ మెవరిని వరించినదో చరిత్రయే స్పష్టముగ తెల్పి చెప్పినది కాబట్టి విజ్ఞుడగువాడు ప్రపంచములో సారభూతమైన ఆత్మనే పొందుటకు యత్నించవలెనుగాని అనాత్మవస్తు సంపాదనమునందు కాలమును వ్యర్థము చేయరాదు

సున్నలు ఎన్నియున్నను వానిప్రక్కన ఒకటి అనునది లేనిచో వాటికి విలువయుండునా? అట్లే కాలగర్భమున అంతరించిపోవునవియు ప్రకృతికి అధీనములును, కాలచక్ర కర్మచక్రములందు తగుల్కొని గిరగిరతిరుగుచున్నవియునగు ప్రాపంచిక దృశ్యపదార్థములకు ఏమాత్రము విలువలేదు చైతన్యమగు ఆత్మయే విలువైన వస్తువు దాని సాన్నిధ్యమందే ఈ ప్రకృతి కదలుచున్నది మెదలుచున్నది కనుకనే బృహదారణ్యకోపనిషత్తునందు "ఆత్మా వారే ద్రష్టవ్యః శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః" ఆత్మనే చూడవలెను,

వినవలెను మననము చేయవలెను నిదిధ్యాసనము చేయవలెను అని అసందిగ్ధముగ చెప్పబడినది.

ఈ ప్రకారముగ ఈ ప్రపంచమున మహా విలువైన వస్తువు ఆత్మయేయని బ్రహ్మమేయని స్పష్టమగుటచే ముముక్షువు లజ్ఞానినివార్చి ప్రయత్నముచే తమ హృదయమందు దానిని సాక్షాత్కరించుకొని అట్టి దివ్యానుభూతిచే పరమానందమయులై వర్తించవలెను. హృదయమున ఆత్మదీపమును జ్ఞానజ్యోతిని వెలిగించవలయును

3 ఆనంద జ్యోతి

దీపమునకు ఒక మహత్తర శక్తి గలదు. ఆశక్తి ప్రపంచములోని మరి ఏ యితర పదార్థమునకును లేదు. అంధకారమును పటాపంచలు చేయుటయే ఆశక్తి. చీకటిని పోగొట్టగల అపూర్వమైన సామర్థ్యము ఏ వస్తువునకు కలదు! కనుకనే దీపమును జనులు పూజించుచున్నారు. దీపమునకు నమస్కరించుచున్నారు. దీపమునకు ప్రదక్షిణములు సలుపుచున్నారు. దీపములను వెలిగించి పండుగకూడ జరుపుకొనుచున్నారు. దీపమునకు ఎంతయో ప్రాముఖ్యత కలదు. కనుకనే ఏ పుణ్యకార్యము ప్రారంభించినను ముందుగా దీపమును వెలిగించియే తీరవలెను. దీపారాధన చేయక ఏ పూజాకార్యమును ఉపక్రమింపబడదు.

దీపమునకు మరియొక విశేషమున్ను కలదు. సదా ఊర్ధ్వదృష్టి కలిగియుండుటయే ఆ విశేషము. ఆ ఊర్ధ్వ దృష్టి

దానికి తెలిసేలేదు ఎచ్చోట దీపము వెలిగించినను జ్వాల పైకి పోవునేకాని క్రిందికి దిగదు ఓ జనులారా! ఊర్ధ్వదృష్టి జ్ఞానదృష్టి దైవదృష్టి కలిగియుండుడు! అధోదృష్టిని అజ్ఞాన దృష్టిని పాపదృష్టిని పారద్రోలుడు అని దీపము బోధించు చున్నది

ఈ ప్రకారముగ తమస్సును పారద్రోలుట ఊర్ధ్వ దృష్టిని కలిగియుండుటయును రెండు అనుపమ గుణములకు స్వాభావికమైయుండుటచే దీపమునకు పూజ్యభావము ఏర్పడి నది. దీపమునుండి మానవుడు గ్రహించవలసిన దీ రెండు పాఠములే. అజ్ఞానమను చీకటిని పోగొట్టుట పాపదృష్టిని విడ నాడుట అను ఈ దివ్యగుణములను చేబట్టినచో ఇక మాన వుడు మానవుడుగా నుండడు మాధవుడుగా పరిణమించును. దీపజ్యోతివలె పూజ్యత్వము నొందును. దివ్యప్రకాశమును నలువైపుల వెదజల్లును

అయితే దీపము బయటి చీకటిని పోగొట్టగలదేకాని లోని చీకటిని (అజ్ఞానమును) పోగొట్టలేదు. అజ్ఞానమను గాఢాంధకారము జనులలో కోట్లకొలది జన్మలనుండియు హృదయమందు పేరుకొని గడ్డకట్టుకొనియున్నది. దాని ప్రభావమువలననే ప్రాణులకు చావుపుట్టుకలు భరించరాని దుఃఖము, సంసారయాతనలు కలుగుచున్నవి. ఆత్మజ్ఞానమును సంపాదించి ఆ లోని చీకటిని తొలగించుకొనవలసియున్నది

ఆంజనేయులు లంకాపట్టణమును కాల్చివైచినపుడు అర్ధరాత్రి లంకయంతయు అగ్నిజ్వాలలచే పట్టపగలువలె వెలుగొందినను రావణుని హృదయమందలి చీకటి మాత్రము పోలేదట. కారణము అది బయటి చీకటి కాక లోని చీకటి కావున థా డుకే ఆ చీకటి దేహాభిమానమే ఆ చీకటి. ఆ చీకటిని పోగొట్టుకొనని కారణముచేతనే రావణునకు అధోగతి సంభవించినది.

జాతో బ్రహ్మకులేఽ గజో ధనపతిర్భ్రా॰ కుంభకర్ణానుజః
పుత్రః శక్రజితః స్స్వయం దశశిరః పూర్ణాభుజా వింశతిః
స్వేచ్ఛః కామచరో రథాశ్వవిజయా మధ్యే సముద్రం గృహం
సర్వం విష్ఫలితం తథైవ విధినా దైవే బలే దుర్బలే

బ్రహ్మదేవుని వంశమందు జన్మించినను కుబేరుడు అన్నగా గలిగియున్నను కుంభకర్ణుడు బలశాలి తమ్ముడుగా నున్నను ఇంద్రుని జయించి ప్రతిభాశాలియైన ఇంద్రజిత్తు కుమారుడుగా నుండినను పది తలలు ఇరువది చేతులు గలిగి యున్నను ఆకాశగమనాది సిద్ధులు పొందియున్నను దుర్భేద్యమైన లంకాపట్టణమునకు అధిపతియైయున్నను గొప్ప గొప్ప రథములు గుఱ్ఱములు అస్త్రశస్త్రములు గలిగియున్నను చిత్తశుద్ధిలేని కారణముచేతను, మనో మాలిన్యము తొలగని కారణముచేతను, కామాదులకు హృదయమున ప్రవే యి

మొసంగినందుచేతను లోని చీకటిని పోగొట్టుకొననందుచేతను రావణుడు తన జీవితమును నిష్ఫలము చేసుకొనెను

కాబట్టి అజ్ఞానమును పార్ద్రోల తిమిరమును పారద్రోలగల జ్ఞాన జ్యోతి మానవునకు ఆవశ్యకమై యున్నది. బాహ్యదీపము అట్టి జ్ఞానజ్యోతికి ప్రతీకమాత్రమే అయియున్నది. బాహ్య దీపమును వెలిగించి అంతటితో సంతృప్తినొందరాదు. జీవితముయొక్క ప్రధానలక్ష్యము హృదయమునందు జ్ఞానదీపమును వెలిగించుటయే యగును. అట్లు వెలిగించుటయే వాస్తవమగు దీపావళి కాగలదు. ఇక అజ్ఞాన దీపమును ఆనంద జ్యోతిని యెట్లు వెలిగించవలెనో వెలిగించు పద్ధతి యేదియో తెలిసి కొందము.

దీపమును వెలిగించుటకు నాలుగు వస్తువులు ఆవశ్యకములై యున్నవి. అవి ప్రమిద నూనె వత్తి అగ్గిపెట్టె. ఈనాలిగింటిలో ఏది లేకున్నను దీపము వెలుగదు. అట్లే వైరాగ్యమను ప్రమిద భక్తియను నూనె చిత్తైకాగ్రతయను వత్తి తత్త్వవిచారణయను అగ్గిపెట్టె యున్నచో జ్ఞానమను దీపము చక్కగ వెలిగి అజ్ఞానమను అంధకారమును పటాపంచలు చేసివేయగలదు. సామాన్యదీపము నిలుచుటకు ప్రమిద యెట్లు మూలాధారమైయున్నదో అట్లే జ్ఞానదీపము వెలుగుటకు వైరాగ్యమనునది మూలాధారమైయున్నది. మనస్సు ఏవిధమైన వైరాగ్యభావనలేక ప్రాపంచిక విషయభోగములకై

బహిర్ముఖముగ పరుగిడి పోవుచున్నచో అది దైవమం దెట్లు నిలకడ కలిగియుండగలదు !

> భోగైశ్వర్య ప్రసక్తానాం తయాపహృత చేతసాం
> వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే

భోగైశ్వర్యములందు ఆసక్తిగలిగి వానిచే హరింపబడు మనస్సు గలవారికి ఆత్మధ్యానమందు ఏకాగ్రత కుదరనే కుదర దని గీతాచార్యుడు ఘంటాపథముగ చెప్పివైచెను

కాబట్టి జ్ఞానదీపము చక్కగ వెలుగుటకు వైరాగ్యాది సాధన సామగ్రిని మును ముందు తప్పక సంపాదించుకొనవలెను ప్రమిదలో దీపము వెలుగుచున్నను ద్వారములగుండా లేక కిటికీలగుండా గాలి జోరుగ వీచినచో అది ఆరిపోవుటకు అవ కాశమున్నట్లును దీపమును సరక్షించుకొనదలచినవారు ఆయాద్వారములను మూసివేయునట్లును జ్ఞానదీపమును సంపా దించుకొనినవారు ఇంద్రియములగుండా విషయవాయువులు లోన ప్రవేశించకుండ బహుజాగరూకులై యుండవలెను. లేకున్న ఎంతో ప్రయాసతో సంపాదించిన జ్ఞానము క్రమ క్రమముగా అదృశ్యమైపోగలదు ఈ విషయమును శ్రీకృష్ణ పరమాత్మ గీతయందలి స్థితప్రజ్ఞ లక్షణములను వివరించునపుడు స్పష్టముగా పేర్కొనియుండెను

ఈ ప్రకారముగ జ్ఞానదీపమును వెలిగించుటయే వాస్తవముగు దీపావళి ఆత్మనుగూర్చి ఏమాత్రము పరిజ్ఞానము

లేక దృశ్యప్రపంచమే సత్యమనుకొని అజ్ఞానసముద్రమున మునకలిడుచుండు జనులు పరిపూర్ణ శాంతిసుఖములను బడయ వలెనన్న ఏనాటికైనను జ్ఞానజ్యోతిని వెలిగించియే తీరవలెను

తమసో మా జ్యోతిర్గమయ

తమస్సు (చీకటి) నుండి జ్యోతిలోనికి నన్ను తీసుకొని పొమ్ము అను ప్రార్థనయొక్క అంతర్యమిదియే ఎన్ని కోట్ల జన్మలనుండియో జ్ఞానగంధ మేమాత్రములేక ఈ జననమరణ ప్రవాహమునబడి ఈ ఘోరసంసృతియందుబడి సుడిలో చిక్కుకొనిన పురుగువలె నానాయాతనలు పొందుచు చీకటిలో కొట్టుమిట్టాడుచుండు జీవుడు ఈ మానవ జీవితమందు ఆత్మ ప్రకాశములో ప్రవేశించి పూర్ణసుఖమును బడయుట బాధా కరమగు జన మరణ సంసృతికి భరతవాక్యము పలుకుట భావ్యమైయున్నది

కాబట్టి బయటి చీకటి పోవుటకై దీపమును వెలిగించు విధమున లోని చీకటిని (అజ్ఞానమును) పోగొట్టుటకై జ్ఞానదీప మును వెలిగించవలెను. ఎంతకాలమునుండియో హృదయ క్షేత్రమున కామాదిరాక్షసులు గూళ్లుకట్టుకొని కాపురమం డియున్నారు. ఇప్పుడు పరమాత్మను లోనికి ఆహ్వానించి ఆ రాక్షసులను తరిమివేయవలెను ప్రకాశమున్నచోట చీకటి యుండుటకు సాహసింపదు పలాయనము చిత్తగించును. అట్లే దైవప్రకాశముచెంత అజ్ఞానాంధకారము నిలవనే నిలవదు తక్షణము పారిపోవును.

అగమార్థంతు దేవానాం ।
గమనార్థంతు రక్షసాం

ఓ దేవతలారా! రండు! ఓ రాక్షసులారా! పొండు అని పూజాకాలమున చెప్పు మంత్రము చాలా సముచితముగ నున్నది కాబట్టి శాంతికాముకులైన ముముక్షువులు పరమాత్మను తమ హృదయములోనికి ఆహ్వానించవలెను ఈ సందర్భమున ఒకానొక భక్తుడు చెప్పిన ఈ క్రింది శ్లోకము ఉల్లేఖింపదగియున్నది

క్షీరసార మపహృత్యశంకయా ।
స్వీకృతం యది పలాయనం త్వయి
మామకే మమ ఘనాంధతామసే ।
నందనందన కథం న లీయసే

ఓ బాలకృష్ణా! వెన్నగొంగిలించుట మొదలైన చిలిపి చేష్టలు చేయునప్పుడు యశోద నిన్ను కొట్టవచ్చిన సమయమున ఆమెకు చిక్కకుండా పారిపోయి ఎక్కడో చీకటి ప్రదేశములో నీవు దాగుకొన ప్రయత్నించుచుందువు ఆ చీకటి చోటు ఎక్కడ ఉన్నదాయని నీవు ఆలోచించ నక్కరలేదు. నా హృదయమున బహు జన్మలనుండియు చీకటి (అజ్ఞానము) కాపురముండుచున్నది కృష్ణా! రమ్ము! దయచేయుము! నా హృదయపీఠము నధిష్ఠింపుము! అట్లు చేసినచో నీవు

మశోద దెబ్బలు తప్పిపోవును నాకు పట్టిన తిమస్సు వదలి పోవును (నా హృదయమందలి చీకటి తొలగిపోవును)

భగవంతుడు ప్రకాశస్వరూపుడు వారి సాన్నిధ్యమునందు చీకటి ఉండుటకు అవకాశమే లేదు కాబట్టి ప్రతి వారును ప్రయత్నపూర్వకముగ తమ హృదయమందు జ్ఞాన దీపమును వెలిగించుకొనవలెను మానవజన్మయొక్క చరమ లక్ష్యమిదియే

నూనె లేనిచో ప్రమిదలోని దీపము ఆరిపోవును కరంటు లేనిచో ఎలెక్ట్రిక్ దీపము ఆరిపోవును ప్రళయకాల మేతెంచినచో సూర్యుడు చంద్రుడు నక్షత్రములు అను జ్యోతులు ఆరిపోవును. మరి ఈ ప్రపంచమున ఆరిపోని దీపమేది? నిరంతరము ఏకధాటిగ ప్రకాశించునదేది? ఎన్ని ప్రళయములు సంభవించినను ఎన్ని అవాంతరములు తటస్థించినను అవిచ్ఛిన్నముగ అప్రతిహతముగ నిత్యతేజోవిరాజితంబై వెలుగునదేది? అదియే ఆత్మ అదియే బ్రహ్మప్రకాశము అదియే పరంజ్యోతి దానికి ఆది లేదు అంతములేదు దానిని వెలిగించువారు లేరు ఆర్పగలవారు లేరు. అది ఏనాటికిని ఆరునదియు కాదు ఆ జ్యోతి ఉన్నందువలననే ఈ సూర్యాది జ్యోతులన్నియు ప్రకాశించుచున్నవి

తమేవభాన్త మనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి

అని ఉపనిషత్తులు ఈ సత్యమునే ఉద్ఘాటించుచున్నవి. వేదము లన్నియు ఈ అఖండ దీపమునే వేనోళ్ళ సంస్తుతించు చున్నవి అదియే జీవుని వాస్తవ స్వరూపము దాని నెఱుంగుటయే జీవిత లక్ష్యము దానిని సాక్షాత్కరించుకొనుటయే జీవిత పరమావధి ఆ పరమాత్మ దీపములకు దీపము

లోకము జాగ్రత్తులో ఉన్న దీపము స్వప్నమున ఉండదు స్వప్నములో ఉన్న దీపము సుషుప్తిలో ఉండదు కాని ఈ ఆత్మదీపము ఈ పరంజ్యోతి జాగ్రత్స్వప్న సుషుప్తు మూడింటియందును నిర్వికారముగ అవిచ్ఛిన్నముగ వెలుగొందుచున్నది అట్టి చైతన్యదీపము నాశ్రయించినచో అదియే తన నిజస్వరూపమను యనుభూతి కలుగుటతో ఇక జీవునకు దుఃఖము లవలేశమైనను ఉండదు అఖండానందము యొక్క అనుభవము కలుగును మానవజీవిత మేర్పడినది అట్టి దివ్యానుభవము కొఱకే యగును

తృటిలో మోక్షము కలుగజేయుడని ప్రార్థించిన ఒక వృద్ధునకును శ్రీ శంకరాచార్యులకును మధ్య జరిగిన ఈ క్రింది సంభాషణము ఈ సందర్భమున పేర్కొనదగియున్నది

శంకరులు ఏ ప్రకాశముచేత నీ వీ దృశ్య వస్తువుల నన్నిటిని తెలిసికొనుచున్నావు ?

వృద్ధుడు పగలు సూర్యుని ప్రకాశముచేత రాత్రి చంద్రుని యొక్కయు, నక్షత్రములయొక్కయు దీపాదుల యొక్కయు ప్రకాశముచేత

ఆ సూర్యాదులను దేనిచే తెలిసికొనుచున్నావు?

నేత్రములచే

ఆ నేత్రములను దేనిచే తెలిసికొనుచున్నావు?

బుద్ధిచే

ఆ బుద్ధిని దేనిచేత తెలిసికొనుచున్నావు? (ఆ బుద్ధిని ప్రకాశింపజేయుచున్న దేది?

ఆత్మవలన

ఆ ఆత్మయే సర్వప్రకాశకము అదియే నీ యథార్థ స్వరూపము అదియే నీవు. అట్టి నీ నిజస్వరూపమందు నిలకడ కలిగియుండుము. సమస్తదుఃఖములు తొలగి పోగలవు అదియే దుఃఖరహితమగు పరమానందస్థితి అదియే మోక్షము.

ఈ ప్రకారము (శ్రీ) శంకరాచార్యులవారు కాటికి కాళ్లు జాపుకొనియున్న ఆ వృద్ధుని కనికరించి సూక్ష్మములో మోక్షమును తెలియజేసిరి

జ్యోతిషామపి తజ్జ్యోతిః
తమసః పరముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం
హృది సర్వస్య ధిష్ఠితమ్

అని గీతాచార్యులు సెలవిచ్చినట్లు జ్యోతులకు జ్యోతియై దీపములకు దీపమై తమస్సునకు పరమై జ్ఞానమూర్తియై జ్ఞేయస్వరూపమై ప్రతి ప్రాణియొక్క హృదయకోశమున విరాజిల్లుచుండు ఆత్మజ్యోతిని గూర్చి చక్కగ తెలిసికొని భక్తి వైరాగ్య విచారణాది సాధనల ద్వారా అద్దానియందు నిలకడ కలిగియుండుటయే జీవుల కర్తవ్యము. జను లీసత్యమును ఎంత శీఘ్రముగ గ్రహించిన అంత శ్రేయస్కరమై యుండగలదు

భారతీయులు జరుపుకొను పండుగలలో దీపావళి చాల ప్రముఖమైనది. ఆనాడు జనులు శుచిర్భూతులై దీపములను వెలిగించి పూజించుదురు. దీపమును పూజించుటలోగల అంతరార్థమేమియో యోచించెదము. చీకటిలో సామాన్యముగ ప్రతివారును అనేక బాధలు పడుచుందురు. ఏ వస్తువు ఎక్కడున్నదో తెలియకపోవుటవలన తికమక పడుచుందురు. అటునిటు వెతకుటలో కాలుకు ఏదైనా బల్లగాని కుర్చీగాని కిటికిగాని కొట్టుకొనవచ్చును. తలకు గోడ తగలవచ్చును. అట్టి పరిస్థితిలో ముందుగా దీపమును వెలిగించుటకే ప్రతివాడును ప్రయత్నముచేయును. ఇతర పనులన్నిటిని ఆపివైచి దీపమును వెలిగించు కార్యమందే అత్యంత దత్తచిత్తుడై యుండును. ఏలయనగా ఆ ఒక్క కార్యముచేతనే అంధకారజనితములైన బాధలన్నియును సమసిపోవును

వాస్తవముగ చీకటి అనునదొక వస్తువుకాదు. ప్రకా
శము యొక్క అభావమే చీకటి. కాంతియొక్క లేమియే
చీకటియొక్క ఉనికి. కావున చీకటిలో కల్గు ప్రతిబంధక
ములు ఆపదలు దుఃఖములు బాధలు అన్నియు తొలగిపోవలె
నన్న ఇతరములగు ఏ ఉపాయములున్నను వనికిరావు. దీపా
రాధన ఒకటియే శరణ్యము. ఆ ఒక్క కార్యముచే దీపా
భావమువలన కలుగు బాధలన్నియు నశించిపోవును.

అట్లే ప్రపంచములో జీవు డనుభవించుచున్న బాధ
లన్నిటికిని కారణము అజ్ఞానమే అయియున్నది. అజ్ఞానమనగా
నేమి? తాను కాని పదార్థము తానని తలంచుటయే అజ్ఞా
నము. తాను వాస్తవముగ దేహముకాదు ఇంద్రియములు
కాదు మనస్సుకాదు. తాను కాని ఉపాధిని తానని తలంచుట
ఒకదోషము. తాను అయియున్న ఆత్మను విస్మరించుట మఱి
యొక దోషము. వీనినే విపరీతభావన, అసంభావన అనియు
అందురు. ఈ రెండిటియొక్క సమ్మేళనమే అజ్ఞానము. అనగా
తన స్వరూపమగు ఆత్మను విస్మరించుట, తానుకాని దేహ
మును తానని తలంచుట—ఇదియే అవిద్య అజ్ఞానము.

ఈ అజ్ఞానముయొక్క ప్రభావముచేతనే జీవునకు అగణి
తములైన సాంసారిక దుఃఖములన్నియు దాపురించుచున్నవి.
తత్ప్రభావము వలన జీవుడు సంసారమను సుడిగుండమునబడి
దిక్కుగానక సతమతమై పోవుచున్నాడు. ఇట్టి సందర్భమున
అతనికి తరణోపాయమేది? ఆత్మజ్ఞానమొక్కటియే సంసార

దుఃఖము లన్నిటికిని హేతుభూతమైన అవిద్యను అజ్ఞానమును పటాపంచలు చేయగలిగిన శక్తి ఒక్క ఆత్మజ్ఞానమునకే కలదు.

చీకటే అజ్ఞానము వెలుగే జ్ఞానము దీపకాంతిలో మనుజునకు దెబ్బలు తప్పిపోవునట్లు జ్ఞానప్రభవముచే సాంసారిక బాధలు మటుమాయమైపోవును. కనుక శాంతిసుఖముల నపేక్షించు ప్రతివానికి ఆత్మజ్ఞానము అవశ్యము ఉండితీరవలెను దానిచే దేహాభిమానము తప్పనిగ దుఃఖములు తొలగిపోయి ఆత్మానుభూతి తప్పనిత పరమానందము లభించును.

చీకటిని పోగొట్టు దీపములలోకూడ తరతమ భేదములు కలవు ప్రమిద దీపము కొద్దిసేపు ఉండును చేతిలాంతరు ఇంక కొంతసేపుండును ఎలక్ట్రిక్ బల్బు కరెంటు ఉన్నంతవరకు వెలుగుచుండును ప్రళయ కాలమువరకు సూర్య చంద్రాది దీపములు వెలుగుచుండును. కాని ప్రళయ కాలమునగూడ నశింపక జాగ్రత్ స్వప్న సుషుప్తులందును తురీయమందును ఎల్లప్పుడుకూడ ఏకరీతి అవిచ్ఛిన్నముగ వెలుగుచుండు దీపమొకటి కలదు అదియే ఆత్మ అదియే బ్రహ్మము. అదియే పరంజ్యోతి దానికి పుట్టుకలేదు నాశములేదు మార్పులేదు వికారములేదు హెచ్చుతగ్గులులేవు అట్టి నిర్వికార పరంజ్యోతియగు పరమాత్మయను దీపమును ఆరాధించవలెను. తన హృదయస్థమగు ఆత్మరూప పరంజ్యోతిని సేవించవలెను

తన యంతరంగమున అహర్నిశములు దేదీప్యమానముగ వెలుగుచున్న సచ్చిదానంద బ్రహ్మ తేజముయొక్క అనుభూతిని బడయవలెను. ఈ ప్రకారముగ అజ్ఞానరూప ఆవరణము విచ్ఛిన్న మొనర్చుకొని అనేక జన్మలనుండి తగులుకొని యున్న సంసార బంధమునుండి జీవుడు విముక్తుడు కావలయును

4 బంధవిముక్తి

పూర్వ మొకానొక గజమును భయంకరమైన మొసలియొక్క బారినుండి తప్పించి విష్ణుభగవానుడు కాపాడెనని భాగవతమునందు పేర్కొనబడిన విషయమును సామాన్యముగ ప్రతివారున్ను తెలిసికొనియే యున్నారు. రావే ఈశ్వర! కావవే వరద! అను ఆ గజేంద్రునియొక్క హార్దికమైన ప్రార్థనయే వానిని ఘోరమగు ఆ విపత్తునుండి రక్షించెను. దానియొక్క సత్ప్రయత్నమే అద్దాని కాపాడెను.

అట్లే జీవుడను గజము జననమరణరూపమైన బురదలో చిక్కుకొని అనాదికాలమునుండి బహుయాతనల నొందుచున్నది. సంసారమను రొంపిలో దిగబడి అందుండి బయటకు రాజాలక గిలగిల తన్నుకొనుచున్నది. చావుపుట్టుకలమధ్య ఊగిసలాడుచున్నది. ఇట్టి గజములు ప్రపంచమున ఒకటికాదు రెండుకాదు కోటానుకోట్లు కలవు. అట్టి అగణిత గజేంద్రు

లనుగూర్చి వసిష్ఠమహర్షి పలికిన ఈ క్రింది వాక్యములు అత్యంత ప్రాముఖ్యత గలిగియున్నవి—

అహంకార మహాలానం
తృష్ణారజ్జుం మనోమదమ్
జన్మజంబాల నిర్మగ్నం
జీవద న్తినముద్ధరేత్

అహంకారమను కట్టుకంబమునకు కట్టబడినదియు తృష్ణ యను త్రాటిచే బిగింపబడియున్నదియు మనస్సను మదధారలు కలదియు జననమరణములను బురదలో కూరుకొని యున్నదియునగు జీవుడను ఏనుగును బంధనమునుండి విడుదలచేసి సముద్ధరింపవలయును.

శ్రీవసిష్ఠమహర్షి శ్రీరామచంద్రునకు హితవాక్యముల నుపదేశించెను. నేను దేహమును అని తలంచుటయే జీవునకు ఒక గొప్ప బంధనము. కనుకనే అట్టి దేహాభిమానమను అహంభావమును ఒక కట్టుకంబముగా వసిష్ఠమహర్షి వర్ణించెను. జీవుడు వాస్తవముగ ఆత్మయే కాని దేహముకాదు. సాక్షియేకాని దేహము కాదు. ఈ తత్త్వమును తెలిసికొనని కారణముచేతనే అనాది కాలమునుండి అతడు జడమైన దేహముతో తాదాత్మ్యము నొందుచు అద్దాని లక్షణములను తనపై ఆరోపించుకొనుచు పరమదుఃఖమును బొందుచున్నాడు. జనన మరణములకు లోనగుచున్నాడు. కాబట్టి

తాను ఆత్మయేకాని దేహమున్నటితిని కాదను జ్ఞానమును సద్గురువుల ద్వారా సచ్ఛాస్త్రములద్వారా తెలిసికొని జీవుడు అజ్ఞానమను కట్టుకంబమునుండి విడుదల పొందవలయును ఇదియే గజేంద్రమోక్షము యొక్క అంతరార్థము

ఇట్టి విముక్తి జీవునకు తనయొక్క సత్ప్రయత్నముల వలననే లభించును ధైర్యముతో మాయను ఎదుర్కొని వివేకముచే భోగజాలమును దులిపివైచి ట్టుదలతో ఇంద్రియములను స్వాధీన పఱచుకొని అనాదికాలమునుండి తన్ను పనగొట్టుచుండిన వాసనా సమూహమును ఎదిర్చి నిలబడి ఎట్టకేలకు ఆ శత్రువులందఱిని జయించివేయవలెను పట్టుపురుగు తనచుట్టు తానే దారమును అల్లుకొని బంధనములో చిక్కుకొనునట్లు జీవుడు తన అజాగ్రత వలననే సంసారబంధనమును కొని తెచ్చుకొనినాడు ఇప్పుడు కష్టము తెలిసికొని తన తప్పిదమును తాను గుర్తెఱిగి వివేకముతో కూడినవాడై తన బంధవిముక్తిని తానే కలుగజేసికొనవలయును.

బురదలో కాపురముండుటకు ఏ గజమున్ను ఇచ్ఛగింపదు. కట్టుకంబమున బంధింపబడుటకు ఏ కరీంద్రమును వాంఛింపదు అంకుశము తన నెత్తిపైనుండుటకు ఏదంతియు కోరుకొనదు అట్లే వివేకవంతుడగు ఏ మానవుడున్ను జన్మజరాపంకమున నిమగ్నుడగుటకుగాని సుఖదుఃఖములచే పీడ్యబడుటకుగాని, ప్రకృతికి పరాధీనుడై త్రొక్కుటకుగాని అంగీకరింపడు ద్వంద్వాతీతమగు తన నిరంజన ఆత్మస్వరూపమున

తిగలిగి నిరతిశయానందమును పడయుటకే వాంఛించును
జేంద్రుడు తన ప్రయత్నాతిశయముచేతను భక్తి
శవశ్యముచేతను మోక్షమును బడసిన చందమున
ాతిమానవుడున్ను తన విముక్తి కొఱకై ఈ జన్మ
ంచే గొప్ప అధ్యవసాయమును అవలంబించవలయును.
యత్నశీలురచే సాధింపరానిది ఈ ప్రపంచమున ఎద్దియును
ండనేరదు మోక్షము కేవలము గజేంద్రునివరకే పరిమితమై
ుండలేదు సమస్త మానవులును, వేయేల సమస్తభూత
ట్లును అట్టి మోక్షపదమును బడయుటకు పరిపూర్ణమగు
్హత కలిగియున్నారు కాబట్టి త్వరపడి సర్వానుకూలము
నే శోభించు ఈ మానవజన్మయందే అట్టి విడుదలను
ధించివేయుట ఉత్తమము అట్లు సాధించువారే ధన్యులు,
తార్థులు

రాత్రిపూట ఎలుకబోను సమీపమునకు ఎలుకవచ్చి
దుంచబడిన భోజ్యపదార్థముయొక్క ఘుమఘుమ వాసనను
రముసుండియే ఆఘ్రాణించుచు, ఆ రుచికరపదార్థమును
రముసుండియే వీక్షించి దాని యాకర్షణకులోనై,
ందబోలికలలో నూగిసలాడుచు పరుగు పరుగున లోన
వేశించును. అట్లు ప్రవేశించి ఆహా! ఈ రోజు ఎంత
నము! ఎటువంటి రుచికర భోజ్యపదార్థము నాకు లభించి
! అని మురిసిపోయి మెల్లగా దాని చెంతకరిగి నోటితో
పదార్థమును కొఱకును. తత్క్షణమే బోనుతలుపు పడిపోవును.

చప్పుడికి ఎలుక దద్దరిల్లి పోవును వెంటనే ఆ తినుబండార
...ను వదలిపెట్టి బోనులో ఇటునటు తిరుగాడును. కాని బయ
...కు పోవుటకు మార్గము కనబడదు పారిపోవుటకు దారి
...వటను దానికి కానరాకుండును. నేను బంధనమున తగు
...కొంటిని అని పూర్ణముగ నిశ్చయించుకొనిన ఆ ఎలుక
...ధవిముక్తికై ప్రయత్నించునే కాని సమీపమున ఉన్నప్పటి
ఆ భోజ్యపదార్థమును కాంక్షింపకుండును. ఇదియే గొప్ప
చమత్కారము

ఏ పదార్థముకొఱకై కొద్దిక్షణముల క్రిందటనే తొందరగ
...లపించెనో దేనిని తన జీవితముయొక్క సర్వస్వముగ
...భావించెనో అట్టి రుచికర వస్తువు చెంతనే యున్నప్పటికిని
ఉదాసీనము అజ్ఞానిని అపేక్షింపక "ఎట్లు తప్పించు
...కొందునా అని మాత్రమే విచారించుచుండును దీనికి కార
...ణము తాను బంధనమున ఉన్నట్లు తెలిసికొనుటయే.

అట్లే జనులలో పెక్కురు మోక్షముకొఱకై ప్రయ
...త్నము సలుపకుండుటకు కారణము వారు బంధనమున ఉన్నా
...రని తెలిసికొనక యుండుటయే యగును. మాకు బంధన
...మియును లేదు మేము స్వాతంత్ర్యులము అని జనులు
...తలంచుచున్నారు. వాస్తవముగ దేహమును ధరించుటయే
...బంధనము. కాళ్ళు పుట్టుకలందు తగుల్కొనుటయే బంధనము
...కాల క్రియలను చేయు చుండుటయే బంధనము

నాలుగు మూరల పొడవుగల ఒక పాంచభౌతిక జడపదార్థము (శరీరము)నందు చిక్కుకొనిపోవుట బంధనము కాక మరియేమి! కొద్ది సంవత్సరముల పరిమితిగల కాలము (ఆయుస్సు) నకు లోబడియుండుట బంధనముకాక మఱియేమి? అట్లే తాను చేసిన కర్మకు వశుడై సుఖదుఃఖములమధ్య ఊగిసలాడు చుండుట బంధనముకాక మఱియేమి?

దీనినుండి తప్పించుకొనుటకై ప్రయత్నించువాడే మానవుడు. మా అనగా అజ్ఞానము. న అనగా లేకుండ వ అనగా వర్తించువాడే మానవుడు. బంధవిముక్తికై అనవరతసాధన గావించువాడే మానవుడు. అనిత్యమై దుఃఖ ప్రదమైనట్టి ఈ లోకమున జన్మించిన ప్రతిప్రాణి నిత్యమై సుఖప్రదమైనట్టి వస్తువేదియో చక్కగ విచారించి అద్దానిని బడయుటకై నిర్విరామముగ ప్రయత్నించవలెను.

అనిత్య మసుఖం లోకమిమం ప్రాప్య భజస్వమామ్ అని గీతాచార్యుడు చెప్పిన చందమున ఈ ప్రపంచమున జన్మించిన ప్రతి మానవుడు శాశ్వత పరమాత్మ కొఱకై అన్వేషించుట ధర్మము. ఏలయనగా వివేకవంతు డెవడున్ను అనిత్యవస్తువును దుఃఖకర వస్తువును కాంక్షించడుగదా! ఈ ప్రపంచమున శాశ్వతవస్తువు ఒక్క పరమాత్మయే. సమస్త ప్రాణికోట్లయొక్క హృదయాంతరాళమున వెలుగొందు సచ్చిదానంద పరబ్రహ్మమే శాశ్వతవస్తువు. అద్దాని కొఱకై అన్వేషించి నశ్వరదేహము తాను కాదని నమ్మి అట్టి

శాశ్వత పరమాత్మయే తానని గ్రహించి అహర్నిశములు ఆ స్వస్వరూపమున నెలకొని యుండుటయే ముక్తి. అదియే శాశ్వత కైవల్యము

కాబట్టి తాను జననమరణ రూప బంధమున తగుల్కొని యున్నాడనియు ఎన్నిజన్మలనుండియో పుట్టుట, చచ్చుట గర్భనరకాదులను అనుభవించుట మొదలగువానిచే విసిగి వేసారియున్నాడనియు దేహరూప ఉపాధిని గ్రహించినందువలన కర్మవశాత్తు సంభవించు నానావిధ యాతనలను అనుభవించవలసి వచ్చుచున్నదనియు గ్రహించి ఈ బంధనమునకు ఈ బానిసత్వమునకు కారణము అజ్ఞానమే యనియు స్వస్వరూప విస్మృతియే యనియు తలంచి జ్ఞానప్రాప్తిచే అట్టి అజ్ఞానమును తెగద్రుంచివేసి నిరంతర స్వస్వరూప ఆత్మస్థితిచే పరమానందమును జీవు డనుభవించవలెను. పెద్యేల| తాను బంధమున నున్నానని గుర్తెరింగి బంధవిముక్తికై వలయు యత్న మాచరించవలెను. ప్రాపంచిక భోగవిలాసములకు స్వస్తిచెప్పి మనస్సును అంతర్ముఖముగ త్రిప్పి ధ్యానాద్యనుష్ఠానములచే ఆత్మయందు నెలకొల్పి మహత్తరబ్రహ్మానందానుభూతిని బడయుచుండవలెను. ప్రయత్నపూర్వకముగ మాయను జయించవలెను. మాయ యొక్క స్వరూపమేదియో ఈ సందర్భమున ఒకింత విచారించెదము

1 భగవంతుని మఱచుటయే మాయ. ఆత్మస్వరూపమును విస్మరించుటయే మాయ.

2. జడమగు దేహమును చైతన్యమని యెంచి అదియే తానని భావించుటయే మాయ

3 కల్పితమగు జగత్తును సత్యమని తలంచుటయే మాయ.

4 సత్యమగు భగవంతుడు లేడని త్రోయించుటయే మాయ

5 నిత్యశుద్ధ బుద్ధ ముక్తమగు ఆత్మను మఱచుటయే మాయ

6 దుఃఖమిశ్రితమైన విషయసుఖము గొప్పదని తలంచి దాని వెంట పరుగిడుటయే మాయ

7 ఉన్నది లేదనియు లేనిది ఉన్నదనియు తలంచి లే దానికై ప్రాకులాడుటయే మాయ

8 దారాపుత్రాదులు, బంధుజాలము ఎల్లప్పుడు తనవెంట వచ్చుదురని భావించుటయే మాయ

9. ఇంద్రియములకు దాసానుదాసుడై అవి చెప్పినట్లు నడచుటయే మాయ

0. బహుజన్మార్జిత దుష్టవాసనలకు లోబడి వాటి ప్రేరణలకు లొంగిపోవుటయే మాయ

1 స్వల్ప సుఖముకొఱకై అనంత దుఃఖమును కొనితెచ్చుకొనుటయే మాయ

2 తాను చేయునది తప్పని తెలిసియు దానినే చేయుచుండుటయే మాయ

18 ఈ [illegible] గాపక కరిగియుండ నిజముగ చూచుటయే మాయ

14 ఎన్ని యోగాభ్యాసములను చేయుచున్నను మొట్టమొదట తానెవరో తెలిసికొనకపోవుటయే మాయ

15 అనిత్యమైనదానిని నిత్యముగను అపవిత్రమైనదానిని పవిత్రముగను దుఃఖభూయిష్టమైనదానిని సుఖవంతముగను, అనాత్మ వస్తువును ఆత్మగను, తనకంటె వేఱుగనున్న దానిని తన రూపముగను భావించుటయే మాయ

ఈ పదునైదు విధములగు మాయలన్నియు చేరి మహామాయగా పరిణమించి అనాదికాలము నుండియు జీవుని వేధించుచున్నవి కంటికి పొరయున్నచో ఎదుటనున్న వస్తువులెట్లు కనబడవో కల్లు త్రాగినవాడు మైకముచే నెట్లు తప్పటడుగో అట్లే మహామాయచే నావరింపబడినవాడున్న సత్యవస్తువును కనుగొనలేకయున్నాడు మాయాజనిత భ్రాంతిచే నావృతుడై అతడు విశ్వమును మరియొక రీతి గాంచుచున్నాడు తాను గాంచినదే సత్యమని వాదించుచున్నాడు ఇదియంతయు మాయయొక్క ప్రభావమే అయియున్నది మాయ తొలగనంతవరకు జీవునకు శాంతిలేదు సుఖములేదు.

మమ మాయా దురత్యయా — నా మాయ తరం శక్యమైనది కాదు దాటుటకు కష్టసాధ్యమైనది — అనియు [illegible]

నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ దానిచే కప్పబడిన
వాడు మాయాతీతమైన అవ్యయమగు నా స్వరూపమును
తెలియజాలడు — అనియు ఈ మహామాయను గూర్చి
శ్రీకృష్ణపరమాత్మ గీతయందు పేర్కొనియున్నాడు అయితే
దానిని గుఱించి ఎవరును భయపడ నక్కఱలేదనియు— మా
మేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తితే నన్ను
(పరమాత్మను) ఆశ్రయించినవారు ఈ మాయను అవలీలగ
దాటివేయగలరనియు భగవానుడు ధైర్యము చెప్పెను

కావున మాయ అనగా నెట్టిదో దానిని తొలగించు
కొనుట ఎట్లో మానవుడు తప్పక తెలిసికొనవలసియున్నాడు
జనులలో నానా తరగతులవారు కలరు కొందరు మాయచే
కప్పబడియున్నను ఆ విషయమును తెలియకయే యుందురు
ఇక్కారణమున వారు అజ్ఞాని నివారణమునకై ఒకింతైనను
ప్రయత్నము చేయకుందురు వీరు కనిష్ఠులు. మఱికొందరు
తాము మాయచే, అజ్ఞానముచే కప్పబడియున్నట్లు తెలిసి
కొనియు దానిని తొలగించుకొనుటకై ఒకింత ప్రయత్నమాచ
రించి లక్ష్యమును చేరకయే తమ ప్రయత్నమును విరమించు
చుందురు వీరు మధ్యములు ఇక మూడవతరగతివారు తమ్ము
కప్పియున్న మాయను విచ్ఛిన్నము చేయుటకై తీవ్రతర సాధ
నల నొనర్చుచు విజ్ఞాన వైరాగ్యాది అస్త్రశస్త్రములచే దాని
నెదుర్కొని దాని దర్పమును అణంచి మాయాచ్ఛేదనమును
తమ లక్ష్యమును ఈ జీవితమునందే సాధించివైచి అపరోక్ష

రహితులై ఆత్మ పకాశమయులై పరమానందయుతులై వెలుగొందుచుందురు. వీరు ఉత్తములు

మాయయొక్క స్వరూపమును చక్కగ నెఱింగి దాని టక్కులను యుక్తులను నిశితబుద్ధితో బాగుగ గమనించి శత్రువుయొక్క బలము ఎచట కేంద్రీకృతమై యున్నదో వివేకముతో గ్రహించి కీలు తెలిసికొని వాతపెట్టినట్లు అనంగ శస్త్రేణ దృఢేన ఛిత్త్వా అని భగవానుడు పేర్కొనినట్లు అసంగరూప విజ్ఞానాస్త్రముచే సమూలముగ మాయాభంగ మొనర్చి ఉత్తమమానవుల తరగతిలో చేరుటకే కృతనిశ్చయులు కావలయును. ప్రయత్నరహితులైయున్నవారిని మాయ ఒక ఆట ఆడించును. వారి అంతు చూచును. వారిని ఎంత ఏడిపించవలెనో అంత ఏడిపించును. దాని దుష్ప్రభావముచే కన్నీళ్లు కాలువలై విలపించిన వారెందరో కలరు. జీవితము పరమ దుర్భరమైపోయి ఆత్మహత్యకు కూడ పాల్పడిన వారెందరో కలరు. కావుట్టి మాయయొక్క స్వరూప మెట్టిది ! దాని బెడదను తప్పించుకొను మార్గము లెయ్యవి ? దానిని సమూలముగ విధ్వంస మొనర్చుటకు ఉపాయమేమి ! అను విషయములను ప్రతిమానవుడును ఈ జీవితమునందు తప్పక తెలిసికొనవలసి యున్నాడు

ప్రతి దినము రాత్రి నిద్రించిన తరువాత ఒక విచిత్రమైన అనుభూతి జనులకు కలుగుచుండును. అదియే స్వప్నము. ఆ స్వప్నకాలమున ఏదేని కనుపించుచుండునో అస్వప్నకాల

మఱుగుచు ఎన్నో అని ...యము ఆ సమయమున సత్యముగనే తోచుచుండును మేలుకొనిన పిదప ఆ కలయు అసత్యమని తెలిసిపోవును ఒకానొకప్పుడు కి స్వప్నమున గొప్పనష్టము సంభవించినట్లుగాని వ్యాధి తగుల్కొనినట్లుగాని ఎంతో క్రూర జంతువులు తరుముకొనివచ్చుచున్నట్లుగాని అనుభవము కలిగినచో అతఁడెంతయో పరితాపపడుచుండును అతని గుండె దడదడలాడుచుండును ఆ రాత్రి అతడు పొందు శరీరక్లేశము మనః క్లేశము చెప్పతరముకాదు ఆ దుఃఖమంతయు తొలగుటెట్లు? ఏ ప్రక్రియచేత ఆక్లేశమంతయు సమూలముగ అంతరించి పోగలదు? మేలుకొనుటయే ఆప్రక్రియ మేలుకొనినవానికి స్వప్నమందలి బాధలన్నియు తుడిచిపెట్టుకొని పోగలవు ఇతరమైన నివారణచర్యలన్నియు తాత్కాలిక ఉపశమనమును కలుగజేయునేకాని శాశ్వత దుఃఖరాహిత్యమును కలుగజేయజాలవు

అట్లే మహామాయచే గ్రసింపబడిన ప్రతిజీవియు వాసనావశమున ఆయా శరీర ఇంద్రియ మనోబుద్ధ్యాదిరూప ఉపాధిద్వారా ఒకానొక దృశ్యప్రపంచమును వీక్షించుచున్నాఁడు ఉపాధినిబట్టి మనస్సునుబట్టి ఇంద్రియములనుబట్టి వాసనలనుబట్టి ఆయా దృశ్య ప్రపంచముకూడ వేఱువేఱుగ కాన్పట్టును దేవతలకు ఒక విధముగను మానవులకు ఒక విధముగను జంతువులకు ఒక విధముగను, కృమికీటకాదులకు ఒక విధముగను ఆ ప్రపంచము దృగ్గోచరమగు

చుండును. ఇదియంతయు సత్యమని వారువారు భావించుచు ఆ ప్రపంచమున తాము ననుభవించు సుఖదుఃఖానుభూతు లన్నియు సత్యములని తలచుచు సుఖముచే పొంగిపోవుచు దుఃఖముచే కుంగిపోవుచు చంచల అశాంతికర జీవితమును గడుపుచున్నారు. ఈ అశాంతికి నివారణోపాయ మేమి? మేలుకొనుటయే అనగా జ్ఞానమును బడయుటయే. సమ్యక్ జ్ఞానమును బడయునంతవరకు స్వప్నలోకము నందువలె ఏదియోగాయొక దుఃఖము జీవుని వెన్నంటుచునే యుండును. తన యథార్థ స్వరూపమును (ఆత్మను) తాను ఎంత శీఘ్రముగ తెలిసికొనిన సంసార దుఃఖము అంత శీఘ్రముగ అంతరించిపోగలదు. శ్రీ శంకరాచార్యులవారీవిషయమును ఈ క్రింది శ్లోకముద్వారా చక్కగ విశదీకరించుచున్నారు —

విశ్వం దర్పణదృశ్యమాననగరీతుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథా నిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే

ఈ ప్రపంచము అద్దములో ప్రతిబింబించిన పట్టణము వలె గానవచ్చుచున్నది. వాస్తవముగ ఇది అసత్యమైనను సత్యముగ తోచుచున్నది. ఎట్లనిన నిద్రావస్థయందున మన జడం తనయందే ఒకానొక లోకము కల్పించుకొనుచున్నను

గాని తనకంటె బయటను తనకంటె వేఱుగను చూచుచు
టి సత్యమని భ్రమించుచు నున్నాడు మేలుకొనిన పిదప
లోకము తనకంటె అన్యముకాదనియు తనయందే మాయచే
ల్పింపబడినదనియు నెట్లు తెలిసికొనుచున్నాడో అట్లే
జాగ్రత్తునందు కానుపించు ప్రపంచమున్ను సత్యముగ
ంచినను జ్ఞానప్రాప్తి సమయమున తనయందే కల్పితమైన
ను వాస్తవముగ తనకంటె అన్యము కానట్లును తెపుడు
లిసికొనగల్గుచున్నాడు. అట్టి మహోన్నతజ్ఞానమును ప్రసా
దించు గురుదేవులగు శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము."

అట్లే ఆత్మబోధ యను గ్రంథమునందును శ్రీ శంకర
భగవత్పాదులవారు ఈ స్వప్నదృష్టాంతమును అత్యంత రోచక
ముగ ప్రతిపాదించినారు.—

సంసారస్స్వప్నతుల్యో హి
రాగద్వేషాది సంకులః
స్వకాలే సత్యవద్భాతి
ప్రబోధేఽసత్యవద్భవేత్

"అనేక రాగద్వేషములతో గూడిన ఈ సంసారము
(ప్రపంచము) స్వప్నమును బోలియున్నది. ఇది అజ్ఞాన కాల
మున సత్యముగా తోచినను జ్ఞానము కలిగినపుడు కేవలము
మిథ్య అని తేలిపోగలదు."

ఆధ్యాత్మ విద్యాక్షేత్రమునం దీ స్వప్నదృష్టాంతమునకు గొప్ప ప్రాముఖ్యత కలదు. కనుకనే ఆత్మానుభూతిని బడసిన మహానీయులు తరచు తమ రచనలందు తమ ప్రబోధములందు ఈ దృష్టాంతమును విస్పష్టముగ నుదహరించుచుందురు. యోగవాసిష్ఠమున వశిష్ఠమహర్షి శ్రీరామచంద్రున కుపదేశించునపుడు ఈ స్వప్నదృష్టాంతమును దాదాపు వందపర్యాయములు చెప్పియుండవచ్చును. దీనిలో నున్న విశేషమేమనగా ఇది ప్రతివ్యక్తికి ప్రతిదినము ఏదియో ఒక సమయమున ప్రత్యక్షముగ అనుభవమునకు వచ్చుచునేయుండును. కళ్ళార చూచిన వస్తువులు ప్రత్యక్షముగ కానుపించిన లోకము ఒక్క క్షణములో కాకుమారై అదృశ్యమై తిరోహితమై పోవుచుండును. కనుకనే ఈ స్వప్నదృష్టాంతము ఆధ్యాత్మ ప్రబోధములందు మహోపయుక్తమైనది, శక్తివంతమైనది. ప్రత్యక్షముగ వస్తువుకానుపించినప్పటికిని అది కల్పితమేయని ఋజువు చేయుటకు ఈ స్వప్న దృష్టాంతమునకు మించిన దృష్టాంతము వేఱొకటి లేదు. కాబట్టి గురువులు తమ శిష్యులకు పరమార్థవిద్యను బోధించునపుడు దీనినే ప్రధానముగ ఆశ్రయించుచున్నారు.

ఈ జగన్మాయయు స్వప్నమువలె జనులను వంచించి సంసార మహార్ణమున జనన మరణ రూపము సుడిగుండములనువారిని పడద్రోసి యమయాతనలను పెట్టుచుండ విజ్ఞుడగువాడు గ్రుడ్లప్పగించి చూచుచు ఊరకయుండగలడా? వెంటనే

సద్గురువున. విరాజించి ఈ మాయామేఘముల ప్రభంజ
నము వంటి బ్రహ్మజ్ఞానమును బడసి జీవితమును కృతార్థ
మొనర్చుకొనుము. కానిచో తన నిజస్వరూపమేదియో
ఈ జగత్తు ఎటేర్పడినదో ఈ జగద్భ్రాంతి ఎట్లు తొలగ
గలదో ఈ మొదలైన విషయములన్నిటిని చక్కగ తెలిసికొని
గురూపదిష్ట మార్గము ననుసరించి సాధించి తరింపనేని అట్లు
చేయనిచో ఈ మహామాయ ఘంటను ఎన్నిరో జన్మలు
జీవుని వెంట డి వేధించగలదు. కాబట్టి విజ్ఞులెల్లరు శుభస్య
శీఘ్రం అనునట్లు పరమార్థక్షేత్రమున వెంటనే అడుగులిడి
అకుంఠిత దీక్షతో గొప్ప అధ్యవసాయముతో స్వస్వరూప
విచారణాది సాధన లవలంబించి స్వప్నదృష్టాంతము మొద
లైనవానిని గురించి చక్కగ పర్యాలోచించి మాయతో
ప్రకృతితో అవిద్యతో అజ్ఞానముతో జరుగు ఈ భీషణ
సంగ్రామమున విజయమును చేబట్టుదురుగాక!

పెద్దల సాంగత్యముచే మాయయొక్క మర్మమెంతెం
కలు తెలిసికొని వాతపెట్టునట్లు ఆత్మజ్ఞానముయొక్క సహాయ
ముచే ఆ మాయను అంతమొనర్చి ఆత్మసామ్రాజ్యమునకు
అధినేతలై వర్తించవలయును

ప్రపంచములో లేనిది ఉన్నట్లు ఎచటనైన గోచరి
చునా! గోచరించును. ఇంద్రధనుస్సు రజ్జుసర్పము ఆకాశ
నీలత్వము స్వప్నపదార్థములు ఎండమావులలోని జలము నదీ
జలమందు ప్రతిబింబించిన సిగ్ధవృక్షాదులు, స్థాణుపురుషుడు

ఇంద్రియములయందలి వస్తువులు పెద్దవైనవియు చిన్నవిగను వేర్వేరుగను కన్పట్టు గోచరించును. వానికొరకై తెలివి యుక్తుడైనవాడు ప్రయత్నించునేకాని తెలివితక్కువవాడు కాదు. ఆ పదార్థములన్నియు నేత్రములకు ప్రత్యక్షముగ కానుపించినను, వివేకవంతునకు వానియెడల గ్రాహ్యబుద్ధి ఉదయించదు, కారణము అవి యథార్థముగ లేనివయని అతనికి తెలియును. కాబట్టి ఒక వస్తువును గ్రహించుటకు ముందుగా అది సత్యమైనదా, కాదా? దానివలన మనుజునకు శాంతిసుఖములు కలుగునా, లేదా? దానివల్ల సుఖమెంత? దుఃఖమెంత? మానవజీవితమునకు అది ఎంత ప్రయోజనకరము? — ఈ మొదలగు ప్రశ్నలను వేసికొనవలసియుండును. వివేకవంతుడగువాడు చేయదగిన మొట్టమొదటి పని యిదియే.

ప్రదృశ్యతే వస్తుని యత్ర దోషః
న తత్ర పుంసోఽస్తి పునః ప్రవృత్తిః

అని కాళిదాసు వచించిన విధముగ పదార్థమునందు దోషము గానుపించినచో ఇక దానియెడల మనుజునకు ప్రవృత్తి సంభవింపదు. దానియందలి అతిగొప్పటక్కరికి ఇక ఆకర్షింపబడడు.

ఈ దృశ్యప్రపంచమునందలి సమస్త పదార్థములందును రెండు దోషములు కలవు. అవి స్వతస్సిద్ధముగ వానియందు కలవేకాని ఒకరు కల్పించినవి కాని, బలాత్కారముగ ఆపాదించినవికాని కావు. అవియే (1) నశ్వరత్వము (2) పూర్ణ

సుఖరాహిత్యము. ప్రపంచ మందలి ఏ వస్తువు కూడ శాశ్వతము కాదు. రేపో మాపో నశించిపోవును. కాలగర్భమున శీర్ణమై శీర్ణమై పోవును — ఇది ఒక దోషము. రెండవది ప్రపంచమందలి ఏ పదార్థమున్ను పూర్ణసుఖమును కలుగజేయజాలదు. ఏ ఒకింతసుఖము దానియందు తోచినప్పటికిని అది కాలక్రమమున దుఃఖముగా పరిణమించుటగాని అదృశ్యమై పోవుటగాని సంభవించుచున్నది. కనుకనే శ్రీకృష్ణభగవానుడు గీతయందు దృశ్యపదార్థములందలి ఈ రెండు దోషములను ఈ ప్రకారముగ ప్రశస్తి చూపించెను.

1) అనిత్య మసుఖం లోకమ్
2) దుఃఖాలయ మశాశ్వతమ్

మరియొక సందర్భమున దుఃఖదోషానుదర్శనమ్ అని పలికి ఓ అర్జునా! దృశ్యపదార్థములందుగల క్షణికత్వ దుఃఖజనకత్వాది దోషములను మరల మరల చింతన చేయవలయును అని ఉద్ఘాటించెను.

కాని మాయాప్రభావముచే జనులకు దృశ్యపదార్థములందు నిగూఢములైయున్న ఈ దోషములు ఏమాత్రము కానవచ్చుటలేదు. అందుచేతనే వారు వానివెంట పరుగిడుచు అహర్నిశములు ఆ ప్రతిబింబ సుఖములకొరకే శక్తియుక్తులు వెచ్చించుచు అమూల్యమైన మానవజీవితమును వ్యర్థపఱచుచున్నారు.

అహో అజ్ఞజనాజ్ఞతా!

ఆహా! అజ్ఞానుల ఈ మోహవిలాసము ఎంత ఆశ్చర్యకర మైనది! అని శ్రీ శంకరాచార్యులవారు మాయాప్రవాహమున కొట్టుకొని పోవుచున్నవారిని జూచి విస్తుపోయిరి 'మోహముద్గరము' అను శీర్షికతో వారు కొన్ని చక్కని శ్లోకములనుకూడ వ్రాసి మాయపై గదాప్రహారములు గావించిరి

మాయకు లోబడుట అజ్ఞుల కార్యము మాయను తెలిసికొని దానిని మటుమాయము చేయుట విజ్ఞుల కార్యము మాయకు లోబడినవాడు ప్రకృతికి దాసుడై అద్దాని చెప్పు చేతలలో మెలంగుచుండును. మాయను జయించినవాడు ప్రకృతిని ధిక్కరించి సాక్షాత్ పరమేశ్వరుడై మెలయు చుండును. మాయకు వశుడైనవాని దృష్టికి ఈ ప్రపంచ మందలి భోగవిలాసములు ఎంతయో ఆకర్షణీయములుగ గన్పట్టును. అవి యన్నియు శాశ్వతములని రమణీయములని సుఖవంతములని అతడు తలంచుచుండును. వాని తళుకు బెళుకు లకు లోబడిపోయి పగలనక రాత్రనక వానికొరకై ప్రాకు లాడుచుండును. అట్టివాడు బాలురేయని శాస్త్రములు ఘోషించుచున్నవి —

పరాచః కామానమయన్తి బాలాః
తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్

అని కఠోపనిషత్తు తెలుపుచు విషయసుఖములను వెన్నంటు
వారు బాలురేయనియు వారు మృత్యువుయొక్క పాశము
నకు లోబడి యుందురనియు ఘంటాపథముగ పేర్కొనెను

బాలా ఏవాత్ర మిచ్ఛన్తి
ఫలం ముకురబింబితమ్

అద్దములో ప్రతిబింబించిన ఫలమును భుజించుటకై పరువిడు
వాడు బాలుడే కాని విజ్ఞుడెట్లగును? కాబట్టి మాయయొక్క
మర్మమును తెలిసికొని ఈ జగత్పదార్థములు మనకల్పితములే
యని తెన్నగ నెఱిగి వానియెడల అహోరాత్రములు పరుగిడు
మను పాడుచేయక ఆ మనస్సునకు అధిష్ఠానమై ఆ మన
స్సునుకూడ వెలిగించునదై ఆ మనస్సునకు సాక్షియై తనరు
తన ఆత్మస్వరూపమునుగూర్చి ఒకింత పరిజ్ఞానము కలిగి
అద్దానియందు కొంతసేపైనను నిలుకడ కలిగియుండుటను
అభ్యసించినచో జీవితము ఆనందదాయకమై చెన్నొంద
గలదు మనస్సుయొక్క కదలికయే బంధము మనస్సు
యొక్క నిశ్చలత్వమే మోక్షము కావున మనముకూడ
మాయకు వశుడుకాక ప్రతిదినము కొంతకాలమైనను ధ్యాన
శీలురై మనస్సును బహిర్ముఖముగ పోనీయక, అంతర్ముఖ
మొనర్చి ఆత్మయందు స్థాపించుటకు బాగుగ అభ్యసించ
వలెను. జీవితముయొక్క పరమావధి ఆత్మసాక్షాత్కారమే
యని జ్ఞప్తియందుంచుకొనవలెను మానవునియొక్క ధర్మము

లను గాఁగ [illegible] శాయిశ కలా
ప్రయత్నించవలెను

పూర్వము నొక యక్షుఁ [illegible] ధర్మరాజును ఈ ప్రశా రము ప్రశ్నించెను. [illegible] ప్రపంచములో ఆశ్చర్య కరమైన విషయము [illegible] అన్నిటి కంటె ఆశ్చర్యకరమైన విషయమేది? అని ప్రశ్నకు యుధిష్ఠిరు డిట్లు సమాధానము చెప్పెను —

అహన్యహని భూతాని గచ్ఛన్తీహ యమాలయమ్
శేషాః స్థావరమిచ్ఛన్తి కిమాశ్చర్య మతఃపరమ్

ప్రతిదినము ఎందరో ప్రాణులు యమసదనమునకు పోవు చున్నారు (చనిపోవుచున్నారు) కాని తక్కినవారు మేము మాత్రము అట్లు పోవువారముకాదు ఆచంద్రతారార్కముగ ఇక్కడే పడియుందుము అని తలంచుచుందురు ఇంతకు మించిన ఆశ్చర్యకరమైన విషయము మఱియొకటి యేది కలదు ? — మాయాప్రభావముచే జనులకు అనిత్యమైనది నిత్యముగా తోచుచుండును. వివేక జ్ఞానముచే అనిత్య మును అనిత్యముగను నిత్యమును నిత్యముగను వీక్షించుటకు అభ్యసించువారి జీవితము ప్రకాశమయముగ నుండును తక్కినవారి జీవితములు అంధకారబంధురముగను దుఃఖభూయిం. ష్ఠముగను నుండును జనకమహారాజు విచారణచే ఇక్

సమ్యక్ జ్ఞానమును తెన్నగ బడసి వ్యవహార నిమగ్నుడై యున్నప్పటికిని పరమశాంతిని బడయగల్గెను

ప్రయాతా పాంసువద్భూపా క్వ ధృతిర్మమ జీవితే

నేను మహారాజను నా తండ్రి మహారాజు నా తాత మహారాజు నా ముత్తాత మహారాజు అయితే ఆ నా పితరులందఱును ఇపు డెచటి కేగినారు? కాలమను ఝంఝామారుతమున ధూళికణములవలె వారందఱును కొట్టుకొనిపోయిరి ఇక నా జీవితమా శాశ్వతము? ఇట్టి అల్పజీవితమున అహంభావమేల? ఈ రాజ్యమును గూర్చిన సంపదలను గూర్చిన డంబమేల? ఇవన్నియు ముణ్ణాళ్ళ ముచ్చట : వీనిని గూర్చిన వ్యామోహ మేమాత్రము కలిగియుండగూడదు ఇవి అశాశ్వతములు శాశ్వతమైన ఆత్మనుగూర్చి తెలిసికొనుటయే మానవుని కర్తవ్యము అట్టి ఆత్మజ్ఞానమే మానవునకు పరిపూర్ణశాంతిని ప్రసాదింపగలదు —ఈ ప్రకారముగ విచారణ చేసి జనకమహారాజు జ్ఞానమును బడసినవాడై ఐహిక పదలందు వ్యామోహమును త్యజించినవాడై మహోన్నతమగు మోక్షపదవిని చేబట్టెను

మాయయొక్క పన్నాగములకు జనకుడు మోసపోలేదు విచారణాబలముచే వాని నెదుర్కొని విజయమును గాంచెను. అట్లే బుద్ధదేవుడున్ను మారుని జిత్తులను ముందుగనే తెలిసికొని సమ్యక్ జ్ఞానముచే వానినన్నిటిని పడగొట్టి వైచి మహత్తరమగు నిర్వాణ పదవిని అలంకరించెను. ద్రష్టిని

సమయమున నోసర్పుకొని తత్ప్రభావముచే ఉన్నదానిని
న్నట్లుగను లేనిదానిని లేనట్లుగను తెలిసికొని అమ్మహానీ
యలు దుశ్ఛేద్యమగు మాయాశృంఖలమును విచ్ఛిన్న
మునర్చి పరమశాంతిని బడసిరి తక్కినవారు కూడ ఆ ప్రకా
ము జ్ఞానాంజనముచే మాయాతిమిరమును పోగొట్టుకొని
పంచమును బ్రహ్మమయముగ గాంచుటను అభ్యసించినచో
వితమును ఆనంద డోలికలలో నూగునట్లు చేసికొనగలరు

అయితే సాధకులు తమ సాధనయందు అతిజాగరూకులై
ర్తించవలెను ఏమరుపాటు పనికిరాదు టార్చిలైటు వెలుగు
న్నంతవరకు చీకటి దరిదాపునకు కూడ రాకుండును. లైటు
రిపడే తడవుగా ఎక్కడనో దాగుకొనియున్న తమస్సు
క్కున్మది వచ్చి మీదపడును నీటిలో స్నానము చేయ
ంచినవాడు పాచిని ప్రక్కకునెట్టి మునిగి పైకి లేచినచో
తల వెంటనే పాచివచ్చి ఆవరించును

యథా ప్రకృష్టం శైవాలం క్షణమాత్రం న తిష్ఠతి
ఆవృణోతి తథా మాయా ప్రాజ్ఞం వాపి పరాఙ్ముఖమ్

) శ్రీ శంకరాచార్యులవారు వివేకచూడామణిలో ఈ సత్య
నే నిరూపించియుండిరి శ్రీ వసిష్ఠ మునీంద్రుడున్ను
/రామచంద్రునకు ఈ రహస్యమునే బోధించుచు మాయా
విషయమున బహు జాగరూకులై యుండవలెనని ఈ క్రింది
శమ ద్వారా హెచ్చరిక చేసెను —

తవ నాశహితం చిత్తం కాయః కవల మవ్యతి
సావధానస్య బుద్ధస్య శోకః కిం కరిష్యతి

ఓ రామచంద్రా! ఎరిగించెదను అవ్యగ్రముగ నున్నను
శమాది పద్ధతులను! అనగా ఓ మనసా ఎచ్చి అనూరంతి
ముగి మాదనపి బ్రహ్మగిపైచును కారి వ్యాజాగ్రత
నుండలెను సావధానచిత్తుండగు దుననిని మాయా
పిశాచము ఏమియు చేయగలేద

కాబట్టి సాధకుడగువాడు విచారణచే వస్తుతత్త్వ
మును చక్కగ తెలిసికొని జడమును జడముగను చైతన్య
మును చైతన్యముగను గుర్తించి నశ్వరములగు దేహాది
దృశ్యపదార్థములపై మమత్వమును వ్యామోహమును విడ
నాడి ప్రాపంచిక విషయభోగముల యెడల విరాగభావమును
గలుగజేసికొని మాయను దరికి చేర్చక సత్యమగు ఆత్మ
యందే మనస్సును నెలకొల్పి దివ్యమగు ఆనందానుభూతిని
శీఘ్రముగ బడయుటకై యత్నశీలుడు కావలయును మాయ
తనయందు కల్పితమైన మిథ్యావస్తువని నిశ్చయించి
బలీయమగు ఆ మాయను లోబరచి దానికి అతీతుడై వర్తించ
వలెను. మాయా విజయమే మానవతకు చిహ్నము.

5 జన్మ సార్థకత

అది మహాభారత సమయము కురుక్షేత్ర రణరంగమున
ఘోరాతిఘోర యుద్ధము జరుగుచుండెను వ్యాసులవారు ఆ

ఏ ఈ పోవుచుండి త్రోవలో ఒక అపూర్వ
ది వ్యాస వారు పోవుచుండ దారిలో
మున ఒక చిన్నపురుగు అతివేగముగ ప్రతికూ
లకు అడ్డముగా పోవుచుండెను వ్యాసులవారికి
కలిగినది ఈ చిన్నప్రాణి ఇంత వేగముగ ఇంత
ఏల పరుగిడుచున్నది? దీనికి కారణమేమి? అని
సమీపమునకేగి మహాత్ముడు తన శక్తిని దానికి
ఋషిసత్తము డిట్లు ప్రశ్నించెను — ఓ పురుగు
నేటి దర! ఇంత వేగిరపాటుతో ఏల పరు
గు? అందులకు పురుగిట్లు సమాధాన మొసం
త్మా! తమకు తెలియనిది ఏమున్నది! దూర
మార్గముపై ఒక రథము అతివేగముగ వచ్చు
ను గనుక నెమ్మదిగా పోయినచో ఆ రథచక్రముల
క్రింద పోవుదును కాబట్టి అదిరాక పూర్వమే ఈ
దాటివేయదలంచి త్వరితముగ పోవుచున్నాను
అను విని వ్యాసు లిట్లు ప్రశ్నించిరి — ఓ కీటకమా!
చిన్నప్రాణివి కదా! నీకు కూడ ప్రాణముమీద
? అప్పుడు పురుగు ఇట్లు సమాధాన మొసంగె

త్మా! తాము అంతయు తెలిసి వారు నేను
మున్నది! అయినను తమ అజ్ఞకు బద్ధుడై నా
లను తమ ముందు వ్యక్తపరచుచున్నాను —

ప్రాణికోట్లలో విషయసుఖములకు సంబంధించినంతవరకు చిన్న పెద్ద అను భేదా మేమియులేదు. అందరు జీవులు కర్మచే బద్ధులై సుఖము దుఃఖము అనుభవించుచున్నారు. మానవులు దేవతలు విషయసుఖము లెట్లు అనుభవించుచున్నారో అల్ప ప్రాణులమగు మేమున్ను అట్లే అనుభవించుచున్నాము. స్వాదిష్టమగు వస్తువును భుజించునప్పుడుగాని రమణీయమగు వస్తువును సందర్శించునప్పుడుగాని మనుష్యు డెట్లు ఆనంద మనుభవించునో అట్లే మేమున్ను అనుభవించుచుందుము. మానవుల కెట్లు సంతానము కలదో మాకున్ను కలదు. హయ్యో! ప్రాపంచిక సుఖమునకు సంబంధించిన విషయము మేము మానవులు దేవతలు అందరూ ఒకటే! పురుగు పలికిన ఆ గంభీర వాక్యములను విని వ్యాసులు సంతుష్టమానసులై అచ్చోటనుండి చనుచు ఆ సంఘటనను పురస్కరించుకొని ఆ మునివర్యుడు తదుపరి లోకమున కీ ప్రకారముగ తన సందేశమును వినిపించెను —

ఓ మానవులారా! ఓ ఉత్తమ జన్ములారా! విషయసుఖమే ప్రాణుల చరమ లక్ష్యమైనచో వారు మానవులుగా పుట్ట నవసరం లేదు. ఏ క్రిమికీటకములుగ జన్మించినను పరవాలేదు. అచటకూడ కావలసినంత విషయసుఖము కలదు. అచట కూడ ఇంద్రియార్థములగు శబ్దస్పర్శాదులను చక్కగ అనుభవించుటకు అవకాశము కలదు. మానవజన్మయో పరమార్థము తెలిసికొనుటకు ఏర్పడినది. బ్రహ్మరూప సాక్షాత్కార

మొదర్చుకొని జన్మసార్థకత బడయుటకే మానవజన్మ భగవంతునిచే ప్రసాదింపబడినది అట్టి అమూల్య జన్మను క్రిమికీటకాదు లనుభవించు ఐహికసుఖముననే వెచ్చించుట పాడికాదు పశువికారములందు పాడుచేయుట న్యాయముకాదు. దుర్వృత్తులకు గోను చేయుట ధర్మముకాదు కండు! తెలిసికొనుడు! ఆత్మసాక్షాత్కారమను నిజ కర్తవ్యమును సాధించి సార్థకజన్ములు కండు!

బాదరాయణుని ఈ దివ్యసందేశము జనులకు కనువిప్పు కాగలదు

సజాతో యేన జాతేన యాతి వంశః సమున్నతిమ్

ఎవడు తన్ను తాను తెలిసికొని తన హృదయమున వెలుగుచున్న ఆత్మజ్యోతిని సాక్షాత్కరించుకొనునో ఎవడు పరమ పవిత్రుడగు దైవానుభూతిని బడయునో అట్టివాడే వాస్తవముగ పుట్టినవాడు ఎవనివలన వంశము కులము దేశము ఉద్ధరింపబడునో అతడే పుట్టినవాడు ఎందరో పుట్టుచున్నారు గిట్టుచున్నారు చెట్లు పుట్టుచున్నవి. చేపలు పుట్టుచున్నవి మృగములు పుట్టుచున్నవి క్రిమికీటకాదులు పుట్టుచున్నవి కాని అవి పుట్టినట్లా? కాదు జన్మసార్థకతలేని జీవితము జీవితముకాదు వసిష్ఠ మహర్షి ప్రోక్తములగు ఈ క్రింది వాక్యము లిట్టి భావమునే వ్యక్తీకరించుచున్నవి —

జాతా స్త ఏవ జగతి జన్తవః సాధుజీవితాః
యే పునర్నేహ జాయన్తే శేషా జఠర గర్దభాః

పవిత్ర జీవితము గడుపువారే ఈ ప్రపంచమున వాస్తవముగ జన్మించినవారు మరియు జన్మరాహిత్యమునకు వలసిన సాధనలను చక్కగ ఆచరించి పునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మపదవిని పొందినవారే నిజముగ పుట్టినవారు తక్కిన వారు మానవులలో లెక్కి వరిగినవారు కాదు

కావున పుట్టిన ప్రతివారును తిరిగి జన్మబంధమున తగులొకనకుండ తప్పించుకొనుటకు ఉపాయమేదియో ఆలోచించ వలసియున్నది అజ్ఞానమున్నచో కర్మ తొలగదు కర్మ తొలగనిచో జన్మతొలగదు కావున అజ్ఞానము నిర్మూలమగుటయే జన్మకర్మల బారిద తప్పించుకొనుటకు ఏకైక ఉపాయము దేహరూప ఉపాధియందు సాక్షిభూతముగ వెలుగుచున్న ఆత్మను పరబ్రహ్మమును సాక్షాత్కరించుకొనుటయే జన్మబంధవినిర్ముక్తుడగుటకు చక్కని మార్గము కాబట్టి ముముక్షువగువాడు విషయ సుఖములకై ప్రాకులాడక అమూల్య సమయమును వాని కొరకు వెచ్చించక వానికై పసుగిడి క్రిమికీట కాదుల సామ్యమును బడయక మానవత్వమును కాపాడుకొని మానవత్వమునుండి మాధవత్వమునకు ఎగబ్రాకి సార్థక జన్ముడై వర్తించవలెను జీవితమున ఉత్తరాభిముఖుడై చనవలెనే గాని దక్షిణాభిముఖుడు కారాదు ఉత్తరాయణమునే అనుసరించవలెను గాని దక్షిణాయనమును కాద

అనాదియగు సంసారబంధనమున తగుల్కొని నానా యాతనలను అనుభవించుచు పుట్టుచు చచ్చుచున్న జీవుడు ఆ దుఃఖపరితాపమును భరించలేక శాంతికై మార్గమేదియని అన్వేషింపదొడగును పెద్దల నాశ్రయించి శాస్త్రపఠనచేయ మొకింత సంపాదించి తరణోపాయమును వెతకికొనును.

కిం మూఢ ఇవ తిష్ఠామి ప్రేక్ష్యేఽహం శాస్త్రసజ్జనైః

ఇంతకాలము నేనేల మూఢుడుగ వర్తించి కాలము నంతయును వృథాచేసితిని ఇప్పుడు బుద్ధి తెచ్చుకొని సద్గురువులను సచ్ఛాస్త్రములను ఆశ్రయించి ముక్తిమార్గము నన్వేషించెదను అని తలంచి ఆధ్యాత్మమార్గమున ప్రవేశించును ఇదియే జీవునకు ఉత్తరాయణము

అయనము అనగా మార్గము ఉత్తరాయణ మనగా ఉత్తరమార్గము. సూర్యుడు ఉత్తరాభిముఖుడై పోవు కాలము మహాపుణ్యప్రదముగ మహాపవిత్రముగ ఎంచబడుచున్నది కనుకనే ఆ దినమున జనులు గొప్ప పండుగను గొప్ప వేడుకను జరుపుకొనుచున్నారు అదియే సంక్రాంతి పండుగ పండుగలన్నిటిలో అది ముఖ్యమైనదిగా భావింప బడుటవలన దానిని పెద్ద పండుగ అనియు పేర్కొనుచుందురు

అట్లే జనులు ఎప్పుడు అధోమార్గమును (అజ్ఞానమును దుర్గుణావలంబనమును) వదిలివైచి ఊర్ధ్వమార్గమున పయనమై పోవుదురో (సద్గుణములను అవలంబింతురో) అదియే

వారి జీవితములో శుభముహూర్తము అదియే వారి జీవిత కాలమున పెద్ద పండుగ అట్టి పండుగను జరుపుకొనువారు ధన్యజీవులు చరితార్థులు మహాత్ములు వారు క్రమక్రమముగ ఊర్ధ్వమార్గమున పయనమైపోయి తుదకు జీవిత చరమ లక్ష్యమగు పరమాత్మను చేరుకొందురు

ఉన్నత సంస్కారములతోగూడి సద్గుణములను అవలంబించుచు సచ్చరిత్రను కాపాడుకొనుచు, దైవ వదను అలవాటు చేసికొనుట ఊర్ధ్వమార్గపయనము ఉత్తరాయణ ప్రయాణము అపవిత్ర సంస్కారములతో గూడి దుర్గుణావలంబులై హీనమైన చరిత్ర గలిగి అసుర వదను ఆశ్రయించుట అధోమార్గ పయనము దక్షిణాయన ప్రయాణము ఊర్ధ్వమార్గమున పోవువారు శాంతి సుఖములను నోచుకొనుచు భగవత్కృపకు పాత్రులై జీవితమున పరమానంద మనుభవించుచుందురు అధోమార్గమున జనువారు జీవితమున పలు ఇక్కట్లపాలగుచు శాంతిసుఖములకు దూరులై హృదయగ్రంథిని ఇంకను గట్టిపఱచుకొనుచు బంధనమున చిక్కుకొని అశాంతిమయ జీవితమును గడుపుచుందురు జనన మరణ రూప సంసార చక్రమునుండి విడిపోక వారు బహుకాలము దుఃఖముల పాలగుచుందురు పవిత్రాచరణ లేనివారు దేహమే ఆత్మని భావించువారు ఆత్మజ్ఞానమును పొందనివారు అంధకార బంధురములో పడిపోవుదురని శ్రుతిభగవతి ఈ ప్రకారముగ జనులను హెచ్చరించుచున్నది.

కి ది క్రిందికే పోవుచు నుండు అగర్భ మావసించుచు నానచర్మగ్రిను అగల బంధుచు అధోగతి పాలగుచు న్నారు

అగ్నిర్జ్యోతిరహః శుక్లః
షణ్మాసా ఉత్తరాయణమ్

అని గీతాచార్యులు ఉత్తరాయణ మార్గము సచ్చరిత్రా ల ఖనము సదాచారపరాయణత్వము అగ్ని జ్యోతి పగలు శుక్ల పక్షముల వలె మహా ప్రకాశవంతమైనది ఆనందకరమని చెంచియున్నారు కావున పైకిపోవువారు ధన్యులు కృతకృత్యులు క్రిందికి పోవువారు మనదృష్టవంతులు దుఃఖ గులు

పవిత్రమైన మానవ జీవితమును బడసియు బ్రహ్మాన కనమునకు తగిన పోమతిను బొందియు దానవేతరము ను ఇతర ప్రాణు కోటి సమానముగ జీవితమును అంధకార ధూమముగ గడిపివేయుట పాడియా! భగవంతుడు చక్కని వకాశమును ప్రసాదించియున్నాడు ఈ అవకాశమును రవిడువక ఈ అమూల్య జీవితమును బూడిదలో పోయక గావన్యమును చరితార్థము చేయుచు జనులు ఊర్ధ్వమార్గ న సన్మార్గమున దైవమార్గమున నెయ్యేల ఉత్తరాయ మున పయనమై పోవుచు బ్రహ్మానంద మనుభవించవలెను న సార దావానలమునుండి ఈ భవారణ్యమును శీఘ్రము గ తప్పించుకొనవ యును.

6 సంసారఘోరారణ్యము

భవమనగా సంసారము పుట్టుక చావులతో కూడిన ఈ మహాసంసారము ఎప్పుడు ప్రారంభమైనదో కాని జీవు డజ్ఞానమునందుపడి సుడియుండ ఒక గానుగెద్దువలె కాల చక్రమున గిరగిర తిరుగుచు అంతులేని బాధల ననుభవించు చున్నాడు జనన మరణ రూపమగు మహాకాలప్రవాహమున చిక్కుకొని దుర్భర యాతనలను పొందుచున్నాడు గాఢా రణ్యమున చిక్కువడి అంధకారమున అలమటించుచు దిక్కు తోచక దారి తెలియక పరిభ్రమించు బాటసారివలె జీవుడు ఈ సంసారారణ్యమున అనాది కాలము నుండియు తిరు గాడుచు దానినుండి బయటకు రాకయున్నాడు అతని శోచ నీయ పరిస్థితినిగూర్చి శ్రీ వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్రున కీ క్రింది విధముగ బోధించియున్నారు

సా భీషణా వివిధ కంటక సంకటాంగీ
ఘోరాటవీ ఘనతమోగహనాపి లోకే
అగత్య విస్మృతిమలబ్ధవరావబోధై
రాసేవ్యతే కుసుమగుల్మకవాటికేవ

మహాభయంకరమై అనేక సంకటములతో గూడి అంధ కార బంధురమై దట్టమై పెక్కు కంటక వృక్షములతో గూడియున్నట్టి ఈ సంసారారణ్యమునబడి ఈ జీవుడు అందుండి తప్పించుకొను యత్నము చేయక, పై పెచ్చు నందనోద్యాన

మునుపలె అద్దానిని సేవించుచు అక్కడే పడియున్నాడు అహా! ఎంత ఆశ్చర్యము!

కాబట్టి సద్గుణ ముముక్షువు జీవుడు తన పరిస్థితిని చక్కగ తెలిసికొని బంధనమునుండి తప్పించుకొని విముక్తుడగుటకు ప్రయత్నించవలెను

భవారణ్య ప్రవిష్టస్య దిఙ్మోహభ్రాన్తచేతసః
యేన సందర్శితః పన్థా తస్మై శ్రీ గురవే నమః

సంసార గాఢారణ్యమున ప్రవేశించి దిక్కు తెలియక నానాబాధల నొందుచుండు పాంథునకు దారి చూపి అరణ్యమునుండి వెలుపలకు చేర్చునట్టి ఏ సద్గురువు కలడో అట్టి గురుదేవునకు నమస్కారము — అని గురుధ్యానమందు చెప్పుకొనుచుందురు.

అరణ్యమందు పెక్కు భయంకర జంతువులు నివసించుచున్నట్లు ఈ సంసారారణ్యమందును కామ క్రోధాది షడ్గుణ రూప నానావిధ వంచకజంతువులు, అసూయాద్వేషాది చతుర చోరులు నివసించుచున్నారు అందుండి ఎంత శీఘ్రముగ తప్పించుకొనిన మానవునకు అంత శ్రేయస్కరము తప్పించుకొనుట యనగా తాను దేహము ఇంద్రియములు మనస్సు బుద్ధి అని ఇంతవరకు తలంచుకొనుచు వానితోను ప్రాపంచిక దృశ్యపదార్థములతోను తాదాత్మ్యము నొందుచున్నవాడు ఇకమీదట గురూపదేశముద్వారా శాస్త్రాధ్యయనము

ద్వారా తాను జడమై క్షణికమై నాశశీలమైనట్టి దేహము ఏ కాలమందును కాదనియు దేహసాక్షియై చిన్మయమై శాశ్వతమై జనన మరణ రహితమైనట్టి సచ్చిదానంద ఆత్మయేయని బాగుగ నిశ్చయించి అట్టి జ్ఞానమందు నిలుకడ కలియుండుటయే యగును.

జనులందు మూడు తరగతులవారు కలరు. తాము బంధనమునుండియు ఆ విషయమును తెలిసికొనక అజాగ్రతగ నుండువారు కొందఱు. వారు అజ్ఞానులు. బంధజనిత దుఃఖజాలమును వారనుభవించుచు దుర్భర జీవితములను గడుపుచు నుందురు. మరికొందరు తాము బంధనము దున్నామని తెలిసియు విడుదలకై ప్రయత్నము చేయకయుందురు. వీరు పామరులు. పై వారివలె వీరున్ను సంసార ప్రవాహమునుండి తప్పించుకొనజాలక నానాదుఃఖముల ననుభవించుచునే యుందురు. ఇంకకొందరు తాము బంధమందున్నామని తెలిసికొని బంధవిముక్తికై అహర్నిశములు పాటుబడు చుందురు. వీరు ముముక్షువులు. తమ ప్రయత్నాతిశయముచే అచిరకాలములోనే వారు బంధమునుండి తప్పించుకొని దాస్య శృంఖలములను విచ్ఛిన్నమొనర్చివేసి ఆత్మసామ్రాజ్యమున అభిషిక్తులై శివస్వరూపులై పరమానంద మనుభవించుచుందురు.

కాబట్టి మీరు తెలియక ఒక మహారణ్యమున పరిభ్రమించుచున్నట్లు తెలిసికొనుటయు మార్గమునుచూపు గురుదేవుని కొఱకై వెదకికొనుటయు ఆ గురుదేవుడు చూపిన

మార్గముఁగొంటఁబోయి భవారణ్యమునుండి తప్పించుకొనుటయు మానవుడు తక్షణమే ఆచరించవలసిన కార్యము. దీనియందు విలంబనము చేయరాదు. ఇప్పటికే ఎన్నికోట్ల జన్మలో అజ్ఞానమందు అజ్ఞానజనిత దుఃఖమందు బంధమందు గడచిపోయినవి. ఇక ఏ మాత్రమును జాగుచేయరాదు. కానచో ఈ జగత్తేమియో తన నిజస్వరూపమేదియో శీఘ్రముగ తెలిసికొని చంచలమగు విషయములయెడల విరక్తి గలిగి శాశ్వతానందరూపమగు తన ఆత్మయందు నిలుకడ కలిగియుండుటయే జీవుడు చేయవలసిన పని. ఆశ్చర్యము నాచరించినచో ఆతనిలో చిక్కుకొనిన బాటసారివలె అంతులేని దుఃఖమును జీవుడనుభవించవలసియుండును. కాబట్టి విజ్ఞుడగువాడు తానిపుడు విహరించుచున్నది పుష్పోద్యానము కాదనియు కంటకారణ్యమేయనియు నందనవనము కాదనియు భీకరవనాంతరాళమే యనియు శీఘ్రముగ నెఱింగి దేహాద్యభిమానమును దూరీకరించి విషయభోగములయెడల అనురక్తిని త్యజించినవాడై ఆత్మజ్ఞానమును బడసి సంసారారణ్యమును దాటివేయవలెను. దేశ కాల క్రియలకు లోబడియుండునంతవరకు జీవునకు శాంతి యెచట సౌఖ్యమెచట! ఆ మూడింటికి అతీతమై వెలయు ఆత్మయందు స్థిరత్వమును బడసినప్పుడే జీవునకు పరిపూర్ణ శాంతి లభించును. కావున అట్టి ఆత్మజ్ఞానమును త్వరితముగ సంపాదించి ఈ సంసార ఘోరారణ్యమునుండి విముక్తినిబడయుటకై తీవ్రతర కృషి సలుపుట ప్రతి జీవి

యొక్కయు ప్రథమ కర్తవ్యమై యున్నది. అపారమైన ఈ సంసార సముద్రమున బడి గిలగిల తన్నుకొనుచు నానాయాతనల నొందుచు అందే కాలక్షేపము చేయుచుండుట పాడికాదు. ఆ మహాసముద్రమునుండి బయటపడవలెను

7 సంసారసాగరము

సముద్రమధ్యమున నున్నవానికి ఎటు చూచినను అగాధ జలమే కానుపించును దిక్కుతోచదు ఎటు పోవలెనో అంతు పట్టదు హృదయమున భీతిజనించును. అట్లే ఈ సంసార సముద్రమున్ను సామాన్య జనులకు అగాధమై అపారపారావారమై భయజనకమై కన్పట్టుచున్నది. పుట్టినవాడు గిట్టుచున్నాడు గిట్టినవాడు తిరిగి పుట్టుచున్నాడు. ఈ జనన మరణ రూప ప్రవాహమున జీవుడు ఏనాడు తగుల్కొనెనో గాని కోట్లకొలది జన్మలనుండి ఆ విధముగ పరిభ్రమించుచునే యున్నాడు. అద్దానినుండి తప్పించి, చేయూత నొసంగి రక్షింపు దేవా! అని ముముక్షువులు ప్రార్థన చేయుచున్నారు

సంసార సాగర విశాల కరాళకాల
నక్రగ్రహగ్రసన విగ్రహ విగ్రహస్య
మగ్నస్య రాగరసదూర్మినిపీడితస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్

ప్రపత్తిన ద వైభవము

ఓ పరమాత్మా ! లక్ష్మీనరసింహా ! సంసారమను ముద్రమందు చిక్కువడి యున్నాను అతిభయంకర ములను మొసలిచే మ్రింగివేయబడుచున్నాను.విషయ ను కెరటముల మధ్య పీడితమైన దేహము కలవాడనై ను దయతో నీ చేయూతనిచ్చి ఈ అగాధ సముద్ర పి నన్ను లేవదీసి దరికి జేర్పుము ! ఇదియే ముముక్షువు హృదయపూర్వక విజ్ఞప్తి

సముద్రమునబడి నానాబాధల నొందుచు తిక్కిరి సై పోవుచుండువారికి నావ యట్లు ఆశ్వాసమును గే అట్లే సంసారసాగర నిమజ్జితులకు భగవత్పాద ల ఆశ్రయము పరమ ధైర్యమును పరమాశ్వాస గలుగజేయును ఇక చెప్పవలసినదేమి భగవచ్చరణా సంసారబాధానివారిణీ ద్వైవాశ్రయమే సర్వదుఃఖ క శమనము శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమునందు –

సంసారసాగర సముత్తరణైక సేతో

అను వాక్యము గలదు సంసారసముద్రమున మును యున్నవారిని దరికిజేర్చుటయందు ఓడవంటి ఓ ప్రభూ ! నమస్కారము – అని ఆ వాక్యముయొక్క అర్థము. ందు కొట్టుమిట్టాడుచుండువానికి సద్వస్తువగు ఆత్మ ఆశ్రయమే ఏకైక శరణ్యము తనువునందు నానా నొందుచుండువానికి శ్రేయోభిలాష్యయగు పరమాత్మయే

9 మృత్యురూపమగు సంసారమున పరిభ్రమించుచు
ందు చుండువానికి అమృతస్వరూపమగు పరబ్రహ్మమే
శ్రయము సంసార దుఃఖ పరివేష్టితుడగు శిష్యుడు
ములను భరింపలేక వానినుండి తప్పించుకొనుటకై
చెంతకేగి వినయవిధేయతలతో నిట్లు ప్రశ్నించు

అపార సంసార సముద్రమధ్యే
సమ్మజ్జతో మే శరణం కిమస్తి
గురో కృపాళో కృపయావదైతత్ —

గురుదేవా! ఆర్తత్రాణపరాయణా! అపారమగు ఈ సముద్రమున మునకలిడుచు నానాబాధల నొందు నాకు శరణ్యమేదిరా దయతో సెలవిండు — ఆ యార్తనాదమును పరిప్రశ్నను ఆలకించి అనుభూతి నుడగు గురుదేవు ఈ ప్రకారముగ సమాధాన చుచున్నాడు

విశ్వేశ పాదాంబుజ దీర్ఘనౌకా

నాయనా! ఈ అపార సంసార పారావారమును క పరమాత్మయొక్క పాదపద్మములను పెద్ద నావను ంపుము అదియొకటియే నిన్ను గట్టెక్కించగలదు

గురుదేవుని ప్రత్యుత్తరము అత్యంత సమీచీనముగ భగవదాశ్రయము సమస్త దుఃఖములను బోగొట్టి

ఆత్యంతిక శాంతి నొసంగి జీవుని ఈ భవాంభోధిజనిత దుఃఖ జాలము నుండి శాశ్వతముగ తొలగించివేయగల శక్తిసామ ర్థ్యములు గలిగియున్నది

భవజలధి మగాధం దుస్తరం నిస్తరేయం
కథమహమితి చేతో మాస్మగాః కాతరత్వమ్
సరసిజదృశిదేవే తావకీ భక్తిరేకా
నరకభిది నిషణ్ణా తారయిష్యత్యవశ్యమ్

ఓ మనస్సా! జననమరణరూప సంసారసముద్రమున జిక్కుకొని ఈ అగాధజలములనుండి యెట్లు తరింపగలనాయని దుఃఖింపవలదు. కమలనేత్రుడగు శ్రీకృష్ణపరమాత్మను శరణు బొంది భక్తితో ధ్యానించుటయే నీకు తరణోపాయము. అట్టి సద్భక్తియే నిన్ను సంసారసాగరమునుండి అవశ్యము దాటించును — అని ఒక భక్తశిఖామణి తన మనస్సును సంబోధించి యుండుట ఈ సందర్భమున గమనింపదగినది. భాగవతకారు లగు శ్రీ శుకమహర్షియు సంసార సాగర తరణోపాయమును ఈ క్రింది విధముగ సూచించెను—

సంసారసింధు మతిదుస్తర ముత్తితీర్షో
ర్నాన్యః ప్లవో భగవతః పురుషోత్తమస్య
లీలాకథారసనిషేవణ మన్తరేణ
పుంసో భవేద్వివిధ దుఃఖదవార్దితస్య
(భాగవతం 12 4 40)

పెక్కు దుఃఖములకు ఆలవాలమైనట్టియు పోటులకు కష్టసాధ్యమైనట్టియు ఈసంసారజలధిని తరించిపోవుటకు పురుషోత్తముడైన భగవంతునియొక్క లీలలను శ్రవణ మొనర్చుటయు భగవద్దివ్యకథామృతమును గ్రోలుటయు భగవత్తత్త్వమును మననము చేయుటయు తప్ప మరియొక యుపాయ మేదియును లేదు

కాబట్టి జననమరణరూప మీ సంసార మహోదధి యందు బడి కామాది జలచరములచే బాధింపబడుచు రాగద్వేషాది తరంగములచే గొట్టబడుచు ఒక్కనిముసమైన శాంతిసుఖములను నోచుకోవలేని జీవులు, బాహ్యాభ్యంతరము లందు వెలుగొందుచున్నట్టియు పంచకోశములకును సకల జగత్తునకును సాక్షియై చెన్నొందుచున్నట్టియు పరమాత్మ నాశ్రయించి జప, ధ్యాన విచారణాదులద్వారా భక్తిజ్ఞాన వైరాగ్యాదులద్వారా ఆ దేవదేవుని సాక్షాత్కరించుకొని సంసార సముద్రమును తేలికగ దాటివైచి బంధవిముక్తులై పరిపూర్ణ పరానందమును బ్రహ్మానందమును ఈ జీవితము నందే పొందుటకు యత్నశీలురు కావలయును. జీవితమును పవిత్రముగ గడపవలెను పాపమును దరిజేరనీరాదు పా కార్యములచే ఏనాటికైనను దుఃఖమును అనుభవింపవలసి యుండును అది విశ్వశాసనము

ఏ ప్రభుత్వమైనను తన పరిపాలన చక్కగ జరుగుటకై కొన్ని శాసనములను ఏర్పరచును. ఆ శాసనములకు అ

గుణ్యముగనే ప్రజలు నడపవలసియుందురు. వానిని ధి
రించినవారికి తగిన శాస్తి లభించి తీరును. అధినేత
శిక్షాస్మృతి ననుసరించి విధించు శిక్షకు అతడు పాల్పడవ
యుండును. దానిని తప్పించుకొనుటకు వీలులేదు

అట్లే విశ్వప్రభుత్వమునందును కొన్ని నియమము
శాసనములు కలవు అవి చండశాసనములు అప్రతిహతము
వానికి తిరుగులేదు ఆ నియమములకు అందఱును బద్ధు
కావలసినదే వానికి వ్యతిరిక్తముగ నడువదలంచినవారు తమ
సంభవింపనున్న ఘోరవిపత్తును ముందుగనే ఊహచేసి
అట్టి దైవశాసనోల్లంఘన మనునుండి విరమించుకొనుట శ్రే
యస్కరము

పాపమునకు ఫలితము దుఃఖము
పుణ్యమునకు ఫలితము సుఖము
జ్ఞానమునకు ఫలితము మోక్షము

ఈ మూడును విశ్వప్రభుత్వమునందలి శాసనము
అవి దైవనిర్మితములు జాతి, మత కుల లింగ వివక్షత ఆ
తేవీలేదు ఎవరైనను ఆయా క్రియలచే ఆయా ఫలిత
లను తప్పక పొందియే తీరుదురు.

అట్లే ప్రకృతిలోను కొన్ని నియమములు కల
దృష్టాంతమునకు భూమికి ఆకర్షణశక్తి (Law of gravit
కలదు ఉత్ప్రేరితముగ ఏ వస్తువైనను జారవిడువబడిన

పైనుండి క్రిందకు పడిరియును. భూమి ఆ వస్తువును తన వైపునకు ఆకర్షించుకొనును ఈ శాసనము ప్రకృతియందు అమలు జరుపబడుచున్నందువలననే విమానములు కూలిపోవుచున్నవి పడవలు మునిగిపోవుచున్నవి కాలు జారినవారు క్రిందపడుచున్నారు బావిలో బొక్కెన క్రిందకు పోవుచున్నది. వెనుకటికి ఒక రాజుగారు తన మేడమీదనుండి క్రిందకు దిగుచు కాలు జారి క్రిందపడి కాళ్ళు విరుగగొట్టుకొని తనచుట్టు చేరిన వారితో నేను దేశానికంతటికిని రాజునైనా నా కాళ్ళు విరిగినవే? అని పలికినాడట! రాజైనను సామాన్యుడైనను భూమికి ఆకర్షణశక్తియును నియమము ముఖ్యంతవలెను కాలు జారినచో క్రిందపడక తప్పదు బాధ అనుభవింపక తప్పదు.

పరీక్షిన్మహారాజు వేటకు వెళ్ళి అరణ్యములో ఒక తపస్వి యొక్క మెడలో చచ్చిన పామును వైచెను. తద్దోష ఫలితముగ తక్షకుడను బ్రహ్మాండమైన సర్పము అతనిని కాటువైచి జీవితమును అంతమొనర్చెను. అతడు మహారాజని తలంచిగాని అర్జునుని మనుమడని భావించిగాని శాసన మతని వదలిపెట్టినదా? లేదు ఫలితము తప్పక అతడనుభవింపవలసి వచ్చినది. అట్లే వారి వారి దుష్కృత్యములకు ఫలితమగు దుఃఖమును విశ్వప్రభుత్వ చండశాసన రీత్యా ప్రవారును—వారు గొప్పవారైనను సామాన్యులైనను ధనికులైనను దీనవారైనను పండితులైనను పామరులైనను తప్పక అనుభవించవలసినదే. ఈ సత్యమును గుర్తెరిగి జను

తమ తమ జీవితములందు పాపమును ఏమాత్రము జే సియుండక బహుజాగరూకులై మెలగవలెను గతించిన దానిని పుణ్యకార్యములద్వారా తొలగ మొనర్చివేసి మును కళంకరహితముగ నొనర్చుకొనవలెను పాప ఫలి లగు నరక బాధలనుగూర్చి బాగుగ యోచించుకొని దు ష్కృత్యములకు ఏ మాత్రము తావీయక పవిత్ర జీవితమును వలయును. పరీక్షిన్మహారాజు తదుపరి పశ్చాత్తప్తహృదయ జీవితమును సంస్కరించుకొని తనకున్న అల్పజీవితకాల భాగవతకథా శ్రవణముద్వారా పవిత్రవంత మొనరి ధన్యుడయ్యెను

దైవనిర్మిత శాసనములను ఎవరును ధిక్కరించరా లోకములో ఎల్లెడల దుఃఖము తా దవించుచున్నది వారు గ్రుడ్డివారు అవిటివారు, అంగవికలులు కుష్ఠరో దరిద్రులు, దీనులు ధనమును గోల్పోయినవారు బం ధులను గోల్పోయినవారు దీర్ఘరోగములచే బాధింబ యమయాతన నొందువారు ఈ ప్రకారముగ ఎందఱో బాధలను అనుభవించుచున్నారు ఈ బాధలకు కారకుడు వంతుడుకాదు ఏనాడో జీవుడు తానుచేసిన దారు ణకర్మలు, పాపభూయిష్ఠమైన క్రియలకు విశ్వశాసనరీత్యా ఫ లము అనుభవించుచున్నాడు అంతియే ఈ విషయ ఒకరిని నిందించిన లాభములేదు చెడు మార్గమున జన న మనస్సునే తాము నిందించుకొని ఇక మీదట అట్టి

మార్గమున జాతిని జననీయుక బహుళాగౌరవముకై పవిత్రా చరణద్వారా వైవాహికయముద్వారా జీవితమును ఆనంద మయముగ నొనర్చుకొనుట ఉత్తమము తన పవిత్రాచరణయే తన్ను కాపాడును బంధుమిత్రాదు లెవరును తన్ను ఉద్ధరింప జాలరు బంధుమిత్రాదుల కలయిక ఒక సత్రములో కలిసి కొను జనులవంటిదే యగును

తీర్థయాత్రలు చేయువారు త్రోవలో అచటచట కొన్ని మజిలీలు ఏర్పాటుచేసుకొని ఒకటి రెండు రోజులు అచట విశ్రమించి మరల తమ యాత్రను కొనసాగించుదురు దారిలో పేరైన ధర్మసత్రములు కట్టబడినచో ఆ సత్రములందు ఒకటి రెండు గదులు తీసికొని దానిలో తమ సామగ్రిని ఉంచుకొని, ఊరిలో చూడవలసిన విశేషస్థలములను చూచి మరల పయ నమై పోవుదురు. ఒక్కొక్క సత్రములో చాల గదులుండును ఎక్కడెక్కడినుండియో యాత్రికులువచ్చి అచట చేరుచుం దురు భిన్నభిన్నప్రాంతములవారు భిన్నభిన్న భాషలు మాట్లాడువారు భిన్నభిన్న సంస్కృతులు కలవారు, వివిధ ఆచారవిచారములు కలిగియున్నవారు అచటికి వచ్చి పరస్ప రము కుశలప్రశ్నలు వేసికొనుచు వారివారి అనుభూతులు తెలియజేసికొనుచు, ఇల్లు వాకిలి గోత్రములను గూర్చి మాట్లాడుకొనుచు స్నేహితులుగ మిత్రులుగ బంధువులుగ ఆప్తులుగ ఒకే ఇంటివారుగ వ్యవహరించుకొనుచు తెల్ల ప్రొద్దున లేవగనే ఎవరిదారిన వారు పోవుచునుందురు. వారి

సంభాషణలందు మైత్రి ప్రస్ఫుటమైనను మమత్వము గోచరించదు. స్నేహము వెల్లడియైనను రాగము గోచరించదు

ఇంటిలోని కుటుంబ సభ్యుల కలయికయు ఇటువంటిదే యగును. భార్య భర్త తల్లి తండ్రి కుమార్తె కుమారుడు కోడలు అల్లుడు మనుమలు అవ్వ తాత — వీరందఱు ఒక ధర్మసత్రములో కలిసికొనిన యాత్రికబృందము వంటివారే యగుదురు ఏలయనిన సత్రములోనివారు ఎంత ఆప్యాయతతో మెలగినను ఒకటి రెండు రోజులలో అందఱు సెలవుపుచ్చుకొని పోవుదురు ఒకడు రామేశ్వరమునకు పోవును మఱియొకడు కాశీపట్టణమునకు పయనమగును సత్రములో కలిసికొనుటకు పూర్వము ఆతడెవరో ఈతడెవరో! ఒకరి పరిచయము మఱియొకరికి లేనేలేదు సత్రములో గడిపిన రెండు రోజులు భాయీ భాయీ అని ఎంతయో ప్రీతితో వ్యవహరింతురు కాని మఱునాడు ఉదయమే వారు ఒకరి కొకరు వేర్వై పోవుదురు. ఇంటిలోని కుటుంబ సభ్యులయొక్క కలయిక కూడ కేవలం అట్టిదే అయియున్నది. పూర్వజన్మలో భార్య యెవరో భర్త యెవరో తండ్రి యెవరో కుమారుడెవరో ఋణానుబంధముచే ఒకచోట చేరుకొనిరి కర్మక్షయముకాగానే ఎవరిదారి వారిదే. మఱునటి జన్మలో ఎవరెక్కడ పుట్టుదురో భగవంతునికే యెఱుక! సత్రములో జనుల కలయిక ఒకటి రెండు రోజులు ఇంటిలో కుటుంబీకుల కలయిక ఒకటి రెండు దశాబ్దములు. ఇంతియే భేదము.

సత్రములో కలిసికొనినవారు ఎంత సన్నిహితులై లగినను వారియందు మమత్వము వీకోశమందును కాన దు అది లేనందువలననే వారు ఒకరినొకరు విడిపోవు దర్భమున పరితాపమును వ్యక్తము చేయకుందురు ఇంటి ని వ్యవహారము అట్లుకాదు వారు ఉన్న కొలదికాలము మమత్వపాశముచే పరస్పరము బంధించుకొని తత్ఫలితముగ పోవుకాలమున పరమ దుఃఖమును బడయుచుందురు సత్ర లో ఎంతకాలమున్నను ఒకరినొకరు విడిపోవుట ఖాయము పి గృహములందు బంధ్వాదులున్న కాలక్రమమున పోటు నొందుట తథ్యమని యెఱిగిన విజ్ఞుడు వారితో వహరించునప్పుడు రాగముచే బంధింపబడక మమత్వమునకు వీయక ఇది మూణ్ణాళ్ళ ముచ్చట యని మనస్సునందు ఎంచుకొని వారితో కలసి మెలసి తిరుగుచుండుచు లోక వహార మాచరించినను గృహస్థ ధర్మములను నెరవేర్చు చుండినను పరస్పర ప్రేమానురాగములు కలిగియున్నప్పటి వీరు నేను ఎల్లకాలము ఈ భౌతిక దేహ సంబంధము గియుండజాలము అని మనస్సున నిర్ణయించుకొని తాను కుపై నీటిబిందువువలె నిర్లేపముగ, తటస్థముగ నిస్సంగ గ వర్తించుచుండును

కురుక్షేత్రమున సంగ్రామము ప్రారంభము కానున్న సమయమున అర్జునుడు ప్రతిపక్ష సైనికులను ఒక్కసారి క్రింది వీరందరూ నా కుటుంబ సభ్యులే వీరందరు నా

వారే అని మనంబున భావించుకొని 'స్వజనం స్వజనం
కలవరించుచు యుద్ధమునకు స్వస్తిచెప్ప దలంచుకొనినన
గురువర్యుడగు శ్రీకృష్ణపరమాత్మ బోధించిన దివ్యతత్త్వ
మును ముముక్షువులు జ్ఞప్తియందుంచుకొనవలసియున్నది —
అర్జునా! ఎవరు నావారు ఎవరు నీవారు? ఎంతకా
వీరితో సంబంధము? నాశరహితుడగు ఆత్మయే ప్రతి
నిజస్వరూపమైయుండ క్షణిక భౌతిక దేహములే తా
ఘించుట తెల్లికదా! అర్జునా! వ్యవహారము చేయవచ్చు
కాని తగులొంకరాదు బంధువులతో పరిజనముతో
-లతో మెలగవచ్చును కాని మమత్వము కలిగియుండరా

(Not renunciation of action
But renunciation in action)

కర్మ త్యాగముకాదు కావలసినది కర్మయందలి (
త్యాగము కర్మ యందలి కర్తృత్వ త్యాగము కర్మయ
సంగత్యాగము కర్మలను నిస్సంగముగ ఆచరించుటయే క
ర్తని కర్తవ్యము అని గీతాచార్యులు ఉద్ఘోషించెను

కాబట్టి వారి వారి గృహకృత్యములను ఆరంగ
సాగించుకొనుచు జనులు కర్తృత్వభావన వీకోశమందున
స్త్రమందలి యాత్రికులవలె మమత్వరహితులై జీవన
గడుపుట ఉత్తమము.

యాత్రా సమాసంగ సమా నరాణాం
కళత్ర మిత్ర వ్యవహారమాయా

మన జీవులయొక్క ఈ భార్యా బంధు మిత్ర వ్యవసము యాత్రాదులందలి కలయిక వంటిదే యగును అని రాముడు తన వైరాగ్యానుభూతిని గురువర్యులగు వసిష్ఠ మిత్రులకు తెలియజేయు సందర్భమున పలికియుండెను

కాబట్టి గృహము సత్రమును పోలినదేయనియు గృహవాసుల కలయిక యాత్రికుల క్షణిక సహవాసమును పోలినదేయనియు నిశ్చయించుకొని శారీరక దేహములను నమ్ముకొనక దేహములన్నిటియందును అనుస్యూతమై వెలుగుచున్న శాశ్వత ఆత్మజ్యోతిని ఆశ్రయించి అదియే తానని అదియే బంధుమిత్రాదుల యథార్థ స్వరూపమని లెస్సగ భావించుచును జీవితమును ఆనందమయముగ నొనర్చుకొనవలయును.

యాత్రికులకుగాని తదితరులకుగాని సత్రములలో దీర్ఘకాలము ఉండనివ్వరు రెండు మూడు దినములైన పిమ్మట ...టకు సాగనంపుదురు సొంత ఇంటిలో ఉండులాగున సత్రములలో ఉండుటకు వీలుపడదు ఈ ప్రపంచ మొక సత్రము వంటిది ప్రాణులు వచ్చుచున్నవి పోవుచున్నవి. ...లం పుట్టుచున్నారు మరణించుచున్నారు ఎల్లకాలము ప్రపంచమును అంటిపెట్టుకొని యుండువా రెవరునులేరు

యేషాం వినాశనం నాసీత్
యైర్భుక్తం భువనత్రయమ్
తేఽపి తేఽప్యచిరేణైవ
సమం భస్మపదం గతాః

అని యోగవాసిష్ఠమున ఒకానొక విద్యాధరుడు పలికిన వాక్యములు ఈ సందర్భమున చెప్పఁదగి యున్నవి. తమకు విశమము కలుగకుండ ఎవరు పరములను కోరుకొనిరో, మూఁడులోకములను ఎవరు నిరాటంకముగ పరిపాలించిరో అట్టి మహామహులుకూడ కాలచక్రమున బడి నలిగిపోయి బూడిదలో కలిసిపోయిరి — అని ఆ విద్యాధరుడు పలికెను. వాస్తవము ఈ ప్రపంచములో స్థిరనివాస మేర్పరచుకొనినవా రెవరు లేరు. ఉండబోరు.

ప్రయాతా, పాంసువద్భూపాః
కా ధృతిర్మమ జీవితే

నా తాతలు ముత్తాతలు మహారాజులై భూమండలము పాలించి యున్నప్పటికిని గాలిచే ధూళివలె వారందరు కాలమను ఝంఝామారుతమున కొట్టుకొనిపోయిరి. నా జీవితము ఎంతకాలము — అని జనకమహారాజు తనకు తాను విమర్శించుకొనెను. పంచభూతములగు పృథివీజలాగ్నివాయురాకాశములయొక్క సమ్మేళనముచే ఏర్పడిన ఈ భౌతికమైన దేహము ఏనాటికైనను తిరిగి ఆ పంచమహాభూతములందు విలీనమై పోవలసినదే. కార్యమగు ఘటము కారణమైన మృత్తికయందు ఎప్పటికైనను విలయము కావలసినదే. కొన్ని ప్రాణులు స్వల్పాయుర్దాయము కలిగియుండును. మరికొన్ని దీర్ఘకాలము జీవించును. కాని పుట్టిన ప్రాణి ఏనాటికైనను గిట్టక మానదు. "జాతస్య హి ధ్రువో మృత్యుః" — అని గీ

చార్యుడు చెప్పెనియే యున్నారు. కాబట్టి ఈ ప్రపంచము ఒక కాలాంతిక నివాసస్థలమే కాని శాశ్వత నికేతనము కాదని స్పష్టమగుచున్నది. వాస్తవముగ ఇది యొక ధర్మ సత్రమే యగును.

మానవుని ఆయుఃపరిమితి నూరు వత్సరములని శాస్త్రములందు తెలుపబడి యున్నప్పటికిని అనంతకాలమునందు అదియొక రెప్పపాటు కాలమే యగును. అపారకాలవాహిని యందు నూర్వేండ్లు ఒక్క క్షణతుల్యమే కాగలదు. కనుకనే భర్తృహరి తన సుభాషితమునందు ఈ ప్రకారముగ చెప్పియుండెను

క్షణం బాలో భూత్వా క్షణమపి యువా కామరసికః
క్షణం విత్తైర్హీనః క్షణమపి చ సంపూర్ణవిభవః
జరాజీర్ణైరంగైర్నట ఇవ వలీమండిత తనుః
నరః సంసారాన్తే విశతి యమధానీ యవనికామ్

అనగా సంసారమనెడు నాటకమునందు మనుష్యుడను నటుడు క్షణకాలము బాలుడుగను క్షణకాలము భోగరసికుడైన యువకుడుగను క్షణకాలము దరిద్రుడుగను, క్షణకాలము మహాధనసంపన్నుడుగను క్షణకాలము వృద్ధుడుగను నటించి తుదకు యమలోకమను తెరమరుగునకు పోవుచున్నాడు

జీవితము బుద్బుదము (నీటి బుడగ) వంటిదనియు
తటిల్లతాసదృశము (మెఱుపు వంటిది) అనియు పెద్దలు శా(
ములందు వర్ణించియున్నారు. రైలులో ప్రయాణ
చేయువారు ఎల్లకాలము రైలుపెట్టెయందే నివసించుటకు వీ
లేదు. వారివారి స్టేషన్లు రాగానే దిగిపోవలసినదే. అ
ట్లే ప్రాణియు ఈ ప్రపంచమున దీర్ఘకాలము కొనసాగుట
వీలు లేదు. కాబట్టి యౌవనపుడు అతి స్వల్పమగు తన ఆయు
ర్యమును పారమార్థిక లక్ష్యసిద్ధికై వినియోగించుట శ్రే
యస్కరము. 'ప్రాక్ శరీర విమోక్షణాత్' అని శ్రీకృష్ణభగ
వాను గీతయందు వచించిన చందమున ఆధ్యాత్మిక సాధన
శరీర వియోగమునకు పూర్వమే పూర్తిచేసికొనవలయు
అయితే దేహవియోగ మెప్పుడు సంభవించునో ఎవరికిని తె
లియదు. కాబట్టి సాధ్యమైనంత త్వరలోనే అనగా బా
ల్యయౌవనకాలములందే సాధనలను పూర్తి చేసికొన
ఉత్తమము.

ఈ ప్రపంచ మెంత ధర్మక్షేత్రము వంటిదనియు ఎక్కు
కాల మిచట యుండుటకు అవకాశము లేదనియు విజ్ఞుడగువా
బాగుగ నిశ్చయించుకొని భగవంతుని చేరుటకు వలసిన సా
ధనసంపత్తిని ఇపుడనే అతి శీఘ్రముగ సంపాదించుకొని క
కృతకృత్యుడు కావలయును.

ఇనుము వేడిగ నున్నపుడే దానిని వంచివేయవలె
(Strike the iron when it is hot) చల్లబడిన క

ఉండుటకు సాధ్యపడదు అట్లే మానవజీవితము అంతముకాక పూర్వమే అద్దానిని దైవసాక్షాత్కారమునకు వినియోగించ వలెను. భవరోగమును బాపుకొనవలయును ఇవ్విధముగ ఈ సార వ్యాధికి చికిత్స ఎంత శీఘ్రముగ గావించుకొనిన అంత శ్రేయస్కరము ఇది యొక దీర్ఘవ్యాధి దీనిని త్వరలో అంతమొందించవలెను

ఒక ఊరిలో ఒకానొక వ్యక్తికి జలుబు చేయగా అతడు సమీపమున గల ఒక ఆసుపత్రికి వెళ్ళి డాక్టరుగారితో తన రోగమునుగూర్చి విన్నవించి ఔషధమునకై అర్థించెను డాక్టరుగారు ఏమండీ! ఈ రోగము మీకు సంవత్సరమునకు ఎన్ని పర్యాయములు వచ్చును? అని అతనిని ప్రశ్నింప రెండే రెండుసార్లు అని అతడు జవాబిచ్చెను అప్పుడు డాక్టరు గారు సరేకాని ఆ రోగము వచ్చినపుడు ఎంతకాలముండును? అని తిరిగి ప్రశ్నింపగా ఆరునెల లుండునని అతడు ప్రత్యుత్తర మిచ్చెను దీని అర్థము సంవత్సరము పొడుగునా అతనికి జలుబు ఉండుననియే.

ఆ ప్రకారమే మానవునకు ఒక దీర్ఘరోగము సంక్ర మించినది అది పైన తెలిపిన జలుబువాని వలె సంవత్సరము పొడుగునను కాక, బ్రతికినన్నాళ్ళు వెంటబడుచునే యుండును. అంతియేకాదు. అజాగ్రతగా నున్నచో జన్మ జన్మాంతరము జీవుని బాధించుచుండును. నా కేమియు వ్యాధిలేదు. చక్కటి

ఆరోగ్యమున్నది డాక్టరుగారు కూడ ఆరోగ్యవంతుడుగా సర్టిఫికెట్ ఇచ్చినారు అని యెవరైన అనినచో మహాశయ మీరు పుట్టుటయే రోగము దేహమును ధరించుట రోగము జనన మరణ రూపమైన ఈ సంసార చక్రములో ఈ కాలచక్రములో ఈ కర్మచక్రములో తగుల్కొనుట రోగము అని వారికి సమాధానము చెప్పవలసియుండు ఈ వ్యాధి పేరే భవరోగము భవ అనగా ఉండుట పుట్టుట. శరీరములో ఉండుట, లేక శరీరమును ధరిం పుట్టుట భవరోగము లేక సంసార రోగము అనబడును.

కోట్లకొలది జన్మలనుండియు మానవునకు దేహధారణ కొనసాగుచు వచ్చుచున్నందున దీని దీర్ఘరోగమని పెద్ద నుడివిరి.

కో దీర్ఘరోగో భవ ఏవ సాధో
కి మౌషధం తస్య విచార ఏవ

అన్నిటికి కంటె దీర్ఘమైన రోగ మేది? అను ప్రశ్నకు సంసా రోగమే, భవరోగము అనియు దానికి మందు ఏమి? ప్రశ్నకు తత్త్వవిచారణయే — అనియు శ్రీ శంకరభ పత్పాదులు ప్రత్యుత్తర మొసంగియున్నారు అనాదికాల నుండియు ఈ జన్మపరంపర ఈ కర్మపరంపర కొనసాగు వచ్చుచున్నందువలన దీనికి దీర్ఘరోగ మని పేరు వచ్చి సామాన్యముగ శరీరమునకు వచ్చు రోగము కొద్దికాల

గాని కొన్నిరోజులు గాని కొద్ది మాసములుగాని ఉండును తదుపరి అది తొలగిపోవును. కాని ఇది పెద్ద రోగమైనచో శరీరము ఉండు వరకును ఉండును. శరీర వియోగముతో రోగ వియోగమున్నగాని భయపడను. అనగా ఏ రోగమైనను ఈ దేహముండువరకే యుండును. ఇవి యన్నియు తాత్కాలికమైన రోగములు. కాని ఈ భవరోగమున్నచో శరీరము లు డగాక పోవుగాక నీకు ఆ జీవుని సదా వెన్నంటుచునే యుండును. ఎంతకాలము వరకు? ఆత్మజ్ఞానము పొందనంత వరకు స్వస్వరూప సాక్షాత్కారము కలుగనంత వరకు తాను దేహము కాదు ఆత్మ యని తెలిసికొనవరకు. ఆత్మజ్ఞానమును బడసిన మరుక్షణమే భవరోగము అంతరించి జీవునకు శాశ్వతమైన కైవల్యము పరమానంద ప్రాప్తి బంధ విముక్తి చేకూరగలదు.

రోగము వచ్చినవాడు జీవుడును ఔషధమును సేవింపక మానడు. ఏలయనగా దుఃఖమును ఎవడును ఆహ్వానింపడు వచ్చినచో తొలగింపకను ఉండడు. అట్లే తాను బంధమున తగుల్కొని యున్నాడనియు జనన మరణ రూప సంసార వ్యాధిచే బాధపడుచున్నాననియు దేహ మనోబుద్ధిరూపంబులను మోయుచున్నాననియు తెలిసికొని ప్రతి మానవుడును ఆ బాధనుండి తప్పించుకొనుటకై తీవ్రతరయత్నము నాచరించ వలసియుండును. ఇంతవరకు ఎందరో తల్లుల గర్భమునందు జన్మించి యున్నాననియు ఎందరి తల్లుల పాలు త్రాగి

పాపింపు జనులు గుర్తెరింగ నరక గర్భనరకములందు పడ
కుండులాగున ప్రయత్నించుట విజ్ఞుడగు మానవుని ప్రధాన
కర్తవ్యము. బంధవిమోచనము ఇతర జన్మలందు సాధించుట
బహు కష్టతరము. అన్ని హంగులతోను గూడిన మానవజన్మ
యందే సంసారవ్యాధికి భేషజమును అన్వేషించవలయుయున్నది

ఇహైవ నరకవ్యాధేశ్చికిత్సాం న కరోతి యః
గత్వా నిరౌషధం దేశం వ్యాధిస్థః కిం కరిష్యతి

ఈ భూలోకమందే ఈ మానవజన్మయందే నరకదుఃఖ మను
వ్యాధికి చికిత్సను చేయవలయును అట్లుగాక మరణించుటకు
అనుకూలములు లేని ఇతర లోకములకు గాని ఇతర జన్మలకు
గాని పొంది సంసార వ్యాధి పీడితుడగు మానవుడేమి చేయ
గలడు ? ఆయా లోకములందు ఆయా జన్మలందు శాస్త్ర
సద్గురుబోధ రూపచికిత్సలెవ్వియు లభించవు పైగా ఇట్టి
ప్రజ్ఞయు ఆయా జన్మలందు దుంటనేరదు కాబట్టి సంసార
వ్యాధికి ఇప్పుడే ఇచటనే క్రమముగ చికిత్స ప్రారంభించవలసి
యున్నది వాయిదా వేయుటకు ఇది సమయము కాదు ఒక్క
క్షణము దైవచింతన లేక వ్యర్థముగ గడచినచో ఘోరవిపత్తు
కొనితెచ్చుకొనినట్లే కాగలదు

రోగమును కుదరగొట్టుట విజ్ఞులకు భావ్యము కాదు
రోగ మున్నదని తెలిసికొనుట రోగనివారణకై కృషిచేయుట
ప్రతివాని కొక్కయు కనీసధర్మమై యున్నది. అందును

జనన మరణ రూపమైన ఈ దీర్ఘరోగమును ఏమాత్రము ఉపేక్ష చేయరాదు. శాస్త్ర సజ్జన సాంగత్యముచే వెంటనే తత్త్వ విచారణ ప్రారంభించి తాను పంచభూతాత్మకమైన జడదేహము కాదని నిశ్చయించి జడమునకు సాక్షియైన చైతన్యమే తానని సంభావించి పుట్టుక చావులేని శాశ్వత ఆత్మయే తన యథార్థ స్వరూపమని బాగుగ నిశ్చయించి అట్టి ఆత్మస్వరూపమును సదా నిలకడ కలిగి ఏనాడో తగులుకొనిన ఈ దీర్ఘరోగమును శీఘ్రముగ దూరీకరించవలయును. బహు కాలమునుండి దూరి పడియున్న అజ్ఞాన మను చీకటిని పారద్రోలవలెను. నిర్మల హృదయముతో భగవంతుని ఈ ప్రకారముగ ప్రార్థించ వలయును.

సంసార సాగరమునుండి సముద్ధరించి సంరక్షించు ఓ దేవా! అంధకారబంధురమగు అజ్ఞానమును నాయొక్క హృదయమునుండి తొలగించి జ్ఞాన ప్రకాశమును గలుగ జేయుము. నీ దివ్యనామములను సదా సంస్మరించు సద్బుద్ధిని దయచేయుము. జన్మజన్మాంతరము నీ దివ్య పాదారవిందము లను మరువకుండునట్టి సుజ్ఞానమును ప్రసాదింపుము. ప్రభూ! నాకు ఇతరములగు ప్రాపంచిక వాంఛ లెవ్వియును లేవు. నీ అప్రాకృత దివ్యస్వరూపము నీ మధురనామము నా హృదయ క్షేత్రమందు ప్రతి జన్మయందును సుస్థిరముగ స్థాపితమైయుండుగాక! ఇది యొక్కటే నా కోరిక అనుగ్ర హింపుము!

జగదీశా! అంత్యకాలము కఫ వాత పిత్తములు అడ్డుపడి నా కంఠధ్వని అవరోధ పడినచో నీ నామము నే నెట్లు స్మరింపగలను? కావున ఆరోగ్యము గల్గి ఈ సమయమునందే నా మానస రాజహంసను నీ పదపద్మ పంజరమునందు స్థాపిత మొనర్చుచున్నాను. కష్టదశలచే అలపోయి పరితపించుచున్న నా మనస్సు నీ కృపామృతముచే మును అన్యాశ్రయ రహిత మగుచు పరమ సంప్రీతి బడయుచున్నాను. ఈ ప్రపంచమున నీ దివ్యదర్శనము కంటె అన్యమైన దేదియు నాకు వర్ణసుఖము నొసంగజాలదు.

ఓ పరాత్పరా! యమబాధను గూర్చి నాకు రవ్వంతైనను భయము లేదు. ఏలనగా నీవు నా ప్రభువై యుండ యముడేమి చేయగలడు? కావున ఒక క్షణమైనను వ్యర్థము చేయక నిన్నే ధ్యానించు సదభ్యాసము గావించెదను. లోకమంగళ! సమస్త జీవులయొక్క అశ్రువుల తొలగించు నీవు నీ దాసుడనగు నన్ను క్షమింతువుగాక! దేవా! ఈ జనన మరణరూప మహాసముద్రములో తగుల్కొని దుఃఖభారముచే క్రుంగి కృశించుచున్న జీవునకు నీవు చక్కని నావ వంటివాడవు. నీ వొక్కడవే లోకమునకు శరణ్యము. నిన్ను గూర్చిన భక్తియే జనులకు శ్రీరామ రక్ష.

లోకైకప్రభూ! భక్తేతరుల సాంగత్యము నాకు కలుగకుండునట్లు ఆశీర్వదింపుము. నా ఇంద్రియములన్నియు నీ కైంకర్యమునందే సదా సంలగ్నములై యుండునట్లు దీవిం

వుడవు సర్వజీవుల హృదయాంతరాళమున ద జ్యోతి స్వరూపమున వెలుగుచుండు నీయొక్క భవ్యనామామృత సేవనముచే భవరోగము నిర్మూలమై ఆత్యంతిక సుఖము జనులకు తప్పక కలుగగలదు సంసార బంధవిముక్తి చేకూరగలదు. నీ అనంత మహావిభూతియెదుట ఈ భూలోకమంతయు అవగింజంత నీ అఖండ భూమాస్వరూపము ముందు బ్రహ్మాండమంతయు అణువంత అట్టి సువిశాల విరాట్స్వరూపుడవగు నీకు నాయొక్క సవినయ హార్దిక నమస్కృతులు. ప్రభూ! నీ పాదారవింద యుగళ ధ్యానామృతమును అనవరతము గ్రోలుచు జీవితమును పవిత్రవంతముగా చేసికొనులాగున అనుగ్రహింపుము నీయొక్క దాసానుదాసుడనై యుండునట్లు ఆశీర్వదింపుము ఇదియే నా కోరిక

2 బ్రహ్మానందానుభూతికి గైకొన వలసిన జాగ్రతలు

1 హృదయ పవిత్రత

ఇక బ్రహ్మానందానుభూతికి గైకొనవలసిన జాగ్రత గూర్చి విచారించెదము. సాధకుడు మొట్టమొదట తన హృదయము పరిశుద్ధముగనున్నదా యని పరీక్షించుకొనవలెను. క పాలకేంద్రముగ క్షీరసాగరముగ ఉండవలసిన మానవ హృదయము లోపాలకేంద్రముగ దోషాల నిలయముగ మారిపోవుట చాల శోచనీయము. పాలకేంద్రమైన క్షీరసాగరమందు విష్ణుభగవానుడు కాపురముండును. కావున హృదయమును పాలకేంద్రముగ క్షీరసముద్రముగ చేసుకొను మానవుని ధర్మము. పాలు తెలుపుగ నుండును. తెలుపు సత్త్వగుణ చిహ్నము. కాబట్టి మనస్సును సత్త్వగుణయుక్తము గావించుకొనినచో మనస్సునందలి రజోగుణ తమోగుణములను బయటకు గెంటివేసినచో కామక్రోధాది వికారములను పారద్రోలి విశుద్ధ సత్త్వముగ చేసుకొనినచో అత్త అట్టి శుద్ధమానసమందు భగవానుడు తెల్లగ ప్రకాశించును (క్షీరసాగరమందు విష్ణువవలె)

అట్లుగాక మనస్సును మలినముగ రజోగుణ తమోగుణ యుక్తముగ గావించుకొనినచో క్షారసముద్రమందు

మకర తిమింగలాదులు నివసించుచున్నట్లుగా అశాంతి కోప త్రయము మొదలైనవి కాపురముండును అట్టి మనస్సు పరమదుఃఖమునకు ఆలవాలమై యుండును

కావున విజ్ఞుడగువాడు అహర్నిశములు తన మనస్సును పరిశోధించుకొనుచు దోషములకు లోపములకు తావీయక బహుజాగ్రతగ మెలగుచుండవలెను సద్గుణములను ఆహ్వానించుచు, సత్వగుణమును పెంపొందించుకొనుచు, మనస్సును క్షీరమువలె తెల్లగ, శుద్ధముగ, మచ్చలేకుండ ఒనర్చుకొనవలెను.

ఆగమార్థంతు దేవానాం
గమనార్థంతు రక్షసాం

'ఓ దేవతలారా! రండు. ఓ రాక్షసులారా! పొండు' అను పూజామంత్రము భంగి సాధకుడైనవాడు సద్గుణరాశిని ఆహ్వానించి దుర్గుణజాలమును దూరీకరించవలెను. కనుకనే గీతాచార్యుడు పొందవలసిన గుణములను, వదలవలసిన గుణములను రెండింటిని ఒకే అధ్యాయమునందు (16 వ అధ్యాయము) పేర్కొనియుండెను

శరీరము ఆరోగ్యముగ నుండవలెననిన, రెండు కార్యములు తప్పక జరుగవలెను లోనగల మలిన పదార్థము బయటకు పోవలెను బయటగల మంచి పదార్థము లోనికి రావలెను. ఈ రెండు కార్యములు చక్కగ జరుగుచున్నప్పుడే

దేహముయొక్క స్వాస్థ్యము చెక్కుచెదరకుండును అట్లే మనస్సుయొక్క ఆరోగ్యమున్న బాగుగ నుండవలెనన్న, దుర్గుణములు దుర్వాసనలు దుస్సంకల్పములు దుర్వృత్తులు బయటకు పోవలెను సద్గుణములు సద్వాసనలు సత్సంస్కారములు సద్వృత్తులు లోనికి రావలెను మనస్సు పాలవలె తెల్లగ శుద్ధముగ నుండవలెను అట్లుండినపుడే క్షీరసాగరమున విష్ణుదేవునివలె మనస్సునందు పరమాత్మ ప్రత్యక్షము కాగలడు దైవసాక్షాత్కారమునకిదియే రాజబాట

కావున విజ్ఞులగువారు సంతత సావధానులై తమ తమ చిత్తములు లోపాలకేంద్రములుగానున్నవా లేక పాలకేంద్రములుగా (సత్వగుణయుక్తములుగా) నున్నవా యని సర్వదా పరీక్షించుకొనుచు లోపములేవైన యుండిన వెనువెంటనే వాటిని తొలగించుకొనుచు క్షీరసాగర సదృశములుగ వానిని గావించుకొనినచో ఇక పిలవకుండగనే విష్ణుభగవానుడచటికి వచ్చి ప్రవేశించును ఎచట భగవంతుడుండునో అచట జీవునకిక ఏమికొఱత అత్తరి జన్మ ధన్యమైపోవును.

జీవుని లక్ష్యమును నిర్ణయించునది అతని కర్మయే అయియున్నది పాప కర్మచేత నరకము పుణ్య కర్మచేత చిత్తశుద్ధి జ్ఞానముచేత మోక్షము లభించుచున్నవి

కనుకనే ఒక మహనీయుడు తస్మై నమః కర్మణే — నా కర్మకు నమస్కారము అని పలికెను. ఆ వాక్యమెంతయో సమంజసముగనున్నది మానవుని ఉద్ధరించునది

) కర్మయే ఆ నిని క్రిందకు బడద్రోయునదియు అట్టి యే పుణ్యకర్మ సత్కర్మ దైవార్పితకర్మ నిష్కామ కర్మ్యాత్మరహితకర్మ మానవుని ఉద్ధరించును పాపకర్మ యు కామ్యకర్మ అతనికి దుర్గతిని కలుగజేయును వారి కర్మ ననుసరించి భగవంతుడు జనులకు ఫలములను గజేయును భగవంతుడు కర్మఫలప్రదాత జీవుడు కర్మ ఈ ప్రపంచమున కొన్ని శాసనములు అమలులో ని అవి తిరుగులేని శాసనములు విశ్వప్రభుత్వమందలి ఆ శాసనములను ఎవరును ధిక్కరించలేరు అవి వగా —

1) పాపముచే దుఃఖము
2) పుణ్యముచే సుఖము
3) జ్ఞానముచే మోక్షము

గను పాపముచేసినవారు ఇహలోకమునగాని పరలోక గాని దుఃఖమనుభవింపక తప్పదు ఒక రాయిని జార నిన అది క్రిందకు పడితీరును భూమ్యాకర్షణచే అది అట్లు చున్నది. అట్లే ఒక మనుష్యుడు మేడమెట్లనుండి జారి క్రిందకుపడును అప్పుడును ఆ ఆకర్షణనియమమే e law of gravity) పనిచేయుచున్నది ఎటువంటి ప్రవాడైనను అధికారియైనను బలవంతుడైనను ధన డైనను కాలుజారినచో క్రిందకు పడవలసినదే ఏల గా ఒక నియమము మీచట పనిచేయుచున్నది స్థూలప్రపంచ

నుండే ఇట్టి నియమములు పనిచేయుచుండ ఇక సూక్ష్మ ప్రపంచ నియమములనుగూర్చి వేఱుగ చెప్పనేల? అవి తుచ తప్పకుండ పనిచేయుచున్నవి ఆ నియమముల ప్రకారము పాపముచేసినవారెవరైనను దుఃఖమనుభవించవలసినదే

ఎవరికైన ఆపత్తులు సంభవించినచో దేవుడా! మాకీ విపత్తులను ఏల కలుగజేసితివి? అని ప్రశ్నించుచుందురు కాని వాస్తవముగ భగవంతునికి జీవుల సుఖదుఃఖములతో ఏలాటి సంబంధమున్ను లేదు విశ్వప్రభుత్వ శాసనముల ప్రకారము ఆ యా సుఖదుఃఖములు ప్రాణులకు కలుగుచుండును కాబట్టి కష్టములు సంప్రాప్తించినపుడు దాని బాధ్యత దాని కారణము మఱియొకరికి అంటగట్టక అవి తన పాపకర్మముయొక్క ఫలితమేయని గుర్తెఱింగి ఇక మీదట పాపములో ఏలుపెట్టక యుండవలెను

దుశ్శాసనుడు ద్రౌపదిని నిండుసభలో అవమానము చేయదలంచినపుడు ద్రౌపది ఆర్తరక్షకుడైన శ్రీకృష్ణు శరణువేడెను అపుడు వెంటనే శ్రీకృష్ణుడు విశ్వప్రభుత్వ శాసులతో సంప్రదించి ద్రౌపది పూర్వజన్మలో ఏదైన పుణ్యకార్యమాచరించినదాయని వారిని ప్రశ్నింప ఒక సాధుగారికి చిన్న గుడ్డపేలిక దానమొసంగెనని వారు సమాధానము చెప్పగా ఆ పుణ్యకార్యమును ఆధారముగా తీసికొనిదే శ్రీకృష్ణుడు ద్రౌపదికి సహాయమొనర్చెను. కాబట్టి వారు వారు చేసికొనిన పుణ్యకార్యములనుబట్టియే సత్ఫలితము

యగుటయు దుష్కార్యములనుబట్టియే దుష్ఫలితములు
భవించుటయు జరుగుచుండును

ఈ చండశాసనమును గుర్తెఱింగినవాడు మరల ఎవ్వనికైన పము చేయ నొడిగట్టునా? ఒక ప్రాణిని బాధింపనెంచునా? డును అట్లు చేయడు భూమిలో ఏ విత్తనమును పెట్టిన ఫలితమును అనుభవించును ఒకడు విత్తనము నాటినచో మఫలము వచ్చును మామిడి విత్తనము పెట్టినచో ఫలమును అనుభవించును. కావున నాటునప్పుడే బాగుగ లోచించి నాటవలెను పుణ్యకార్యములను చేయవలెనేగాని పము నాచరింపరాదు

నవ్వుచు నవ్వుచు పాపకార్యములను చేయువాడు ఏడ్చుచు ఏడ్చుచు పరమదుఃఖ మనుభవించవలసివచ్చునని శాస్త్రములు హెచ్చరించుచున్నవి—

పాపకా క్రియతే కర్మ యదకా పరిభుజ్యతే కావున ంత తెలివితలవాడు దేవులకు దణ్ణము పెట్టునట్లుగా తన కృతకూడా నమస్కరించి, అది శుభకర్మగా నుండులాగున వరలము ప్రయత్నించవలెను. దుష్కర్మ పాపకర్మ లవలేశ నను లేకుండ చూడవలెను ఇదియే విజ్ఞత ఇదియే మానవత యే శాంతికి సుఖమునకు ఏకైక మార్గము

జీవునకు కలుగు సుఖమునకుగాని దుఃఖమునకుగాని రణము అతని పురాకృత కర్మయే సత్కర్మ వలన సుఖము

దుష్కర్మవలన దుఃఖము జీవు లనుభవించుచుందురు కావు సుఖమును వాంఛించు ప్రాణి తత్కర్మనివృత్తుడై బహుజాగ్రూకత గలిగి యుండవలెను ఇది చిన్నవిషయమని తెలిసి ఉపేక్ష చేయరాదు జీవితమునందు సుఖ దుఃఖానుభవ శాంతిగాని అశాంతిగాని ఆనందముగాని క్లేశముగాని పూర్వకర్మచేతనే ప్రభావిత మగుట వలన జీవితంగమున కర్మ అత్యంత కీలకస్థాన మాక్రమించుచున్నది కావున కాచరించు కర్మ పవిత్రముగా నున్నదా లోపరహితముగ నున్నదా పరోపకార యుక్తముగా నున్నదాయని మనుజుడు పదే పదే యోచించుచుండవలయును నరకముగాని స్వర్గముగాని మోక్షముగాని వారువారు చేయు కర్మముల పైననే ఆధారపడియుండును పాపకార్యములచే హీనమైన జన్మలు నరకబాధలు కలుగుచుండును పుణ్యకార్యముల సుఖప్రదమైన వాతావరణము, ఉత్తమజన్మ సిద్ధించుచుండును జ్ఞానవిచారణచేతను స్వస్వరూపానుభూతి వలనను మోక్షము సంప్రాప్తమగుచుండును.

కాబట్టి సమస్తమానవకోటి కారణము వారివారి కర్మలచే ఆ కర్మను అనుసరించియే విశ్వప్రభుత్వము ఆయా ఫలములను వారి కొసంగుచుండును విశ్వమంతయు కొన్ని శాసనములకు అనుగుణ్యముగ నడుచుచున్నదనియు ఆ శాసనములను ధిక్కరించి చరించువారికి తగిన శాస్తి తప్పదనియు జనుల ఎంత శీఘ్రముగ తెలిసికొనిన అంత మంచిది

ఎన్నికోట్ల జన్మలో గడచిన పిమ్మట సుకృతవశమున ఈ మానవజన్మ లభించినది. మోక్షసౌధ మధిరోహించుటకు నిచ్చెనవంటి ఈ అమూల్య సాధనమును ఈ మానవదేహమును ప్రాపంచిక భోగవిలాసములందు క్షణిక ఇంద్రియార్థములందు వినియోగించి అవియే పరమార్థములని తలంచి భ్రమపడుట విజ్ఞునకు పాడికాదు. తెలిసికొనవలసిన విషయములెన్నియో యున్నవి. ఆచరింపవలసిన సాధనలు లెక్కలేనన్నియున్నవి. ఆయుర్దాయమా అత్యంత క్షణికమైయున్నది. విఘ్నములా తండోపతండములుగ కలిసి వచ్చిపడుచున్నవి. ఇట్టి పరిస్థితిలో వినోదములు లెక్కపెట్టుచు కాలయాపన చేయుట తగదు.

ఆయుషః క్షణ ఏకోఽపి
సర్వ రత్నైర్న లభ్యతే
నీయతే తద్వృథాయేన
ప్రమాదః సుమహానహో

ఆయుస్సుయొక్క ఒక్క క్షణకాలము వృథాగ గడచిపోయినచో, ఎన్ని రత్నములు వెచ్చించి అయినను ఆ క్షణమును తిరిగి తెచ్చుకొనలేము. కాబట్టి జీవితమును వ్యర్థముగ గడిపివేయుట మహాప్రమాదమని మహర్షులవారు ఆనతిచ్చిరి.

కనుక సత్కర్మ లాచరింపవలెను. భగవద్భక్తి అలవరచుకొనవలెను. తానెవరో తన నిజస్వరూపమేమియో

పూర్ణముగ విచారించవలెను. దేహముపైన దేహ సంబంధమైన బంధువులపైన ఇతర దృశ్యపదార్థములపైన మమత్వమును విడనాడవలయును

ప్రతిదినము ఉదయము నిద్ర లేచినది మొదలు మరల రాత్రి పరుండు వఱకును కాలము ఏ విధముగ గడచుచున్నది జాగ్రత్తగ గమనించుచు పాపకార్యములందు ఇతరులకు మనస్తాపము కలుగచేయు కార్యములందు మనస్సును ప్రవేశింపనీయక, పుణ్యకార్యములందు దైవకార్యములందు పరహిత కార్యములందు మాత్రమే ప్రవర్తించుచుండవలెను ఒక డైరీపుస్తకమును ఏర్పాటు చేసికొని తన లోటుపాట్లు దానిలో వ్రాసికొనుచు, మఱునాటిదినము వాటిని పరిహరించుకొనుటకు యత్నశీలుడగుట ఉత్తమము. ఈ ప్రకారముగ మనస్సునందలి కల్మషమునంతను ఎప్పటికప్పుడు కడిగివేయుచు మరల దానియందు మురికి చేరకుండులాగున బహు జాగరూకుడై యుండవలెను

నిర్మల దర్పణమున (అద్దమందు) ముఖము చక్కగ ప్రతిబింబించునట్లు శుద్ధచిత్తమున అధిష్ఠానమగు ఆత్మ చక్కగ ప్రతిబింబించగ మనుజునకు పరమానందము జీవితమున వ్యక్తమగుచుండును. విశుద్ధ సత్త్వగుణముతో కూడిన నిర్మల మనస్సు ఆత్మయందు లయింప అమనస్కస్థితి సంభవించును అదియే మోక్షము. అట్టి మహోన్నతస్థితి సత్కార్యాచరణచేతనే సిద్ధించును. కాబట్టి ప్రతివారును వారివారి

కర్మలను నిర్మూలన మొనర్చనిదే ఇది యెప్పుడు చేకూరదు. తరుణో పాయము వేరొకటిలేదు. చిత్తమునందు ఏ విధమైన కర్మలును ఉండరాదు

కర్మలమనగా మురికి, మాలిన్యము. మురికిని ఎవరును సహింపరు. దానిని సహించుటకు ఎవరును ఇష్టపడరు. బట్టల గాని, దేహమునగాని మురికి ఉన్నదని తెలిసినచో వెంటనే దానిని తొలగించి వేయుదురు. ప్రతిదినము ప్రతివారు ఉదయము నిద్ర లేవగనే వారివారి ఇండ్లను ఊడ్చుకొని చెత్తచెదారమును పారవేసి శుభ్రపరచుకొందురు గదా! అట్లే ఇంటిలోగల మురికిని నిత్యకృత్యముల ద్వారా వంటిపైగల మురికిని స్నానాదులద్వారా తొలగించివేయుచుందురు గదా! ఆ ప్రకారము ఎందుకు చేయవలెను? మురికి అనారోగ్యమని వారికి తెలియును కాబట్టి. మురికి దేహమునకు అపాయము కలుగజేయునను సత్యము సర్వులకును ఎరుకయైయున్నది కాబట్టి దాని నెవరును దరికి జేర్చుటకు ఇష్టపడరు. అట్లే మనస్సునందును కర్మలము కలదు. అది ఇప్పటిది కాదు. ఎన్ని జన్మలనుండియో జీవుని వెంటాడుచు వచ్చుచున్నది. బహుకాలము నుండియు అది చిత్తమున రూఢిపడి వేళ్ళు పాతుకొనియున్నది. గీతాచార్యుడు చెప్పినట్లు అది 'సువిరూఢముగ' వర్తించుచున్నది. ఆ కర్మలమును తొలగించుటయే జీవుడు చేయవలసిన పని. ఆ మురికిని శీఘ్రాతిశీఘ్రముగ దూరీకరించుటయే జీవుని కర్తవ్యము

ప్రతివానికి రెండు దేహములు కలవు స్థూల
సూక్ష్మదేహము అని స్థూలదేహముయొక్క ఆరోగ్యవి
అందఱును జాగరూకులైయున్నారు. మురికి అంటినచో
వలచుటగాని రోగమువచ్చినచో చికిత్స చేయుటగా
వారును ఆచరించుచునేయున్నారు ఇంతమాత్రముతో
పని పూర్తికాలేదు సూక్ష్మదేహముయొక్క (
విషయమైకూడ జాగరూకత వహింపవలయును
యొక్క శుభ్రతనుకూడ కాపాడుకొనుచుండవలెను
యందు కశ్మలముచేరియున్నది దానిని ఉపేక్ష చేయ
పెద్దలవలన సద్గురువు వలన శాస్త్రములవలన దాని
తెలుసుకొని దాని నివారణ పద్ధతులను కనుగొని
దానికి ఉద్వాసనము కల్పించవలెను సకాలమునకు రో
గనిపట్టి చికిత్స కావించనిచో క్రమక్రమముగ అది
మనజీవ కెట్టి అపారమగు హాని కలుగజేయునో అట్లే
మనందలి కశ్మలమును గూర్చియు సకాలమున యోచిం
గించుటకు యత్నించనిచో జీవునకు ఘోరమైన (
కలుగజేయగలదు కనుకనే శ్రీకృష్ణపరమాత్మ గీత
ఉపక్రమించిన వెనువెంటనే ఈ కశ్మలమునుగూర్చి
వించెను

కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్

(అర్జునా! ఈ మహావిషమసమయమందు ఈ (
(మోహము) నీకెటులుండి దాపురించినది ? — అని

చార్యుడు అప్తుని ప్రశ్నించెను మనస్సునందలి కల్మలము మహాప్రమాదకరమైనది కాబట్టియే సర్వజ్ఞుడైన పరమాత్మ దానినిగూర్చి తొలుదొ స్తానే ప్రస్తావించుటయు దాని నివారణకై ఉపాయములను సెలవిచ్చుటయు జరిగినది.

జీవుడు వాస్తవముగ నిర్మలస్వరూపుడు నిత్య శుద్ధ బుద్ధ చిదాత్మయే అతడు అతనియందు కల్మలము ఆగంతుకమైనదే కాని స్వతస్సిద్ధముగాదు మహాత్ముల దివ్యప్రబోధముచే ఆద్దానిని తొలగించివైచి అతడు తన సహజ నిర్మల స్వభావమును తిరిగి పొందవలెను కాబట్టి సాధకుడు అనేక జన్మార్జితమైన వాసనావంకిలమును పోగొట్టుకొనుటకు ప్రయత్నము చేయుట తాను సచ్చిదానందస్వరూపమగు ఆత్మయేకాని దేహాది దృశ్యపదార్థము కాదని పదేపదే చింతనజేయుట— అను ఈ రెండు సాధనలను గావించుచుండవలెను మొదటి సాధన వాసనాక్షయమని రెండవ సాధన తత్త్వజ్ఞానమనియు పేర్కొనబడుచుండును తత్త్వజ్ఞానముయొక్క సహాయముచే అనగా దృశ్యవస్తువులు నశ్వరములనియు ఆత్మ శాశ్వతమనియు తాను ఆత్మయేకాని దేహాది దృశ్యపదార్థము కాదనియు నిరంతరము చింతనజేయుటచేత మనస్సునందలి వాసనలు జన్మాంతర కల్మలము క్షయింప అనగా వాసనాక్షయముకాగా మనోనాశము దానంతటదియే సిద్ధించును ఎప్పుడు మనస్సు లయించునో అప్పుడు జీవుడు స్వస్వరూప ఆత్మ స్థితియందు నిలుకడకలిగియుండును. అదియే మోక్షము

కాబట్టి విచారణద్వారా మొట్టమొదట జీవుడు తన డు బహుకాలమునుండి ఆర్జించియున్న కర్మలయందు మమును మరికిని తెలిసికొని దానిని గ్రంథులన్న పూర్వకముగ లగించుకొని తిరిగి దానిని దరికి చేర్చరంత మహాజాలయును ప్రకారముగ భవరోగమును గొత్తుకొని పూర్ణారోగ్య కుడు కావలెను ఆరోగ్యమే మహాభాగ్యమని మరువరాదు రారోగ్యము మానసికారోగ్యము రెండును బడసినపుడే డు రోగరహితుడై నిత్యనిరంజన ఆత్మస్వరూపుడై వెలయు డు అట్టి ఆత్మరూప పరమానందానుభూతియే జీవితము క్య- పరమలక్ష్యము!

చిత్తశుద్ధి కొఱకై సాధకుడు పవిత్ర కార్యములనే రించుచు తనపురోభివృద్ధికొఱకై కొన్నిచక్కని నియమము లేర్పాటుచేసికొని వానిని జాగ్రత్తగ పరిపాలించుచుండ ను ఆధ్యాత్మిక నియమపాలనము ముముక్షువునకు చాల సరమైయున్నది

2 నియమపాలనము

సూర్యుడు నియమము తప్పక సరిగా ఉదయించు చున్నాడు నియమము ప్రకారము అస్తమించుచున్నాడు చంద్రుడు, నక్షత్రములు తమ తమ నియమముల ప్రకారము గా గమనము సల్పుచున్నవి. వసంతకాలము రాగానే చిగురించుచున్నవి. గ్రీష్మఋతువునందు తాప మధికరించు

చున్నది. ప్రతి సంవత్సరము ఆ యా ఋతువులందు నియమ ప్రకారము ఆ యా కార్యములు జరుగుచున్నవి. ప్రకృతి యంతయు నియమబద్ధముగ వర్తించుచున్నది. విశ్వమును చక్కగ పరీక్షించి చూచినచో ఈ నియమపాలనమను ధర్మము కొట్టవచ్చినట్లు కనిపించును.

మరి మానవుడు సద్గతిని పొందవలెనన్న ఈ నియమ పాలనము అవసరము లేదా ? ప్రకృతి బోధించు ఈ అపూర్వ ధర్మమును మానవుడు ఎన్నటికిని విస్మరించరాదు. ఉపేక్షించ రాదు. న శ్రేయోనియమం వినా —నియమము లేనిచో శ్రేయస్సు కలుగదు—అని పెద్దల వాక్యము. వ్యక్తికిగాని సంఘమునకు గాని జాతికిగాని నియమము లేనిదే అభివృద్ధియే లేదు

పశువు పుట్టినపుడు ఎటులుండునో చనిపోవునపుడును అటులనే యుండును. సింహము పుట్టినపుడు క్రూరముగా నుండును చచ్చునపుడు అట్లే యుండును. మార్పు ఉండదు. స్వభావమునందుగాని సంస్కారమునందుగాని వాటికి అభివృద్ధియే కానుపించదు. మానవుడును అట్లుండినచో ఇక మానవత్వముయొక్క అధిక్యత ఏమి? ఎనుబదినాలుగు లక్షల జీవరాసులలో మానవునియొక్క ప్రత్యేకత ఏమి? స్వభావము మారవలెను. సంస్కారమునందు అభివృద్ధి గోచరించవలెను. మానవుడు మాధవుడుగా మారవలెను. అట్లుమారుచున్నాడా? లేదు. పైపెచ్చు దిగజారి దానవుడుగా పరిణమించుచున్నాడు.

మానవుడు తనకు భగవానుడు సృష్టిలో అత్యంత సమున్నత స్థానమును ప్రసాదించెనని భావించి జీవితమును నియమబద్ధముగా గావించుకొని ఇకను సమున్నతిని బడయుటకై తీవ్రతర ప్రయత్నమాచరించవలెను. బహు జన్మార్జిత ప్రాపంచిక వాసనల ననుసరించి మనస్సు పతనమార్గమున జనుచుండును. అసురమార్గమున పయనించుచుండునా పరమార్థ నియమము సదనుష్ఠానము అను త్రాటిచే దానిని బంధించి పరమాత్మయందు స్థాపితమగునట్లు చూడవలెను. కొన్ని కొన్ని చక్కని నియమము లేర్పరచుకొని వాటిని జీవితమందు ఆచరణయందుంచుకొనవలెను.

ప్రతి దినము ఉషఃకాలమున బ్రాహ్మముహూర్తమందు నిద్రలేచుట స్నానసంధ్యా జపతప ప్రార్థనాదులను గావించుట సద్గ్రంథ పఠన మొనర్చుట శక్తికొలది బీదలకు సహాయము చేయుట. నిత్య జీవితమునందు ఏవిధమైన పాపకార్య మాచరించకుండుట మరల రాత్రి పరుండబోవునపుడు భగవద్ధ్యాన మాచరించుట మొదలగు నియమములను మానవుడు ఆచరణయందుంచుకొనవలెను.

ఈ నియమము లన్నిటిలోను దైవచింతన ప్రార్థన అతి ముఖ్యము తనను సృష్టించి తనకు ఆయురారోగ్యములను ప్రసాదించి మోక్షమునకు పరమయోగ్యమైనట్టి మానవ జన్మను అనుగ్రహించి ఎన్నియో అనుకూలతలను గావించుచున్న పరమేశ్వరునకు మానవుడు మహాకృతజ్ఞుడై నిర

లేవగనే ప్రప్రథమమున ఆ ఆత్మవాసియుని సంస్మరించవలెను తరల అవకాశమును కలుగజేసికొనుచు నిత్యజీవితమందు ప్రార్థనాదులను గావించుచుండవలెను ప్రార్థన చేయనిదే, దైవ చింతన ఒనర్చనిదే భోజనముగాని ఉపాహారముగాని తాకరాదను నియమమును ఏర్పరచుకొనవలెను. ఎన్ని పనులున్నప్పటికిని భోజనమును ఎటులను వదలుగదా! అట్లే ప్రార్థనను దైవధ్యానమును కూడ వదలరాదు. అన్ని నియమములందును ఈ నియమము చాలా ముఖ్యమైనది.

ఇక రెండవది ధర్మపరిపాలన ఒక వంక ప్రార్థనాదులను చేయుచు వేరొకవంక ధర్మమునకు విరుద్ధమైన ఆచరణ చేయుచుండినచో పాపము బంధించుచుండినచో అన్యాయము అవినీతి అసలు జరుగుచుండినచో చీకటి మార్గమున నడుచుచుండినచో అది సరికాదు భగవంతుడు ధర్మస్వరూపుడు ధర్మసంస్థాపనార్థాయ —అనునట్లు ధర్మోద్ధరణ కొరకే యాతడు అవతరించుచుండును కాబట్టి భగవంతునకు అతి ప్రియమైన ధర్మమును మారీకరించి ధిక్కరించి దేవుని చింతన చేయుచుండినచో ఆ దైవచింతనకు అర్థమేలేదు దానికి విలువేయుండదు కాబట్టి దైవచింతనతో పాటు ధర్మాచరణ గూడ జీవుడు తప్పక కలిగియుండవలెను

ఈ ప్రకారముగ మానవుడు జీవితమును నియమబద్ధముగ గావించుకొని సృష్టిలో తనకొసంగబడిన మహోన్నత జ్ఞానమును సార్థకపరచుకొని తన్ను తాను సంస్కరించుకొని

భగవత్కరుణకు పాత్రుడై తరించవలెను. అలసత్వము సోమరితనమును పూర్తిగ విడనాడి ఆత్మోన్నతికై అహరహము పాటుపడవలెను.

సోమరితనము ఏ రంగమందును పనికిరాదు. ఆధ్యాత్మిక రంగమందు అసలు పనికిరాదు. బద్ధకము అలసత్వము తమ స్వభావమున్నగు వానికి పారమార్థిక క్షేత్రమందు తావేలేదు. విద్యార్థి పరీక్షయందు ఉత్తీర్ణుడగుటకు రాత్రింబగళ్లు ఎంతగా శ్రమించుచున్నాడు. సామాన్యమగు లౌకిక విద్యయందే ఇట్టి పట్టుదల అధ్యవసాయము కార్యదక్షత అవసరమైనపుడు పారలౌకిక విద్యయందు ఎంతటి తీవ్ర ప్రయత్నమవసరమో యోచించుకొనవచ్చును.

ఇక ఆయుస్సు చూడగా మహోత్కృష్టమైనది. ఏ చెట్టు యొక్క కొమ్మచివరగల ఆకుపై వ్రేలాడు మంచువలె అది క్షణభంగురమైయున్నది. కనుకనే విష్ణుభగవానుడు గరుత్మంతునకు ఉపదేశించునపుడు రేపు చేయవలసిన కార్యమును ఈరోజే చేయవలెననియు సాయంత్రము చేయవలసిన కార్యమును పొద్దుననే చేసివేయవలెనని మృత్యువు ఎవరికొరకును వేచియుండదనియు హితము చెప్పె. కావున మోక్ష ప్రయత్నమందు వినాశకములగు ఆలస్యధోరణి ఏ మాత్రము భావ్యముకాదు. అర్ధానికి స్వస్తి చెప్పి తక్షణమే సాధనరంగమందు దుముకవలెను.

ఏ కార్యమైనను తక్షణమే చేయక జాగుచేయువాడు దీర్ఘసూత్రి యనబడును. ఇప్పుడే ఏమితొందరలే నిదానముగా చూచుకొనవచ్చును అని తలంచి కార్యమును వాయిదా వేయువాడు దీర్ఘసూత్రి అతడు పనిని తెమల్చడు తరువాతి తరువాత అనుచుండును తమోగుణప్రభావము చే బద్ధతము ఆవహించ కార్యమును నెరవేర్పజాలక రోజులు గడపుచుండును దీర్ఘసూత్రి అనుపదమునకు అర్థము తెలియక ఒకరు మరి యొకరిని దానిని గూర్చి ప్రశ్నింపగా అతడు చెప్పిన సమాధాన మీ విధముగనున్నది. One that has a long rope to tie himself తన్ను తాను బంధించుకొనుటకై ఒక పెద్దత్రాడు తెచ్చుకొను వాడేదీర్ఘసూత్రి. దీర్ఘమనగా పొడుగు సూత్ర మనగా త్రాడు పొడవైన త్రాడు కలవాడు దీర్ఘసూత్రి ఈ నిర్వచనము చాల చక్కగయున్నది వెనుకటికి ఒకశిష్యుడ గురువుగారిని ఈ విధముగ ప్రశ్నించెనట స్వామి! ఏశాస్త్రము చూచినా ఏ పురాణము చూచినా ఒక విషయము స్పష్టముగ చున్నది. ఏమనగా జీవుని ఆత్యకాలమున యమధర్మరా జు త్రాడు పాశమును తీసుకొనివచ్చి అతని మెడకుచుట్టి తీసుకొనిపోవునట! అయితే గురువుగారూ! రోజూ ప్రపంచము మొత్తము మీద కొన్ని వేలమంది చనిపో చుండురుగదా! మరి అన్ని వేల త్రాళ్లు యముడుగారు ఎక్క నుండి తెచ్చుచురు? వారిలోకములో త్రాళ్లు తయారుచేయు ఫాక్టరీ ఏమైనయున్నదా!

శిష్యుని వాక్యములను విని గురువునవ్వి నాయనా ! కాళ్ళనుగూర్చిన శెలదయమున కేమియును లేదు ప్రతికయుం గనేవరికివారు తమతమ చుట్టూ కాళ్ళుచుట్టుకొనుచున్నారు. అహంకారము ఒకకాళ్ళు మమకారము ఒకకాళ్ళు ఈర్ష్య ఒకకాళ్ళు కోపము ఒకకాళ్ళు. ఈ ప్రకారముగ వారువారి తయారుచేసికొని తమతమ మెడలకు ముందుగనే చుట్టుకొని యున్న ఆ కాళ్ళను యముడు పట్టుకొని లాగుకొని పోవును. అంతియే అని సమాధానమొసంగెనట! కాబట్టి జీవితకా ములో వారువారు తయారుచేసికొనిన ఈ కామక్రోధాదులన కాళ్ళన్నిటిని వివేకముచే విజ్ఞానముచే వైరాగ్యముచే, భగవద్భక్తిచే ఛేదించివేయవలెనేకాని దృఢపరచుకొనరాదు దీర్ఘసూత్రి అనగా సోమరి అతడు ఈ త్రాళ్ళను అనవస రముగ పెంచుకొనుచుండును కనుకనే అతడు జీవితములో సత్ఫలితములను పొందజాలక అధోగతి చెందుచుండును

కాబట్టి పనులను ఎప్పటికప్పుడు తెముల్చివేయుచుండ వలెను. ఆలస్యము చేయరాదు ఆధ్యాత్మిక సాధనవిషయములో అశ్రద్ధ పనికిరాదు మానవజన్మ మరల మరల వచ్చునను గ్యారంటీలేదు ఇప్పుడున్న సదవకాశములు తిరిగి ఏర్పడునను హామీలేదు కావున అమూల్యమగు ఈ మానవజీవితమునందు ఆచరించదగిన మోక్షప్రయత్నములను వాగు చేయక ఇప్పుడే ఆచరించవలెను శమదమాదులు యమనియమాదులు భక్తి జ్ఞానవైరాగ్యములు మున్నగు వానిని యిప్పుడే శక్త్యానుసారముగ

చక్కగ ఆచరించుచు రావలెను. దీర్ఘసూత్రివలె తన పనిని వాయిదా వేయరాదు.

రావణాసురుడు తన అంత్యకాలమున సమీపమునందున్న వారితో ఈ ప్రకారముగ చెప్పెనట: నేను నాజీవితకాలములో ముఖ్యమైన మూడు పనులు సాధించదలంచితిని. మొదటిది స్వర్గమునకు నిచ్చెన వేయుట. రెండవది నాదేశము చుట్టునున్న లవణ సముద్రజలమునంతను మధురజలముగ మార్చివేయుట. మూడవది నరకలోకములో పాపులు బాధ లనుభవించు చీకటి సొరంగము లన్నింటిని పూడ్చివేయుట. తరువాత చేయుదుములే అని కాలయాపన చేయుచు వచ్చినందువలన ఆ పనులను నేను నా జీవితకాలములో నిర్వహించలేకపోయితిని. కాబట్టి ఎప్పుడు చేయవలసిన పనిని అప్పుడే చేసివేయుట ఉత్తమము. నేను నాజీవితములో నేర్చుకొనిన గొప్ప పాఠమిది.

ఆధ్యాత్మరంగమున ఈదీర్ఘసూత్రత్వము (సోమరితనము) మహాప్రమాదకరము. కాబట్టియే శ్రీకృష్ణపరమాత్మ దానిని తమోగుణములో చేర్చివైచి దానినవలంబించువాడు తామస కర్తనిపేర్కొనెను.

విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే (18-28)
ఏడుపుగొట్టువాడు పనులను ఇప్పుడే చేయక తరువాతకు వాయిదావేయువాడు తామసకర్తయనబడును.

తనుక సాధకుడగువాడు తమోగుణములో చేరిన ఆ దీర్ఘసూత్రత్వమును ఏ కాలమందును అవలంబించక శాంతముగ గంభీరముగ తన సాధనలను కొనసాగించుకొనుచు పోవుచుండవలెను. అలసత్వమునకు ఏ కాలమందును చోటీయరాదు. అప్పుడు మాత్రమే జీవుడు తన లక్ష్యమును సాధింపగల్గును. తన భవిష్యత్తును చక్కగ రూపొందించగల్గును.

దూరదృష్టి

వర్తమానకాలము మాత్రము దృష్టియందుంచుకొనుట కాక భవిష్యత్కాలమును కూడ యోచించువాడే మానవుడు. భావికాలమున నాగతి యేమగును? మరణానంతరము నా పరిస్థితి యెట్లుండును? నరకమా స్వర్గమా మోక్షమా? నాపాలిటికి వీనిలో ఏది సంభవించును? భావి దుర్గతిని తప్పించుకొనుట ఎట్లు? మరల తల్లిగర్భము నకు రాకుండుటకై ఆవలంబించవలసిన ఉపాయ మెద్ది? గర్భవాసమును తప్పించుకొని కాలచక్రమున కర్మచక్రమున తగుల్కొనకుండ విముక్తిపొందు మార్గమెయ్యది? — అని ఈ ప్రకారము వర్తమానకాలమున యోచించి భావికాలక్షేమమును తీర్చిదిద్దగలవాడు మానవుడు. మానవునకు ఈ అపూర్వశక్తి సామర్థ్యములను భగవానుడొసంగియున్నాడు. పశుపక్ష్యాదులకుగాని, క్రిమికీటకాదులకుగాని వేయేల మానవేతరము

ఏప్రాణికిగాని ఇట్టి ఆలోచనా శక్తిని విధి ప్రసాదించి
యుండలేదు. ఇట్టి మనీషాబలము కలవాడే మనుష్యుడు.

అయితే మానవుడు జన్మించి ఏప్రాణికిని లేనట్టి అపూర్వబుద్ధిబలమును సంపాదించి దానిని సద్వినియోగము చేయుచున్నాడా అనునది ప్రశ్న. భావికాలమునందు దృష్టిని ప్రసరించి ఇపుడు కలిగియున్న జన్మ జరామృత్యువుల బంధనము తిరిగి కలుగకుండులాగున ప్రయత్నము సల్పుచున్నాడా అనునది యోచింపదగియున్నది. కాని మానవుడట్లు చేయుటలేదు. అతని దృష్టి దూరముగ ప్రసరించుటలేదు. ఇతర ప్రాణుల వలె వర్తమానమునందే నివసించుచు భవిష్యత్తును యోచించుటలేదు. కనుక సంబంధమునుండి విముక్తిని బడయక లోపలి పడి దొర్లుచు పుట్టుచు చచ్చుచు ప్రకృతిదాస్య శృంఖలములచే నిబద్ధుడై నానాయాతన లనుభవించుచున్నాడు. వివేకవంతుడు ఈప్రకారము చేయరాదు. దీనిని దర్శించియే పూర్వ భవిష్యత్తున కలుగబోవు బాధలను ఇపుడే యోచన చేసికొని వానినన్నింటిని శాశ్వతముగ నివారించుకొని బద్ధకంకణుడై కావలయును. జరామరణమోక్షాయ అని భగవానుడు శ్రీ యందు తెలిపినచందమున వార్ధక్యమరణాది క్లేశములను ఇ ముందుగనే (బాల్యయౌవనములందే) బాగుగ విచారణగావించి వాని యొక్క శాశ్వతనివారణమునకై భగవదాశ్రయము (మామాశ్రిత్య) అను సాధనోపాయమును చక్కగ అవలంబించవలెను. తరించుట కిది యొకటియే మార్గము. ప్రా

దృష్టిని విసనాడి దీర్ఘదర్శియై చెన్నొందవలయును వర్తమాన కాలమేకాక భవిష్యత్కాలముకూడ అతని దృష్టియందు మెలగుచుండవలెను.

రోగగ్రస్తుని ముసలివానిని మరణించినవానిని ముగ్గురిని చూచి బుద్ధునకు సంసారముపై రోతజనించెను. ప్రతివానికిని భయంకరములగు ఆమూడవస్థలు ఏనాటికైనను దాపురించగలవు కావున వానిని దాటివేసి వానిని జయించి శాశ్వతసుఖము అవిచ్ఛిన్న ఆనందము జన్మరాహిత్యము ఏ ప్రకారము లభించ గలవని యతడు తీవ్రముగ ఆలోచించి దీర్ఘముగ పర్యాలోచించి, నిర్వాణపదవికి మార్గమును కనుగొనెను. మనస్సునందలి మాలిన్యమును బోగొట్టి పవిత్రాచరణగల వారై ఇంద్రియములను అదుపులోనుంచుకొని వాసనా క్షయము నవలంబించి నిష్కల్మషమగు ఆ మనస్సును అభిమానమగు ఆత్మయందు లయింపజేయుటయే నిర్వాణరూపమోక్షమునకు ఏకైకమార్గము. కాబట్టి దుఃఖరాహిత్యమును శాశ్వతానంద రూపకైవల్యమును బడయగోరువారలు తమ యంతఃకరణమును శుద్ధ మొనర్చుకొని దీర్ఘదర్శులై తమభవిష్యచ్ఛ్రేయమును గూర్చి ఇప్పుడే యోచనచేయుచు తీవ్రసాధన పరులై మెలగ వలసియుండును. సాధనలు గావించుటకు బాల్య,యౌవనములే సరియైన సమయములు. వార్ధక్యమునందు అనేక ప్రతిబంధ కములు ఎదురగుచుండును. కాబట్టి సాధన చక్కగా జరుగుటకు వీలుండదు. కాబట్టి విజ్ఞుడగువాడు తనజీవిత వసంతమందే

ఆధ్యాత్మిక సాధనలను ఉపక్రమించ [illegible]
వార్ధక్యము వఱకు వానిని వాయిదా వేయరాదు.

ముసలితనము ఒక పెద్దపులి వంటిది. అది [illegible] బడి బాధించుటకు సిద్ధముగా నుండును. [illegible] రాకపూర్వమే కాను చేయవలసిన పనిమూ [illegible] మనుజుడు త్వరితముగ ప్రారంభించుట మంచిది. [illegible] తప్పించుకొనుటకు ఎవరికిని వీలు [illegible]. దేహము [illegible] ప్రతివాడును బాల్య, యౌవన, వార్ధక్య [illegible] భవించియే తీరవలెను. ఇది దేహధర్మము. [illegible] కొనుటకు వీలుకాని ఆపద ఎదురుగా నున్నపుడు [illegible] పూర్వమే విజ్ఞుడు ఆత్మశ్రేయమున్నకై [illegible]

వృద్ధాప్యము దాపురించినపుడు శరీరము [illegible] మును గోల్పోవును ఇంద్రియము [illegible] శక్తి మందగించును. ఏదను [illegible] గాని శక్తి యుండదు. వణంకుచుండు [illegible] వచ్చినను మూడవ కాలు (కఱ్ఱ) [illegible] వలసివచ్చును. భర్తృహరి వార్ధక్యమును [illegible] విధముగ చక్కగ చిత్రణ చేసెను:—

> గాత్రం సంకుచితం గతిర్విగలితా భ్రష్టా [illegible]
> దృష్టిర్నశ్యతి వర్ధతే బధిరతా వక్త్రం [illegible]
> వాక్యంనాద్రియతే చ [illegible]
> హాకష్టం పురుషస్య జీర్ణవయసః [illegible]

వార్ధక్యము దాపురించినపుడు శరీరము ముడుతలు పడిపోవును నడక తొట్రుపడును. పళ్ళు ఊడిపోవును చూపు మందగించును చెవులు అధికముగను నోటినుండి చొంగ కారును ఇంటివారు బంధువులు చెప్పిన మాట వినరు భార్య పరిచర్య చేయదు స్వంత కుమారుడున్న తిరగబడును ఆహా! ముసలివాని పరిస్థితి ఎంత కష్టము.

కాబట్టి ముసలితనము జీవునకు ఒక బాధాకరమైన అవస్థయేయగును. ఆ వార్ధక్యమునందు ఆసనము వేసికొని కూర్చుని ధ్యానము సల్పుదమా యనిన కాళ్ళుపట్టుకొని పోవును. భగవద్గీత ఉపనిషత్తులు భారతభాగవత రామాయణ ములు చదువుదమా యనిన కంటికి చత్వారము వచ్చుటచే చూపుఆనదు. హరికథలు వేదాంతోపన్యాసములు విందుమా యనిన చెవుడు వలన అది సాధ్యముకాదు గీతా శ్లోకములు ఉపనిషద్వాక్యములు కంఠస్థము చేయుదుమా యనిన జ్ఞాపక శక్తి మందగించుటచే వీలుపడదు ఇట్టి పరిస్థితిలో ఆశ తరించుటకు వార్ధక్యమున యత్నము చేయుటెట్లు? కావున మోక్షకాంక్షి బాల్య యౌవనములందే పరమార్థ సాధనలను పరిపూర్తి గావించుకొనుట శ్రేయస్కరము

జరాదర్శిత పన్థానం ప్రచండవ్యాధిసైనికమ్
మృత్యుశత్రురధిష్ఠోఽపి త్రాతారం కిం నపశ్యసి

వృద్ధాప్యమను యోధుడు ముందు దారిచూపుచుండ భయంకరవ్యాధులను సైనికులతో గూడి మృత్యువను

శత్రువు నీపై దండెత్తుటకు వచ్చుచున్నాడు రక్షకుడగు భగవంతుని వేల ఆశ్రయింపకున్నావు? అని మహనీయులు హెచ్చరిక చేయుచున్నారు ఒక వృద్ధుని ఒక శవమును చూచుటయే తడవుగా సిద్ధార్థునకు (బుద్ధునకు) పరమ వైరాగ్య ముదయించినది వార్ధక్యము, మృత్యువు అను పెను భూతములు మీద పడనుండగా ఈ ప్రపంచమున మానవుడు పూర్ణశాంతిని ఎట్లు నోచుకొనగలడని అద్భుత మహనీయుడు తనలో తెన్నగా వితర్కించుకొని వాటిని అధిగమించుటకు మార్గముల నన్వేషించి కృతకృత్యుడయ్యెను.

జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతన్తియే

అని గీతయందు భగవానుడు తెలిపిన విధముగ శాశ్వతమగు పరమాత్మ నాశ్రయించినవాడు వార్ధక్యమును మృత్యువును అవలీలగ జయించివేయగలడు భగవదాశ్రయమును ఈ పవిత్ర కార్యమును మానవుడు తన జీవితమునందు ఎంత శీఘ్రముగ నారంభించుకొనిన అంతమంచిది ముసలితనము రాకపూర్వమే ఆ కార్యమును సాధించివేయవలయును

దంతంబుల్ పడనప్పుడే తనువునం దారూఢి యున్నప్పుడే
కాంతాసంఘము రోయనప్పుడె జరాక్రాంతం గానప్పుడే
వింతల్ మేన జరించనప్పుడె కురుల్ వెల్లెల్ల గానప్పుడే
చింతింపన్వలె నీ పదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా

అని ధూర్జటి మానవ కర్తవ్యమునుగూర్చి చక్కగ ప్రబోధించెను దైవకార్యమును జీవితవసంతమున ఆచరించక తరువాత తరువాత' అని వాయిదా వేయుచు దినములను లెక్కించుచుపోవువారు అలసత్వమునకు అవకాశమిచ్చువారు ఇల్లు కాలిపోవుచుండ బావి త్రవ్వవంటివారయగుదురు మఱియు యౌవనకాల జవసత్వమును శక్తిసామర్థ్యములను కామాదిరాక్షసులకు ధారబోసి ముసలితనమున పరమార్థసాధనలకు గడంగువాడు అశక్తత్వ కారణముచే ఆ యాసాధనలను పరిపూర్ణముగ నెరవేర్చజాలకుండును. కావున కాల్య యౌవనములే ఆధ్యాత్మ సాధనలకు సరియైన సమయములు వానిని వృధాచేయరాదు ముముక్షువగువాడు వృద్ధాప్యమున జీవునకు సంభవింపనున్న ప్రతిబంధకములను ముందుగనే చక్కగ యోచించి ఆ ప్రమాదము దాపురించక పూర్వమే జప తప ధ్యాన విచారణాది సాధనలను త్వరితముగ సాధించివైచి భగవత్కృపకు పాత్రుడై ఈ జీవితమందే ఆత్మసాక్షాత్కారమును బడయవలయును

కొందరు బాలురు యువకులు ముసలివారిని ఎగతాళి చేయుచుందురు వారినిగూర్చి పరిహాసముగా పలుకుచుందురు ఆ ముసలి తనము తమకు తప్ప తక్కినవారి కందటికిని సంక్రమించునని వారి భావన అయియుండవచ్చును. ఈనాటి బాలుడు ఎల్లప్పుడు బాలుడుగనే యుండడు ఈనాటి యువకుడు ఎల్లప్పుడు యువకుడుగనేయుండడు దేహములు

మారుచుండును. చిత్రము! పతివ్రత కొందరుండును. మనుజుడు కొంతకాలమునకు తండ్రియగును తండ్రి కొంత కాలమునకు తాతగా మారిపోవును. కావున వార్ధక్యమనునది ఏ ఒకానొకని గ్రహచారమో కాదు. సర్వులకు పట్టి పీడించు సహజధర్మమే అది దేహమును ధరించిన యెవడును దానిని తప్పించుకొనిపోలేడు వృద్ధులను అపహసించుటకు సాహసించు యువవారు ఈసత్యమును గుర్తెఱిగి తమ అసభ్యత్వమునుండి యెంత శీఘ్రముగ విరమించుకొనిన అంత శ్రేయస్కరము.

యోగవాసిష్ట ప్రసంగ సందర్భమున దశరథుని ఆస్థానమందు వందలకొలది ముముక్షువులు భక్తవరేణ్యులు తపస్సంపన్నులు వసిష్ఠుని బోధామృతమును ఏకాగ్రచిత్తులై తనివితీర గ్రోలుచుండ బోధయంతయు సమాప్తమైన తదుపరి విశ్వామిత్ర నారదాది శ్రోతలెల్లరు తమ యదృష్టమును కొనియాడుచు అట్టి మహత్తర తత్త్వబోధ ఇదివఱకెన్నడును తాము వినియుండలేదని సభాముఖముగ తెలుపుచు పరమానందనిమగ్నులై యుండ ఎవరి నిమిత్తమై వసిష్ఠులట్టి దివ్యబోధను గావించెనో అట్టి శ్రీరామచంద్రుడు మాత్రము శోకాకులుడై యుండుట గమనించి గురుదేవుడగు వసిష్ఠులందులకు కారణమును తెలిసికొనగోరగా ఆ మహానుభావుండగు రామచంద్రుడిట్లు పలికెను — మహాత్మా! గురుదేవా! తమ అఖండ బోధామృత వృష్టిచే నాజన్మ పావనమైనది. నాకు పరమ సంతుష్టి జనించినది కాని ఒక్క విషయమును తలంచు

కానుటచే నాహృదయము [illegible] దే కో త్రము! నాశివుడు ఎనుబది సంవత్సరముల వయసు జీవితమున ఇంతకాలము గడచిపోయిన తరువాత నీకి బోధన వినగల్గితినే! ఆయుష్య మంత కొంతకాలము మిగిలినచో నాజన్మ ఎంత ధన్యత చెందియుండెడిది! అమూల్యమైన జీవితములో పదునాలుగు సంవత్సరములకాలము వృథాగా గడచి పోయెనే! అను వ్యథ నన్ను పీడించుచున్నది

రామచంద్రుని ఆ భావగర్భిత వాక్యములు విని వసిష్ఠుడు పరమ సంతుష్టిని బడసెను బాల్య యౌవనకాలములు ధ్యానాదులు సలుపుటకు పరమార్థసాధన లాచరింటకు చక్కని సమయములు వాటిని వృథాగా గడిపి వేయుట విజ్ఞులకు పాడికాదు

ఆయుషః క్షణ ఏకోఽపి సర్వరత్నైర్న లభ్యతే
నీయతే తద్వృథా యేన ప్రమాదస్సుమహానహో

ఆయుర్దాయములో గడచిపోయిన ఒక్క క్షణమును ఎన్ని రత్నములు వెచ్చించినను తిరిగి పడయలేరు అట్టి అమూల్యసమయమును ఎవరు వ్యర్థముగ గడపి వేయుదురో ఆత్మాన్వేషణ విడిచి... ప్రాపంచిక విషయ విలాసములందే ఖర్చుపెట్టుదురో అట్టివారు మహాప్రమాదమును బడయగలరని పెద్దలు హెచ్చరించుచున్నారు

అద్యైవ కురు యచ్ఛ్రేయో వృద్ధస్సన్ కిం కరిష్యసి
స్వగాత్రాణ్యపి భారాయ భవన్తి హి విపర్యయే

[illegible] ఆత్మహత్యకై ఇప్పుడే [illegible] సలివాఙ్మైన [illegible] అప్పుడు [illegible] సీత [illegible] సప్త మునీంద్రుడు శ్రీరామ చంద్రుడు [illegible] యావన్మందు [illegible] ఎవరికిని తన [illegible] పడుడుగాని [illegible] ఎక్కగలరు? ముసలివాని [illegible] బిడ్డవానికి తన శరీరమే [illegible]

[illegible] ప్రాణులలో ఒక [illegible] నడచును. కొంత కాలము [illegible] కొంతకాలము [illegible] ఆ ప్రాణియే మానవుడు పుట్టిన [illegible] నేలపై [illegible] వార్ధక్యము దాపురించినమీదట [illegible] ఆశ్రయించుకొని నడచును [illegible] తన జీవితాశయము [illegible] ఉత్తమును జీవితలక్ష్య [illegible] సాధింప గలుగువాడే కృతకృత్యు [illegible]

ఇల్లు కాలిపోవుచుం [illegible] నీటికొఱకు వెదకి అది [illegible] చెనట [illegible]!

ఆదిరెంత హాస్యాస్పదమైన కృత్యమో అట్లే మృత్యుదేవత శరీరమును కబళించివేయుటకు సిద్ధముగనుండ రోగములు దేహమును నాశనముచేయుటకు కాచుకొనియుండ ఇంద్రియములు స్వస్థతను గోలుపోవుటకై కాలమును నిరీక్షించుచుండ వైరాగ్యమును ఇప్పుడే ఆచరింపక మీనమేషములు లెక్కించుచు తరువాత తరువాత అని వాయిదావేయుచునుండువాని చర్యయు హాస్యాస్పదమైనదే కాగలదు.

రోగా భుదన్తి సతతం ప్రబలాశ్శరీరం
కామాదయో౽ప్యనుదినం ప్రదహన్తి చిత్తం
మృత్యుశ్చ నృత్యతి సదా కలయన్ దినాని
తస్మాత్త్వమద్య శరణం మమ దీనబన్ధో

ఓ దీనబంధూ ! పరాత్పరా ! తీవ్రతరములగు వ్యాధులు శరీరమును నిరంతరము బాధించుచున్నవి. కామాది వికారములు వేధించుచున్నవి మృత్యువు రోజులు లెక్కపెట్టుచున్నది కాబట్టి నీవే నాకిపుడు శరణ్యుడవు నన్ను రక్షించువారు వేరొకరులేరు ! అని ఒక భక్తుడు భగవంతుని హృదయపూర్వకముగ ప్రార్థించెను

దీప మున్నప్పుడే ఇలు చక్కపెట్టుకొనుట విజ్ఞుని లక్షణము శక్తివంతములగు బాల్యకాలమును యౌవన కాలమును వృథాచేయరాదు పరిస్థితులు చేయిజారక పూర్వమే వివేకవంతుడు తాను వచ్చిన పనిని సరిచేసుకొని

పలేక 50 వ వత్సరముల వయస్సు దాటినచో ఇక నప్పుడు ప్రమాదస్థాయిని (Danger zone) చేరుకొనినట్లు ఎంచవలెను గవర్నమెంటువారు అట్టివారిని అశక్తులుగా రయించి ఆ వయస్సు 60 చేను దాటగనే వారిని ద్యోగమునుండి విరమింప జేయుచున్నారు

జన్మ మృత్యు జరావ్యాధి దుఃఖ దోషానుదర్శనమ్ ని గీతాచార్యుడగు శ్రీకృష్ణపరమాత్మ వార్ధక్యము మున్నగు వియందు గల దుఃఖములను దోషములను ముందుగనే స్సగ ఊహించి అవి సంభవింపకపూర్వమే ఆత్మవిచారణ ద్వారా జీవితమును కడతేర్చుకొనుటకు యత్నింపవలసినదిగా హెచ్చరించెను కావున వృద్ధాప్యము ఇంకను దాపురించని కాలు ఆధ్యాత్మిక సాధనను మిక్కుటముగ ఆచరించుచు కాపురించినవారు తమశక్తి ననుసరించి ఏ తపముల సాధ్యమో ంత వఱకు జపధ్యానవిచారణాది సాధనలను గావించుచు ఈ మూల్య మానవజీవితమునందు భగవత్సాక్షాత్కారమును పరమ లక్ష్యమును ఏదోవిధముగ సాధించి బ్రహ్మానంద మనుభవించవలెను. ఏమఁగా పెలుతేక ఆధ్యాత్మిక సాధనలను మరల మరల గావించుచుండవలెను సాధనలను తీవ్రగ తీక్ష్ణించుచు ఉండవలెను.

గురువు బోధించిన సదుపదేశమును శిష్యుడు మరల మరల చింతనచేసి తనలో ఐక్యముచేసికొనవలెను ఒక్కసారి శ్రవణముచేసిన దానిని అనేక పర్యాయములు మననము

చేయుటయు అట్లు మననము చేసినదాని నిదిధ్యాసన మొనర్చి తనలో లెస్సగ జీర్ణించుకొనుటయు జరుపవలెను. కేవలము శ్రవణమాత్రముచే సంతృప్తిని పొందరాదు. కనుకనే శాస్త్రములు గురుబోధను ఆవృత్తిచేయవలెనని అనగా మరల మరల చింతనచేయవలెనని నొక్కి చెప్పుచున్నవి

ఆవృత్తి రస కృదుపదేశాత్

అని శ్రీ వేదవ్యాసమహర్షి బ్రహ్మసూత్రమునందు ఈ యర్థమునే విశదమొనర్చియున్నారు. అనేక జన్మలనుండి రూఢిపడియున్న అజ్ఞానము తొలగుటకు జ్ఞానసంబంధమైన విచార రూపమగు ఆవృత్తి (మరల మరల చింతనచేయుట అత్యావశ్యకమైయున్నది. ఒకటి రెండుసార్లు తలంచుట మాత్రముచే బహుకాలరూఢ ప్రాపంచిక సంస్కారము తొలగనేరవు.

కనుకనే గురువు తన శిష్యునకు బోధింపవలసిన విషయమును పదేపదే అతనికి నూరిపోయుచుండును. ఛాందోగ్యోపనిషత్తు నందు అరుణి యనునతడు శ్వేతకేతునకు తత్త్వమసి యను మహావాక్యమును ఒకసారికాక రె సార్లుకాక తొమ్మిదిపర్యాయములు ఉపదేశించియుండ గదా స్వామియు నదే భగవద్గీతయందు శ్రీకృష్ణపరమాత్మ భూయః అను పదమును అచటచట ప్రయోగించుచు అర్జునా! నేను చెప్పిన దానినే తిరిగి చెప్పుచున్నాను నుడివియు -ను. అర్జునుని హృదయఫలకమున

చెప్పినది కాదుగ మాత్రుకొనిపోవుటకై శ్రీకృష్ణమూ
ర్తి చెప్పినదానినే మరల మరల చెప్పవలసియెను ఇది సద్గురు
యొక్క లక్షణము తనబోధ శిష్యునకు ఎక్కినదా లే
దాని ఉత్తమగురువు పరీక్షించి అట్లు కానిచో ఆ బోధ
మరల మరల ఆవృత్తి చేయుచుండును

ప్రయోగించిన పదమును మరల ప్రయోగించు
సాహిత్యాదులందు దోషముగా పరిగణింపబడుచుండు.
దానినే పునరుక్తిదోషము దురు కాని ఆధ్యాత్మిక వి
షయమందు చెప్పినదానిని మరలచెప్పుట ఒక గుణముగా
బడుచుండును అదియొక శోభగా కళగా రాణించుచు
బహుకాలవాసనలు జన్మాంతర దుస్సంస్కారములు సూ
క్ష్మకారణదేహమున జేరియుండును నిగూఢముగ అచట
యుండును. వానిని పెకలించివేయుటకు జ్ఞానసంబంధ విచా
నిర్విరామముగ జరుగుచునే యుండవలెను ఇది
పూటతో గాని ఒక్కరోజుతో గాని పూర్తియగునది కా

స తు దీర్ఘకాల నైరంతర్య సత్కారాసేవితో దృఢభూః

అని పతంజలిమహర్షి నుడివినట్లు ఆయా
రహస్యములను శాస్త్రసందేశములను గురుబోధ ను శ్ర
ద్ధావిశ్వాసముతో దీర్ఘకాలము నిరంతరము పునఃపునర్
మననము చేయుచుండవలెను.

జపపద్ధతియు ఇందుకొరకే ఏర్పడినది. సాధకుడు
జపమాల తీసికొని తన ఇష్టదేవతామంత్రమును మరల

జపించుచుండును చెప్పినమంత్రమునే మరల చెప్పుచుండును
ఉచ్చరించినదానినే మరల ఉచ్చరించుచుండును. అష్టోత్తరము
పూర్తి అయినచో కొందఱు అదే మంత్రమును ఇంకొక
అష్టోత్తరముకూడ భక్తితో జపించుట వలన అది మనంబున
లెస్సగా రూఢిపడి భగవంతునిపై అచంచలమైన భక్తి
యేర్పడగలదు

కాబట్టి బహుదుఃఖసంకులితమగు ఈ అగాధ సంసార
దుఃఖసాగరమును శీఘ్రముగ తరించివేయదలచు ప్రతి
మానవుడును నిత్యశుద్ధ బుద్ధ ముక్తరూపమగు తన ఆత్మ
స్వరూపమునుగూర్చి నిరంతరము చింతన చేయుచు సకల
మరల భావనచేయుచు అజ్ఞానమందునిలకడ కలిగియుంటకై
తీవ్రతరయత్నమొనరించుచు బహ్యావృత్తి చేయువారు వలెను సాధనను
ఏమాత్రము విరమింపక కొనసాగించుచునే యుండవలెను
అట్లు సాధన కొంతకాలము శ్రద్ధతో చేయుచురాగా
హృదయము నిర్మలమైనప్పుడు జీవుడు సాక్షాత్ పరమాత్మ
స్వరూపుడే అయి వెలుగొందును.

నరుడెప్పుడైన నారాయణుడు కాగల్గునా? మానవుడు
ఎన్నడైన మాధవుడుగా పరిణతి చెందగలడా? జీవుడు
ఏనాడైన శివుడు కాగలడా? యని కొందఱు ప్రశ్నించు
చుందురు తప్పక కాగలడని మహాత్ములు పలుకుచున్నారు
శాస్త్రములున్ను ఆ ప్రకారమే ఉద్ఘోషించుచున్నవి అయితే
జీవుడు శివుడు కాకుండనున్నది ఎప్పుడు? అని అద్వైతులు

నిలదీ ప్రశ్నించుచున్నారు అజ్ఞానకాలమందు ఏ జీవుడు శివుడుగనే యున్నాడనియు ఆ విషయము తెలియక జీవుడు అనవసరముగ నానాబాధ నొందుచున్నాడనియు ఏ క్షణమం దాతడు తన నిజస్వరూపమగు ఆత్మను తెలిసికొనునో ఆ క్షణమందే బంధవిముక్తుడై తన శివ స్వరూపములో నెలు గొందుననియు పెద్దలు వచించుచున్నారు

జీవశ్శివ శ్శివో జీవః
సజీవః కేవలః శివః
పాశబద్ధ స్తథా జీవో
పాశముక్త స్సదాశివః

అని ఉపనిషత్తులు ముక్తకంఠముతో పలుకుచున్నవి జీవుడు అల్పుడు కాడనియు సాక్షాత్ శివస్వరూపుడేయనియు అని చెప్పుచున్నవి పాశముచే కట్టబడినచో జీవుడనియు పాశ విముక్తుడైనచో శివుడనియు అతడు చెప్పబడుచున్నాడు

శృణ్వన్తు విశ్వే అమృతస్య పుత్రాః

అమృతస్వరూపమగు పరమాత్మయొక్క సంతానము లారా! వినుడు! అని శ్రుతిశిరస్సులు మానవుని దేవునిగ వర్ణించినవి కావున జీవుడు యథార్థముగ శివస్వరూపుడే యైనను ఆ సత్యమును తెలియక అజ్ఞానసాగరమున గొంచిలోపడి తికమకపడుచున్నాడనియు స్పష్టమగుచున్నది

ఇపుడు జీవుడు తిరిగి తన స్వస్వరూపస్థితిని బడయ వలెననిన ఒకే ఉపాయము కలదు తన ఆత్మస్వరూపమును

గూర్చి నిరంతరము చింతన చేయుటయే ఆ ఉపాయము మఱచిన దానిని సతతము స్మరణచేయుటయే ఆ ఉపాయము తాను అపరిచ్ఛిన్నమగు ఆత్మయే కాని పరిచ్ఛిన్నమగు దేహముకాదనియు తాను సచ్చిదానంద శివస్వరూపమేకాని ఇతరమైన ఉపాధికాదనియు అహర్నిశలు జీవుడు చింతన చేయుచుండవలెను ఆ ప్రకారము చింతన చేయుచుండినచో అచిరకాలములో ధ్యేయమగు ఆ పరమాత్మరూపమే తాను కాగలడు

ఇందులకొక చక్కని దృష్టాంతము శాస్త్రములలో చెప్పబడినది అదియే భ్రమరకీటన్యాయము భ్రమరమనగా తుమ్మెద కీటకమనగా పురుగు తుమ్మెద ఒకపురుగును తెచ్చి గూటిలోపలపెట్టి బయటకు ఎగిరిపోవును. తుమ్మెదవచ్చి తన్ను చంపివేయునేమోయను భీతిచే పురుగు నిరంతరము తుమ్మెదను గూర్చియే భావన చేయుచు నుండును తత్ఫలితముగ ఆ పురుగు తుమ్మెదగనే మారిపోవుచున్నది ఇది ప్రకృతి యందలి వాస్తవాంశ విచిత్రమైన సన్నివేశము జీవబ్రహ్మైక్యమును గూర్చి చెప్పునపుడు ఈ దృష్టాంతమును ఎన్నుకొనుచుంద్రు జీవుడు అహర్నిశములు శ్రద్ధతో భక్తితో ఏకాగ్రతతో పర బ్రహ్మమును గూర్చి చింతించుచుండినచో ధ్యానించుచుండి నచో ఆ పరబ్రహ్మరూపమునే యతడు పొందుచున్నాడు కీట కము భ్రమరరూపమును పొందునాగున అయితే దృష్టాంత మందు పు.గ. తుమ్మెద వేఱువేఱుగనున్నట్లు జీవుడు బ్రహ్మ

వేఱువేఱుగ ఏకాలమందును లేక అజ్ఞానదశయందును జీవుడు బ్రహ్మముగనే యుండియున్నాడు అట్టి పరిజ్ఞానము లేనందు వలననే దుఃఖములపాలుబడుచున్నాడు. సద్గురూపదేశము చేతను సచ్ఛాస్త్ర శ్రవణముచేతను తన తీవ్రతర అనుపానము చేతను సాధకుడు తన నిజస్వరూపమగు పరమాత్మ నెఱిగి తద్రూపుడే యగుచు పరమానందమును పొందుచున్నాడు అదియే మోక్షము

అయితే పురుగు తదేకనిష్ఠతో తుమ్మెదను చింతన చేయునట్లు సాధకుడు తన నిజస్వరూపమగు ఆత్మనుగూర్చి ఏకాగ్రతతో పట్టుదలతో ధ్యానించవలెను.

సతు దీర్ఘకాల నైరన్తర్య సత్కారసేవితో దృఢభూమిః

అని పతంజలిమహర్షి నుడివినట్లు దీర్ఘకాలము నిరంతరము శ్రద్ధతో ఆత్మచింతనచేసినపుడు మాత్రమే జీవుడు స్వస్వరూపాత్మ సాక్షాత్కారమును బడసి శివుడై చెన్నొందగలడు గీతయందును సతతం (ఎల్లప్పుడు) అను పదము చాలసార్లు వాడబడియుండుట గమనించదగియున్నది కాబట్టి నిరంతర సాధన అత్యవసరము గూటి యందుంచబడిన కీటకము (పురుగు) జనులకు నేర్పిన పాఠ మిదియే అయితే కీటకమునకు లక్ష్యము భ్రమరము జీవునకు లక్ష్యము బ్రహ్మము కీటకము భ్రమరముగా మారినపుడు జీవుడు బ్రహ్మముగా ఎందుకు మారడు ? తప్పక మారును అయితే నిరంతర సాధన నిరంతర బ్రహ్మచింతన అవసరము ఈ ప్రకారముగ

నిరంతరము శరీరాంతరస్థై వచిత్తక చేరను జీవుడు తన దేహమను నోరూప ఉపాధిని పరిశుద్ధ మొనర్చుకొని ఆ ఉపాధియందు ప్రకాశించు పరబ్రహ్మమును సాక్షాత్కరించు కొనుచున్నాడు ఉపాధి మలినముగా నున్నచో దైవానుభూతి కలుగనేరదు

సామాన్యముగ గ్రామములందును పట్టణములందును రథోత్సవ సమయము ఇంకను కొద్దిరోజులున్నదనగా రథము నకు బూజు దులిపి రంగులు వేయించి అలంకారములు చేయు చుందురు ఎందులకు ? అది దేవుని కూర్చుండబెట్టు స్థలము కాబట్టి ఒక ఊరికి గవర్నరుగారు రానున్నారనగా కొద్ది రోజులు ముందునుండియే వీధులను పరిశుభ్రముచేసి ఆర్చీలను క్యానర్లనుకట్టి రంగురంగు కాగితములతో ఊరంతయు అలంకరించి కనులపండువుగ చేయుచుందురు. ఎందులకు ? ఒక గొప్పవారు వచ్చుచున్నారు కాబట్టి మహనీయుల రాక సందర్భమున ఏ ప్రదేశమునైనను శుద్ధముగా నుంచవలెనను భావము జనులకు సహజముగనే కలుగుచుండును

అట్టిచో మహనీయులకు మహనీయుడై రాజులకు రాజై దేవులకు దేవుడై విశ్వప్రభువై విలసిల్లు పరమాత్మ నివసించు స్థానమును ఎంత పవిత్రముగా నుంచవలెను అతడు ఊరేగు రథమును ఎంత పరిశుభ్రముగా నిర్మలముగా నుంచ వలెను ఆ రథమే శరీరము దేహమను దివ్యరథము నధిరో హించు పరబ్రహ్మమను సామ్రాట్టు విశ్వమందు సంచరించు

చున్నాడు ఈ దేహము సాక్షాత్ బ్రహ్మరథమేయగును అద్దానిని అతి పవిత్రముగా కళంక రహితముగా నుంచవలెను బ్రహ్మ నివాసమునకు తగినట్లుగా దానిని రూపొందించవలెను దేహముయొక్క బాహ్యాభ్యంతరములు రెండును పరిశుద్ధముగా నుండు లాగున చూడవలెను. బాహ్యశౌచము— అంతశ్శౌచము రెండిటి విషయము కడుజాగరూకతతో గమనించవలెను

బాహ్యశౌచ శౌచమనగా దేహమును ప్రతినిత్యము స్నానాదులచే శుభ్రముగా నుంచుట ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనుచుండుట ఆహారవిహారాదులందు క్రమశిక్షణను పాటించుట మొదలైనవి మోక్షమునకు మనస్సే ప్రధానమైనప్పటికిని శరీర ధర్మములు శరీరారోగ్యమును పేక్షింపదగినవికావు శరీరము ఆరోగ్యముగ లేనిచో మనస్సుచే ధ్యానమెట్లు సాధ్యమగుగలదు ? కడుపునొప్పి తలనొప్పి కలవాడు ధ్యానమునకు కూర్చున్నచో ఆ నొప్పియే స్ఫురించుచుండును గాని దైవముపై ఏకాగ్రత కుదరనేరదు కనుకనే పెద్దలు శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్ అని వక్కాణించియున్నారు శ్రీ కృష్ణపరమాత్మకూడ గీతయందు యుక్తాహారవిహారములను గూర్చి పేర్కొని బాహ్యశౌచమునుకూడ నొక్కి వక్కాణించియుండుట ఈ సందర్భమున గమనింపదగియున్నది

శరీరము ఎంతెంత ఆరోగ్యముగ శుచిగ నిర్మలముగ నుండునో మనస్సుకూడ అంతంత ఆరోగ్యముగ ఉల్లాసముగా

మ డుని ఇన్లే తి ...రి కయుకూడ శుభ్రముగా నుండ
లోపల మూ పలెను. తాను భ్యాసము చేయు గదిగాని తాను
నివసించు ఇల్లుగాని మురికిగా నుండరాదు. ప్రతిదినము వాటిని
కడుగుచు ధూపదీపాదులచే అలంకరించుచు పవిత్ర వాతా
వరణము కలుగ జేయవలెను. ఆ త్తటి పూజామందిర
ములో ప్రవేశింపగనే సాధకుని ఉదాత్త భావములు ఉన్న
తాశయములు స్ఫురించు చుండును

శరీరముయొక్క స్వస్థతకొరకై ఆరోగ్యసూత్రములను బహుజాగరూకతతో పాటించుచుండవలెను, మితిమీరి తినరాదు. రుచులను వాంఛింపరాదు పొట్టయొక్క ఆదేశములను వినవలెనేగాని నాలుకయొక్క అభీష్టములను నెరవేర్చరాదు. పొట్ట అమాయకమైనది నాలుక మహా ప్రమాదకరమైనది అధికముగ తినవద్దని పొట్ట చెప్పుచుండును రుచిగా నున్నది కాబట్టి మరికొంత తినుమని నాలుక శాసించుచుండును కాబట్టి ముముక్షువులు సాధకులు నాలుకయొక్క ఆదేశములను సరకు గొనక దాని చెప్పుచేతలలో మెలగక అది ఆడించినట్లు ఆడక, రుచులు కొరకక ఆరోగ్యకరమైన సాత్త్వికాహారమునే సేవించుచుండవలెను మితాహారము సాత్త్వికాహారము దైవార్పితాహారము న్యాయార్జితాహారము అనువానినే సేవించుచు శరీరశుద్ధిని కలుగజేసికొనవలెను

ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ
ధ్రువా స్మృతిః స్మృతిలాభే సర్వగ్రన్థీనాం విప్రమోక్షః

అని ఉపనిషత్తులు పేర్కొనినట్లు ఆహారశుద్ధిచే ర
క్తశుద్ధి కలుగును రక్తశుద్ధిచే దైవస్మృతి కలుగును
దైవస్మృతిచే బంధవిముక్తి సిద్ధించును కాబట్టి ఆహారా
నియమములను జాగ్రత్తగ పాటించుచు ఆరోగ్య సూత్రము
లను చక్కగ అమలులో నుంచుచు వసనములను శుద్ధముగ
ను చూచుకొనుచు సాధకుడు బాహ్యశౌచమును తెల్పగ అవల
బించి పరబ్రహ్మమునయొక్క నివాసమైన శరీరమను రథమున
పరిశుభ్రముగా నుండులాగున అనవరతము యత్నించుచుం
డవలెను

స్వశరీరే స్వయం జ్యోతిః అని ఉపనిషత్తులు చెప్పి
నట్లు ఈ శరీరమందు స్వయం జ్యోతియగు పరమాత్మ నివసించు
చున్నాడు. ఆ పరమాత్మ ఊరేగుటకు ఈ దేహమును ఉపా
ధిగా రథముగ ఉపయోగించుచున్నది. ఊరేగుటకు మన మంగ
రథమును శుభ్రపరచి అలంకరించి సర్వాంగసుందరముగ
తయారుచేయునట్లు జీవుడు ఈ ఉపాధియొక్క బాహ్యాభ్య
తరములను అత్యంత పవిత్రముగనొనర్చి పరబ్రహ్మముయొక్క
నివాసమునకు యోగ్యమైనదానినిగ చేయవలెను. శరీరరథము
యొక్క బాహ్యశుద్ధినిగురించి విచారించియున్నాము. ఇప్పుడు
అంతఃశుద్ధినిగురించి విచారించెదము.—

పాత్రయొక్క బయటమాత్రము తోమి లోపల మురికి
అట్లే యుంచినయెడల ఆ పాత్ర వంటచేయుటకు ఉపయోగి

చు ? అట్టి శరీరమునకు స్నానాదులచే బాహ్యశుద్ధి కొంతవఱకు అంతశ్శుద్ధి కు ఎక్కువగ కలిగియుండ వలెను అంతశ్శుద్ధియనగా మనోనిర్మలత్వ హృదయపవిత్రత అనేక జన్మార్జిత పాపపంకిలముచే మనస్సు మాలిన్యమై బాహ్య వాసనా జాలముచే కలుషితమై భగవన్నామము స్మరించ యోగ్యమై యుండదు ముఱికి చోటులందు పెద్దలైనవారు ఉండ నిచ్చగింతురా ? అగమార్గంతు దేవాన —— అని పెద్దలను అవమానించుటకు మఱుగా గమార్గంతు ఇక్ష్వాకుం —— అని రాక్షసులకు విద్యాసు చెప్పవలెనన్నను అట్టి హృదయమందిరమునందు పరమాత్ముడు నెలకొల్పవలెనన్న అనేక జన్మలనుండియు అంటి తెచ్చుకొనియుండిన కామాది రాక్షసులను ముందుగా తరిమి వేయవలయును. అపని జరుగనిచో శరీరము భగవన్నివాసముగ మారుటకు అవకాశము యుండదు

సదా భోగ భాజాం సుదూరే వసనం
సదా వి [illegible] భాజాం సుదూరే విభాన్తమ్

అని (శ్రీ)రామచంద్ర దీక్షితార్చిన శ్లోకము నందు కలదు. అనగా భోగ లాలసులై ప్రాపంచిక విషయజాలము వెంట పరిగిడువారినుండి శ్రీరాముడు అతిదూరముగ తొలగిపోవును. భగవద్భక్తి కలిగి యోగనిష్ఠులైయుండు పుణ్యాత్ములయొద్దకు అతిసమీపముగ వచ్చిచేరును కాబట్టి దేహమును మందిరము [illegible] సౌభాగ్యముగ నుండుటకుగాను అయ్యది అతిపవిత్రమై పాపరహితమై యొప్పుండవలయును

బ్రహ్మానంద

ప్రతిదినము కొంతసమయమును దైవధ్యానమునకు ఆత్మ పరిశోధనమునకు కేటాయించి, చిత్తమున ఏయే అసుర గుణములు ప్రవేశించుచున్నవో బహు జాగరితగ పరిశీలించుచుండవలెను ఏవైన దుష్టవాసనలు కానుపించినచో వెంటనే దేవముయొక్క సహాయముచే వాటిని తరిమివేయవలెను ఈ ప్రకారముగ ప్రతిరోజు ఆత్మ పరిశోధనము (Introspection) కావించినచో అచిరకాలములోనే చిత్తము శుద్ధమై భగవానుడు నివసించుటకు అనువైన దివ్య మందిరముగ మారును. పరబ్రహ్మమునకు దివ్యరథమై ఒప్పొందును గావున ముముక్షువులగువారు తమ దేహరథముయొక్క బాహ్యాభ్యంతరములను అతినిర్మలముగా నుంచుకొని బ్రహ్మ మందిరముగా అద్దానిని శుచిర్భూతముగ నొనర్చుకొని బ్రహ్మానుభూతిచే సుఖశాంతుల ననుభవించవలయును. మనస్సును అదుపులో నుంచుకొని, బాహ్యవిషయములపైకి పోనీయక అంతర్ముఖమొనర్చి పరమాత్మయందే స్థాపించవలెను సంయమము కలిగి వర్తించవలయును.

బ్రహ్మానంద

3 బ్రహ్మానంద ప్రాప్తికి సాధనోపాయములు

1 ఇంద్రియ నిగ్రహము

పశుపతిగా జీవి చలించుటకొరకు బ్రహ్మానందమును అనుభవించువారికి ఇంద్రియ నిగ్రహము సంయమము చాల అవసరము. సంయమమనగా నిగ్రహము. మనస్సు ఇష్టమువచ్చినట్లు పరుగెత్తిపోవుచున్నపుడు పగ్గముతో గుఱ్ఱమును లాగి పట్టినట్లు వివేకము చేతను వైరాగ్యము చేతను దానిని లాగి పట్టి యథాస్థానమందుంచుటయే సంయమము. పరమార్థ జీవితము సంయమముతోనే ప్రారంభించును. సంయమముతో జీవితము పశుజీవితము కాగలదు. సంయమమును లెస్సగా అభ్యసించి మనస్సును దృశ్యవిషయములపైకి ఇష్టము వచ్చినట్లు పోనీయక ఆత్మయందు స్థాపించినచో జీవునకు పరమశాంతి లభించి మానవుడు మాధవుడుగా శోభిల్లును. పశువు పశుపతి (ఈశ్వరుడు)గా మారిపోవును. ఇదియే జీవిత పరమావధి.

జంతువులకుగాని, పశుపక్ష్యాదులకుగాని ఇతర ప్రాణికోట్లకుగాని పుట్టుకతో వచ్చిన బుద్ధి వృత్తులకు అట్లే ఉండును. మార్పు ఏమియు ఉండదు. సింహము క్రూరముగా పుట్టి క్రూరముగా చనిపోవును. ఎలుకలను చంపు పిల్లిగుణము అంత్యకాలమువరకు ఏ మార్పును లేకయుండును. కాని

వాసనపుట్టలుగాను పుట్టుకతో వచ్చిన మలినసంస్కారములను
వరలవాట్లను పెద్దల సహవాసము చేతను మహనీయులగు
గురువులయొక్క సాంగత్య సాహచర్యముల చేతను
నరయొక్క తీవ్రతర అనుష్ఠానము చేతను మార్చుకొని సన్మార్గ
మున ప్రవర్తించగలడు జంతువులకును మానవులకును
ద మిచట నేకలదు మానవుని మెదడులో బ్రహ్మాండ
మహత్వమును అపూర్వ శక్తిని భగవానుడు ఏర్పాటు చేసెను
దిని సద్వినియోగపఱచు కొనుటలోనే మానవుని మాన
వ్యము ఇమిడియున్నది

కాని అందఱు మానవులు ఆ ప్రకారము చేయు
న్నారా! లేదు మాయాప్రవాహమున చాలమంది
కొట్టుకొని పోవుచున్నారు కాని ఎదురీది ఒడ్డుచేరువారు బహు
రుదు మాయను ప్రకృతిని జయించుటకు కొందరు అసలు
యత్నించరు నిజమున వీరు అధములు వీరు దుర్గతినే
ందుదురు కొందరు ప్రయత్నము ప్రారంభించి మధ్యలో
ఏదించుదురు వీరు మధ్యములు వీరికి ప్రయత్నాను సారము
శ్రద్ధైన సద్గతి కలుగవచ్చును మఱికొందరు ఎన్ని అటంక
లు సంప్రాప్తించినను తమ ప్రయత్నమును విడనాడరు వీరు
త్తములు వీరికి సద్గతియే లభించును

కాబట్టి ఉత్తములవలెనే మానవుడు తన జన్మలక్ష్య
ము ఆత్మ సాక్షాత్కారమును పరమావధిని గుర్తెఱింగి,
డులకు ఆత్యావశ్యకమైనట్టి మనస్సంయమమును అలవాటు

చే గొంపఎలెను సామాన్యముగ ఇచ్చ తనకు మిక్కిలి ఇష్టమైన ప్రపంచపదార్థములపైనే నాటుకొనును. సంయమి యైనను అభ్యసింపగోరువాడు దానిపై నుండి మనస్సును ప్రత్యాహారమొనర్పవలెను దానికంటె మించిన వస్తువు ఆత్మయనియు విషయసుఖములకంటె కోట్లకొలది మించిన సుఖము ఆత్మయందు కలదనియు మనస్సునకు నచ్చ చెప్పి దానిని వెనుకకు మరలించి ఆత్మయందు స్థాపించెను

యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్
తత స్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్

అను శ్లోకమునందు గీతాచార్యుడీతత్త్వమునే స్ఫుట మొనర్చెను వసిష్ఠమహర్షియు శ్రీరామచంద్రునకు ఈ ప్రకారమే వాసిష్ఠగ్రంథమునందు విపులముగ బోధించి యుండెను

యత్రాభిలాష స్తన్మానం సంత్యజ్య స్థీయతే యది
ప్రాప్త ఏవాసి తన్మోక్షః కిమేతావతి దుష్కరమ్

ఓ రామచంద్రా! మనస్సునకు ఏ ప్రాపంచిక పదార్థము పైని ఎక్కువ అభిలాషకలదో ఆపదార్థమును అనుభవించుట వదలివేసిననో అప్పుడు నిన్ను క్రమక్రమముగా స్థిమిత పడి నిశ్చలత్వమును పొందగలదు అట్టి నిశ్చలమనస్థితియే మోక్షము కాబట్టి ఇంతమాత్రపు కార్యమునందేమి ప్రయాసకలదు!

మనస్స యమమునుగూర్చి మహర్షులు సూచించిన ఈ పద్ధతుల ననుసరణీయముగ గాన పూర్వీకులు కొన్ని ఆచారముల నేర్పరచిరి. ఉదాహరణకు తమకు కిష్టమైన యాత్రార్థము కాశి నగరము వారి కిష్టమైన పదార్థమును అచట వదలి వేసి మరల దానిని జీవితమునందెప్పుడును అనుభవించకయే యుందురు. కొందరు తమకు కిష్టమైన కూరను అచట వదిలిపెట్టి యావజ్జీవితము దానిని తాకకయేయుందురు. మరికొందరు తమ కిష్టమైన పండును వదలివేయుదురు. ఈ యాచారము లన్నిటి యొక్క ఉద్దేశ్యము మనోనిగ్రహమే మనస్సంయమమే ఏదియో విధముగ మనస్సును విషయములపైకి పోనీయక అదుపు ఆజ్ఞలలో నుంచుటే పెద్ద యొక్క అభిప్రాయము

సంయమములేని జీవితము జీవితమేకాదు. రాతికి సంయమన శక్తిలేదు. పశువునకు సంయమనశక్తిలేదు. అన్నిభాగములతో కూడిన మానవుడుకూడ ఆ ప్రకారము సంయమరహితుడై వ్యవహరించినచో జన్మ నిరర్థకమై పోగలదు. కాబట్టి మోక్షకాంక్షియగు ప్రతిమానవుడును తనకు భగవంతుడు ప్రసాదించిన శక్తిసామర్థ్యములను సదుపయోగపరచుకొని సంయమమును తెన్నగ కీలించి మనో నిలయముచే పరమానందము ననుభవించవలెను.

సంయమమే జీవితమునకు శోభ. సంయమములేని జీవితము కుజీవితమే కాగలదు. మానవుని మానవత్వము సంయమముచే చక్కగా ప్రకాశించగలదు. పద్యోజ్వ మాన

వర్తనకు కొలతిబద్ధ సంయమునేయని నొక్కి చెప్ప వచ్చును వలయునగా ఇంద్రియములు చెప్పినట్లు ఆడునది పశువు పుట్టుకతో ఏసంస్కారములు అది కలిగియుండునో మృతివరకు అవియే కొనసాగుచుండును ఏమాత్రము మార్పుచెందదు మార్పు కలుగజేసికొనుడు అని బోధించినను అర్థము చేసికొనగలుగు శక్తి వాటికి లేదు కనుకనే పశు జీవితము చాల ఘోరమైనదని బాధాకరమైనదని జ్ఞానశూన్యమైనదని పెద్దలు చెప్పుదురు దృష్టాంతమునకు ఒక పిల్లిని తీసికొనివచ్చి కూర్చుండబెట్టి ఓ పిల్లిగారూ ! ఎలుకలను చంపవద్దు అహింసా పరమోధర్మః అని సావకాశముగ బోధించినచో అది వినునా ? ఒక సంవత్సరము వరుసగ బోధించినను ఆ వెనుక మరల అది పాతసంస్కారమునకు అనుగుణ్యముగనే ఆచరించుచుండును మారదు మార్పు కలుగజేసికొనవలెనను ఊహయే దానికి జనింపదు పశు స్వభావమనగా ఇదియే

కాని మానవుడు అట్లుకాదు జన్మతఃవచ్చిన చెడ్డ సంస్కారములను తన ప్రయత్నములచేతను పెద్దల సాంగత్య బోధలచేతను మార్పుచేసికొనగలడు పశువుగా జన్మించినవాడు పశుపతిగా మారగలడు అట్లు మారినవారు చరిత్రలో కొల్లలుగానున్నారు జీవుడు శివుడై మానవుడు మాధవుడై పరిణమిల్లిన సందర్భముల నెన్నిటినో చరిత్ర చూపుచున్నది. దీని కంతటికిని కారణము ? సంయమమే మనస్సును ఇంద్రియము

లను ఇష్టవచ్చినట్లు పోనీయక కళ్ళెము పట్టి గుఱ్ఱమును లాగినచందమున అదుపులోనుంచగల్గుటయే మానవుని గొప్పతనమునకు నిదర్శనము వసిష్ఠులవారి ఈ క్రింది బోధ ఎంత మహత్తరముగ నున్నదో చూడుడు

మనాగపి విచారేణ చేతసః స్వస్య నిగ్రహః
మనాగపి కృతో యేన తేనాప్తం జన్మనః ఫలమ్

ఎవడు ఒకింత తత్త్వవిచారణచే మనస్సును కొంచెము నిగ్రహించినప్పటికిని అతడు మనుష్యజన్మ ఎత్తినందులకు గొప్పఫలితమును పొందినవాడే కాగలడు అట్టి మానవజన్మ సఫలమైనదై కాగలదు ఆహా! వసిష్ఠమహర్షి సంయమమున కెంతటి ప్రాధాన్యత నొసగెనో చూడుడు కనుకనే ఉపనిషత్తులు భగవద్గీత భారత భాగవత రామాయణాది శాస్త్రములు సంయమము అతిముఖ్యమైనదనియు అది లేని జీవితము వ్యర్థజీవితమే కాగలదనియు వేనోళ్ల ఘోషించుచున్నవి

యోగస్య ప్రథమం ద్వారం వాఙ్నిరోధః

అని శ్రీశంకరభగవత్పాదులు చెప్పినట్లు వాక్కు మొదలైన ఇంద్రియములను నిగ్రహించుటయే యోగమను భవనమునకు ముఖద్వారమని అనగా లోన ప్రవేశించుటకు ప్రథమద్వారమని స్పష్టమగుచున్నది యోగమువలన కలుగు శివబ్రహ్మైక్యము అట్టిదానికి మొదటిమెట్టు సంయమమేయని భగవత్పాదులు కేటతెల్లముగ తెలిపియున్నారు.

ఇంద్రియగ్రామ సంగ్రామో జితో నా భవసాగరః
తీర్యతే నేతరేణేహ కేనచిన్నాదు కర్మణా

అని శ్రీ వసిష్ఠమహర్షి పేరొకచోట తెలిపినట్లు మహాదుస్తర మైన ఈ సంసారసాగరము ఇంద్రియములతో నుస్తివట్టి యుద్ధముచేసి జయించుట అను సేతువు (వంతెన) చేతనే దాటబడగలదుకాని ఇతరములగు ఏ కర్మలచేతనుగాదు ఏ క్షణమున ఈ సంయమము ప్రారంభమగునో ఆ క్షణము నుండియే దైవజీవితము ప్రారంభము కాగలదు వ్రతములు నోములు నియమములు ఇందుకొఱకే యేర్పడినవి ఉపవాస వ్రతము,మౌన వ్రతము బ్రహ్మచర్యవ్రతము మొదలైన వన్నియు మానవుడు సంయమమును శీలించుటకు చక్కని అవకాశములను కల్పించుచున్నవి

కాబట్టి పశుజీవితముదాటి, మానవజీవితముదాటి దైవ జీవితము (Divine Life) గడుపవలెను ప్రతివ్యక్తియు జీవి తాశముగ నిరతిశయ ఆత్మానందమును అనుభూతి మొనర్చు కొనవలెనంచు ప్రతి వ్యక్తియు మోక్షసాధమునకు ప్రథమ సోపానమగు సంయమమును పట్టుదలతో శీలించి మనస్సును ఇంద్రియములను లాగిపెట్టి తన వశమునందుంచుకొని బహు జాగరూకుడై మెలగుచుండవలెను విషయములకు దాసుడు కారాదు

దాసత్వము Slavery అజ్ఞాన చిహ్నము. మానము గల వాడెవడును దాసత్వమునకు అంగీకరించడు కాని అనాది

కాలము నుండియు ఇంద్రియములకు విషయములకు ప్రకృతికి మానవుడు దాసానుదాసుడై వాటి చెప్పుచేతలలో మెలగుచు తత్ఫలితముగ ఈ సార మహాకూపమున పడి దొర్లాడు చున్నాడు. సంసార నాటకరంగమున లెక్కకు మించిన వేషములను వేయుచు ఒక్కొక్క వేషముతో రంగస్థలిపై కొద్దిసేపు నాట్యమాడి తిరిగి తెరవెనుకకు పోవుచున్నాడు. ఇది యంతయు విషయ దాసత్వముయొక్క దారుణ ఫలితము

వాస్తవముగ జీవుడు ప్రభువేకాని దాసుడు కాదు శంకరుడే కాని కింకరుడు కాదు అజ్ఞానవశమున కింకరత్వమునకు బానిసత్వమునకు పాల్పడి ఇంద్రియములు ఆడించునట్లు ఆడుచు అల్పమైన జడ పదార్థములకు క్షణికములగు శబ్ద స్పర్శాది విషయములకు లొంగిపోవుచున్నాడు. పూర్వము బ్రిటిష్ పరిపాలకులకు లొంగి అస్వతంత్రులై భారతీయులు ఎన్ని ఇక్కట్లు అనుభవించినది సర్వులకు విదితమే కదా! కాని కాలక్రమమున జనులు విజ్ఞతగలవారై తెప్పరించుకొని పోయిన తమ స్వాతంత్ర్యము కొఱకై సత్యాగ్రహముల తరబడి దీర్ఘపోరాటమును సలిపి ఎన్నియో త్యాగములు చేసి గుండు దెబ్బలు తిని జైళ్ళకేగి ఎట్టకేలకు స్వరాజ్యమును సంపాదించి సుఖశాంతులను బడయగల్గిరి. ఇప్పుడు ఆఫ్రికా దేశీయులు కూడ అట్లే తెల్లవారి దౌర్జన్యమునుండి తప్పించుకొని స్వతంత్ర వాయువులు పీల్చగలుగుచున్నారు

అయితే అనాదికాలమునుండి జీవుడు అనుభవించుచున్న ఈ ఇంద్రియ దాసత్వ స్థితి ఒకరిచ్చినదికాదు అజ్ఞానమువలన జీవుడు తనకు తాను కోరితెచ్చుకొనినదే పట్టుపురుగు తన చుట్టును దారము అల్లుకొని స్వనిర్మిత బంధమున తగులుకొని నానాయాతనలను అనుభవించునట్లు జీవుడు కూడ తన నిజస్వరూపమగు సచ్చిదానందాత్మను విస్మరించి మాయామోహమున బడి అస్థిరమైన వాటికన్నిటికిని గురవ చి దృశ్యవిషయములకు లోబడిపోయి ప్రస్తుత దయనీయస్థితికి దిగజారిపోయినాడు

ఇకమీదట అట్టి స్థితి కలుగనీయకుండ చూచవలెను గడచిన దానినిగూర్చి వగచిన ప్రయోజనములేదు ఇపుడు చేయవలసిన పనిని గూర్చి తీవ్రముగ ఆలోచించి భవిష్యత్తును తేజోవంతముగ గావించుకొనవలెను విషయదాసులు కాకుండ హరిదాసులు కావలెను రామదాసులు కావలెను ఇంద్రియములకు ప్రాపంచిక విషయభోగములకు తలవంచక భగవంతునకు తలవంచవలెను పోయిన తన వ్యక్తిత్వమును తిరిగి సంపాదించవలెను నేను దేహము ను ఇంద్రియములు గాదు మనస్సుకాదు వీని యన్నిటికి సాక్షియైన ప్రత్యగాత్మయే యను అనుభూతిని బడయవలెను చిదానందరూపః శివోఽహమ్ శివోఽహమ్ అని ఎలుగెత్తి పాడవలెను నేను బానిసకాదు ప్రభువును అని పరిపూర్ణముగ నిశ్చయించి ర్ణయించి అనుభవించి తదనుగుణ్యముగ వ్యవహరించవలెను

ఇంద్రియములు కోరిన పదార్థములను వాటికి ఇవ్వరాదు ఒకింత సంయమమును అభ్యసించి కొన్ని వ్రతములను నియమములను శీలించుచు తాను చెప్పినట్లు ఇంద్రియములు ప్రవర్తించు స్థితికి రావలెను తన ఆజ్ఞాపాజ్ఞలలో అవి మెలగునట్లు చూడవలెను. ప్రాపంచిక పదార్థములయొక్క క్షణికత్వమును గుర్తించి పదేపదే యోచించి వాటి యెడల విరక్తిని కలిగియుండవలెను ఈ ప్రకారముగ దృశ్యవిషయములపై మోజు ఎప్పుడు తగ్గిపోయినదో అప్పుడిక మనస్సు బయటకు పరుగిడక అంతరంగమున ఆత్మోన్ముఖమై వర్తించును.

ఇందుల కెంతయో పట్టుదల అవసరము పవిత్రత సహనము పట్టుదల (Purity patience perseverence) అను ధర్మత్రయమును చేబట్టి ఈ జీవితమందే లక్ష్యమును సాధించుటకు తీవ్రప్రయత్ని మాచరించవలెను మానవజన్మ మరల మరల వచ్చునదికాదు

పునర్గ్రామః పునఃక్షేత్ర పునర్విత్త పునర్ధనమ్
పునశ్శుభాశుభ కర్మన శరీరం పునః పునః

గ్రామము పోయినచో తిరిగి సంపాదించవచ్చును పొలము పోయినచో తిరిగి సంపాదించవచ్చును అట్లే ధనముగాని ఇతర వస్తువులుగాని పోయినచో తిరిగి ఎట్లైన రాబట్టుకొనవచ్చును కాని అన్ని హంగులతో గూడిన ఈ మానవ శరీరము రాలిపోయినచో తిరిగి అట్టి అనుకూల జన్మనుపొందుట కష్టతరము కాబట్టి సార్థక్యము దాపురించక పూర్వమే

మానవుడు తన మోక్షసాధనకై ప్రయత్నించి విషయ
దాసత్వమునకు తిలాంజలి యొసంగి తాను ప్రభువగు ఆత్మయే
యని పదేపదే చింతన చేయుచు అట్టి ఆత్మస్థితియందు నిలకడగల్గి
బ్రహ్మానంద వైభవ మనుభవింపవలెను బుద్ధిని తీక్ష్ణమై
గను పరిశుద్ధముగను నుంచుకొని అద్దాని అనవు ఆజ్ఞల
మనస్సు ప్రవర్తించునట్లు చూడవలయును

మానవుని ఉపాధి ఒక పెద్ద ప్రభుత్వము వంటిది
ప్రభుత్వ యంత్రాంగమందు ప్రభువు మొదలుకొని చిన్న
ఉద్యోగివఱకు ఎందఱో వ్యక్తులు పాల్గొనుచు తమ తమ
నిర్ణీత విధులను సక్రమముగ నెరవేర్చుచు ఉందురు పై
అధికారియొక్క ఆదేశమును క్రింది అధికారి వినయ విధేయత
లతో స్వీకరించి కార్యాన్విత మొనర్చుచుండును. అట్లే ఈ
ఉపాధియందును బుద్ధి మనస్సు ఇంద్రియములు శరీరము
మొదలైనవి ఒకదానినుండి మఱియొకటి క్రమముగ ఆజ్ఞలను
స్వీకరించుచు పైవాటి ఆదేశమును శిరసావహించుచు కలిసి
కట్టుతనముగ వ్యవహరించును ఈబుద్ధ్యాదులన్నిటికిని ప్రకా
శమును అందజేయునది ఆత్మ జడములైన ఈ బుద్ధ్యాదులన్నియు
ఆత్మసాన్నిధ్యముచే ప్రకాశవంతములై చైతన్యయుక్తములై
యలరారుచున్నవి. జపాకుసుమసాన్నిధ్యమందు స్ఫటిక
మణివలె

ఈ దేహేంద్రియాదిరూప ఉపాధియందు ఆత్మకు
అత్యంత సమీపమున ఉన్నది బుద్ధి బుద్ధికి ఈవల ఉన్నది

మనస్సు మనస్సుకు కేవలమున్నది ఇంద్రియములు ఇంద్రియ ములకు కేవల మున్నది దేహము బుద్ధి ఆత్మకు అతిసమీప ముగ నుండుటవలన మహాశక్తి వంతమై వెలయుచుండును అది నిశ్చయాత్మకమైనది. మనస్సు సంకల్పాత్మకమైనది. అనగా మనస్సుయొక్క స్వభావము సంకల్పించుట బుద్ధి యొక్క స్వభావము నిశ్చయించుట కాబట్టి ఈ ఉపాధి యందు బుద్ధియే కార్యాకార్యవివేచన యొనర్చుచు ఏది చేయ వలెనో ఎట్లు చేయవలెనో నిర్ణయించుచుండును దృష్టాంత మునకు—

ఒక గ్రామమున ఒక ఆధ్యాత్మిక మహాసభ జరుగు చు దినము సాయంత్రము 6 గంటలు మొదలుకొని 8½ గంటల వఱకు కాని నిర్ణీత సమయము అందు వేలకొలది ప్రజలు ఆసీనులై వక్తలయొక్క ప్రవచనములను సదుపదేశములను వినుచుండిరి సరిగా 8 గంటలు అయినది శ్రోతలలో ఒకనికి ఆకలి ప్రారంభమైనది. అపుడు అతని మనస్సు మెల్లగా బుద్ధితో ఇట్లనెను ఇంటికి వెళ్లుదము భోజనసమయమైనది ఆకలిగా నున్నది వెంటనే బుద్ధి దానిని ఈప్రకారముగ మందలించెను— ఓ మనస్సా! ఇంకొక అరగంట సేపు ఓర్చుకొని కూర్చుండుము! సభ పూర్తియగును ఇటువంటి అవకాశము ఎల్లప్పుడు లభించునా! ఇట్టి మహనీయులు ఎప్పుడైన మన గ్రామమునకు విచ్చేయుదురా! ఎప్పుడున్న ఆకలియే, ఎప్పుడున్న తిండియే ఎప్పుడున్న సంసారమే

కాబట్టి ఇంకొక్క అరగంట మెదలక కూర్చొనియుండుము ఇచ్చోట సంకల్పించినది మనస్సు నిశ్చయించినది బుద్ధి బుద్ధియొక్క ఆదేశము లేక ఈ ఉపాధియందు ఏదియు కదలుటగాని మెదలుట గాని జరుగదు ప్రధమమంత్రియొక్క ఆజ్ఞ లేనిదే ప్రభుత్వమునందే కార్యక్రమమును అమలుజరుగుట కెట్లు వీలులేదో అట్లే ఈ ఉపాధియందును మనస్సుగాని ఇంద్రియములుగాని దేహముగాని బుద్ధియొక్క పర్మిషన్ లేనిదే ఏపనియు చేయజాలవు

కాబట్టి బుద్ధి కుశాగ్రముగ తేజోవంతముగ ప్రజ్ఞాయుతముగ పవిత్రముగ నున్నపుడు ఉపాధిచే నొనర్పబడు కార్యములన్నియు అత్యంత శుభప్రదములుగ నుండగలవు కొందరిలో ఈ బుద్ధి వివేకరహితమై వక్రమై అపవిత్రమై దుస్సంస్కారయుతమైయుండును అట్టివారి చర్యలన్నియు నికృష్టములై హేయములై లోకాపవాద స జనకములై యుండును కనుకనే శ్రీకృష్ణపరమాత్మ బుద్ధిని అత్యంత పరిశుద్ధముగ నుంచుకొనవలెనని అర్జునునకు బోధించి యుండెను (బుద్ధ్యా విశుద్ధయా యుక్తో)

ఒక బండి పోవునప్పుడు కీలకమైనపాత్ర వహించునది సారధియే కాని లోనకూర్చొనియున్న యజమానికాని బండిని లాగుచున్న గుర్రములుకాని కావు సారధి తెలివి తక్కువవాడు అయినచో బండి గుర్రములు యజమాని

అందువలన గోతిలో పడిపోవుదురు అట్లే ఈ ఉపాధియందు
దేహము రథమువంటిది ఇంద్రియములు గుర్రము వంటివి
మనస్సు పగ్గమువంటిది బుద్ధి సారధివంటిది బండి సురక్షిత
ముగ గమ్యస్థానము చేరవలెనన్న సారథి బుద్ధికుశలుడై
యుండవలెనో అట్లే జీవుడు సురక్షితముగా మోక్షధామము
చేరవలెనన్న బుద్ధి ప్రజ్ఞాయుతమై శీలవంతమై సునిశితమై
యుండవలెను. మనస్సును అదుపులో నుంచునదిగ యుండ
వలెను. మనస్సు యెప్పుడైన కుమార్గమును పయనించుట
కుద్యుక్తమైనచో ధర్మదూరముగ ప్రవర్తించినచో బుద్ధి
దానిని మందలించి సరియైన మార్గముచూపి అధర్మమున
ప్రవేశింపకుండునట్లుగను చేయవలెను బుద్ధిచేయవలసిన పని
యిదియే

అట్లుకాక బుద్ధి మనస్సుకు లోబడినచో మనస్సు ఎటు
లాగిన అటు పోవుచుండినచో మనస్సుకు దాసన అయినచో
అది జీవుని అధోగతికి తీసికొని పోగలదు అట్టి పరత్రమైన
బుద్ధిగల జీవునకు సుఖశాంతులు కరువైపోవును అజ్ఞాని
యొక్క బుద్ధి మనస్సు చెప్పిన దానిని తటాలున ఆమోదించు
చుండును మనసు దొంగతనము చేయవలెనని సంకల్పించి
నచో అట్లే చేయుమని ఆదేశించును. జ్ఞానియొక్క బుద్ధి అట్లు
కాదు దొంగతనము మహాపాపము కాబట్టి ఎన్నడును
చేయరాదు అని హెచ్చరించి ఆ మనస్సును అట్టి దుష్కా-

ర్యము నుండి విరమింపజేయును జ్ఞానికి అజ్ఞానికి ఇదియే భేదము అజ్ఞానిబుద్ధి మనస్సుకు లోబడును జ్ఞానిబుద్ధి మనస్సును అదుపులో నుంచి తన ఆదేశానుసారము ధర్మమార్గమున నడిపించుచుండును

కావున సాధకుడు సద్గురూపదేశముచేతను సద్గ్రంథ పఠనము చేతను మహాత్ముల సాంగత్యము చేతను తన అనుష్ఠానముచేతను బుద్ధిని అత్యంతశుద్ధముగ నొనర్చుకొని మనస్సుయొక్క చెడుగులపోలను పాటింపక దానిని సన్మార్గమున నడచునట్లు చేయుచు క్రమక్రమముగ మోక్షధామమును చేరవలయును నిందాస్తుతులందును మానావమానములందును, శీతోష్ణములందును సమదృష్టిని అభ్యసించవలెను సమత్వం యోగముచ్యతే అనునట్లు అట్టి సమభావమే యోగమని చెప్పబడును.

2 సమత్వము

అర్జునుడొక పర్యాయము శ్రీకృష్ణపరమాత్మనిట్లు ప్రశ్నించెను

దేవా! ప్రపంచములో తపస్సంపన్నులైన మహర్షులు, యోగనిష్ఠా పరులైన పుణ్యాత్ములు ఎందరో కలరు కదా! వీరిలో పరిపూర్ణస్థితిని బడసిన జీవన్ముక్తులైన మహాత్ములెవరో ఎట్లు తెలిసికొనగలము? ఒకడు దైవసాక్షాత్కారమును బొందెనో లేదో తెలిసికొనుటకు గుర్తేమి? జగద్గురువగు

ృష్ణమూర్తి ధనంజయుని అప్రశ్నకిట్లు సమాధాన మొసం
గు — అర్జునా ! ఎవరు మానావమానము లందును,
ందాస్తుతులందును సమభావము గలిగి యుందురో అట్టి
గారిని జీవన్ముక్తులుగ నెఱుగుము

భగవానుని ఈ సమాధానము మానవుని ఔన్నత్య
మును పరీక్షించుటకు చక్కని కొలతబద్దగ ఉపయోగించు
న్నది ఎవరైన దూషించినపుడు నిందించినపుడు అజ్ఞా
లక్రిందులై పోవును క్రోధావిష్టుడగును. రోజుల తరబడి
ంతచే కుమిలిపోవును. కాని జ్ఞానియగువాడు ఆ యా నింద
చే ఏమాత్రము ప్రభావితుడు కాకుండును

Censure and praise are Mere vibrations of
e air నిందగాని స్తుతిగాని గాలిలోని తరంగములు
మాత్రమే అని భావించుకొని వివేకవంతుడు నిబ్బరముగా
ండును విచలితుడు కాకుండును వాస్తవముగ విచారించి
హో ఎవరైన తిట్టినపుడు జరిగిన ఉదంతమేమి ? ఆ తిట్టు
వు శబ్దము వాయువులో ఒక తరంగము (wave) ను
ఋగజేసెను అంతమాత్రమునకు ఎదుటివాడు తనకేమో
ఋతిపోయినదని భావించవలసిన పనియేమి ? దాని వలన తన
కు అపకారము జరిగినది ? ఆ తిట్టు అను శబ్ద తరంగ
ను తాను స్వీకరించినచో బాధ కలుగునుగాని స్వీకరింప
చో ఇచ్చినవారి యొద్దకే అది తిరిగి వెళ్ళును (Return to
e sender)

ఒకప్పుడు బుద్ధదేవుడు ఎచటికో పాదచారియై పోవు చుండెను. మార్గమధ్యమున ఒకడు కనుపించి అదే పనిగా బుద్ధుని దూషింప మొదలిడెను కాని ఆ దూషణలను బుద్ధదేవుడు మాత్రము వినుట గొనక తన దారిన తాను పోవుచుండెను. అపుడా పాంథుడు బుద్ధుని అని అయ్యా! మిమ్ములను చాల సేపటినుండి తిట్టుచున్నానుగదా! మీకేమియు బాధకలుగలేదా? యేమి? అని ప్రశ్నింప అందులకు తథాగతుడిట్లు సమాధాన మిచ్చెను.—

నాయనా! మీ యింటికి ఎవరైన అతిథి వచ్చినచో అతనిని ఆదరించి మర్యాద చేసినపుడు మాత్రమే అతడు మీ ఆతిథ్యమును స్వీకరించి మీ యింటిలో భిక్షచేయును అట్లు కాక అతని విషయమై ఏమియు పట్టించుకొనక ఉపేక్షా భావము కలిగియున్నచో అతడు చూచి చూచి వెనుకకు వెడలిపోవునుగదా! అట్లే నీవు నన్ను దూషించుచున్నావు. ఆ దూషణను నేను స్వీకరించినచో మాత్రమే నాకు బాధ కలుగును. కాని ఆ ప్రకారము నేనుచేయలేదు ఆ దూషణ యెడల ఉపేక్షాభావమును వహించితిని అందుచే అయ్యవి తిరల నీయొద్దకే వచ్చి చేరినది బుద్ధుని ఆ వాక్యములచే ఎదుటి వానికి కనువిప్పుకలిగినది.

మహనీయులైనవారు ఎన్నియో యుక్తులచేతను ఉపాయముల చేతను మనోవికారములను జయించుచుండురు.

దా వాక్యములచే ప్రభావితుడు కాకుండుట కొఱకై ఒక జ్ఞానియు నవలంబించిన పద్ధతిని చూడుడు—

మన్నిందయా యది జనః పరితోషమేతి
నన్వప్రయత్న సులభోఽయమనుగ్రహో మే
శ్రేయోర్థినో హి పురుషాః పరసౌఖ్యహేతోః
దుఃఖార్జితాన్యపి ధనాని పరిత్యజన్తి

నన్ను తిట్టి ఎవడైనా సంతోషపడునో అది నా దృష్టము ఎందుకనగా ఇతరులకు సంతోష మొనగూర్చు టకొఱకు ఎంతరో డబ్బుఖర్చు పెట్టి కొందఱు సత్రములను కట్టించుదురు కొందఱు బావులను త్రవ్వించుదురు కొందఱు అన్నదానము చేయుచుందురు కొందఱు వస్త్రాదులను మర్పించుదురు కాని నేనో, ఒక్క పైసా ఖర్చు చేయక కనికి సంతోషము కలుగుటకు కారణభూతుడగుచున్నాను నన్ను తిట్టి ఒకడు సంతోషపడుచున్నాడనగా అతని సంతోషమునకు నేనే కారణుడను గదా నా వలనే కదా కనికి అంత ఆనందము కలిగినది అహా! ఇతరుల ఆనందము కొఱకై జనులు వేనకు వేలు రూప్యములు ఖర్చుపెట్టుచుండ, మాత్రము ఖర్చుచేయకయే నేనొకనికి సంతోషమును కలుగ జేయుచున్నాను గదా! — అని ఒక మహనీయుడు తనలో తలంచుకొని నిందలకు అతీతుడై నిలచెను.

సామాన్యపరిస్థితులలో అందరును ప్రశాంతముగనే నివసించుదురు. కాని జీవితములో కొన్ని ఒడిదుడుకులు

సంభవించినపుడు జనులు తమపై దలుమోపినపుడు అభాండములు విసరినపుడు సామాన్యులు తలక్రిందులై పోవుదురు వారి పరిస్థితి దావాగ్ని పెచ్చిపట్టి నట్లగును కా నివేకవంతుడు స్థితప్రజ్ఞుడై మేరువు గంభీరుడై దూష ణాభూషణములకు రవ్వంతైనను చలింపక యుండును. గాలివీచ నపుడు గుండురాయి ఎండుటాకు రెండును ఒకేచోట నిశ్చ లముగనుండును పెనుగాలి వీచినచో ఆకు ఎగిరి ఆవల దూరమ పడును. గుండురాయి యథాప్రకారము కదలక మెదల కుండును. ఇది యే జ్ఞానికి అజ్ఞానికి గల భేదము జ్ఞాని నిందల కంకడు అజ్ఞాని నిందలకు భయపడి చెడిపోవును. చి వికలత్వమును పొందును

ఒకింత వివేకమును ఉపయోగించి చూచినచో ప్రపం చమున మనోవికారములకు అస్కారమే యుండదు వివే కహీనులకే చిత్తవైకల్యము సంభవించునుగాని వివే కోత్తముడగు జ్ఞానికి కాదు

పొగడబడువాడు మఱియును పొగడువాడు
తిట్టబడువాడు మఱియును తిట్టువాడు
ఒక్కడై యుండ స్తుతినిందలున్న చెప్పుమ
స్వాంతమున నవ్విధంబున శాంతినొంది
ఎత్తిపాడుము కంఠము ఎత్తిపాడు
యతివరాధీర ఓం తత్సదనుచు పాడు.

వివేకానందుల పై వాక్యము లీ సందర్భమున జ్ఞప్తి యందుంచుకొనదగినవి అంతయు ఒకే ఆత్మస్వరూపముగ చూచువానికి లోకములో విషాదమునుండదు ఉత్పత్తి స్థితులలో నైనను మనస్సును సమత్వము వహించుకొని గలుగు ఆత్మతత్త్వము తెలియని అవివేకులకే ప్రపంచమున మగడుగున ఆపత్తులు సంభవించుచుండును దుఃఖము న్నంటుచుండును జ్ఞాని నిత్యానిత్యవస్తువివేకము కలవాడై త్మయందు నతిగలిగి సత్కర్మములను ప్రాపంచిక విషయము లకు అతీతుడై నిర్వికారుడై సమాధిస్థుడై యుండును అతని త్తము శీతోష్ణ సుఖదుఃఖ మానావమానాది ద్వంద్వము లకు సమత్వమును (balance) సాధించగలిగియుండును. జ్ఞానముచే ప్రతివానికి అట్టి నిర్వికార స్థితి తప్పక ఉదయించ లదు

పూర్వకాలమున ఒకానొక గురువు తన శిష్యునకీ ప్రకారముగ బోధించెను నాయనా! నిందాస్తుతులు కేవలము మనస్సుయొక్క వికారములు మాత్రమే యని తెలిసికొనుము ఒకడు ఈనాడు నిన్ను స్తోత్రము చేయువాడు తన స్వార్థము కేదైన నీ వలన లోటు జరిగినచో రేపు నిన్ను దుయ్య బట్టుటకు సిద్ధముకాగలడు అట్టిచో అతడు కావించిన స్తోత్ర మున కేదైన విలువ యుండునా కావున స్తోత్రములకు పొంగి పోరాదు వందిమాగధులు చేయు స్తోత్రములకు అవివేకులగు రాజులే ఉబ్బిపోవుదురు కాని వివేకవంతులగు వారు కాదు

అట్లే జనులు కావించు స్తుతి నిందలకు సామాన్యులే ప్రభావితులగుదురు కాని ఒకింత విచారణ జరుపువారు కారు

కొందరు ఈ ప్రకారముగ చెప్పుదురు నేనేమియు తప్పు చేయలేదు వాడు అకారణముగ నన్ను తిట్టుచున్నాడు నాయనా! నీ వేమియు తప్పుచేయలేదా ఒక పెద్దతప్పు చేసియే యున్నావు క్రిందటి జన్మలో ఆత్మ సాక్షాత్కారమునకై నీవు ప్రయత్నము సల్పలేదు అదియే గొప్ప తప్పిదము నేను ప్రయత్నము చేయలేదని మీ కెట్లు తెలియును అని అందువేమో? క్రిందటి జన్మలో నిజముగా నీవు ఆత్మజ్ఞానమును సంపాదించి యుండినచో నీకు జన్మరాహిత్యమే సిద్ధించి యుండెడిది ఇప్పుడు పుట్టెడివాడవు కావు అట్లుకాక నీ విపుడు జన్మించినావు కాబట్టి పూర్వజన్మమున మోక్షప్రయత్నము నీవు చేయలేదనియే అర్థము అది ఎంత పొరపాటు! ఎంత తప్పిదము మరి నేనేమియు తప్పు చేయలేదే యని నీ వెట్లనగవు? నీవు పూర్వజన్మలో బంధరాహిత్యమునకై ప్రయత్నము చేయక పోవుట బ్రహ్మాండమైన పొరపాటు కదా! కావున నీవు గొప్ప అపరాధమును చేసియే యున్నావు అని భావించుకొని వాడు నన్ను అకారణముగ తిట్టలేదు కారణమున్నందు వలననే తిట్టినాడు కావున నే నిందలకు దానిచే శోకం పోవలెను! అని ఈ ప్రకారముగ నీలో నీవు సమన్వయ పఱచుకొని శాంతి నొందుము

నమేఽపరాధః కిము శాతనం నృణాం
మదర్శనాయేత్యపి నైవ చిన్తయేత్
న యత్కృతా ప్రాక్పవనాంతనిష్కృతి
స్తతోఽపరాధ పరమాణుకో భవేత్

అను ఈ శ్లోకము నేను చెప్పిన భావమునే స్పష్టీకరించు చున్నది కాబట్టి నాయనా! నిత్య వ్యవహారమందు బహు మెలకువతో నుండుము జనులయొక్క పొగడ్తలకు దూషణలకు ఏ మాత్రము ప్రభావితుడవు కాకుము తస్మాత్ జాగ్రత! జాగ్రత!

పూర్వకాలము ఒకానొక గురువు తన శిష్యునకు గావించిన ఈ హితబోధ ఎంత అర్థవంతముగ ఉత్తేజకరముగ నున్నది ముముక్షువు సాధకులకు ఎంత ప్రయోజనకరముగ నున్నది! శ్రీవివేకానందులు తమ యతిగీతము (The song of the Sannyasin) నందిట్టి భావములనే స్పష్టీకరించి యున్నారు.

Few only know the Truth The rest will hate and laugh at the great one but pay no heed.

కొందఱే సత్యమెఱుంగుదు రందఱిలను
గాక తక్కినవారలు ఘనుడనిన్ను
చేరి నవ్విద లక్ష్యంబు సేయరోయి

Let one put garlands on another kick this frame say naught No Praise nor blame can be Where praiser praised and blamer blamed are one Thus be thou calm, sanyasin bold ! say

om tat sat Om !

కాయమే మైన లక్ష్యంబు సేయబోకు
దాని కొకపట్టి మంచిపదండనముల
నించు కేనియు సెంచకు మేమియనకు
పొగడబడువాడు మఱియును పొగడువాడు
తిట్టబడువాడు మఱియును తిట్టువాడు
నొక్కడై యుండ స్తుతినిందలున్న వెవ్వరు
స్వాంతరమున నిర్వ్యథంబుగ శాంతినుంచి
ఎత్తిపాడుము కంఠము ఎత్తిపాడు
యతివరా ధీర ఓమ్ తత్సదనుచు పాట

నిందాస్తుతులందు మనస్సును సమభావము(Equilibrium) ఉంచుట ఒక గొప్పసాధన దీనినే యోగమనియు గీతాచార్యులు సెలవిచ్చియున్నారు (సమత్వం యోగ ఉచ్యతే) భగవద్గీతయందు మోక్షయత్నములం దియ్యది ప్రముఖమైనది ఇట్టి శ్రీకృష్ణభగవానులు గీతయందు పదే పదే అట్టి ధనను గురించి చెప్పియున్నారు.

1) తుల్యనిందాస్తుతిర్మౌనీ—

2) మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః

8) సమశ్శత్రౌ చ మిత్రేచ తథామానావమానయోః

ఎవరైన నిందించినప్పుడు గాని పొగడినప్పుడు గాని చిత్తమునం దేవిధమైన వికారము కలుగక నిర్మల సమభావమునం దుండ వలెననియే పై వాక్యముల యొక్క సారాంశము

ఎవరైన నిందించినను తిట్టినను విమర్శ చేసినను ప్రతి వారును తమలో తాము బాగుగ విమర్శించుకొని తమ అంతః కరణమును తీవ్రముగ పరిశోధించుకొని ఎదుటివాని విమర్శ చే తమవైన దోషము లేమయుండేమైన నుండినచో దానిని వెంటనే తొలగించుకొనవలెను తన యందలి దోషములు పొరపాటును ఎదుటివాడు ఎత్తి చూపిన దులకు తద్ద్వారా తనయొక్క చరిత్ర నైర్మల్యత్వమునకు దోహదము కలుగ జేసి నందులకు అతనికి కృతజ్ఞులై యుండవలెను అట్లుకాక తనయందే విధమైన దోషము లేకయే అకారణముగ అతడు నింద మోపినచో దానిని గురించి ఏమాత్రము పట్టించుకొనక కించిత్తు కూడ దానిచే ప్రభావితుడు గాక విని విననట్లుగ తటస్థుడుగ నుండవలెను

ఇక చదువరు లని దలకు దూషణములకు అతీతుడుగ వర్తించు టకై మరియొక ఉపాయమున్న కలదు. అది యేమనగా ఎవరైన నిందించు నప్పుడు అతడు దేనిని నిందించుచున్నాడు ? శరీరమునా ? ఆత్మనా ? అని ప్రశ్నించుకొనవలెను

ఆత్మానం యది నిన్దన్తి నిన్దని స్వయమేవహి
శరీరం యది నిన్దన్తి సహాయాస్తే మమా యతు

ఆత్మను నిందించినచో నిందించు వాని ఆత్మయు నిందింప బడిన వాని ఆత్మయు ఒకటే కావున నిందించువాడు తన్ను తాను నిందించుకొని నట్లే కాగలదు. ఇక శరీరమును నిందించినచో అది రక్తమాంసాదులతో మల మూత్రాదులతో నిండి నిందార్హమై యుండుటచే అట్టి నింద సహేతుకమే. అగుచు ముముక్షువు యొక్క సాధనకు పై పెద్ద సహాయభూతముగ కూడ నుండుచున్నది. కాబట్టి రెండు విధములకూడ సాధకుడు పరుల నిందలచే చిత్తవికారము నొందవలసిన అగత్యము లేకున్నది.

ఈ ప్రకారముగ సాధకుడు వివిధరీతుల యోచించి పరుల దూషణ భూషణములకు ఏ మాత్రము చలింపక నిందా స్తుతులందు సమ భావమును వహించి ఇట్టి మహోన్నత సాధనము ద్వారా నిర్వికార నిశ్చలచిత్తమును సంపాదించి తత్ఫలితముగ ఆత్మ సాక్షాత్కారమును బ్రహ్మానుభూతిని బడయువలయును. ఆహార విహారములందును సాధకుడు బహు జాగరూకుడై మెలగవలెను. ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనుచుండవలెను.

3 ఆహారనియమము

బ్రహ్మానందము కొఱకై మోక్షముకొఱకై ప్రయత్నములు సలుపు సాధకుడు తన ఆరోగ్య విషయమై అత్యంత జాగరూకత కలిగియుండ వలసియున్నది. ఆరోగ్యమే

మహాభాగ్యమనుసూక్తి అన్నిరంగములవారికిని అన్వయించు
చుండును ఆరోగ్యములేనిదే మనుజుడు సాధన ఎట్లు చేయ
గలడు? ఒక గంటసేపు ఆసనముపై కూర్చొనవలసియున్నచో
ఆరోగ్యము లేని వానికి అది ఎట్లు సాధ్యపడును? కడుపు
నొప్పి గాని, తలనొప్పిగాని పంటినొప్పిగాని యున్నచో
ధ్యానమందు ఏకాగ్రత ఎట్లు కుదురును? అత్తఱి ఆ
బాధయే స్ఫురించుచుండును. ఆ నొప్పియే అనుభవమునకు
వచ్చుచుండును ఆరోగ్యము ఎట్లున్న ఏమి? మనకు
కావలసినది భక్తికదా వైరాగ్యము కదా ధ్యానము
కదా విచారణకదా అని చెప్పినచో అది అనుభవరహిత
మగు వాక్యమే కాగలదు

శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్ మొదట
ఆరోగ్యము తరువాత ధర్మసాధనము అని పెద్దలు చెప్పిన
దాని అంతర్యమిదియే అయియున్నది కాబట్టి ప్రతివారును
ఏ క్షేత్రమం దున్నను సరియే తమ ఆరోగ్యమునుగూర్చి
పెక్కు జాగ్రతలను వహించవలసియుండును మొట్టమొదట
ఆహారవిషయమున తగిన కట్టుబాటు కలిగియుండవలెను
ఆహారనియమము మనమది ఉపేక్షించతగిన అంశముకాదు ఆహా
రముచేతనే రక్తము ఏర్పడును రక్తము క్రమక్రమముగ పరిణ
మించి మేధస్సుగ మారును ఆహారము రజోగుణసంబంధ
మైనది అయినచో మనస్సున్ను రజోగుణాత్మకముగ
మారును తస్మాదన్నమయం హి మనః (కాబట్టి మనస్సు

అన్న మయమైనది) అని శ్రుతివచనము ఆ సత్యమునే ఉద్ఘాటించు చున్నది ఒకవేళ ఎవరైన ఆహారమును చిన్నవిషయముగ భావించినను ఒక్కొక్కప్పుడు చిన్న విషయములందలి అజాగ్రతయే పెద్ద పెద్ద ప్రమాదములను తెచ్చిపెట్టుచుండును రైలుపట్టాలకు బిగించియుండబడు చిన్న చీలగాని ట్టుగాని వదులుగా నున్నచో దానివలన పట్టాలు కదలి రైలంతయు పడిపోవు ప్రమాదముకలదు కనుకనే కొందఱు రైల్వే పని వారలు గంటగంటకు ఆ చీలలను శోధించుచు అవసర మైనచోట సుత్తితో కొట్టుచుందురు కావున ఆరోగ్యమునకు ప్రధాన హేతువైన ఆహారవిషయము త్రోసివుచ్చదగినది కాదు దానిని గూర్చి ఎంతయో శ్రద్ధ వహించవలసియున్నది

ఆహారము అత్యంత పవిత్రముగా నుండవలెనని అది (1) సాత్త్వికాహారము (2) మితాహారము (3) దైవార్పితా హారము (4) న్యాయార్జితాహారము అయియుండవలెను ఈ నాలుగు విధముల శుద్ధముగా నున్నపుడు మాత్రమే అయ్యది శరీరమును ఆరోగ్యముగ తేజోవంతముగ బలవంతముగ నొనర్చుటయేకాక మనస్సును నిర్మలముగ నిశ్చలముగ ఆధ్యాత్మ జ్ఞాన సంపన్నముగ నొనర్చును ఆహార విషయ మున పై నియమములు పాటించక అజాగ్రతగను తన ఇష్టము వచ్చినట్లు తినివేయుచు, జిహ్వాచాపల్యమునకు లోనై ఇంద్రియములకు బానిసలై మెలగుచుండుట వలననే జనుల ఆరోగ్యము చెడిపోయి వైద్యానాదులందు మనస్సు

ప్రవర్తించక ఒక వేళ ప్రవర్తించినను సరిగా నిలువక నానా బాధలను పొందుచున్నారు

ఆహారనియమములలో మొట్ట మొదటిది సాత్త్వికాహారము శ్రీకృష్ణపరమాత్మ గీతలో 17 వ అధ్యాయమున మూడువిధములగు ఆహారమును గూర్చి (అనగా సాత్త్విక రాజసిక తామసికాహారమును గూర్చి) ప్రస్తావించి సాత్త్వికాహార సేవనమును ప్రోత్సహించెను. ఆయుస్సును, మనోబలమును దేహబలము ఆరోగ్యమును సౌఖ్యమును ప్రీతిని బాగుగ వృద్ధి నొందించునవియు, రసముగలవియు చమురుగలవియు దేహమందును చాలకాలము ఉండునవియు మనోహరము లైనవి యునగు ఆహారములు సాత్త్వికములనియు చేదుగాను పులుపుగాను ఉప్పగాను మిక్కిలి వేడిగాను కారముగాను చమురులేనివిగాను మిగుల దాహమును గలుగజేయునవిగాను ఉండునవియు శరీరమునకు దుఃఖమును మనస్సునకు వ్యాకులత్వమును గలుగజేయునవి రాజసాహారములనియు పాచిపోయినవి దుర్గంధయుక్తములైనవి అసారములైనవి తామసాహారములనియు గీతావాక్యములు విశదముగ పేర్కొనినవి కావున ఆరోగ్యము నిమిత్తము ధ్యానాదులు చక్కగ కొనసాగు నిమిత్తము మనుజుడు రాజసిక తామసిక ఆహారములను వదలివైచి సాత్త్వికాహారమునే సేవించుచుండవలెను

జంతువులలో ఆవు మేక మొదలైనవాటి సాత్త్వికవర్తనము పులి సింహము మొదలైనవాటి రాజసిక ప్రవ

ప్రవర్తనకు గల భేదము సర్వులు ఎఱింగినదే కదా. అవి గైకొను ఆహార భేదముల వలననే వాటికి గుణభేదము ఏర్పడినది. కావున ధ్యానము చక్కగ జరుగవలెనన్న మనస్సు నిశ్చలముగ స్థిరముగ నుండవలెనన్న సాత్త్వికాహారము తప్పక సేవ్యమైయున్నది. ఆరోగ్యసూత్రములలో ఇది ప్రధానమైనది.

ఈ ఆహార నియమములలో రెండవది మితాహారము. ఆహారము సాత్త్వికమైనప్పటికిని అమితముగ తినరాదు. హితమైన ఆహారమును మితముగ స్వీకరించవలెను. నాత్యశ్నతస్తు యోగోఽస్తి అతిగా తినువారికి యోగమునందు నిలకడ సంభవించదు[1] అని గీతాచార్యుడు చెప్పనే చెప్పెను. యోగము మాట అటుంచి ఆరోగ్య దృష్ట్యా చూచినను అమితాహారము సమ్మతముకాదు. దానివలన ఆరోగ్యము చెడుటయేకాక ఒక బీదవానికి పెట్టుటకై మిగులు ఆహారమును తస్కరించినట్లు కాగలదు. మితాహారమును సేవించి మిగిలిన ఆ ముద్దను బీదవానికి పెట్టినచో దాని వలన ఆరోగ్యము పుణ్యము అను రెండు లాభములు చేకూరినట్లు కాగలదు.

ప్రపంచములో బాధపడువారు ఇద్దఱు. అతిగా భుజించి జీర్ణము కాక క్రిందపడి దొర్లుచు నానాబాధలు పడువాడు ఒకడు. ఆకలితో అలమటించువాడు మఱియొకడు. ఆకలి బాధకంటె అజీర్ణ బాధ చాల ఘోరము అదుపు తప్పి

తినవేల ? తిరువాత అవస్థపడనేల ? కావున నాలుకపై ఒకింత సంయమము గలిగి మితముగ తక్కువగానే తిని ఆరోగ్యమును కాపాడుకొనుట శ్రేయస్కరము. ఆహారమునకు సంబంధించి రెండు ఇంద్రియములు కలవు. ఒకటి నాలుక రెండవది పొట్ట. పొట్ట అమాయకమైనది నాలుక ప్రమాదకరమైనది. భుజించునపుడు కడుపు నిండ బోవుచుండగా అది నాలుకను హెచ్చరించును "ఓ నాలుకగారూ! ఇక దయచేసి ఆపండి చోటులేదు." కాని నాలుక దాని మాటను ఖాతరు చెయ్యక ఈ ప్రకారముగ జవాబిచ్చును "ఓ పొట్టగారూ! మంచి మంచి భక్ష్యాహారములు సిద్ధముగా నున్నవి. ఇప్పుడప్పుడే" అను ఈ ప్రకారముగ పొట్టయొక్క హితబోధను తిరస్కరించి అతిగా తిని జీర్ణము చేసుకొనలేక మనుజుడు నానాబాధను పొందుచుండును. కావున పొట్ట చేయు హితబోధను నాలుక పాటించినచో వ్యక్తియొక్క ఆరోగ్యము చక్కగా నుండి ఆధ్యాత్మికముగ ధ్యాన జప దైవచింతన యోగాభ్యాసము లను, లౌకిక వ్యవహార కార్య నిర్వహణకు అనుకూల్యత ఏర్పడ గలదు. కాని జిహ్వాచాపల్యముచే మనుజుడు ఇంద్రియములకు బానిసయై తత్ఫలితముగ ఆరోగ్యమును చెడగొట్టుకొని దైవ ధ్యానమునకు శాంతికి దూరుడగుచున్నాడు.

శరీరము ఒక బస్సు. బస్సులో కట్టిన్ని జనమును కూర్చుండబెట్టి నడిపినచో మార్గమధ్యమున ప్రమాదము

వాటిల్లవచ్చును కావుననే బస్సులోగాని కారులోగాని పరిమిత జనమునే తీసికొనిపోవు లాగున ప్రభుత్వము శాసనము చేసినది ఎక్కువగా తీసికొని వెళ్ళినచో ఓవర్ లోడ్ కేస క్రింద వారిని అరెస్టు చేయుదురు అట్లే శరీరమును బండిలా అమిత బరువును చేయక జాగ్రతగా పటించుకొని పోవలెను ఆరోగ్యమే మహాభాగ్యమను సూక్తిని విస్మరించరాదు

ఒక గ్రామములో ఒక వైద్యుడు గ్రామాంతరము నుండి వచ్చి ఒక ఇంటిని అద్దెకు తీసికొని బోర్డు కట్టి అచట తన వైద్య వృత్తిని ప్రారంభించెను కాని సంవత్సరము గడచినను ఒక రోగి కూడ మందు కొఱకై అతని వద్దకు రాలేదు అతడు ఆశ్చర్యచకితుడై గ్రామవాసులను ఆ విషయమై అడుగగా వారిట్లు చెప్పిరి మహాశయా! దాదాపు రెండు సంవత్సరముల క్రిందట మా గ్రామమున కొక సాధువుగారు వచ్చి గ్రామస్థుల దరిని పిలిపించి ఆహారమును గూర్చిన రెండు సూత్రములను వచించి వాటిని తప్పనిసరిగా జీవితములో ఆచరణయం దుంచవలెననియు అట్లు కావించినచో ఆయురారోగ్య సంపన్నులై చిరాయుల్లగలరనియు బోధించి వెడలిపోయెను ఆ సూత్రము లేవియనిన — (1) భుజించునపుడు ఇక ఒక ముద్దతినినచో కడుపు పూర్తిగ నిండునని తోచినపుడు ఆ ముద్దను తినరాదు అంతటితో భోజనమును ఆపివేయవలెను. అనగా ఒక ముద్ద తక్కువగనే తినుటమంచిది (2) భోజనమునకు భోజనమునకు మధ్య ఏమియు తినరాదు.

చిరుతిండి మానివేయవలెను - ఈ ప్రకారముగ ఆ సాధువు గారు పరోపకార బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించు చున్నాము అప్పటినుండియు మా ఆరోగ్యము చాల చక్కగా నుండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములను, గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమును, అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని తలంచుకొని ఆనందపడెను కాబట్టి ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనదలంచువారు, ధ్యానాద్యనుష్ఠానములను చక్కగ కొనసాగింపదలంచువారు ఆహార విషయమున సంయమశీలురై మెలగవలెను

ఆహారనియమములలో రెండవదియగు మితాహారమును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు. కొన్నిటిని ఇచట విచారించెదము. బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టిచేసినపుడు అందలి ప్రధానాంగమగు శిరస్సులో రెండు కండ్లు, రెండు చెవులు, రెండు ముక్కురంధ్రములు - ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి, నోరుమాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించదగినది నోళ్లు కూడ రెండుగ పెట్టవచ్చుగదా! అట్లు పెట్టలేదేమి ? దానికి కారణము కలదు. మితముగ తినుము, మితముగ మాట్లాడుము-అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు

యోగశాస్త్ర ప్రకారం ద్వారం వాక్కు బోధకేంద్రముల యొక్క వాక్యము వాగింద్రియమైన నోటి సంయమ ప్రాధాన్యతను వ్యక్తము చేయుచున్నది. చూచుట అను ఒక్క పనియే కలదు. చెవికి వినుట అ పనిమాత్రమే కలదు. కాని నోటికి మాట్లాడుట తినుట అను రెండు పనులు కలవు కాబట్టి అది బలమైన ఇంద్రియము. దానిని జయించుటకై సాధకు ముగ ప్రయత్నము చేయవలెను. అదుపు తప్పి తి మితముతప్పి మాట్లాడరాదు. మితభోజనము మితభా అలవఱచుకొనుట చాల శ్రేయస్కరము ఎక్కువ తి యోగము సిద్ధించదని ధ్యానము కుదరదని శ్రీ వానుడు గీతయందు సెలవిచ్చియున్నారు (నాత్య యోగోఽస్తి) కాబట్టి ఆహారసేవనమందు పరిమితిని పాటించవలెను.

ఎక్కువగా గాలి ఉన్నదని ఎవరును ఎ గాలిని పీల్చుట లేదుకదా ఎంత అవసరమో అం తే పీల్చి శేషించినదానిని వదలి వేయుచున్నారుగదా బావిలోగాని నదిలోగాని చెరువులో గాని ఎక్కు ఉన్నవని ఎవరును ఎక్కువ త్రాగుట లేదుగదా! ఎన్ని అవసరమో అన్నియే త్రాగుచున్నారుకదా! అట్లే ఆ హార మీ శరీరనిర్వహణమునకు ఎంతఅవసరమో అం శ్రేయస్కరము ఒక ముక్క అన్నముపెట్టినచో

అవసరమైనంత మాత్రమతిని తక్కినదానిని వదలివేయును. అట్లే ఒకగోవుముందు గడ్డివేసినచో అవసరమైనంత తిని తక్కినదానిని వదలి వెళ్లిపోవును. కాని మానవుడు అట్లు చేయుచున్నాడా? ఎక్కువగాతిని రోగములు కొని తెచ్చుకొనుచున్నాడు.

హితభుక్, మితభుక్

అని పెద్దలు బోధించినారు. సాత్వికాహారమును మితముగ సేవింపుమని దాని అర్థము

ఒక పడవలో ప్రయాణించునపుడు నావికుడు ఎక్కువ మంది యాత్రికులను దానిపై ఎక్కింపడు. అట్లు ఎక్కించినచో తాను, పడవ, పడవలోనివారు అందరు గంగార్పణమై పోవుదురు అట్లే విమానము మొదలైనవానియందు ప్రయాణించువారికి సామాను (luggage) ఎక్కువ ఉండ గూడదు ఉన్నను తీసికొనివెళ్ళుటకు అధికారులు అను మతించరు అట్లే ఆధ్యాత్మగగన వీధులలో విహరించదలంచు సాధకులు అధికాహారముచే తమ దేహములను భారవంతము లుగ చేసికొనరాదు. ధ్యానమునకు కూర్చుండి కండ్లు మూసికొనినపుడు దేహము ఏ మాత్రము స్ఫురించరాదు. దూది పింజవలె, బెండువలె అది తోచవలెను. అపుడు మాత్రమే మనస్సు ఊర్ధ్వముఖముగ జనుటకు అవకాశ ముండును. అట్లు కాక అధికాహారముచే శరీరము బరువుగ తోచినచో దేహభావన మఱచుట అసాధ్యము. అట్టి స్థితిలో

ధ్యానము జరుగనే జరుగదు కాబట్టి మితాహార సేవ ము
సాధకులకు అత్యవసరము

మితాహారమువలన రెండు గొప్ప ప్రయోజనములు సాధింపబడగలవు ఒకటి ఆరోగ్యము తద్ద్వారా ధ్యాన విజయము. రెండవది పరప్రాణికి వినియోగించుటకు కొంత ప్రసాదమును మిగుల్చుకొని తద్ద్వారా పరోపకారమును సిద్ధింపజేసికొనుట పుణ్యసంపాదనమును గావించుకొనుట అధికాహారముచే అనారోగ్యము కలిగియుండుట ద్వారా శరీరబాధను కొనితెచ్చుకొనుట పరప్రాణికి సహాయము చేయుటకు అన్నదానమును గావించుటకు అవకాశము లేనందువలన దక్కవలసిన పుణ్యమును పోగొట్టుకొనుట సంభవించును కాబట్టి రెండువిధముల అతనికినష్టము సంభవించును

అతి సర్వత్ర వర్జయేత్

అని పెద్దలు ఏనాడో బోధించియున్నారు ఈ సూత్రము ఆహారవిషయమున ఇంకను చక్కగ అన్వయించును ఒక దీపమునకు వత్తి పెంచినచో గ్లాసు మసిపట్టిపోవును తగ్గించినచో ప్రకాశము మందమై పోవును మధ్యరకముగా ఉంచినచో రాత్రంతయు ప్రకాశమానముగ వెలుగుచుండును. అట్లే శరీరమునకు ఆహారమును మితిమీరి చేసినచో రోగగ్రస్తమగును. ఆహారము పూర్తిగ తగ్గించినచో శక్తిహీనమై ఏ కార్యము చేయుటకును వీలుపడకుండును కనుకనే గీతాచార్యులు యుక్తాహారవిహారములను గూర్చి సెలవిచ్చి మధ్య

మార్గమును అవలంబించువాడు ధన్యుడని బోధించిరి కాబట్టి ఆహార విషయమై సాధకుడు అతిజాగరూకుడై, అప్రమత్తుడై మెలగుచు మితము తప్పనీయక చూచుకొనుచు జిహ్వేంద్రియమును అదుపులో నుంచుకొనుచు ఆరోగ్యమును, ఆత్మశాంతిని బడయుగాక !

సంసారమను సముద్రమునందు దేహమను పడవపై జీవుడు ప్రయాణము సాగించుచున్నాడు సామాన్యముగ పడవ నడుపువాడు అతిజాగరూకుడై పడవ యొక్క స్థితిగతులను అనుక్షణము విచారించుచుండును దాని కేమైన పగులిచ్చినదా, రంధ్రముపడినదా, మితిమీరిన బరువు మోయుచున్నదా, అదుపుతప్పి ప్రయాణించుచున్నదా, వేగమెట్లున్నది మున్నగు విషయములను అహర్నిశము అతడు పర్యాలోచించుచుండును అట్లే మానవుడు తన శరీరమను పడవపై సంసార సాగరమున ప్రయాణించుచు మోక్షమను ఆవలి తీరమునకు పోవ నుద్యుక్తుడై యున్నాడు. కాబట్టి శరీరమను పడవ యొక్క రోగములను గూర్చియు ఆరోగ్యమును గూర్చియు పదే పదే జాగ్రతి వహింపవలసియున్నది ఆహారసూత్రములను చక్కగ పాటించవలసియున్నది

ఆహార సూత్రములలో రెండవదియగు మితాహారమును గురించి ఇప్పుడు విచారించుచున్నాము. ఏకభుక్తః సదా రోగముక్తః ఏకభుక్తముకలవాడు రోగరహితుడై యుండునని పెద్దలు చెప్పుదురు ఒకవేళ అట్లుసాధ్యపడనిచో తక్కిన

రెండు పూటలు ఫలాదులను సేవించవచ్చును శరీరము ఆరోగ్యవంతముగను, ధ్యానాదిసాధనలు నిరాటంకముగ జరుపుకొనుటకు తేలికగను ఉండులాగున చూడవలయును

Eat to live live not to eat

జీవించుటకు తినుము తినుటకు జీవించకుము అను నానుడి కలదు కొందరు ప్రొద్దస్తమానము ఏదియో తినుచునే యుందురు మరికొందరు అప్పుడప్పుడు చిరుతిండ్లు తినుచుందురు. అట్టివారికి డబ్బు సెలవై పోవుట ఆరోగ్యము చెట్టు తినుట అను రెండు అనర్థములు వాటిల్లుచుండును ఆహార విషయము ఆధ్యాత్మిక సాధనలలో అతి ముఖ్యమైనది కాబట్టియే శ్రీకృష్ణపరమాత్మ దానిని గూర్చి గీతయందు అచటచట ప్రస్తావించుచుపోయెను యుక్తాహారుడు గీతను పరిసమాప్తము చేయు సమయమునకూడ లఘ్వాశీ (సాధకుడు మితాహారియైయుండవలెను) అని శ్లోకాన ఆహార సంబంధమైన హెచ్చరికను చేసెరు

ఆహారమును ముందు వలె విభజించవలెను —

భిక్షౌషధ భుజ్యతామ్

అని శ్రీ శంకరాచార్యులవారు తమ సాధన పంచకమున చెప్పియున్నారు ఔషధమును ఎవరును ఎక్కువగ తినరు మితముగ సేవించుదురు ఒక స్పూన్నుగాని రెండుస్పూన్నులుగాని ఒక చిన్న మాత్రగాని ఒక చిన్న మందు పొట్లముగాని ఒకటాబ్లెట్ గాని తీసికొందుము డాక్టరుగారూ! పెద్ద

మాత్ర ఇవ్వండి' - అని యెవరును అడుగరు. ఈ ప్రకారము నందు విషయమై సహజముగనే మానవుడెట్లు మితిని కాపాడుచున్నాడో, అట్లే ఆహారవిషయమైకూడ పరిమితిని కాపాడుట ఉత్తమమని, సాధకులకేకాక ఎవరికైనను ఈ నియమము చాల శ్రేయస్కరమనియు అనుభవజ్ఞులైన మహనీయులు చెప్పుదురు

శాస్త్రములందు మితాహారమును గురించి ఈ ప్రకారముగ చెప్పబడెను—

ద్వౌభాగౌ పూరయేదన్నై: తోయేనైకం ప్రపూరయేత్
మారుతస్య ప్రచారార్థం చతుర్థ మవశేషయేత్

పొట్టయొక్క రెండుభాగములను అన్నము, కూర, పులుసు, మజ్జిగ మున్నగువానితోను, ఒక భాగమును మంచినీటితోను నింపి మిగిలిన ఒక భాగమును గాలి సంచారమునకై ఖాళీగా నుంచవలసినది—ఇదియే మితాహార లక్షణము-అని ఈ శ్లోకము యొక్క అర్థము

ఆహారమును భుజించుటకై వచ్చి కూర్చొనునప్పుడు మనను లెంత చురుకుగా నుందురో, ఆహారసేవనానంతరము కూడ అంత చురుకుగా నుండవలెను. మితాహారమును సేవించి నప్పుడే ఇట్టి స్థితి సాధ్యమగును ఎక్కువగ తినినచో అసలు పీటపై నుండి లేచుటయే చాల ప్రయాసగ నుండును అట్టి అమితభోజనప్రియులు భుక్తాయాసముచే బాధపడి నానా యాతనలు పొందుచుందురు. ఎక్కువగ తిననేల, ఇట్టి అవస్థలు

ఎసనేల ? ఈ సందర్భమున భాగవతమున దు చెప్పబడిన ఒ శ్లోకమిచట ఉల్లేఖింపబడియున్నది—

యావద్భ్రియేత జఠరం తావత్స్వత్వంహి దేహినామ్
అధికం యో ఽభిమన్యేత స స్తేనో దణ్డమర్హతి

పొట్టకు ఎంత అవసరమో అంత మాత్రమే సేవింపవలెను అంతమాత్రపు ఆహారముపైననే మానవునకు హక్కు కలదు అధికముగ సేవించువాడు దొంగయేయగును అట్టివాడు దండనకు అర్హుడు ఆ ప్రకారమే యోగవాసిష్ఠమందును శ్రీ వసిష్ఠమహర్షి ఆహారము ప్రాణసంరక్షణకొఱకు గాని భోగవిలాసముల కొఱకు కాదని స్పష్టీకరించి ఎట్లనిన—

ఆహారార్థం కర్మ కుర్యాదనింద్యం
కుర్యాదాహారం ప్రాణ సంధారణార్థం
ప్రాణాస్సంధార్యాస్తత్త్వ జిజ్ఞాసనార్థ
తత్త్వంజిజ్ఞాస్యం యేన భూయో న జన్మ

ఈ ప్రపంచమున ఆహారసంపాదనముకొఱకై పాపరహితమగు కార్యమేదేని చేసికొనవచ్చును ఆహారము ప్రాణసంరక్షణ కొఱకు మాత్రమే సేవించవలెను అనగా బ్రతుకుటకు మాత్రమే ఆహారమును గైకొనవలెను ఇక బ్రతుకుట దేనికొఱకనగా భగవత్తత్త్వమును తెలిసికొనుటకొరకు భగవత్తత్త్వమును దేనికొరకు తెలిసికొనవలెననగా ముక్తి నొందుటకు జన్మరాహిత్యము నొందుటకొఱకు

ఈ ప్రకారముగ దేహధారణకు తినే ఆహారము కాక, భోగవిలాసముల కొరకు కాదని తెల్సి మహర్షులుంటూ పక్షముగ చెప్పిరైనను కొందఱు పిండివంటల కొఱకై, ఎంతయో సమయమును వెచ్చించుచున్నారు. అవి వ్యాధిబాహుళ్యమును తెచ్చుటకే కాని ఆరోగ్యమున కనుమంతైనను సహాయము చేయజాలవు పైపెచ్చు అధిక సేవనముచే అనారోగ్యము నవి కలుగ జేయును. కాబట్టి జిహ్వాపై ఒకింత అదుపు గలిగి అది కోరిన రుచులన్నిటిని దానికి ఇవ్వక, అది వాంఛించిన పదార్థముల నెల్ల దానికి సమర్పించక, దేహధారణకు, శరీర నిర్వాహమునకు అవసరమైన ఆహారమునే సేవించుట ఉత్తమము.

స్వాద్వన్నం నతు యాచ్యతాం
విధివశాత్ ప్రాప్తేన సంతుష్యతామ్

అని శ్రీ శంకరులు ప్రస్తావించినట్లు రుచులు కోరక, అవసరములు తీర్చుకొని సాధకుడు వాగింద్రియ సంయమము కలవాడై ఆరోగ్యమును చక్కగ కాపాడుకొనుచు అప్రమత్తుడై ఆధ్యాత్మిక పథమున ముందునకు కొనసాగిపోవలెను.

జీవితములోని ఎక్కువ భాగమును ఇరువురు అపహరించుచున్నారు. వారే ఆహారము, నిద్ర. ఆ రెండిటిని వశము (Control) నందుంచుకొనిన దైవధ్యానమునకు ఎంతయో సమయము మిగులుచుండును. ఆహార సేవనమందు, నిద్రయందు పరిమితిని అవలంబించినచో జీవుడు తరించుటకై ప్రయత్నము

యుటకు తోడ్పడు సమయము లభించుచుండును. జీవితములో ప్రధానమైనది పుణ్యసంపాదనము. దైవచింతన వానిని స్మరించి జనులు నశ్వరములగు ప్రాపంచిక విషయముల యందే పరుగిడుచున్నారు. కాబట్టి జీవునకు శాశ్వతముగ ఉపకరించు పుణ్యము భగవద్భక్తి ఆత్మ విచారణ మున్నగు ని కొఱకై సమయమును ఎంత మిగుల్చుకొనిన అంత మంచిది. పుణ్యము దారిబత్తెము వంటిది. దారిబత్తెము యందుగనే జాగ్రతపడుచుకొనువాని ప్రయాణము వివిధమైన ఇడుములు లేక సవ్యముగా జరిగిపోవునట్లు పుణ్యమార్జించువానికి ఎల్లెడల సద్గతులే కలుగుచుండును. కావున తమో శ్రేయమును కలుగచేయు పుణ్యసంపాదన పరుడై జీవుడు కడు జాగరూకుడై యుండి సమయమును దాహారాదులందు వృథాగా గడిపివేయక క్రమశిక్షణతో నిని అదుపునందుంచుకొని అవసరమైనంత మాత్రమే సుదు అవసరమైనంత కాలమే నిదురించుచు మిగతా సమయమును తన శ్రేయోభివృద్ధికే వినియోగించుచుండవలెను. లేనిచో అమూల్యమైన మానవజీవితము వ్యర్థమై పోవును.

మితాహారము వలన వైరాగ్యమునకు సమయము ఎక్కువగా మిగులుటయేకాక ఆరోగ్యమున్న జనులకు కృశింపగలదు మితాహారము ఉపవాసముతో సమానమని పెద్దలు చెప్పుదురు అధికాహారముచే శరీరమునకు తరచు

కుగ్గుతి ఏర్పడుచుండును ఒక ఫ్యాక్టరీ నిరంతరము పని చేయు చుండినచో చెడిపోవును గదా! కనుకనే వారమునకు ఒక రోజు దానికి విశ్రాంతి ఇచ్చుచుందురు అటులే శరీరమునకున్ను - పదునైదు రోజుల కొకసారి ఉపవాసము ద్వారా విశ్రాంతి నొసంగుట ఉత్తమము తక్కిన దినములందును మితాహార మునే దేహమునకొసంగ వలెనుగాని పొట్టను బరువెక్కునట్లు చేయరాదు. సాత్వికాహారము చేతను, మితాహారము చేతను శరీరమేకాక, మనస్సున్ను ఆరోగ్యవంతముగా నుండునని శాస్త్రములు పేర్కొనుచున్నవి

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతి లాభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః అని ఉపనిషత్తులు ఈ భావమునే స్పష్టీకరించుచున్నవి. ఆహారశుద్ధిచే రక్తము శుద్ధమగును. రక్తశుద్ధిచే మెదడు శుద్ధమగును దానిచే భావములు శుద్ధపడును. ధ్యానాదులున్ను చక్కగ జరుగును.

పదార్థములు బాగుగానున్నవని కొందరు కక్కుర్తికి ఎక్కువగా తిని, జీర్ణించుకొనలేక, నానాయాతనలు పడు చుందురు జిహ్వాచాపల్యమే దీనికి కారణము. పూర్వమొక రాజు జిహ్వేంద్రియమునకు పూర్తిగ వశుడై, ఎక్కువగా తిని, కక్కుకొని మరల తినుచుండువాడట! జాగరూకత లేనిచో నాలుక బానిసలకు ముక్కుకు త్రాడుకట్టి పశువునువలె నాడించు చేయుచుండును. కాబట్టి సంయమము చాల అవసరము.

ఒకచోట విందు జరుగుచుండెను నాలుకపై అదుపు తప్పిన రోగి యొకడు దానిలో పాల్గొని మితిమీరితిని తేపులు నడవ లేక తపబడుచుండగా మరియొకడు అతని శోచనీయ పరిస్థితిని గమనించి అతని క్రియాతముగ హితబోధ గావించెను నాయనా! ఒక బండిలోగాని బస్సులోగాని ఎక్కువమందిని కూర్చొనబెట్టినచో అది నిషేధము కావున వారిపై ఓవర్ లోడ్ కేసు పెట్టి ప్రభుత్వమువారు శిక్షించెదరుగదా! అట్లే శరీరమును కూడ అధికాహారసేవనము చే బరువెక్కించి నచో విశ్వప్రభుత్వమువారు కూడ వారికి శిక్ష విధించుదురు రోగమే ఆ శిక్ష! అశాంతియే ఆ శిక్ష. కాబట్టి ఇక మీదట నైనను జాగరూకుడవై శరీరమును బాధింపక నాలుకపై సంయమము కలిగి మితముగనే భుజింపుము అతని వాక్యము లను విని తిండిపోతు క్షమాపణ వేడుకొని ఇకమీదట సక్రమముగ వ్యవహరించెదననియు నాలుకకు లోబడక యుండు ననియు పలికి వెడలిపోయెను

కావున ముముక్షువులగువారు ఆహారవిషయమై సంయమము కలిగియుండి సాత్త్వికాహార మితాహారము లనే సేవించుచు జిహ్వాచాపల్యమునకు లోనుగాక ఇంద్రియములను అదుపాజ్ఞలలో నుంచుకొని సమయమును దైవధ్యాన ఆత్మచింతనాదులందు గడుపుకొనుచు జీవితమును పునీతము గావించుకొనవలయును

మగ్గుతి ఏర్పడుచుండును ఒక ఫ్యాక్టరీ నిరంతరము పని చేయు చుండినచో చెడిపోవును గదా! కనుకనే వారమునకు ఒక రోజు దానికి విశ్రాంతి ఇచ్చుచుందురు అటే శరీరమునకున్ను-పదునైదు రోజుల కొకసారి ఉపవాసము ద్వారా విశ్రాంతి నొసంగుట ఉత్తమము తక్కిన దినములందును మితాహారమునే దేహమునకొసంగ వలెనుగాని పొట్టను బరువెక్కునట్లు చేయరాదు. అత్యాహారము చేతను, మితాహారము చేతను శరీరమేకాక, మనస్సున్ను ఆరోగ్యవంతముగా నుండునని శాస్త్రములు పేర్కొనుచున్నవి

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతిలాభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః' అని ఉపనిషత్తులు ఈ భావమునే స్పష్టీకరించుచున్నవి. ఆహారశుద్ధిచే రక్తము శుద్ధమగును. రక్తశుద్ధిచే మెదడు శుద్ధమగును దానిచే భావములు శుద్ధపడును. ధ్యానాదులున్ను చక్కగ జరుగును.

పదార్థములు బాగుగానున్నవని కొందరు కక్కుర్తికి ఎక్కువగాతిని, జీర్ణించుకొనలేక, నానాయాతనలు పడుచుందురు జిహ్వాచాపల్యమే వీనికి కారణము. పూర్వమొక రాజు జిహ్వేంద్రియమునకు పూర్తిగ వశుడై, ఎక్కువగా తిని, కక్కుకొని మరల తినుచుండువాడట! జాగరూకత లేనిచో నాలుక మనలను ముక్కుకు త్రాడుకట్టి పశువునువలె వాడ్చి చేయుచుండును. కాబట్టి సంయమము చాల అవసరము.

4 నిర్దుష్టకర్మ

జీవిత నిర్వాహణమునకై ఆహారము అవసరము కావున
ఆహార సంపాదనార్థమై ఏదైన పని చేసికొనవచ్చుననియు
ఏదైన వృత్తిని చేపట్టవచ్చుననియు పెద్దలు చెప్పుచున్నారు
శాస్త్రములున్ను అందులకు అనుమతి నిచ్చినవి. అయితే ఆ
చేపట్టుపని నింద్యము కానిదై యుండవలెనని శాసించిరి
అధర్మము అన్యాయము అవినీతి–వీనితో కూడినపని శాస్త్ర
సమ్మతముకాదు అది నింద్యమైనది పాపభూయిష్ఠమై ది
అట్టిపని కర్తకు చేటు తెచ్చును. పతనమున బడద్రోయును
కాబట్టి అట్టి నింద్యకర్మను ఎవరును అవలంబించరాదు ప్రోత్స
హించరాదు

అక్రమముగ సంపాదించిన ధనముతో పంచభక్ష్య పర
మాన్నము లారగించినను ఆ యాహారము జీర్ణముకాదు
క్లేశమునే కలిగించును న్యాయముగ సవ్యముగ సంపాదించిన
కొలది ధనముతో అటుకులు తినినను ఆ యాహారము పుష్టి
కరమై తిన్నవానికి శ్రేయమును చేకూర్చును

పూర్వకాలపుమాట అర్జునుని తీక్ష్ణబాణములచే
భీష్ముడు పడిపోగా అతడు పరుండి విశ్రాంతి గైకొనుటకు
గాను అర్జునునిచే అంపశయ్య ఏర్పాటు చేయబడెను స్వేచ్ఛా
మరణరూపవరము కలవాడగుటచే ఉత్తరాయణమునకు
వేచియుండదలంచి భీష్ముడు ఆ అంపశయ్యపై పరుండి విశ్రాంతి

కుగ్గుతి ఏర్పడుచుండును ఒక ఫాక్టరీ నిరంతరము పని చేయుచుండినచో చెడిపోవును గదా! కనుకనే వారమునకు ఒక రోజు దానికి విశ్రాంతి ఇచ్చుచుందురు అటే శరీరమునకున్ను-పనునై మరొజుల కొకసారి ఉపవాసము ద్వారా విశ్రాంతి నొసంగుట ఈ తెమయు తక్కిన దినములందును మితాహారమునే దేహమునకొసంగ వలెనుగాని పొట్టను బరువెక్కునట్లు చేయరాదు. సాత్వికాహారము చేతను, మితాహారము చేతను శరీరమేకాక, మనస్సున్ను ఆరోగ్యవంతముగా నుండునని శాస్త్రములు చెప్పుచున్నవి

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతి లాభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః అని ఉపనిషత్తులు ఈ భావమునే స్పష్టీకరించుచున్నవి. ఆహారశుద్ధిచే రక్తము శుద్ధమగును, రక్తశుద్ధిచే మెదడు శుద్ధమగును దానిచే భావములు శుద్ధపడును. ధ్యానాదులున్ను చక్కగ జరుగును.

పదార్థములు బాగుగానున్నవని కొందరు కక్కుర్తికి ఎక్కువగా తిని, జీర్ణించుకొనలేక, నానాయాతనలు పడుచుందురు జిహ్వాచాపల్యమే దీనికి కారణము. పూర్వమొక రాజు జిహ్వేంద్రియమునకు పూర్తిగ వశుడై, ఎక్కువగా తిని, కక్కుకొని మరల తినుచుండువాడట! జాగరూకత లేనిచో నాలుక ఒనులకు ముక్కుకు త్రాడుకట్టి పశువునువలె నాడించి చేయుచుండును. కాబట్టి సంయమము చాల అవసరము.

మైన అతని ఆహారము భుజించుటచే నా రక్తము చెడుట
చిత్తప్రభావముచే నా బుద్ధి సరిగా పనిచేయలేదు ఈ
భావములు స్ఫురించలేదు. అర్జునుని పుణ్యమా అని ఈ నా
అతని బాణములచే నా పాడు రక్తమంతయు కారిపోవ ప
రక్తము మిగిలినది. అందుచే ఈనాడు చక్కని ధర్మ
నాకు స్ఫురించుచున్నది.

భీష్ముని ఆ ప్రత్యుత్తరము గొప్ప ధర్మసూక్ష్మముల
గూడియున్నది. అన్యాయార్జిత విత్తముచే తెచ్చిన
ఆహారము నాలుకకు స్వాదిష్టమైనను హృదయము
శ్రేయస్కరము కాదు కావున న్యాయార్జితాహారమ
మానవుడు స్వీకరించవలెను. దానిచే రక్తశుద్ధి రక్తశుద్ధి
చిత్తశుద్ధి చిత్తశుద్ధిచే మోక్షశుద్ధి చేకూరగలవు

కనుకనే పెద్దలు ఆహారముకొఱకై ఏదైన నింద్య
కాని పనిని చేసికొనవద్దని ఆదేశించిరి మరియు నిం
కర్మచే ప్రతిఫలముగ దుఃఖమే జీవునకు కలుగగల
పాపము చేయుటచే దుఃఖము పుణ్యముచే సుఖము జ్ఞానమ
మోక్షము అనునది ఈ విశ్వమునకు అనాదికాలమున
అమలులోనున్న భగవచ్ఛాసనము విశ్వప్రభుత్వమునకు
అప్రతిహత నియమము కావున ఆ నియమమును జ్ఞ
యందుంచుకొని పాపవృత్తిని దూరీకరించి పుణ్యవృ
చేపట్టవలయును కర్మలను చేయుచున్నామకదా అ
ఇష్టమువచ్చినట్లు ప్రవర్తించరాదు నీతి శాసనమునకు ల

గుణ్యముగనే ప్రవర్తింపవలెను కావట్టి ఆహారముతో అక్కై
నింద్యముకాని పనినే చేసికొనవలెను, గాని నింద్యమైనదానిని
కాదు ఏ క్షేత్రమందును పాపము పనికిరాదు, అపకారము
పనికిరాదు అన్యాయము, అధర్మము, అవినీతి పనికిరాదు
నిప్పులో వ్రేలుపెట్టి తరువాత పశ్చాత్తాపపడినచో ప్రయోజ
నము లేదు విశ్వాసమునకు తలఒగ్గి ప్రవర్తింపవలెను
సత్కర్మయే తనను రక్షించును.

ధర్మో రక్షతి రక్షితః

ఈ ప్రకారములైన వివిధ సాధనలద్వారా మానవుడు
తన చిత్తమును శుద్ధి యొనర్చుకొని, ఆత్మజ్ఞానమును సంపా
దించి అట్టి జ్ఞాననేత్రముచే తనయథార్థస్వరూపమగు సచ్చిదా
నందమును గుర్తెరిగి అద్దానియందు నిలకడ కలిగి బ్రహ్మా
నందానుభూతిని బడయవలయును

చర్మనేత్రము లేనివాడు అంధుడు జ్ఞాననేత్రము లేని
వాడు మహాంధుడు భౌతికదృష్టి లోపించిన వాడు అంధుడు
జ్ఞానదృష్టి లోపించినవాడు మహాంధుడు కన్నులులేనివాడు
ఒక్కజన్మలో బాధపడును. జ్ఞానము లేనివాడు జన్మజన్మాం
తరము బాధపడుచు జననమరణరూప సంసారచక్రము
నందు తగులుకొని నానాయాతనల ననుభవించుచుండును
అంధులు తమ అంధత్వమును పోగొట్టుకొనుటకు ఎన్నియో
చికిత్సలను గావించుకొనుచుందురు కాని చిత్రమేమియో కాని
మహాంధులు తమ అజ్ఞానమును పోగొట్టుకొనుటకు చర్యలం

గ్రహింపలేకయున్నారు తత్ఫలితముగ వారు సంసారదు
దావానలమున బడి తీవ్ర దుష్పరిణామములకు లో
చున్నారు

తన్నుతాను తెలిసికొనక యుండుటయే గ్రుడ్డితన
తన ఆత్మ స్వరూపమును తాను చక్కగ తెలిసికొని తా
దేహముకాని మనస్సుకాని ఇంద్రియములుకాని కాదని
నిత్య శుద్ధ చిదాత్మయే తన యథార్థస్వరూపమనియు ఎవ
డాగుగ తెలిసికొనునో అట్టివాడు తన గ్రుడ్డితనమును పోగొ
కొనినవాడగును అట్టివాడే వాస్తవముగ నేత్రములు ।
వాడగును

యః పశ్యతి స పశ్యతి

అని గీతాచార్యుడీ సత్యమునే ప్రస్ఫుటముగ తెలిపియుండె.
సమస్తప్రాణులందును సమముగ నున్నట్టి పరమాత్మను
యా ప్రాణుల దేహాదులు నశించినను నశింపనివానిగ ఎవ
డూచుచున్నాడో అతడే నిజముగ చూచువాడగును- అని భ
గవానుడు గీతయందు వాక్రుచ్చియున్నాడు అనగా ఆత్మశాశ్వ
తమని దేహాది దృశ్యపదార్థములు అశాశ్వతములని యెఱుం
గువాడు ఇట్లెఱిగి ఆత్మస్వరూపమున నిలకడ గలిగి దృశ్య
వస్తువులందు వ్యామోహము లేనివాడు జనులలో నేత్రము
కలవాడని భావము ఇదియే జ్ఞానదృష్టి ఈ వ్యావస్తువులను
జూడగల్గు భౌతికదృష్టి యున్నప్పటికిని ఎవరికి జ్ఞానదృ
యుండదో అట్టివారిని దుఃఖములు వెన్నంటుచునే యుండును

గుణ్యములగనే ప్రవర్తించవలెను కాబట్టి ఆహారముతో అక్కై నింద్యముకాని పనినే చేసికొనవలెను, గాని నింద్యమైనదానిని కాదు ఏ క్షేత్రమందును పాపము పనికిరాదు, అపకారము పనికిరాదు అన్యాయము, అధర్మము, అవినీతి పనికిరాదు నిప్పులో వ్రేలుపెట్టి తరువాత పశ్చాత్తాపపడినచో ప్రయోజనము లేదు విశ్వాసమునకు తిలబగ్గి ప్రవర్తించవలెను సత్కర్మయే తనను రక్షించును.

ధర్మో రక్షతి రక్షితః

ఈ ప్రకారములైన వివిధ సాధనలద్వారా ముముక్షువు తన చిత్తమును శుద్ధి మొనర్చుకొని, ఆత్మజ్ఞానమును సంపాదించి అట్టి జ్ఞాననేత్రముచే తనయదార్థస్వరూపమగు సచ్చిదానందమును గుర్తెఱిగి అద్దానియందు నిలకడ కలిగి బ్రహ్మానందానుభూతిని బడయవలయును

చర్మనేత్రము లేనివాడు అంధుడు జ్ఞాననేత్రము లేనివాడు మహాంధుడు భౌతికదృష్టి లోపించిన వాడు అంధుడు జ్ఞానదృష్టి లోపించినవాడు మహాంధుడు కన్నులులేనివాడు ఒక్కజన్మలో బాధపడును. జ్ఞానము లేనివాడు జన్మజన్మాంతరము బాధపడుచు జననమరణరూప సంసారచక్రమునందు గగులొల్కాని నానాయాతనల ననుభవించుచుండును అంధులు తమ అంధత్వమును పోగొట్టుకొనుటకు ఎన్నియో చికిత్సలను గావించుకొనుచుందురు కాని చిత్రమేమియో కాని మహాంధులు తమ అజ్ఞానమును పోగొట్టుకొనుటకు చర్యలం

పశ్యన్తి జ్ఞానచక్షుషః (15–10)
అన్తరం జ్ఞానచక్షుషా (13–35)
దివ్యం దదామి తే చక్షుః (11–8)

జ్ఞాననేత్రముయొక్క ఆవశ్యకతను భగవద్గీత పై వాక్యముల ద్వారా లోకమునకు స్పష్టమొనర్చెను. జ్ఞానదృష్టిలేనివా రవిద్యను ఆశ్రయించువారు, అంధకారపూరితములగు తమోమయ లోకములను పొందవలె వచ్చుననియు ప్రబలతరదుఃఖముల ననుభవింపవలసి వచ్చుననియు ఉపనిషత్తులు చేనో పలుకుచున్నవి.

కావున అంధత్వమునకు చికిత్స నొనర్చుటకై కనులపులాగున మహాంధత్వ నివారణకున్ను మహత్తర కనలిని జనులు తమ జ్ఞానదృష్టిని తెరసికొనవారై జ్ఞానములచే భగవద్దర్శనము గావించుకొని జీవితమును పరమానందమయముగ నొనర్చుకొనవలయును. అట్టి జ్ఞానదృష్టి కలిగియుండుటయే వాస్తవమగు పాండిత్యము

విద్యలందు నేర్పరితనము కవిత్వాదులందు చతురత్వము గ్రంథరచనా నైపుణ్యము కావ్య నాటకాదుల పరిజ్ఞానము కళాకౌశల్యము విద్యావైదుష్య కలిగియుండుటయే పాండిత్యమని సామాన్యముగ జనులెంచుచుందురు. అట్టి పాండిత్యము కలవానిని పండితునిగా పేర్కొనుచుందురు

కాని శ్రీకృష్ణపరమాత్మ గీతయందు ఎవరినిగూర్చియు, దేనిని గూర్చియు శోకింపనివారే పండితులనియు (నానుశోచన్తి పండితాః), జ్ఞానాగ్నిచే సమస్తకర్మలు దగ్ధమొనర్చుకొనినవారే పండితులనియు (జ్ఞానాగ్నిదగ్ధ కర్మాణం తమాహుః పండితం బుధాః), సమస్త చరాచర ప్రాణికోట్లయందును సమదృష్టికలవారే పండితులనియు (పండితాః సమదర్శినః) వక్కాణించెను. మృత్యువును జయింపగల్గుటయే యథార్థమగు పాండిత్యము. అట్టి పాండిత్యము కని అలవడియుండని వాడు ఎన్ని లౌకికవిద్యలందు నారితేరినప్పటికిని, శాంతిని నోచుకొనలేడు, మృత్యువును తప్పించుకొనలేడు. జనన మరణ ప్రవాహమును దాటలేడు, కర్మ బంధనమును ఉచ్ఛిన్నమొనర్చుకొనలేడు.

> నిరక్షరస్యాపి తు యస్య కుక్షౌ
> బ్రహ్మైవ చాభాతి స ఏవ సాక్షరః
> సర్వాక్షరస్యాపి తు యస్య చిత్తే
> బ్రహ్మైవ నాభాతి స వై నిరక్షరః

చదువు లేనప్పటికిని, ఓనమాలు రానప్పటికిని, ఎవని హృదయమందు పరబ్రహ్మము సదా భాసించుచుండునో, ఎవడు ఆత్మానుభూతి చక్కగ కలిగియుండునో అతడు సమస్త విద్యలను నేర్చుకొనినవాడే యగును. సమస్త విద్యలయందును ఆరితేరినప్పటికిని ఎవడు దైవానుభవము లేకయుండునో అతడు వాస్తవముగ నిరక్షరకుక్షియే యగును. కావున లౌకిక పాండి

త్యముతో పాటు పారమార్థిక పాండిత్యముకూడ కలిగి యుండుట శ్రేయస్కరము

శ్రీ వసిష్ఠమహర్షి శ్రీరామచంద్రునకు పెక్కు ధర్మరహస్యములను ఉద్బోధించుచు సంసారకూపమునుండి లేవనెత్తి తిరిగి అట్టి కూపమున బడకుండ చేయునట్టిదే పాండిత్యమనియు ఆద్దానిని యత్నపూర్వకముగ సంపాదించవలయుననియు ఉద్ఘాటించెను.

తావన్నయా భవభయకరీ పండితత్వం న యావ
త్తత్పాండిత్యం పతసి న పునర్యేన సంసారచక్రే
యత్నం కుర్యాదవిరతమతః పండితత్వే ఽమలాత్మ
జ్ఞానోదారే తదుమితరథా నైవ వః శాన్తిమేతి

(వసిష్ఠగీత)

కావున ముముక్షువగువాడు సంసారతారకమగు ఈ పాండిత్యమును సద్గురు సచ్ఛాస్త్ర సహాయముచే తప్పక బడయవలసియున్నది. నహి నహి రక్షతి డుకృఙ్కరణే అని శ్రీ శంకరాచార్యులు నుడివినట్లు వ్యాకరణాది విద్యలు అంత్యకాలమున జీవుని బాధను తొలగించనేరవు మృత్యుపాశమునుండి అతనిని తప్పించలేవు కాబట్టి ఇతరవిద్యలెన్ని నేర్చినప్పటికిని ఎంతటి లౌకిక పాండిత్యప్రకర్షము కలిగి యున్నప్పటికిని ఆత్మజ్ఞానమను పాండిత్యమును బడయనిచో జీవుడు దుఃఖమును తప్పించుకొనజాలడు

అక్షరబ్రహ్మ పరమాత్మను గూర్చిన పరిజ్ఞానమునకు నాకో
అక్షరం బ్రహ్మ కలవాడని యెఱుఁగవలెను. ఋక్కుల
కొఱకై ప్రాసలాడుటలోనే జీవితమంతయు వెచ్చించువాడు
అక్షరమగు సచ్చిదానందాత్మ స్వరూపమునుగూర్చి ఒకింతైనను ప్రయత్నము సలుపనివాడు తుదకు పశ్చాత్తాపపడవల
వచ్చును. ఎన్నివిద్యలు గడించినప్పటికిని, సంసార సముద్రమును తరింపజేయునట్టి ఆత్మవిద్యను అభ్యసింపనిచో, జన్మ
మృత్యు జరా వ్యాధియుక్తమగు ఈ దుఃఖోదధియందు మరల
మరల గ్రుంకులిడక తప్పదు. కావున, ప్రాపంచిక విద్యా
వైదుష్యముతోబాటు బ్రహ్మజ్ఞానరూప పాండిత్యమును
జీవుడు యత్నపూర్వకముగ బడసి అనాదికాలమునుండి తనను
తరుముకొని వచ్చుచున్న మాయయను పెనుభూతముయొక్క
బెడదను తప్పించుకొని బంధవిముక్తుడై పరమానంద మనుభ
వించవలయును. జ్ఞాననేత్రమును చక్కగ వికసింపజేసికొన
వలెను.

5. జ్ఞానదృష్టి

చర్మనేత్రము దృశ్యపదార్థములను చూచును. జ్ఞాన
నేత్రము ద్రష్టృస్వరూపమగు పరమాత్మను వీక్షించును. భౌతిక
నేత్రము నశించు వస్తువులనే చూచును. జ్ఞాననేత్రము శాశ్వత
మగు దేవదేవుని గాంచును. 'యద్దృశ్యం తన్నశ్యం' - తోలు
కన్నుతో చూడబడునది యంతయు కాలగర్భమున ఏనాటికైనను విలుప్తమైపోవును. చూచునట్టి కన్ను, చూడబడు

ప్రపంచము రెంటను అనంతకాలవాహినిలో కొట్టుకొనిపోవును కాని జ్ఞాననేత్రముతో అవలోకింపబడు ఆత్మదేవుడు కాలమునకు లోబడక కాలముచే ప్రకాశితుడుకాక కాలకాలుడై కాలమును దిగ్రమింగి కూర్చొనియున్నాడు అట్టి ఆత్మను దర్శించువాడు ధన్యుడు దర్శించుట కుపకరించు జ్ఞానచక్షువు కలవాడు కృతకృత్యుడు

చర్మనేత్రము మానవులకేకాదు దానవులకును కలదు జంతువులకును కలదు పశుపక్ష్యాదులకును కలదు, చీమలకును కలదు దోమలకు కలదు అది యొక పెద్ద విశేషమేమియును గాదు మానవుడై పుట్టి జ్ఞాననేత్రమును సంపాదించుటలోనే కలదు విశేషము జ్ఞానచక్షువును సంపాదించుటకే అసలు మానవజన్మ యేర్పడినది. దేవతలుకూడ వారి వారి భోగవిలాస వాతావరణమందు జ్ఞాననేత్రమును సంపాదించజాలక ఎప్పుడు మానవజన్మ లభించునా ఎప్పుడు బ్రహ్మావలోకధిషణ సంపాదితమగు అద్భుత మనుష్యత్వమును బొందుదుమా యని ఉవ్విళ్లూరుచుందురు

ఇట్టి స్థితిలో అపూర్వమగు మానవజన్మ లభించియు తోలుగన్నులలో తృప్తిపడియుండుట భావ్యమా? ఆహో ర్నేత్రములు నశ్వర పదార్థములనే వీక్షించుచు కాలము గడపుట యుక్తమా? వచ్చిన పని యేమి? మనము చేయుచున్నదేమి? మన గమ్యస్థానమేది? దానిని పొందుటకై ఏమైన ఆచరించుచున్నామా? అని ఆలోచించక విలువ

గలిగిన శోభిల్లుచుండియు అట్టిదాని మంటగలిపివేయుట న్యాయమా? సద్గురూపదేశముచే దివ్యనేత్రమును, జ్ఞాననేత్రమును ప్రయత్నపూర్వకముగ బడసి జీవితమును చరితార్థమొనర్చుకొనుట ఎల్లరి ధర్మము.

భౌతిక నేత్రము పంచభూతములచే ఏర్పడినది. అది జడమైనది. కావున అది స్థూలపదార్థములనే చూడగల్గును. ఆత్మయో అతి సూక్ష్మమైనది. అతి సూక్ష్మమగు ఆత్మను స్థూలమగు చర్మచక్షువు చూడజాలదు.

సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం

అని గీతాచార్యుడీ సత్యమునే వెల్లడించి యున్నాడు. కావున పరమాత్మను వీక్షించుటకు ఈ చర్మనేత్రములకు సామర్థ్యము లేదని స్పష్టమగుచున్నది.

కొందరు ఈ ప్రకారముగ ప్రశ్నించుచుందురు - 'అయ్యా! దేవుడనేవాడు ఉన్నచో మాకేల కనిపించడు? ప్రపంచములోని అన్ని వస్తువులు కనిపించుచున్నవి కదా! మరి దేవుడు మాత్రము ఎందులకు కానరాడు? కనిపించినచో దేవునిపై మాకు ఎంతయో విశ్వాసము కలుగునుగదా! కనుపించని దేవునిపై మాకు విశ్వాసము ఎట్లు కుదురును?' - దీనికి సమాధానము—ప్రపంచములో కనుపించని వస్తువులెన్నియో ఉన్నను వానిపై జనులు విశ్వాసము కలిగి యున్నారు. గాలి కనిపించదు. ఆకాశము కనుపించదు. ఎవరి

కన్ను వారికి కనుపించదు ఎవరి నీవు వారికి కనుపించదు ఈ ప్రకారము స్థూలమైన వస్తువులే కొన్ని నరాళులంగా అతి సూక్ష్మాతి సూక్ష్మమై సూక్ష్మతరమైన మనస్సునుగూడ అవలోకించునట్టి ఆత్మజ్యోతిని నేత్రమునకు ఎట్లు గోచరించ గలదు అట్లు గోచరించనంతమాత్రమున అది లేదని ఎట్లు చెప్పగలదు ?

దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా
సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః

అతి సూక్ష్మమైన విజ్ఞాననేత్రముచే ఏకాగ్ర బుద్ధిచే మహానీయులు పరమాత్మను వీక్షింపగల్గుచున్నారని శ్రుతి భగవతి ఘోషించుచున్నది

అర్జునుడు రణరంగమున విశ్వరూపమును చూపుమని శ్రీకృష్ణమూర్తిని ప్రార్థింపగా —

న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే రూపమైశ్వరమ్

ఓ అర్జునా! ఈ చర్మనేత్రముచే నీవు విశ్వరూపమును చూడజాలవు నీకు దివ్యనేత్రమును ఒసంగుచున్నాను దానిచే నీవు అద్దానిని వీక్షించగలవు అని వచించి భక్తునిపైగల వాత్సల్యాతిశయముచే దివ్యచక్షువును ప్రసాదించెను. అట్టి దివ్యనేత్రముచే ధనుంజయుడు భగవానుని అద్భుత విశ్వరూపమును చూడగల్గెను కావున దైవదర్శనము (ఆత్మసాక్షా

ఆ (చర్మము) భౌతిక నేత్రముద్వారా విలుపబడు జీవునికి దివ్య నేత్రము, జ్ఞాన నేత్రము అత్యావశ్యకము. స్థూలవస్తువు గాక సూక్ష్మ వస్తువును ఎన్నటికిని చూడజాలదు. అట్టి చర్మ స్థూలాగస్థమగు భౌతిక నేత్రము సూక్ష్మతర, సూక్ష్మతమమగు పరమాత్మను ఎట్లు చూడగల్గును? కాబట్టి భగవద్దర్శనమునకై జీవుడు జ్ఞాన నేత్రమును తప్పక సంపాదించవలసియున్నాడు

జ్ఞాననేత్రము భౌతిక పదార్థములవలె బయట లభించు వస్తువు కాదు. అది లోనివస్తువు. నిత్యానిత్య వివేకమే జ్ఞాన నేత్రము, ఆత్మానాత్మ వివేకమే జ్ఞాననేత్రము. పుష్పమాలలో పుష్పములను చర్మనేత్రము చూచుచున్నది. లోని దారమును జ్ఞానచక్షువు అవలోకించుచున్నది. ఒకానొక వ్యక్తిని చూచినపుడు శరీరముయొక్క బాహ్య స్వరూపమును అనగా రక్త మాంసమయమగు బాహ్య ఆకృతిని కన్ను చూచుచున్నది. కాని లోన వెలుగుచున్న శాశ్వతమగు ఆత్మను, దివ్యమగు ఆత్మస్వరూపమును జ్ఞాననేత్రము వీక్షించుచున్నది. భౌతిక నేత్రములకు అగోచరమగు అతి సూక్ష్మమగు అభ్యంతర పదార్థమును తెలిసికొనగలుగు వివేకమే జ్ఞాననేత్ర మనబడును

ఇట్టి జ్ఞాననేత్రముయొక్క ప్రస్తావన ఉపనిషత్తులందు భగవద్గీత యందును, తదితర శాస్త్ర గ్రంథములందు అచటచట కానవచ్చుచున్నది. ఓ జనులారా! ప్రయత్నపూర్వకముగ జ్ఞాననేత్రమును సంపాదించుకొని విశ్వమును సాక్షాత్ భగ

సత్స్వరూపముగ వీక్షించుచు జీవితకాలమును గడపుకొనుడు
అని శాస్త్రములందు మహనీయులు ఉద్బోధించుచున్నారు

ఆవృత్త చక్షురమృతత్వమిచ్ఛన్

అని శ్రుతివాక్యము గంభీరముగ పలుకుచున్నది అనగా మరణ రహిత ఆత్మస్థితిని బడయుదలంచువాడు తన చూపును బయటనుండి లోనికి త్రిప్పవలసియుండునని భావము దృష్టిని బాహ్య విషయముల నుండి మరలించి అంతర్ముఖ మొనరిం చక్కగ ధ్యానించునపుడే ఆత్మానుభూతి కలుగగలదని ఉపని షత్తు చెప్పుచున్నది అట్టి ధ్యానజనిత వివేకమే జ్ఞాన నేత్రము దానిచే చూచునపుడు ప్రపంచమంతయు ఒకే చైత న్యస్వరూపముగ ఒకే ఆత్మస్వరూపముగ గోచరించును

తత్ర కోమోహః కః శోక ఏకత్వ మనుపశ్యతః

అచట వైర మెచట? దుఃఖ మెచట? అజ్ఞాన మెచట? అంతయు శాంతియుండు ఇక శత్రు మిత్రాది భేదముగాని స్వకీయ పరకీయ భేదముగాని అచట ఉండనేరదు సర్వం ఖల్విద బ్రహ్మ — నేహ నానా స్తి కించన — ఈ ప్రపంచ మంతయు పరబ్రహ్మ స్వరూపమే ఇచట అనేకత్వము లేనే లేదు అను ఉపనిషద్వాక్యము ఈ శ్రుతి తాత్పర్యమగును

మరియు జ్ఞాననేత్రముచే వీక్షించునపుడు జడమేదియో చైతన్యమేదియో క్షేత్రమేదియో క్షేత్రజ్ఞుడెవడో సర్వ

మేదియో శాశ్వత మేదియో జీవునకు విస్పష్టముగ గోచరించును.

'క్షేత్ర క్షేత్రజ్ఞయో రేవ మన్తరం జ్ఞానచక్షుషా' జ్ఞానచక్షువు చేత క్షేత్ర క్షేత్రజ్ఞుల భేదమును చక్కగ తెలిసికొని జీవుడు పరమాత్మ పదమును పడయ గల్గుచున్నాడని గీతాచార్యులున్ను వచించియున్నారు

'దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యేత్ బ్రహ్మమయం' జగత్ 'ఓయీ' నీ దృష్టిని జ్ఞానమయముగ నొనర్చుకొని, జ్ఞాననేత్రమును సంపాదించుకొని ప్రపంచమునంతను బ్రహ్మమయముగ గాంచుము' అని శ్రీ శంకరభగవత్పాదులు ఉద్ఘోషించిరి.

ఈ ప్రకారముగ ఉపనిషత్తులేమి, భగవద్గీత యేమి, సమస్త శాస్త్రములేమి, శంకరాచార్యాది మహనీయులేమి— ముక్తకంఠముగ జ్ఞాననేత్రావలంబనముగూర్చి ఉద్బోధించియున్నందున దాని నెట్లైన ఈ జీవితములో సాధించి తెచ్చుకొనుట ముముక్షువుల కర్తవ్యమైయున్నది.

ఎఱుపు అద్దములు గల కళ్లజోడు పెట్టుకొని చూచినచో ప్రపంచ మంతయు ఎఱ్ఱగా కనిపించును నలుపు అద్దములు పెట్టుకొనినచో నల్లగా కనిపించును, తెలుపు అద్దములు పెట్టుకొనినచో తెల్లగా కనిపించును అట్లే జ్ఞానదృష్టితో వీక్షించినచో సమస్తము బ్రహ్మమయముగ గోచరించును

అజ్ఞానముచే దృష్టి అపవిత్రమైపోయి నందువలన జనులకు ప్రపంచము వక్రముగా కనిపించుచున్నది. ఆ దృష్టిని శుద్ధ పఱచుకొనినచో గురు శాస్త్రోపదేశముల చేతను స్వానుభవము చేతను విభిన్నముల మొనర్చుకొనినచో ప్రపంచము ప్రపంచరూపమున గాక దైవరూపముగ గోచరమగును. అట్టి స్థితిని సాధించుటకే మానవజన్మ ఏర్పడినది. జ్ఞాననేత్ర సంపాదనకొరకే మహోన్నతమగు మనుష్యత్వమును భగవానుడు జీవులకు ప్రసాదించెను. అట్టి మనుష్యత్వమును సార్థక పఱచుకొనుట ప్రతివానికొక్కయు విద్యుక్తధర్మము.

అయితే ముందుగా భక్తిని చక్కగ అభివృద్ధి పఱచుకొనవలెను పూజా జపధ్యానాదుల ద్వారా భగవంతుని శ్రద్ధగ ఉపాసించవలెను. అత్తఱి జీవుల భక్తికి మెచ్చి కరుణామయుడగు పరాత్పరుడు బుద్ధియోగమును వారికి ప్రసాదించెను (దదామి బుద్ధియోగం) ఆ బుద్ధి యోగమే జ్ఞాననేత్రము అదియే దివ్యనేత్రము అట్టి దివ్యనేత్రముచేతనే అర్జునుడు విశ్వరూపమును చక్కగ చూడగల్గి భగవంతుని ర్వ్యాపకత్వమును శ్రద్ధగ అవగాహనము చేసికొనగల్గెను

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప

ఆ నేత్రమును ఒక్క అర్జునుడే కాదు ఎవరైనను పొందవచ్చును. అనన్య భక్తి కలిగియుండిన చాలును—అని

శ్రీకృష్ణ భగవానులు సెలవిచ్చియున్నారు. కాబట్టి అతి సులభమైన భక్తిని చేబట్టి భగవత్కృపకు పాత్రులై, భగవదనుగ్రహముచే జ్ఞాననేత్రమును బడసి ఏది సత్యమో ఏది అసత్యమో తెలిసికొని, ఏది బింబమో ఏది ప్రతిబింబమో అవగతము చేసుకొని, ఏది నిత్యమో ఏది క్షణికమో అనుభూత మొనర్చుకొని నిత్యమైన ఆత్మయందు మనస్సు నిలిపి క్షణికమైన దృశ్యపదార్థములందు వ్యామోహమును వదలి నిరతిశయ ఆత్మానందానుభూతిచే జీవితమును చరితార్థ మొనర్చుకొనవలయును

చర్మనేత్రములు అందరికిని కలవు జ్ఞాననేత్రములు మాత్రము అందరికిని లేవు. జంతువులకును పక్షులకును, క్రిమికీటకాదులకును, దేవతలకును, రాక్షసులకును వేయేల, సర్వులకును చర్మచక్షువులు కలవు అవి తోలు కండ్లు, వాని ద్వారా ప్రాణి బాహ్యవస్తువును మాత్రము చూడగల్గుచున్నాడు. నశించు నామరూపములను మాత్రము పరికించ గలుగుచున్నాడు అంతియేగాని ఆత్మను కాదు ఆత్మదర్శనమునకు జ్ఞాననేత్రము ఆవశ్యకమైయున్నది అట్టి జ్ఞాననేత్రము లేనివాని జీవితము అంధుని జీవితము వగిది దుర్భర యాతనలతో గూడియుండును. సూర్యుడు దేదీప్యమానముగ ప్రకాశించుచున్నను, గ్రుడ్డివాడు చూడలేకున్నట్లు పరమాత్మ సర్వవ్యాపకుడై సర్వత్ర వెలయుచున్నను అజ్ఞాని గాంచజాల

కున్నాడు అనుభూత మైనవర్ణనాలకున్నాడు (శ్రీ) శంకర
భగవత్పాదు లీ సత్యమునే క్రింది శ్లోకముద్వారా చక్కగ
నిరూపించి యున్నారు

సర్వగం సచ్చిదానన్దం జ్ఞానచక్షుర్నిరీక్షతే
అజ్ఞానచక్షుర్నేక్షేత భాస్వన్తం భానుమన్ధవత్
(ఆత్మబోధ)

కాబట్టి జ్ఞాననేత్రమును ప్రయత్నపూర్వకముగ సంపాదించుకొనుట మానవుని విద్యుక్తధర్మము అవశ్యకర్తవ్యము పవిత్రమగు మానవజన్మను బడసి నిరర్థకము చేయుట విజ్ఞులకు తగదు ఇక జ్ఞాననేత్రమనగా నేమిటో విచారించెదము

జడమందు చేతనమును గుర్తింప గల్గుటయే జ్ఞాననేత్రము నశ్వరమందు శాశ్వతమును అవగాహింపగలుగుటయే జ్ఞాననేత్రము. వికారమందు నిర్వికారమును గన గల్గుటయే జ్ఞాననేత్రము నామరూపాత్మకమగు జగత్తునందు సచ్చిదానంద పరబ్రహ్మమును సాకారముగ దర్శింపగల్గుటయే జ్ఞాననేత్రము. రక్తమాంసాదులతో గూడిన దేహమందు చైతన్యమగు పరమాత్మను దర్శింపగల్గుటయే జ్ఞాననేత్రము అనేకత్వములో ఏకత్వమును గాంచగల్గుటయే జ్ఞాననేత్రము.

వైద్యులు X కిరణములు (X rays) అనువానిని
ప్రసరింపజేసి లోపగల ఎముకలను చూచెదరు

లను తెలిసికొనుచుందురు. అట్లే జ్ఞానులగు మహనీయులు జ్ఞానకిరణములను ప్రసరింపజేసి ప్రతివస్తువునందును పరబ్రహ్మమును అవలోకించుదురు

దృష్టిం జ్ఞానమయీం కృత్వా
పశ్యేద్బ్రహ్మమయం జగత్

దృష్టిని జ్ఞానవంతముగ నొనర్చుకొని జగత్తును బ్రహ్మమయముగ వీక్షించవలెనని ఉపనిషత్తు బోధించుచున్నది. ఉపాధులన్నిటియందును అనుస్యూతమై వ్యాపించియున్న అంతరాత్మను విచారణచే దర్శించుటను మానవుడు తెన్నగా శ్రేష్యసించవలసియున్నాడు.

అజ్ఞానులు బాహ్యమును మాత్రమే చూచుదురు వారి దృష్టి అంతవరకే పోవును, ఎటువంటి మహాపండితుడైనను బాహ్యమను ఉపాధిని మాత్రమే చూచుచో, లోనున్న పరమాత్మను చూడనిచో అతడు అజ్ఞానియేయగును. కావున 'X' కిరణములచే వస్తువుయొక్క అభ్యంతరవిశేషములు గోచరించునట్లు వివేకమను కిరణములను ప్రసరింపజేసి ప్రతి జీవియందును, ప్రతి వస్తువు [illegible] నున్న ఆత్మను దర్శించవలెను. అపుడు మాత్రమే [illegible] ప్రేమ, దయ, కరుణ, పరోపకారము వెల్లివిరియుచుండును

[illegible]
ఆత్మైవాభూద్విజానతః

తత్ర కో మోహః కః శోక
ఏకత్వ మనుపశ్యతః

అని ఉపనిషత్తులు ఘోషించినవిధముగ సర్వభూతము లందును తనయందలి ఆత్మయే ప్రకాశించుచుండ ఇక ఒకడు ఇంకొకనికి అపకారమెట్లు చేయగలడు? అప్పుడిక ద్వేష మెచట? కోపమెచట? అసూయయెచట? కాబట్టి అట్టి జ్ఞానదృష్టిచే దుర్గుణములన్నియు నశించిపోయి విశాల హృదయమేర్పడగలదు ప్రేమ దయ పొంగి పొరలగలవు. వసుధయంతయు తన కుటుంబమే యను భావము కలుగగలదు.

ఒక వ్యక్తిని చూడగనే దేహమును మాత్రము పరికించు వాడు అధముడు మనస్సుగా జూచువాడు మధ్యముడు ఆత్మను గాంచువాడు ఉత్తముడు వివేకవిచారణాదుల చేతను భక్తి వైరాగ్యాది సాధనల చేతను జ్ఞాననేత్రమును చక్కగ వికసింపజేసికొని ప్రతి వస్తువునందును ప్రతి ప్రాణి యందును సచ్చిదానందపరబ్రహ్మమును దర్శించుచు జీవిత మును ఆనందమయముగ నొనర్చుకొనవలెను. భేదదృష్టియే సంసారము అభేదదర్శనమే మోక్షము

సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్

అని గీతాచార్యులు ఘోషించిన చందమున విభజింప బడియున్న ఈ జగద్వస్తువులందు విభజింపబడకయున్న వస

మహాత్మను దర్శించుటను చేయ్యకొనవలెను. అదియే సాత్త్విక జ్ఞానము, అదియే ఉత్తమజ్ఞానము.

అనవరత సాధనచే ఇట్టి జ్ఞాననేత్రము తప్పక లభ్యము కాగలదు "దదామి బుద్ధియోగమ్" అని భగవానుడు స్పష్టముగ పేర్కొనియుండుటబట్టి భక్తిని చక్కగ అభివృద్ధి పొందించుకొనినచో ఆ పరాత్పరుడే తగిన బుద్ధిబలమును, విచారణాశక్తిని, జ్ఞానదృష్టిని ప్రసాదించగలడు. కాబట్టి అట్టి మహోన్నతలక్ష్యము కొఱకై సర్వులును యత్నశీలురై, దృష్టిని పవిత్రవంతముగ సొనర్చుకొని, జ్ఞాననేత్రముచే విశ్వమంతయు తన స్వరూపమేయను అనుభూతిని బడసి బ్రహ్మానందమును బడయవలెను. లక్ష్యమును పొందువఱకు ప్రయత్నమును విడనాడరాదు అజాగ్రతను సోమరితనమును దరికి చేర్చరాదు.

కొండ ఎక్కుటకు ప్రారంభించినవాడు శిఖరము తప్పక చేరగలడను హామీ ఏమియు లేదు. మధ్యలోనే నిలిచిపోవచ్చు. మూడు భాగములు ఎక్కియు ఆగిపోవచ్చు. శిఖరమునకు దరిదాపులలో కాలుజారి క్రిందకు పడిపోవచ్చు. ఎక్కుటకు ప్రారంభించిన కొద్ది సేపటికే నిరుత్సాహపడి వెనుకకు మరలవచ్చు. పర్వతారోహణమునకు బయలుదేరిన వారిలో ఏకొద్దిమందో, లేక ఏ ఒక్కడో శిఖరమును అధిరోహించి అఖండజ్యోతిని బడయుదురు, వెంటబడియే సాధనల,

ధైర్యము కష్టసహిష్ణుత శాస్త్రదక్షత ఇవి మాత్రమే ఆ ప్రకారముగ లక్ష్యము చేరగల్గుదురు

అట్టి మోక్షసౌధ మధిరోహింపవలెనను వేలమందిలో ప్రయత్నమును ప్రారంభించువారు ఏ కొద్దిమందియో ఉందురు అట్లు ప్రారంభించినవారిలో సౌభాగ్యమును చేరి లక్ష్యము కరతలామలక మొనర్చుకొనువారు ఏ ఒకరిద్దరు మాత్రమే యుందరు

ఈ సత్యమునే గీతాచార్యులు

మనుష్యాణాం సహస్రేషు
కశ్చి ద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం
కశ్చిన్మాం వేత్తి తత్త్వతః

అను శ్లోకముద్వారా చక్కగ నిరూపించెను కా॥ లక్ష్యముచేరుటకు ఎంతయో సాహసము ధైర్యము పట్టు అవసరము

సంసారక్షేత్రమున ఎన్నియో ఇడుములపాలై, జీవు వానివన్నింటిని అధిగమించుటకును శాంతిని సుఖము అనుభవించుటకును ప్రయత్నము సలుపుచున్నాడు అట్టి పూర్ణ సుఖము ఆత్మయందేకలదు దృశ్యమందు లే కావుననే పరమాత్మ సాక్షాత్కారము కొరకై జీ అహర్నిశలు పాటుపడుచున్నాడు అయితే గమ్యస్థానమ

చేరగలుగుచున్నాడా ? లేదు కారణమేమి ? మాయా ప్రభావముచేతను, జన్మాంతర వాసనా ప్రాబల్యముచేతను ఒకింత అజాగ్రత వానియందున్నందు చోటుచేసికొని వెనుకకు లాగుచున్నది. దానిని జయించెనా, విజయలక్ష్మిని వరింపగలుగుచున్నాడు. దానిచే నిర్జితుడయ్యెనా, దిగజారిపోవుచున్నాడు. లక్ష్యము నుండి పరాఙ్ముఖుడై పోవుచున్నాడు.

రాక్షసులెవరు ? వారున్న పూర్వము దేవతలే గాని అజాగ్రతవలన ఉన్నతస్థానమునుండి దిగజారి క్రిందకు పడిపోయినారు. అమరకోశమునందు రాక్షసులనుగూర్చి చెప్పునపుడు ఈ క్రింది వివరణము గావింపబడినది

అసురా దైత్య దైతేయాః
దనుజేంద్రారి దానవాః
శుక్రశిష్యా దితిసుతాః
పూర్వదేవాః సురద్విషః

ఈ పేర్లలో 'పూర్వదేవాః' - అని కలదు అనగా రాక్షసులు పూర్వము దేవతలేయనుభావము ఇచట చక్కగా స్ఫురించుచున్నది

కాబట్టి గొప్పవారైనను వారి గొప్పతనమును కాపాడుటకు ప్రయత్నము చేయుచుండనిచో, అజాగ్రతకు, సోమరితనమునకు, తమోగుణమునకు, మాయకు అవకాశము నొసంగినచో ఆ గొప్ప స్థితినుండి దిగజారి అధఃపతనమును పొందిపోవుదురు. దేవతలు పూర్వ దేవతల (రాక్షసుల) స్థితికి జారిపోవుదురు.

కనుకనే పరమార్థసాధకునకు ప్రమత్తత అనగా ఏమరపాటు అజాగ్రత మృత్యువుతో సమానమని పెద్దలు పలికిరి (ప్రమాదో వై మృత్యుః) కావున మోక్షాపేక్షగల సాధకుడు జాగరూకుడై సాధనను ఏకాలమందును విడనాడక పూర్ణత్వమును బడసినను గూడ చాల అప్రమత్తుడై యుండవలెను ఏలయనిన ప్రతి క్షణము మాయ మహాబలవతి యైనది సాధకుడు ఏ కొంచము అజాగ్రతగ నున్నను వానిని తిరిగి సంసారసముద్రమున ముంచివేయుటకై అదికాచుకొని యుండును చరిత్రయొక్క పుటలను ఒకసారి తిరుగవేసిన ఉన్నతస్థితిని అధిరోహించి ఎందరో మహనీయులు ఒక్కొక్కప్పుడు మాయయొక్క ఎదురుదెబ్బలుతిని దానియొక్క పన్నాగములలోనై కాలుజారి పడిపోయిన సంఘటనలెన్నియో కలవు

కనుక ముముక్షువగువాడు తన సాధనయందు అజాగ్రత మాత్రము కావింపగరాదు శత్రువు వచ్చిన రాకము వానిని హృదయస్థానము నుండి బయటకు గెంటి పారవేయువ సముద్రములో పడిన కట్టెపుల్లలను చెత్త చెదారః తరంగములు మెల్లమెల్లగ నెట్టి ఒడ్డుకు ఎట్లు చేర్చివేయు అట్లే ముముక్షువు తన హృదయ సాగరమున ప్రవేశి దుస్సంకల్పములను, కామాది వికారములను వివేక విచారణ తరంగములచే బయటకు త్రోసివేయవలెను జాగరూకుడై యుండవలెను

కాలములో ఋషులు బోధించిన గూఢ పరమసత్యములు అను
భవమునకు రాకయున్నవి.

Man must realise God feel God see God talk to God That is religion

మానవుడు భగవంతుని సాక్షాత్కరించుకొనవలెను అనుభవించవలెను, దర్శించవలెను మాట్లాడవలెను— అదియే మతము అని వివేకానందుల గంభీర ప్రవచనము కాబట్టి అనుభూతి కలుగు వఱకు సాధన కొనసాగించుచునే యుండవలెను

వారివారి సాధనల తీవ్రతనుబట్టి పట్టుదలనుబట్టి కొందఱికి ఆ దైవానుభూతి శీఘ్రముగ లభించవచ్చును మఱి కొందఱికి కొంతకాలము పట్టవచ్చును కాని ఏనాటికైనను జీవుడు శివుడు కాక తప్పదు నరుడు నారాయణుడు కాక తప్పదు ప్రయత్నము మాత్రము కుంటుపడరాదు

ఎన్నియో అనుకూలములతో గూడి దేవతలకుకూడ లభ్యముకాని అవకాశములు గల్గియున్న ఈ మానవజీవితమున మానవుడు తన నిజస్వరూపమగు పరమానందమును చవిచూడనిచో దుఃఖమును అంతమొందించుకొననిచో జీవితమున కేపాటి విలువ యుండగలదు ! కోట్లకొలది యోనులలో తిరుగాడి తిరుగాడి ఇప్పటికే జీవుడు విసిగివేసారియున్నాడు కాబట్టి ఇక ఏమాత్రము విలంబనము చేయుటతగదు. తన జన్మహక్కైన పరమాత్మ పదవిని శీఘ్రాతి శీఘ్రముగ చేరవలసి

చివరి ది మానివేయవలెను ఈ ప్రకారముగ ఆ సాధువు గారు పరోపకార బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించుచున్నాము అప్పటినుండియు మా ఆరోగ్యము చాల చక్కగా నుండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములు గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమును అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని కలుగజేసి ఆనందపడెను కాబట్టి ఆరోగ్యమును జాగ్రత్తగ కాపాడుకొనదలచువారు ధ్యానా ద్యనుష్ఠానములను చక్కగ కొనసాగింపదలచువారు ఆహార విషయమున సంయమశీలురై యుండవలెను

ఆహారనియమములలో కొంతవదియగు మితాహారమును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు కొన్నిటిని ఇచట విచారించెదము బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టి చేసినపుడు అందలి ప్రధానాంగమగు శిరస్సులో రెండు కండ్లు రెండు చెవులు రెండు ముక్కురంధ్రములు ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి నోరుమాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించదగినది నోర్లు కూడ రెండుగ పెట్టవచ్చునుగదా! అట్లు పెట్టలేదేమి? దానికి కారణము కలదు మితముగ తినుము మితముగ మాట్లాడుము అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు

వదలిపెట్టుటకు జీవుడు మనస్కరించడు తల్లిపాలు త్రాగుచున్న దూడను కఱ్ఱతో లాగినను అది పొట్లు రాకుండునో అట్లే ఆత్మానందరసాస్వాదనమొనర్చు జీవునకు బాహ్య భోగ్యము విషయానుభవము కర్ణకంటకముగ తోచును మనుష్య ఆనందముయొక్క లవలేశము ఇంద్రానందము చతుర్ముఖానందములకంటె ఎన్నికోట్లు అధికముగనుండునో అట్టి ఆనందసాగరముయొక్క పరిచయము అనుభవము బడయుచున్న జీవుని ఇక ఏ దృశ్యసౌఖ్యము ఆకర్షింపజాలదు

అట్టి మహోన్నత ఆత్మానుభూతియే సమస్తజీవుల యొక్క చరమలక్ష్యము అద్దానిని ఈ పవిత్ర మానవజీవితము నందే సాధించివేయుట ఉత్తమము కావున సమయమును వ్యర్థముచేయక నిరంతరము ఏదియోయొక పరమార్థ అభ్యాసమును శ్రద్ధాభక్తులతో ఆచరించుచు ఈ జన్మముననే భగవదనుభూతిని తప్పక బడయవలయునను కృతనిశ్చయముతో ప్రవర్తించినచో అచి కాలములోనే లక్ష్యప్రాప్తి చేకూరి జీవితము ధన్యము కాగలదు మోక్షము కరతలామలకము కాగలదు

మోక్షమనగా విడుదల బంధమునుండి విడుదల అనేక జన్మలనుండి సంసార బంధమున తగుల్కొని జనన మరణరూప నానా దుఃఖములను అనుభవించుచు తాను సంసారమను వలలో చిక్కుకొని యున్నానని సుకృతవశమున తెలిసికొనిన జీవుడు ఆ బంధమునుండి తప్పించుకొనజాలెనని

యోచించుచుండగును 'నేను బంధనమున తగులొక్కనలేదు. ఈ సంసారము హాయిగానున్నది ఇంతకు మించిన సుఖము ఛూన్యలోకాంతరాళములో ఎచటనులేదు' అని తలంచుచుండు వాడు బంధవిముక్తికొరకై ఏల ప్రయత్నించును ?

జన్మించిన ప్రతి ప్రాణియు మూడిటిచేత బంధింపబడు చున్నది దేశము, కాలము, క్రియ అనునవియే అవి వానినే ఇంగ్లీషులో space, time and Causation అని అందురు దేశముచేత బంధింపబడుట యనగా ఒక ఆకారము కలిగి యుండుట. దేహమును ఆకృతిని ధరించుట. ఆ దేహము పరిమితముగా నుండును ఆ పరిమితిని మించి అతడు పెరగ లేడు. ఎవడైనా 20 అడుగుల ఎత్తు పెరగగలడా ? నాలుగు చేతులు, రెండు తలలు తెచ్చుకొనగలడా ? భగవంతుడిచ్చిన దానితో పరితృప్తిని పొందవలసినదే. కాబట్టి అతడు దేశము (ఆకారము)చే బద్ధుడై యున్నాడు

అట్లే కాలము ప్రతి జీవికి పుట్టినప్పుడే కొంత ఆయుర్దాయము నిర్దేశింపబడియుండును 60 సంవత్సరములో, 70 సంవత్సరములో లేక 80 సంవత్సరములో పరిమితి వయస్సు నకు ఉండును. ఆ కాలము పూర్తికాగానే ఒక్క క్షణము కూడ అధికముగ ఉండజాలడు దేహము పతనమైపోవును. కాబట్టి జీవుడు కాలముచే బంధింపబడుచున్నాడు

ఇక క్రియ అనగా కర్మము. జీవుడు తాను పూర్వము చేసిన కర్మమునకు బద్ధుడగుచున్నాడు ఇదివరకు పుణ్య

కర్మము లాచరించినచో తత్ఫలితముగ ఇప్పుడు సుఖపడు
చున్నాడు ఇదివఱకు పాపకార్యము లాచరించినచో తత్ఫలిత
ముగ ఇప్పుడు దుఃఖపడుచున్నాడు కాబట్టి జీవుడు తన కర్మకు
లోను బద్ధుడై యున్నాడు ఈ ప్రకారముగ దేశకాల క్రియ
చే బంధింపబడి త్రాడుచే బంధింపబడిన పశువువలెను
కారాగారమందుంచబడిన చోరునివలెను జీవుడు నానా
యాతనలను అనుభవించుచున్నాడు

పుణ్యము ఫలించినవానికే తాను బంధనమందున్నాడని
తెలియును అట్టివాడే ముక్తికొఱకై ప్రయత్నించును నాకు
బంధనమే లేదు అనుకొనువాడు విముక్తికొఱకై ఏల ప్రయ
త్నించును? దేహము ధరించుటయే బంధనము కాలమునకు
లోనగుటయే బంధనము. కర్మకు లోబడుటయే బంధనము
ఆత్మజ్ఞానము బడసినవాడే ఈ మూడిటినుండి తప్పించుకొనును
తాను జడమైన దేహము కాదు చిన్మయ ఆత్మస్వరూపమే
నని అనుకొనువానికి ఇక దేహజనిత బంధనములతో ఏమి
సంబంధము! కాబట్టి జన్మించిన ప్రతివాడును ఎంత శీఘ్రముగ
ఆత్మజ్ఞానమును పొందగల్గునో అంత ధన్యతను జెందుచుండును.
కావున ఆత్మజ్ఞానమును శీఘ్రముగ పొందుటకు (శ్రీ) శంకరా
చార్యులవారు చక్కని ఉపాయమును సెలవిచ్చిరి

ఒక వృద్ధుడు కాటికి కాళ్లు జాపుకొనియుండి తృటిలో
గాత్రమును బడయుటకై ఉపాయమును అర్థింప (శ్రీ) శంకరా
చార్యులవారు అతనితో నిట్లు పలికిరి

కిం జ్యోతిస్తవ భానుమానహని మే రాత్రౌ ప్రదీపాదికం
స్యాదేవం రవిదీపదర్శనవిధౌ కింజ్యోతిరాఖ్యాహి మే
చక్షుస్తస్య నిమీలనాది సమయే కిం ధీర్ధియో దర్శనే
కిం తత్రాహమతో భవాన్పరమకం జ్యోతిస్తదస్మి ప్రభో!

శంకరులు—నాయనా! ఈ పదార్థము లన్నిటిని దేనిచే చూడగల్గుచున్నావు?

వృద్ధుడు—పగలు సూర్యుని ప్రకాశముచేతను, రాత్రి చంద్ర, దీప ప్రకాశములచేతను

శం—ఆ సూర్యుని, దీపాదులను దేనిచే చూడగల్గుచున్నావు?

వృ—కంటిచే

శం—కన్ను మూసికొనపుడు దేనిచే తెలిసికొనుచున్నావు?

వృ—బుద్ధిచే

శం—బుద్ధిని దేనిచే తెలిసికొన గల్గుచున్నావు?

వృ—ఆత్మచే.

శం—కావున ఆ ఆత్మయే అన్నిటిని ప్రకాశింప [illegible] న్నది. అదియే నీవు అదియే నీ స్వరూపము [illegible] పము. ఆత్మయని యెఱుంగుటయే మోక్షము. [illegible] కలుగవలయు [illegible].

ఈ ప్రకారముగ శ్రీ శంకరాచార్య [illegible] నిక [illegible] మోక్షమును బొందు ఉపాయము [illegible] తెలిసెను. ప్రతివాని హృదయమందు నాశరహితమై [illegible]

వెలుగుచున్నను అజ్ఞాని తెలిసికొనజాలక తాను దేహమని భావించి జడమైన ఆ దేహముతో తాదాత్మ్యమును బొంది నానా క్లేశములను బొందుచున్నాడు కాబట్టి ఆత్మయే తానని దృఢముగ భావించుటయే మోక్షము

> కోదేవోహో మనస్సాక్షీ
> మనోమే దృశ్యతే మయా
> తస్మాద్దేవ స్త్వమేవాసి
> ఏకో దేవ ఇతి శ్రుతేః

శిష్యుడు — దేవు డెవరు ?

గురువు — మనస్సునకు సాక్షియైనవాడు

శి — మనస్సునకు సాక్షి నేనే కదా ! నేనే మనస్సును చూచుచున్నాను కదా !

గు — కాబట్టి నీవే (ఆత్మయే) దేవుడవు దేవుడు ఒకడే యని శ్రుతులుద్ఘోషించుచున్నవి

ఈ ప్రకారముగ ఆత్మవిచారణచే దృశ్యరూపమగు ఆత్మను చక్కగా తెలిసికొని అట్టి స్వస్వరూపమందు నిలకడగలవాడై దృశ్యభావనలే త్రుంచవలెను దృశ్యము భారము వంటిది భారమును త్రుంచుటయే జీవుని కర్తవ్యము

6. భారరాహిత్యము

శిరస్సుపై గల కట్టెల మోపు బరువు ఎంతెంత తగ్గుచుండునో మోయువానికి అంతంత ఆనందము కలుగుచుండును. దృశ్య వస్తువులు బరువువంటివి. అవి ఎంతెంత తగ్గుచుండునో జీవునకు అంతంత శాంతి, సౌఖ్యము గలుగుచుండును. శరీరము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, అహంకారము, బాహ్యవస్తువులు, బంధుజాలము- మొదలైనవన్నియు దృశ్యపదార్థముల క్రిందనే జమకట్టబడవలయునని గీతాచార్యులు ప్రవచించి వాటన్నిటికిని క్షేత్రమను పదము నొసంగెను. జీవుడు క్షేత్రము కాదు. క్షేత్రజ్ఞుడు. వాస్తవముగ శరీరముతోగాని, శరీర సంబంధములైన ఇతర పదార్థములతోగాని, వ్యక్తులతోగాని జీవునకెలాటి సంబంధములేదు. నాటక దీపమునకు నాటకరంగముతోగాని, పాత్రధారులతోగాని, దర్శకులతోగాని, అవాటి క్రియాకలాపములతోగాని ఏ విధమైన సంబంధము ఎట్లు ఉండదో అట్లే జీవునకును ఈ దృశ్యసంబంధమైన వస్తుజాలముతో ఏవిధమైన సంబంధమున్ను లేదు.

కాని అజ్ఞానవశమున ఆదృశ్యజాలమంతయును తన నెత్తిన వేసికొని, ఆయా వస్తువులపై, బంధ్వాదులపై మమత్వమును పెంచుకొని, అవి యన్నియు తనవని భావించి

సంసారరూప మహాసాగరమున ప్రవేశించుచున్నాడు. గాఢ నిద్రయందు ఏవిషయములతోను సంబంధములేని సమయమున జీవుడు అపరిమిత అవిచ్ఛిన్న సుఖము ననుభవించుచున్నాడు మేల్కొనికూడ అట్టి అవిచ్ఛిన్న సుఖమును ఏల అనుభవింప రాదు ? ఆత్మయందు ఒక్క క్షణకాలమైనను మనస్సు నిలకడ కలిగియున్నచో ఇంద్రసుఖము కూడ అల్పముగా తోచు నంతటి పరమానందము జీవునకు లభించునని శాస్త్రములు వక్కాణించుచున్నవి శ్రీకృష్ణపరమాత్మయు అట్టి ఆనంద స్థితి పరమ లాభముగా వర్ణించెను దృశ్యమును ఎంతెంత తగ్గించుకొనుచు వచ్చిన అంతంత సుఖము మనుజునకు కలుగు చుండును కాని జనులట్లు కావించుటలేదు దృశ్యవస్తువులను రోజురోజునకు పెంచుకొనుచు ప్రాపంచిక పదార్థములను కొల్లలుగ చేరదీసికొనుచు వాటిపై మమత్వమును కల్పించుకొనుచు తత్సంబంధములైన సంకల్పములతో కొట్టుకొనుచు సతమతమగుచు దైవధ్యానమునకు రవ్వంతైనను తీరిక లేక నానాయాతనలను అనుభవించుచున్నారు.

ప్రయాణము చేయువారికి వెంటనుండు సామాను ఎంతతగ్గిన అంతమంచిది అది ఎంతెంత తగ్గునో ప్రయాణము అంత త ఉల్లాసముగ నుండును కనుకనే రైల్వే అధికారులు Less luggage (సామాను తగ్గించండి) అని ప్రయాణీకులను హెచ్చరిక చేయుచున్నారు. జీవితము ఒక మహాప్రయాణము ఇది ఎప్పుడు ప్రారంభమైనదో ఎవరికిని తెలియదు మోక్షధామ

మును చేరుటకై అనాది కాలమునుండి జీవుడు ప్రారంభించిన ఈ ప్రయాణమునందు బరువు పెంచుకొనుట విజ్ఞులకు పాడి కాదు కుటుంబమును పరిమితముగ నుంచుకొని, వ్యవహారములను అధిగ పెంచుకొనక, అత్యవసరమైన ఏ కొద్ది కార్య క్రమములను మాత్రమే అవలంబించుకొనుచు, ఆత్మ విచారణకు, దైవధ్యానాదులకు, సత్కార్యానుష్ఠానమునకు సమయమును ఎక్కువగ వినియోగించుచునుండినచో అచిర కాలములోనే జీవునకు పరమశాంతి లభించగలదు

ఒక ఊరిలో ఒక మధ్యతరగతి వ్యక్తికలడు అతనికి ఏడుమంది కుమారులు, పదిమంది కుమార్తెలుకలరు వారందరిని పోషించలేక, వారికి చదువులు చెప్పించలేక వారి అవసరములను తీర్చలేక అతడు తికమక పడుచుండెను పిల్లలకు యుక్తవయస్సు వచ్చినపుడు వారలకు వివాహము చేయవలసి వచ్చుటచే నానాయాతనలను ఎదుర్కొనుచుండెను ఒకనాడు అతనికి విసుగుపుట్టి తన ఇంటికి ఒక బోర్డు వ్రేలాడగట్టి దానిపై తన పేరు వ్రాసి, ఆ పేరు చివర F F S F T D. అను బిరుదును ఇంగ్లీషులో వ్రాయించెను దారిన పోవు మనుష్యులందరును ఆ బిరుదును చదువుకొని— ఈతడు ఏ పశ్చిమ దేశములో గొప్ప విద్య నభ్యసించి బ్రహ్మాండమైన బిరుదును సంపాదించెనని అత్యాశ్చర్యమును పొందుచుండిరి

ఆ బిరుదును చదివిన ఒక కాలేజి విద్యార్థికి దాని అర్థమేమిటో తెలిసికొనవలెనని కుతూహలము కలిగి ఒక నాడతని యొద్దకు వెళ్ళి మహానుభావా! మీరు ఏ విశ్వ విద్యాలయములో విద్య నభ్యసించిరి! మీ పేరు చివరగల ఆ డిగ్రీయొక్క అర్థమేమి? అని ప్రశ్నింప ఆ యింటి యజమాని ఈ ప్రకారముగ దాని వివరణమును తెలియ జేసెను

F F S అనగా Father of five sons
ఐదు మంది కొడుకుల తండ్రిని

F T D అనగా Father of ten daughters
పదిమంది కూతుళ్ళ తండ్రిని

అనగా నాకు ఐదుమంది కొమారులు పదిమంది కొమార్తెలు కలరు

ఆ అర్థమును తెలిసికొనిన విద్యార్థి ఈ భాగ్యానికి దానిని బోర్డుపై వ్రాసికోవలెనా అని ప్రశ్నింప — ఆ గృహస్థుడు నా బాధలు అందఱును తెలిసికొనుట మంచిదని భావించి ఆ ప్రకారముగ వ్రాసితిని అని బదులు చెప్పెను

భగవంతుని ఆశ్రయించి స్వస్వరూపమైన ఆత్మను తెలిసికొని పరమానందమయముగ గడపవలసిన జీవితములను ఇవ్విధముగ దృశ్యవస్తువులను పెంచుకొని భారమును ద్విగుణీకృత మొనర్చుకొని సంసార మహాసముద్రమున మున్క-

మాఱు మునా? ఇహాముల పాలగుట సముచితమా? కాబట్టి ప్రతి వ్యవహారమందును ఒక పరిమితిని అవలంబించి, దృశ్యమును పెంచుకొనక దృశ్యవ్యామోహమును తగల్చుకొనక శాశ్వత పరమాత్మయే జీవిత లక్ష్యమని తెలిసికొని తల్లక్ష్యసాధనకై తీవ్రతర కృషి యొనర్చుచు మానవజన్మము కడతేర్చుకొనవలెను స్వదేశమగు ఆత్మయందే నిలకడకలిగి, విదేశమగు దృశ్యమందు విరక్తికలిగియుండవలెను

స్వదేశవస్తువు ఆత్మ ఒక్కటియే. దృశ్యపదార్థములన్నియు నామరూపములన్నియు విదేశవస్తువులు మహాత్ములు నశ్వరములగు నామరూపములనుండి తమ దృష్టిని మరలించి, వాటిపై మమత్వమును విడనాడి శాశ్వతమగు ఆత్మయందే స్వదేశవస్తువునందే మనస్సును లగ్నపఱచుచుందురు బహిర్ముఖత్వము వదలి అంతర్ముఖులై ఆత్మారాములై పరగుదురు అంతస్సుఖులై, అంతరారాములై యుందురు 'న తేషు రమతే బుధః' (తెలివిగలవాడు దృశ్యవిలాసములందు, విషయభోగములందు రమింపకయే యుండును) అని గీతాచార్యుని వాక్యము

పూర్వము స్వరాజ్యసంపాదనకై జరిగిన ఆందోళనయందు స్వదేశవస్తువులనే వాడవలెననియు, విదేశవస్తువులను బహిష్కరించవలసినదనియు నాయకులుద్బోధించిరి స్వరాజ్యసాధనకై అట్టి విధానమును ప్రజలవలంబించి లక్ష్యమును బా స్వతంత్రులైరి అట్లే స్వారాజ్య (మోక్ష)

సాధకులగు ముముక్షులగువారు దేశ వస్తువులగు ప్రాపంచిక విషయవిలాసములందు దృష్టినుంచక స్వదేశ వస్తువగు ఆత్మయందే దృష్టిని కేంద్రీకరించవలయును. క్షేత్రమునుండి మనస్సును తప్పించి క్షేత్రజ్ఞునియందు ప్రవేశపెట్టవలెను. ఈ సత్యమునే భగవానుడు —

ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్ -

అను గీతా వాక్యముద్వారా వెల్లడిచేసెను అనగా మనస్సును బాహ్యవిషయ వస్తువులనుండి మరలించి ఆత్మయందు స్థాపించి అన్యమేమియు చింతింపరాదు-అని అర్థము. ఈ ప్రకారముగ ధ్యానమును శీలించినచో మనుజుడు అక్షయసుఖమును బడయగలడనియు గీతాచార్యుడు వక్కాణించెను

అయితే ఆనందకరములైన ఈ విషయజాలములను ఈ భోగ విలాసములను ఏల పరిత్యజించవలెనని జనులు ప్రశ్నించవచ్చును [illegible] బ్రహ్మానందముకాదు. చంచలమగు రాజసిక సుఖము దుఃఖమిశ్రితమైన సుఖము. దుఃఖయోనయ ఏవతే ప్రాపంచిక భోగములు పైకి సుఖముగా కానిపించి లోన దుఃఖము కలిగించును. జాలరివాడు గాలము చివరగల ఇనుపసూదికి మాంసపు ముక్కను తగిలించి నీటిలో వదలును. అమాయకమగు చేప పైన కనిపించు మాంసమునే చూచి ఆహా! ఈ రోజు ఎటువంటి చక్కటి భోజ్యవస్తువు లభించినది! అని తలంచి దానిని తినుటకు ఉవ్విళ్లూరును కాని వాస్తవముగ దాని లోపలనున్నది

ప్రాణాంతికమగు ఇనుప పూది అది కంఠమునకు గ్రుచ్చు కొనగా చేప మరణించుచున్నది అట్లే జీవుడును అజ్ఞానవశమున తాను అనుభవించబోవు ప్రాపంచిక భోగము ఎరవలె నందకగినదగు విషయము తలంచును కాని అనుభవించిన వెంటనే దుఃఖము వెన్నంటుచున్నది. కనుకనే తెరించ కుతూహలము గలిగిన ముహామీయులు వాటికోలికపోరు వారు మొదల విరక్తిగలవారై అంతర్ముఖులై శాశ్వతపరమాత్మను ధ్యానించుచుందురు

భగవదనుభూతికి ఇట్టి వైరాగ్యము ప్రధానహేతువు. అది లేనిదే సాధకుడు ఆధ్యాత్మక్షేత్రమున ఒక్క అంగుళమైనను ముందుకు పోజాలడు. దీపము వెలుగుటకు ప్రమిద ఎటువంటిదో జ్ఞానజ్యోతి వెలుగుటకు విషయవిరక్తి అటువంటిది. అది లేనిచో జ్ఞానము కలుగదు, కలిగినను నిలవదు

కాబట్టి ఈ సంసారబాధనుండి తప్పించుకొని బయట పడ దలంచు ప్రతిజీవియు తన హృదయాంతరాళమున వెలుగుచుండు పరంజ్యోతియగు పరమాత్మయందు - స్వదేశమందు - మనస్సును నెలకొల్పి, దుఃఖప్రదములగు నశ్వర విషయభోగములందు, ప్రాపంచిక విషయవిలాసములందు దృశ్యజాలమను విదేశవస్తు సముదాయమందు మనస్సును పరుగిడనీయక బహుజాగరూకుడై యుండవలెను, తనది కాని వస్తువగు దృశ్యమందు అభిరుచియేల ?

త దికాని వస్తువును తనదని భావించి దానిని స్వాధీన పఱచుకొని అనుభవించువాడు లోకములో దొంగ అని చెప్ప బడును దొంగతనమును శాస్త్రము నిషేధించినది ప్రభుత్వ మున్ను నిషేధించినది ఈ ప్రకారముగ నిషేధింపబడిన ఆ దొంగతనము అను దానిని ఎవడాచరించునో అతడు ప్రభుత్వ విశ్వప్రభుత్వశాసనముల ననుసరించి శిక్షార్హు డగును మఱియు ఆయా ప్రభుత్వములవారిచే విధింపబడు శిక్షను అతడ ననుభవించవలసివచ్చును

ఈ శరీరముగాని ఇంద్రియములుగాని మనస్సుగాని బుద్ధిగాని తనవికావు తాను నిత్య శుద్ధ బుద్ధ ముక్త సచ్చి దానందాత్మ స్వరూపుడు తాను చైతన్యమేకాని జడముకాదు దేహేంద్రియాదులన్నియు జడములు కాలగర్భమందు నశించిపోవునవి. క్షణికములు తాను నశించు వస్తువుకాదు దేశకాల క్రియలకు తాను అతీతుడు తాను సర్వసాక్షియగు దృక్ స్వరూపుడే తాను దృశ్యముకాదు క్షేత్రజ్ఞుడేకాని క్షేత్రముకాదు తాను కానివస్తువులన్నిటిని ఒకచోట చేర్చిన వానికి క్షేత్రము అను పేరుపెట్టెను శ్రీకృష్ణపరమాత్మ గీతలో అది యేమనగా

మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవచ
ఇన్ద్రియాణి దశైకంచ పంచచేన్ద్రియగోచరాః
ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సంఘాతశ్చేతనాధృతిః
ఏతత్క్షేత్రం సమాసేన సవికారము దాహృతమ్

పృథివ్యాది పంచమహాభూతములు, అహంకారము, బుద్ధి, మూలప్రకృతి, పదునొకండు ఇంద్రియములు (5 కర్మేంద్రియములు+5 జ్ఞానేంద్రియములు+మనస్సు), 5 ఇంద్రియ విషయములు (శబ్దస్పర్శాదులు) కోరిక, ద్వేషము, సుఖము, దుఃఖము, దేహేంద్రియాదుల సముదాయము, వృత్తిజ్ఞానము, ధైర్యము - ఇవియన్నియు క్షేత్రమనబడును అవి వికారవంతములు ఇవి తాను కాదు వీని యన్నిటికిని సాక్షియైన ఆత్మయే తాను

పరమార్థ సత్య మీ విధముగ నుండగా అజ్ఞానియగు జీవుడు ఆ దేహాదులే తానని తలంచి వానిపై అభిమానమును పెంచుకొనుచున్నాడు అనగా శ్రుతిస్మృతులచే సత్యముకాదని నిరూపింపబడిన వానియందు మమత్వము, అభిమానము కలిగి యుండుచున్నాడు. తనది కానివస్తువును తనదని తలంచు దొంగయొక్క ప్రవృత్తిని బోలిన ప్రవృత్తి కలిగియుండు చున్నాడు. తత్ఫలితముగ దొంగ శిక్ష అనుభవించునట్లు - విశ్వప్రభుత్వముచే శిక్షితుడై జన్మజరా మరణాదులను, నరకాదులను అనుభవించవలసివచ్చినది ఈ భావమునే శ్రీ శంకరాచార్యులవారు క్రింది శ్లోకములద్వారా చక్కగ నిరూపించి యున్నారు

శ్రుతిస్మృతిన్యాయ శతైర్నిషిద్ధే
దృశ్యేఽత్రయః స్వాత్మమతిం కరోతి

ఉపైతి దుఃఖోపరి దుఃఖజాతం
నిషిద్ధకర్తా సమలిమ్లుచో యథా

"శ్రుతులచేతను స్మృతులచేతను, పెక్కు న్యాయ శాస్త్రముల చేతను నిషేధింపబడిన (అసత్యమని త్రోసివేయబడిన) ఈ దేహాది దృశ్య ప్రపంచమునందు తాను తనది అను బుద్ధిగలిగి యుండువాడు నిషిద్ధ కార్యముల నొనర్చు దొంగవలె ఒకటి వెంట మఱి యొకటిగా పెక్కు దుఃఖములను పొందుచున్నాడు

మఱియు

సత్యాభిసంధానరతో విముక్తో
మహత్త్వ మాత్మీయ ముపైతి నిత్యమ్
మిథ్యాభిసంధానరతస్తు నశ్యే
ద్దృష్టం తదేతద్యద చోరచోరయోః

(వివేక చూ. మ. ౩౩౨ ౩౩౩)

సత్యమును ధర్మమును ఆశ్రయించువాడు సదా గొప్పతనమునే పొంది వినుతుడగుచున్నాడు అసత్యమును అధర్మమును ఆశ్రయించువాడు నశించిపోవుచున్నాడు దొంగకానివాడు దొంగ అను ఇరువురిలో మొదటివాడు గొప్పతనిని బడయుటయు జనులచే స్తుతింపబడుటయు రెండవవాడు వినాశమును దుఃఖమును పొందుటయు జనులచే దూషింపబడుటయు లోకములో చూడబడుచున్నది కదా!

కాబట్టి తాను కాని దేహాదులు తానని భావించు అజ్ఞాని నిషిద్ధకార్యముల నొనరించు దొంగతో సమానము అతనిని అభినవ చోరుడని చెప్పవచ్చును. అట్టి హేయమగు చోరబుద్ధిని వదలిపెట్టి, దేహాభిమానమును పరిత్యజించి నిజస్వరూపమగు ఆత్మయే తానని సదా భావించుచు నీవుడు మహోన్నతమగు జన్మస్థితిని బడసి కృతార్థుడు కావలెను. అసంగమను శస్త్రమును ధరించి దేహాది దృశ్యవస్తువులందు తగుల్కొనక అప్రమత్తుడై యుండవలెను.

కమలము నీటియందు పుట్టినను కమలపత్రము తనపై బడిన నీటిబొట్టుతో అంటుకొనదు. సాలెపురుగు అల్లిన వలయందు తక్కిన పురుగులు చిక్కుపడిపోవునేగాని సాలెపురుగు చిక్కుకొనదు. నిరంతరము ఆ వలపైననే తిరుగుచున్నను దానిలో చిక్కుకొనకుండుట చూచుచుండుము. పెద్దపెద్ద మిల్లులలో ఫాక్టరీల్లోపల ఇంజను స్టార్టుచేసి వేలకొలది చక్రములు తిరుగుటకు తానే కారకుడై, వేగముగ తిరుగుచున్న ఆ చక్రముల ప్రక్కనే సంచారము సల్పుచు, వానితో తగుల్కొనకుండ జవాబాకచక్యముతో మెలగుచుండును. ఇదియే అసంగము.

అట్లే ఈ ప్రపంచములో జ్ఞానియగువాడు ఉపాధితో దేహేంద్రియాదులతో అనేక కార్యము లాచరించుచున్నను అసంగమునొక్క దృఢాభ్యాసమువలన దేనితోను తగుల్కొనక నిజస్వరూపమగు ఆత్మయందే నిలుకడకలిగియుండును.

అజ్ఞాని ఆ దేహేంద్రియాదులతో ఐక్యమొంది నేనేదేహము అని భావించుచు దానితో తాదాత్మ్యమును బడసి దేహాభిమానమువలన నానాబాధలను పొందుచుండును

శత్రువుతో యుద్ధము చేయునపుడు అస్త్రశస్త్రములు నానా ప్రకారములగు ఆ యుధములు అవసరమైనచందమున అనాదికాలమునుండి జీవునిపై దాడిచేయుచున్న మాయతో ప్రకృతితో అజ్ఞానముతో జరుపు యుద్ధమందు అసంగమను ప్రబలమైన ఆయుధము జీవునకు ఎంతయో అవసరమై యున్నది కనుకనే శ్రీకృష్ణభగవానుడు ఈ అ గశస్త్రమును గూర్చి గీతయందు ప్రస్తావించి ఓ అర్జునా! బహుకాలము నుండి రూఢిపడియున్న ఈ సంసారరూప మహావృక్షము అసంగశస్త్రముచేతనే విచ్ఛిన్నమైపోగలదని విశదముగ బోధనల్పను—

> అశ్వత్థమేనం సువిరూఢమూల
> మసంగశస్త్రేణ దృఢేన ఛిత్త్వా

కాబట్టి ఈ సంసారరణరంగమున మాయను ఎదిర్చి నిలబడగల స్తోమత అసంగశస్త్రము కలవానికే లభించును లేనివాడు పలాయనము చిత్తగించవలసివచ్చును తగిన బలములేని కారణముచే అసంగశస్త్రము బ్రహ్మకవచము— ముముక్షువునకు ఆధ్యాత్మ క్షేత్రమున ఆత్యావశ్యకములైన సాధన సామగ్రి అయియున్నవి దేహాదిదృశ్యవర్గముతో తగుల్కొనక తాను దేహసాక్షియైన ఆత్మయేయను దృఢ

నిశ్చయము నిరంతరము గలిగియుండుటయే అసంగశస్త్ర ధారణము, అట్టి ఆత్మభావము, బ్రహ్మభావము విడువకుండ ఎల్లప్పుడు కలిగియుండి, సైనికుడు కవచమును ధరించి శత్రువుల అఘాతములనుండి తన్ను సంరక్షించుకొను విధమున, సంసారరంగమున దుఃఖములబారినుండి తన్ను కాపాడుకొని పరమానందమనుభవించుటయే బ్రహ్మకవచధారణముయొక్క ఫలము

ప్రపంచమున రెండు వస్తువులుకలవు ఒకటి దృక్కు, రెండవది దృశ్యము దృక్కు అనగా సర్వసాక్షియగు ఆత్మ దృశ్యమనగా దేహేంద్రియాదులు, ప్రాపంచిక పదార్థములు ప్రేక్షకుగు ఆత్మచైతన్యము దృశ్యము. జడము ఈ రెండును ప్రపంచమున కలిసియున్నవి వానిని వేఱుచేయవలెను ఆ వేఱుచేయుటలోనేఉన్నది. మానవునియొక్క తెలివి అధ్యాత్మశాస్త్రమున ముఖ్యమైన కీలకమిదియే.

ద్రష్టృదృశ్యసంయోగో హేయహేతుః

అని పతంజలి నుడివినట్లు దృక్కు, దృశ్యము - ఈ రెండిటిని కలుపుట మహాప్రమాదము. కావున వానిని విడదీయవలెను అదియే 'విభాగయోగము' కలిసిపోయిన వానిని విభజించుయోగము దృక్కు-దృశ్యములో ఏవాడును కలవగూడదు అజ్ఞాని కలుపుచున్నాడు కాబట్టియే దుఃఖ మతనిని వెంటాడుచున్నది జనన మరణ పరంపర విడువకున్నది

కారణం గుణసంగోఽస్య
సదసద్యోని జన్మసు

అని గీతాచార్యుడు బోధించిన చందమున జనన మరణములకు కారణము గుణసంగమే అనగా దృశ్యవర్గముతో కలియుటయే మోక్షమునకు కారణము గుణ అసంగమే అనగా దృశ్యముతో కలవక తాను దృక్ స్వరూపమగు ఆత్మయేయని నిరంతరము భావించుచుండుటయే ఇదియే అసంగము ఇదియొక మహాశస్త్రము. దీనిని మనుజుడు తప్పక సాధించవలసియున్నాడు లేనిచో ఈ ప్రపంచమున శాంతి ఎన్నటికి లభించదు దుఃఖము వెంటాడుచునే యుండును చావుపుట్టుకలు తరుముకొనుచునే యుండును

అయితే ఈ అసంగమను సద్గుణము ఒక్కరోజులో అకస్మాత్తుగ లభించునది కాదు బహుకాలము గొప్పవిశ్వాసముతో సాధనచేయవలెను ఆత్మవిచారణ చేయుచుండవలెను తీవ్ర వైరాగ్యమవలంబించవలెను. విషయభోగములను దూరీకరించవలెను ఈ ప్రకారముగ సాధనచేయువానికి భగవత్కృపచే అచిరకాలములోనే అసంగమను మహాశస్త్రము లభించగలదు దానిచే సంసారదుఃఖ ముత్తరించి బ్రహ్మానందము జీవునకు చేకూరగలదు అపుడే జగన్నాటకమందు జీవుడు సాక్షియై విలసిల్లుచు అద్దానియందు తగుల్కొనకయుండును

రాత్రివేళ నాటకము జరుగునపుడు రంగస్థలము, పాత్రధారులు, నాటకమును దర్శించువారు, నాటక భవనమానగల కుర్చీలు, బెంచీలు మొదలైన సామగ్రి-ఇవియన్నియు నుండును. కాని రంగస్థలమందు వెలుగుచుండు దీపము వీనన్నిటిని ప్రకాశింపజేయుచు తానున్న ప్రకాశించుచూ నుండును. దీపమే లేనిచో అచట ఎవరున్నను, ఏమియున్నను శోభించనేరవు దీపముయొక్క అస్తిత్వముచేతనే అవియన్నియు ప్రకాశించుచు శోభాయమానముగ గన్పట్టును అయితే దీపమునకు తానన్నిటిని ప్రకాశింపజేయుచున్నానను గర్వముకాని, తనవలన అన్నియు ప్రకాశించుచున్నవను అహంభావముకాని లేనేలేవు.

అట్లె ఆత్మయను దీపము క్షేత్రజ్ఞుడుగా నుండి ఈ శరీరము, ప్రపంచము అను క్షేత్రమునంతటిను ప్రకాశింపజేయుచున్నది అది శరీరరూప ఉపాధికంతకు వెలుగునిచ్చుచున్నది దేహము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధియున్న వానినన్నిటికినీ, తేజమొసంగుచున్నది. నాటకమందలి దీపమువలె సర్వసాక్షిగానుండి ఈ జగన్నాటకమునంతను సాక్షిగా వీక్షించుచున్నది

నాటకము జరుగునపుడు కొందఱు పాత్రధారులు నవ్వుచుందురు మరికొందఱు ఏడుపును అభినయ మొనర్చుచుందురు కొందఱు సంతోషముగాను, మఱికొందఱు దిగులుగాను ఉందురు. కొందరు శృంగారరసమును, కొందరు వీరరసమును, కొందరు అద్భుత, భయానక రసములను అభివ్యక్త

మొనర్చుచుండును కాని దీపము మాత్రము నిర్వికారముగనే యుండును పాత్రధారుల వికారములతో దానికేమాత్రము సంబంధము లేదు అట్లే ఈ ఉపాధియందు ఆత్మయు. జీవుడు పొందు సుఖదుఃఖాదులతో గాని ఇంద్రియ మనంబులు పొందుచుండు వికారమ్ములతో గాని ఏలాటి సంబంధము లేనిదై నిర్వికారముగ వెన్నెలందుచు నుండును నాటకదీపము నాటకమును పాత్రధారులను దర్శకులను ఇతరసామగ్రిని ప్రకాశింపజేయుచు ఆయా వ్యక్తుల భావములతోను వృత్తులతోను వ్యవహారములతోను వికారములతోను ఎట్టి సంబంధమున్ను లేక నిశ్చలముగ వెలుగొందుచుండునట్లు ఈ ఉపాధియం దాత్మయు శరీరబుద్ధ్యాదు లన్నిటిని ప్రకాశింపజేయుచు తాను మాత్రము నిర్వికారమై నిశ్చలమై భాసించుచుండును

జీవుడు అజ్ఞానవశమున తాను పాత్రధారియని భావించుకొనుచు సుఖదుఃఖములకు లోనగుచున్నాడు ఇది యెవ్వ పొంపాటు జీవుడు వాస్తవముగ పాత్రధారికాదు పాత్రధారి ఉపాధికాదు ఉపాధికి సాక్షిగనుండు ఆత్మ విషయమును తెలిసికొనజాలక మోహావశమున నానా దుఃఖములకు లోనగుచున్నాడు నాటకమందలి దీపమువలె జగన్నాటకమున జీవుడు వాస్తవముగ దీపమగు ఆత్మయే గాని పాత్రధారికాదు ఈ సత్యమును అతడు ఎంత శీఘ్రముగ తెలిసికొనిన అంత ధన్యుడుకాగలడు లేనిచో బహుజన్మలం సారదుఃఖకూపమున ఇంకను దొర్లవలసి యుండును ఆత్మ

ఆత్మసాక్షిత్వమును శాస్త్రము లీప్రకారముగ ఇట్లు చెప్పచున్నవి—

1) నృత్యశాలాస్థితో దీపః ప్రభుం సభ్యాంశ్చ నర్తకీం
దీపయే దవిశేషేణ తదభావేపి దీప్యతే

2) అహంకారః ప్రభుస్సభ్యా విషయా నర్తకీ మతిః
తాలాదిధార్యక్షాణి దీపః సాక్ష్యవభాసకః

'నృత్యశాలయందు దీపము రాజును, సభ్యులను, నర్తకిని ప్రకాశింపఁ జేయుచున్నది. వారు లేనప్పుడు గూడ ఆ దీపము వెలుఁగుచునే యుండును'

అహంకారమే రాజు. విషయములే సభ్యులు. బుద్ధియే నర్తకి. ఇంద్రియములే తాళము వాయించువారు. ఆత్మయే సాక్షియగు దీపము.

ఈ ప్రకారము సాధకుఁడగు వాఁడు ఉపదేశమునందు తాను సాక్షియగు ఆత్మప్రకాశమేకాని, దేహాది దృశ్యపదార్థములు కాదని విశ్వసించి, అజ్ఞానమువలనఁ అహర్నిశములు నిలకడ కలవాఁడై ప్రపంచవ్యామోహములకు తిలాంజలి నొసంగి బ్రహ్మానంద వైభవ మనుభవింపఁగాక!

హరిః ఓం తత్సత్

జనన మరణ రూపమైన ఈ సంసారచక్రమున, ఈ కాలచక్రమున, ఈ కర్మచక్రమున లగులొత్తి, మరల మరల పుట్టుచు మరల గిట్టుచు, గర్భవాసకష్టమును

పూటిపూటికి అనుభవించుచు దుర్భర సాంసారిక క్లేశము లందు తల్లడిల్లుచున్న ఓ జీవుడా! ఇకనైన ఈ అజ్ఞానావగాఢ నిద్రనుండి మేల్కాంచి జ్ఞానభాస్కరుని దర్శించి తరించుటకు ఇచ్ఛగింపుము! లెమ్ము! ఇప్పటికే కాలాతీతమైనది ఈ గాఢతమస్సును ఈ మోహనిద్రను వదలిపెట్టి సద్గురువును ఆశ్రయించి సచ్ఛాస్త్రమును అవలంబించి తరణోపాయమును వెతకికొనుము. ఈ అవకాశము మరల మరల దొరకదు.

చక్కటి మానవదేహము బ్రహ్మావలోకనమునకు అనువైన ప్రజ్ఞావిశేషము కలిగియున్న జన్మ మోక్షసౌధమును అధిరోహించుటకు సోపానభూతమైన అపురూపమగు జన్మ ఇట్టి అమూల్యమైన జన్మను విషయభోగములందే వినియోగించుచు వ్యర్థపదార్థసంపాదనమునందే ఉపయోగించుచు గడుపువాడు మండుచున్న ఇంటిలో గడ్డి పడకపై పరుండియున్న వాడే యగును. ఎంతటి ప్రమాదము! ఇట్టి ఘోరమైన ఈ నరకమునుండి తొలగి ఇకనైనను జన్మను సద్వినియోగ మొనర్చు దృఢనిశ్చయుడవు కమ్ము! గతించినదానికై వగచిన ప్రయోజనం ఇక భవిష్యత్తును బాగు చేసికొనుటయే చేయ ర్తవ్యము.

జన్మ లేకుండ చేసికొనుటకొఱకే ఈ జన్మ ఏర్పడినది దుఃఖమనుభవించుటకొఱకే ఈ జన్మ ఏర్పడినది అని అట్టి జన్మరాహిత్య మోక్షపదమునకై దీక్ష

చియుటే డి మానివేయవలెను. ఈ ప్రకారముగ ఆ సాధువు గారు పరోపకార బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించుచున్నాము. అప్పటినుండియు మా ఆరోగ్యము చాల చక్కగా ఉండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములను గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమును అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని తెలుసుకొని ఆనందపడెను. కాబట్టి ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనదలంచువారు ధ్యానా ద్యభ్యాసములను చక్కగ కొనసాగింపదలంచువారు ఆహార విషయమున సంయమశీలురై మెలగవలెను.

ఆహారనియమములలో కొంతవదియగు మితాహారమును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు. కొన్నిటిని ఇచట విచారించెదము. బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టి చేసినపుడు అందలి ప్రధానాంగమగు శిరస్సులో రెండు కండ్లు రెండు చెవులు రెండు ముక్కురంధ్రములు ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి నోరు మాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించదగినది. నోర్లు కూడ రెండుగ పెట్టవచ్చుగదా! అట్లు పెట్టలేదేమి? దానికి కారణము కలదు. మితముగ తినుము మితముగ మాట్లాడుము అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు.

ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్ ఆనందాద్ధ్యేవ
ఖల్విమాని భూతాని జాయన్తే ఆనందేన
జాతాని జీవన్తి । ఆనందం ప్రయన్త్యభిసం విశన్తీతి 2

ఆనందమే పరబ్రహ్మమని తెలిసికొనవలెను ఈ ప్రాణికోట్లన్నియు ఆనందమునుండియే పుట్టుచున్నవి ఆనందము చేతనే జీవించుచున్నవి ఆనందమునకే తిరిగి చేరుచున్నవి

(తై. ఉ)

యోవై భూమా తత్సుఖం
నాల్పే సుఖమస్తి భూమైవ సుఖం 3

ఏది సర్వవ్యాపకమైనదో అట్టి పరబ్రహ్మమే సుఖము అల్పమైనదానిలో (దృశ్యపదార్థమందు) సుఖములేదు

(ఛాందోగ్యోపనిషత్తు)

ఏకో వశీ సర్వ భూతాన్తరాత్మా
ఏకం రూపం బహుధాయః కరోతి
తమాత్మస్థంయేను పశ్యన్తిధీరా
స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్ 4

ఏకరూపుడును ప్రపంచమంతయును తన వశమున కలవాడును. సమస్త ప్రాణికోట్లయందును ఆత్మరూపమున వెలయుచున్నవాడును, ఏకరూపుడైనను ప్రపంచ రూపమున అనేకవిధ గోచరించువాడును అగు పరమాత్మను ఏ ధీరులు

తమ [illegible] అట్టి
[illegible] (బ్రహ్మానందము) పొందును
[illegible]

(బ్రహ్మోపనిషత్తు)

యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ
ఆనందమే [illegible] ముచ్యతే బుధః ౫

[illegible] వాకు [illegible] మనస్సు [illegible]
[illegible] అట్టి
బ్రహ్మ [illegible] అనుభవించుటయే మోక్షమును
[illegible] (బ ఉ)

ఆనందా [illegible] పరస్యాహమస్మి ౬
[illegible] నేను పరమాత్మస్వరూపమే నేను

(మైత్రేయోపనిషత్తు)

ఆనందకం సర్వ [illegible] న
మాతాపితా చైవ [illegible]
ఆలోకయన్తం జగదింద్రజాల
మాపత్కథం మాం ప్రవిశేదసఙ్గమ్ ౭

అంతరంగమందలి బ్రహ్మానందము నా శ్రయించి నట్టియు,
ఆశాపిశాచమును పాఱద్రోలు నట్టియు, ప్రపంచమును
ఇంద్రజాలమువలె మిథ్యగా వీక్షించు నట్టియు అసంగరూపుక

నైన రాజాధిరాజు ఆ త్తురెట్లు బ్రతికి చేగలడు ? (మై. ఉ)

బ్రహ్మామృతం పిబేద్ద్వైతమాచరే ద్దేహరక్షణే 8

బ్రహ్మానందమను అమృతమును త్రాగవలెను. దేహ రక్షణకొఱకు భిక్షాటనమొనర్పవలెను (మై. ఉ)

నానాత్వభేదహీనోఽస్మి హ్యఖండానందవిగ్రహః 9

నేను అనేకత్వము లేనివాడను భేదరహితుడను అఖండానందరూపుడను అయియున్నాను. (మై. ఉ)

స్థాణుర్నిత్యః సదానందః శుద్ధో జ్ఞానమయోఽమలః
ఆత్మాహం సర్వభూతానాం విభుః సాక్షీ నసంశయః 10

నేను నిశ్చలుడను నిత్యుడను సదానందరూపుడను శుద్ధుడను జ్ఞానమయుడను నిర్మలుడను సమస్త ప్రాణుల యొక్క ఆత్మను ప్రభువును సాక్షిని ఇట సంశయము లేదు (సర్వసారోపనిషత్తు)

నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి 11

నిత్యానందరూపుడును పరమసుఖము నొసంగువాడును, జ్ఞానస్వరూపుడును ప్రపంచమునకు అతీతుడును నిత్యుడును, నిర్మలుడును నిశ్చలుడును, సమస్త బుద్ధులకు సాక్షిభూతు

డును, భావాతీతుడును త్రిగుణరహితుడును అగు సద్గురువైన పరమాత్మకు నమస్కరించుచున్నాను. (శుకరహస్యోపనిషత్తు)

చిత్సదానందరూపాయ సర్వధీవృత్తి సాక్షిణే
నమో వేదాన్తవేద్యాయ బ్రహ్మణేఽనంతరూపిణే 12

సచ్చిదానంద రూపుడును, సమస్త బుద్ధి వృత్తులకును సాక్షియు, వేదాంత వేద్యుడును, అనంత రూపియునగు బ్రహ్మమునకు నమస్కారము (వజ్రసూచికోపనిషత్తు)

సదానందస్వరూపోఽస్మి నిర్వికారోఽహమవ్యయః 13

నేను ఎల్లప్పుడును ఆనందరూపుడను నిర్వికారుడను, నాశరహితుడను అయియున్నాను (తేజోబిందూపనిషత్తు)

భూమానందస్వరూపోఽస్మి భాషాహీనోఽస్మ్యహంసదా

నేను బ్రహ్మానంద స్వరూపుడను, వాక్కునకు అతీతుడను అయియున్నాను (తేజో ఉ)

ఆనంద ఘనరూపోఽస్మి పరానంద ఘనోఽస్మ్యహమ్.

నేను మహానంద రూపుడను, ఆనందఘనుడను అయియున్నాను (తేజో ఉ)

బ్రహ్మభూతః ప్రశాన్తాత్మా బ్రహ్మానందమయస్సుఖీ
స్వచ్ఛరూపో మహామౌని వైదేహీ ముక్తఏవసః 16

విదేహముక్తుడు బ్రహ్మస్వరూపుడై ప్రశాంతాత్ముడై బ్రహ్మానందమయుడై సుఖవంతుడై నిర్మలరూపుడై మహా మహా ద్యుతిగా నుండును. (తేజో ఉ)

విషయానంద వాంఛా మే మా భూదానందరూపతః
దారిద్ర్యాశా యథా నాస్తి సంపన్నస్య తథా మమ 17

సంపన్నుడైనవానికి దారిద్ర్యము లేనట్లు బ్రహ్మానంద రూపుడనైన నాకు విషయానందమును గూర్చిన కోరిక లేదుగాక! (ఆత్మబోధ పనిమత్తు)

బ్రహ్మానందే నిమగ్నస్య విషయాశా న తద్భవేత్ 18

బ్రహ్మానందమున నిమగ్నుడై యుండువానికి విషయములను గూర్చిన ఆశ యెన్నటికిని కలుగదు (ఆత్మ ఉ)

ప్రాణాశ్చలన్తు తద్ధర్మైః కామైర్వా హన్యతాం మనః
స్వభావానంద పూర్ణస్య మమ దుఃఖం కథం భవేత్ 19

ప్రాణాది వాయువులు తమ ధర్మము నుండి చలించినను స్వకామముగా చేకొట్టబడినను ఆనందమే స్వభావము గల నాకు దుఃఖ మెట్లు కలుగును ? (ఆత్మ ఉ)

అహం సచ్చిత్ప్రకాశానంద బ్రహ్మైవాస్మీతి చేతరః
స్వయైవ సూక్ష్మయా బుద్ధ్యా సర్వం విజ్ఞాతవాన్ శుకః

నేను సచ్చిత్ప్రకాశానంద రూపమగు బ్రహ్మమునే కాని అన్యము కాను అని శ్రీశుకులు స్వయముగ తన సూక్ష్మ బుద్ధితో సమస్తమును తెలిసికొనెను (మహో పనిషత్తు

తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనమ్
విదిత్వా స్వాత్మనో రూపం న బిభేతి కుతశ్చన 21

ద్వంద్వ రహితమును, నిర్గుణమును, సత్యమును, [illegible] అయిన
ఆ బ్రహ్మానందమును [illegible] తెలిసికొన్న [illegible] డెవ్వ
డును భయపడడు. ([illegible])

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే 22

బ్రహ్మానంద [illegible] ను
[illegible] గొప్పగా తలంచడు [illegible] అట్టి
బ్రహ్మానందమునందు [illegible] దుఃఖముచే
చలింపడు [illegible] (యోగశిఖో [illegible])

సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్

ఆ బ్రహ్మానందము మహత్తు సుఖరూపమైనది [illegible]
బుద్ధిచేత గ్రహింపదగినదియు, ఇంద్రియాతీత
మైనదియు అయియున్నది (గీత ౬)

ఆనందేన సదా పూర్ణః సదా జ్ఞానమయః సుఖమ్ 24

ఆత్మ ఎల్లప్పుడు ఆనందముచే పరిపూర్ణమైనదియు,
ఎల్లప్పుడు జ్ఞానమయమైనదియు, పరిపూర్ణ సుఖమున్నూ
అయియున్నది (శరభోపనిషత్తు)

సారమేవ రసంలబ్ధ్వా సాక్షాద్దేహీ సనాతనమ్
సుఖీభవతి సర్వత్ర అన్యథా సుఖితాకుతః 25

సాక్షాత్ భగవత్స్వరూపమై సనాతనమై సారభూత మైనట్టి బ్రహ్మానంద రసమును బడసి జీవుడు ఎల్లెడల సుఖమును పొందుచున్నాడు అట్లుకాకున్న మరి ఇతరత్ర సుఖ మెచట కలదు? (శతరుద్ర [illegible])

అజ్ఞస్య దుఃఖౌఘమయం జ్ఞస్యానన్దమయం జగత్
అన్ధం భువనమన్ధస్య ప్రకాశంతు సుచక్షుషామ్ 26

ఈ జగత్తు అజ్ఞానికి దుఃఖమయముగను జ్ఞానికి బ్రహ్మా నందమయముగను తోచును. గ్రుడ్డివానికి ప్రపంచము చీకటి గను [illegible] ప్రకాశ[illegible]గను తోచునుగదా! (వరాహోపనిషత్తు)

ఉపేక్ష్య నామరూపే ద్వే సచ్చిదానందతత్పరః
సమాధిం సర్వదా కుర్యాద్ధృదయే వాథవా బహిః 27

సాధకుడు నామరూపముల రెండిటిని విడిచిపెట్టి సచ్చిదానందతత్పరుడై, హృదయమందుగాని బయటగాని సదా ధ్యానము నభ్యసించవలెను (సరస్వతీ రహస్యోపనిషత్తు)

విలాప్య వికృతిం కృత్స్నాం సంభవవ్యత్యయక్రమాత్
పరిశిష్టంచ చిన్మాత్రం చిదానందం విచిన్తయ 28

చియుతి డి మానివేయవలెను. ఈ ప్రకారముగ ఆ సాధువు గారు పరోపకార బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించు చున్నాము. అప్పటినుండియు మా ఆరోగ్యము చాల చక్కగా నుండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములను గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమును అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని తెలుసుకొని ఆనందపడెను. కాబట్టి ఆరోగ్యమును జాగ్రత్తగ కాపాడుకొనదలచువారు ధ్యానా ద్యనుష్ఠానములను చక్కగ కొనసాగింపదలచువారు ఆహార విషయమున సంయమశీలురై యుండవలెను.

ఆహారనియమములలో రెండవదియగు మితాహారమును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు. కొన్నిటిని ఇచట విచారింతము. బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టిచేసినపుడు అందలి ప్రధానాంగమగు శిరస్సులో రెండు కండ్లు రెండు చెవులు రెండు ముక్కురంధ్రములు ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి నోరుమాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించదగినది. నోర్లు కూడ రెండుగ పెట్టవచ్చుగదా! అట్లు పెట్టలేదేమి? దానికి కారణము కలదు. మితముగ తినుము మితముగ మాట్లాడుము అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు.

పరమే బ్రహ్మణి స్వస్మిన్
ప్రవిలాప్యాఖిలం జగత్
గాయన్నద్వైతమానందం
ఆస్తే వేదాన్తడిండిమః 32

జ్ఞాని పరబ్రహ్మమును తెలియును సమస్త ప్రపంచమును లయమొనర్చి అద్వైతానందమును గానము చేయుచుండునని వేదాంతభేరి పలుకుచున్నది

(వేదాంత డిండిమము)

సుఖమల్పం బహుక్లేశో
విషయగ్రాహిణాం నృణామ్
అనన్తం బ్రహ్మనిష్ఠానామ్
ఇతి వేదాన్తడిండిమః 33

దృశ్యవిషయములను గ్రహించువారికి సుఖము అల్పము దుఃఖము బహుళముగా నుండును కాని బ్రహ్మనిష్ఠులకు సుఖము అనంతముగా నుండును బ్రహ్మానందము నందువారు ఓలలాడుదురు (వే డిం)

సచ్చిదానంద రూపత్వాత్
బ్రహ్మైవాత్మా న సంశయః
ప్రమాణకోటి సంధానాత్
ఇతి వేదాన్త డిండిమః 34

చియుతి డి మానివేయవలెను. ఈ ప్రకారముగ ఆ సాధువు గారు పరోపకార బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించు చున్నాము. అప్పటినుండియు మా ఆరోగ్యము చాల చక్కగా ఉండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములకు గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమునకు అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని తలంచుకొని ఆనందపడెను. కాబట్టి ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనదలంచువారు ధ్యానా ద్యనుష్ఠానములను చక్కగ కొనసాగింపదలంచువారు ఆహార విషయమున సంయమశీలురై యుండవలెను.

ఆహారనియమములలో రెండవదియగు మితాహార మును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు. కొన్నిటిని ఇచట విచారించెదము. బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టిచేసినపుడు అందలి ప్రధానాంగ మగు శిరస్సులో రెండు కండ్లు రెండు చెవులు రెండు ముక్కురంధ్రములు ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి నోరుమాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించదగినది. నోర్లు కూడ రెండుగ పెట్టవచ్చునుగదా! అట్లు పెట్టలేదేమి? దానికి కారణము కలదు. మితముగ తినుము మితముగ మాట్లాడుము అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు.

స్వానంద పీయూషనిధౌ నిమగ్నో
విగృహ్య బాహ్యాన్తరధీ ప్రచారమ్
తదేకతాపన్నమనా నిరీహః
స్వస్మిన్ రమస్వాత్మ సుఖేననిత్యమ్ 38

బాహ్యమైన అంతరంగమున బుద్ధి ప్రచారమును నిగ్రహించి ఆత్మానందమను అమృతనిధియందు నిమగ్నుడవై ఇతర చేష్ట లేనివాడవై ఆ ఆత్మతో ఏకత్వము నొందిన మనస్సు కలవాడవై ఆత్మసుఖముతో గూడి నీ యందు ఆత్మ యందు సదా క్రీడించుము [మహా]

కో నామ విద్వాననపాయ నిత్యం
బ్రహ్మ స్వతః ప్రాప్తమఖండ సౌఖ్యం
కథం రమేతాసతి తుచ్ఛకల్పే
మృషాత్మకే వైషయికే సుఖేఽత్ర 39

స్వతః సంప్రాప్తమైన అఖండ శాశ్వత బ్రహ్మానందమును వదిలిపెట్టి అసత్యమై, తుచ్ఛమైనట్టి విషయ సుఖమందు ఏ వివేకవంతుడు క్రీడించును? [మహా]

త్యక్త్వాత్మానం సదానందం విషయాన్ యస్తు సేవతే
పిపాసార్థం సుధాం త్యక్త్వా గరళం పాతుమిచ్ఛతి 40

ఎవడు సదానందరూపమైనట్టి తన ఆత్మను వదలి విషయములను సేవించునో అతడు దాహము కలిగినపుడు అమృ

తమును వదలి విషమును సేవించువాని చందమున యుండును. [మహా]

యస్త్వాత్మ సుఖముత్సృజ్య సుఖం బాహ్యమపేక్షతే
కరస్థం పాయసం త్యక్త్వా సమూఢో లేఢికూర్పరమ్ 41

ఆత్మసుఖమును వదలి బాహ్యసుఖమును అపేక్షించువాడు చేతిలోని పాయసమును వదలి మోచేతిమీద కారిన ఒకింత పాయసమును నాకు మూఢునివంటివాడే యగును [మహా]

అఖండం సచ్చిదానందం బ్రహ్మైవాస్మిన చేతసః
ఇత్యాత్మనానుభవతో బ్రహ్మవిదస్య యోగినః
యతేర్నిష్పద్యతే నిత్యం నిర్వాణ సుఖముత్తమమ్ 42

అఖండ సచ్చిదానంద రూపమైనట్టి బ్రహ్మమే నేను ఇతరమేమియును కాను అను అనుభవముకల బ్రహ్మనిష్ఠుడైన యోగికి ఉత్తమమగు నిర్వాణ సుఖము సదా కలుగుచుండును [మహా]

నిరంతరాభ్యాసవశాత్స్వయం పక్వో భవేన్మునిః
బ్రహ్మానంద సుఖాసక్త్యానతి బ్రహ్మణితిష్ఠతి 43

నిరంతరము బ్రహ్మధ్యానము చేయుటవలన మునియగువాడు స్వయముగ పరిపాకము జెందినవాడై బ్రహ్మానందమను సుఖమునందలి ప్రీతిచే సత్యారూపమైన పరబ్రహ్మమందే సదా స్థితిగలిగియుండును [మహా]

సఏష పరమో లాభః సైషాస్య పరమాగతిః
సఏష పరమానందో యాస్థితిః కేవలాత్మనా। 44

కేవలము ఆత్మయందు నిలకడ కలిగియుండుట అన్ని లాభములకంటెను గొప్ప లాభము అన్ని స్థానములకంటెను గొప్ప స్థానము అన్ని ఆనందములకంటెను గొప్పదియగు ఆనందము అయియున్నది [మహా]

బ్రహ్మైవేదం సర్వమిత్యేవ సమ్య
క్పశ్యన్ మన్వానో విజానన్ మహాత్మా
బ్రహ బ్రహ్మరూపేణ తిష్ఠన్
బ్రహ్మానందం బ్రహ్మవిదేవభుఙ్క్తే 45

మహాత్ముడగు బ్రహ్మజ్ఞాని ఈ సమస్తము బ్రహ్మమే యని లెస్సగ చూచుచు మననము చేయుచు తెలిసికొనుచు నుండి బ్రహ్మమందే బ్రహ్మాకారముతో నిలచి బ్రహ్మానందము ననుభవించుచుండును. [మ

ఆత్మతృప్త ఆత్మసుఖ ఆత్మారామో వినిష్క్రియః
జీవన్నేవ విముక్తస్సన్ ఖేలత్యానందవారిధౌ 46

జ్ఞాని ఆత్మయ చే తృప్తిని పొందుచు, ఆత్మయందే సుఖమును బడయుచు ఆత్మయందే క్రీడించుచు, నిష్క్రియుడై జీవించియుండగనే విముక్తుడై బ్రహ్మానంద సముద్రమున నోలలాడుచుండును [మహా]

బ్రహ్మానందరసాస్వాదాసక్తచిత్తతయా యతేః
అన్తర్బహిర విజ్ఞానం జీవన్ముక్తస్య లక్షణమ్ 47

యతి బ్రహ్మానంద రసమును ఆస్వాదించుటయందే లగ్నమైన చిత్తము కలిగియుండుటచే ఇది లోపల ఇది వెలుపల అను భావనే లేకుండును ఇయ్యది జీవన్ముక్తుని లక్షణము (వివేక చూడామణి)

సంసారాధ్వని తాపభానుకిరణ ప్రోద్భూతదాహవ్యథా
భిన్నానాం జలకాంక్షయా మరుభువి భ్రాన్త్యా పరిభ్రామ్యతాం
అత్యాసన్నసుధాంబుధిం సుఖకరం బ్రహ్మాద్వయం దర్శయ
త్యేషా శంకరభారతీ విజయతే నిర్వాణ సందాయినీ 48

సంసారమను బాటలో నడుచుచు తాపత్రయమను ఎండ వేడిమి వలన గలిగిన దాహముచే దప్పి నీరు లేనిచోట బడలికతో తిరుగుచున్నవారికి సుఖప్రదమై అద్వితీయమైనట్టి బ్రహ్మానందమను సమీపస్థ అమృతసాగరమును చూపి మోక్షమొసంగు శ్రీ శంకరుల బోధ వెల్లడియైయుండుగాక!

(వివేక

యది దేహం పృథక్కృత్య చితివిశ్రామ్యతిష్ఠసి
అమునైవ సుఖీశాన్తః బంధముక్తో భవిష్యసి 49

దేహమును వేఱుచేసి అది తానుకాదని తలంచి చైతన్యమగు ఆత్మయందు విశ్రమించియుండుచో ఈ క్షణమందే

నీవు పరమసుఖమును బ్రహ్మసంగమును శాంతి బొంది విముక్తుడవు కాగలవు (అష్టావక్రుడు జనకమహారాజ బోధించినది) [అష్టావక్ర]

యత్రవిశ్వమిద భాతికల్పిత రజ్జుసర్పవత్
ఆన దపరమాన దః సదోధస్త్వ సుఖ చర

ఎచట ఈ ప్రపంచము త్రాటియందు పాము కల్పితమై తోచుచున్నదో అట్టి పరమానంద చైతన్య నీవు కావున సుఖముగా నుండుము [అష్టావక్రగీత]

మా సంకల్పవికల్పాభ్యాం చిత్తంక్షోభయ చిన్మయ
ఉపశమ్యసుఖంతిష స్వాత్మన్యాన ద విగ్రహే

ఓ చిన్మయ స్వరూపా ! సంకల్ప వికల్పములచే చిత్తమును క్షోభపెట్టకుము మనశ్శాంతినిబ ంది ఆనందరూపమౌ ఆత్మయందు సుఖముగా నుండుము [అష్టావక్రగీ

యస్మిన్‌కాలే ద్వైతభావ నాస్తి నిద్రాపి
నాగచ్ఛతి తపి న్‌కాలే ఉపలభ్యమాన
యత్సుఖమ స్తైన బ్రహ్మన ద ఇతిబ్రహ్మా
న దానుభవపద్ధిర్నిర స్తరం భూయాత్

ఏ కాలమందు ద్వైతము గోచరింపదో నిద్రయురాదో ఆ కాలమునందు తెలియబడునట్టి సుఖమేదికలదో అది బ్రహ్మానందము అను బ్రహ్మనందానుభవ ద్ధి సదా కలుగునుగాక

[బ్రహ్మవిచారోత్పాద పద్ధతి

అసఙ్గోఽహం చిదాత్మాహమితి ప్రత్యగాత్మ
ని నివేశితే వృత్తిరహితే సంస్కార శేషమాత్రత
యా సూక్ష్మరూపేణావస్థితే చిత్తేఽఆత్మనః స్వరూపభూత
పరమానన్దో నిరన్తర సమ్యగా విర్భాయాత్ 53

నేను అసఙ్గుడను నేను చిదాత్మ అనెడి ప్రత్యగాత్మ
యందు ప్రవేశింపబడిన వృత్తిరహితమైనదై సంస్కా
రశేషమాత్రముగను సూక్ష్మస్వరూపముగను నెలకొనియుండు
చిత్తమందు ఆత్మయొక్క స్వరూపమగు పరమానందము
ఎల్లప్పుడు చక్కగా ప్రకాశమగునుగాక! [బ్ర ఆ పద్ధతి]

ఆత్మని కదాచిదప్రియత్వాభావేన పరమ
ప్రేమాస్పదత్వేన చ ఆత్మా పరమానందరూప
ఇత్యానన్దాత్మానుభవః సమ్యగ్భాయాత్ 54

ఆత్మయందెన్నడును అప్రియత్వము లేనందుచేతను
ఉత్తమమైన ప్రియత్వమునకది స్థానభూతమైయుండుటచేత
ఆత్మ పరమానంద స్వరూపమను ఆనందాత్మానుభవము
చక్కగా కలుగునుగాక! [బ్ర. ఆ పద్ధతి]

ఆత్మనహితత్వేన దుఃఖాత్మకస్యదేహాదే
రపి ప్రియతమ త్వాదాత్మా పరమానంద
రూప ఇత్యానన్దానుభవః సమ్యగ్భాయాత్ 55